చేతికంకణములగలగలలను, ఒడ్డాణపుగంటలసవ్వడులను, కాలియందెలి ఘలంఘలలను విని, శ్రీరాముడు నివ్వెరపాటుతో లక్ష్మణుని జూచుచు ఇట్లనెను. "మన్మథుడు విశ్వమును జయించు కోరికతో దుందుభినినాయించుచున్నట్లు మధురధ్వనులు వినిపించు చున్నవి" అని చెప్పి, అతడు ఆ ధ్వనులు వినబడుచున్నదిశకు జూచెను. వెంటనే ఆతడు సీతాదేవిముఖచంద్రునిజూచు చకోరమాయెను. కన్నులప్పగించిచూచుచు అతడు అట్లే ఉండి పోయెను. ఆ వంశమున జనకునకుపూర్వీకుడైన 'నిమి' సీతారాముల మధ్య ఉండుటకు సంకోచించి, అటనుండి వెడలి పోయెనాయన్నట్లు శ్రీరాముడు రెప్పలార్పక సీతాదేవిని చూచుచు అట్లే నిలబడిపోయెను. ఆమెసౌందర్యమునకు ఆతడు ముగ్ధుడై, లోలోన ఎంతగానో మెచ్చుకొనెను. కాని నోట మాటరాక పోయెను. బ్రహ్మదేవుడు తన సృష్టిరచనాకౌశలమునకు ఆకృతిని ఇయ్యగోరి, ప్రపంచములోని సౌందర్యమును అంతయు ఒక చోట కుప్పబోసి సీతాదేవిగా రూపొందించెనా యనునట్లు ఆమె విలసిల్లుచుండెను. ఆమె నిజముగానే మూర్తీభవించినసౌందర్యము. అందములకే అందమును చేకూర్చునది. సుందరరూపభవనమునందు ఆమె ఒక దీపశిఖయై వెలుగొందెను. కవుల ఉపమానములన్నియును ఆమె సౌందర్యముముందు వెలవెల బోవును. వాస్తవముగా ఆమె సౌందర్యమునకు పోల్చదగిన ఉపమానమే లేదనుట ముమ్మాటికి నిజము. ఆమెకు ఆమెయేసాటి. (చౌ॥ 1-4)

దో- సియ సోభా హియఁ బరని ప్రభు, ఆపని దసా బిచారి ।
బోలే సుచి మన అనుజ సన, బచన సమయ అనుహారి ॥ 230 ॥

ఈ విధముగా జానకీసౌందర్యమును మనస్సులోనే మెచ్చు కొనుచు, తన స్థితిని తలచుకొనుచు సందర్భాను సారముగా ప్రభువు తనతమ్మునితో పవిత్రమనస్కుడై ఇట్లనెను. (దో॥ 230)

చౌ- తాత జనకతనయా యహ సోఈ । ధనుషజగ్య జెహి కారన హోఈ ॥
పూజన గౌరి సఖీఁ లై ఆఈఁ । కరత ప్రకాసు ఫిరఇ ఫులవాఈఁ ॥ 1 ॥
జాసు బిలోకి అలౌకిక సోభా । సహజ పునీత మోర మను ఛోభా ॥
సో సబు కారన జాన బిధాతా । ఫరకహిఁ సుభద అంగ సును భ్రాతా ॥ 2 ॥
రఘుబంసిన్హ కర సహజ సుభాఊ । మను కుపంథ పగు ధరఇ న కాఊ ॥
మోహి అతిసయ ప్రతీతి మన కేరీ । జెహిఁ సపనెహుఁ పరనారి న హేరీ ॥ 3 ॥
జిన్హ కై లహహిఁ న రిపు రన పీఠీ । నహిఁ పావహిఁ పరతియ మను డీఠీ ॥
మంగన లహహిఁ న జిన్హ కై నాహీఁ । తే నరబర థోరే జగ మాహీఁ ॥ 4 ॥

"తమ్ముడా! ఈమె జనకునికూతురు. ఈమెవివాహముకొఱకే ధనుర్యాగము జరుపబడుచున్నది ఈమె గౌరీపూజకై సఖులతోపాటు ఇచటికి వచ్చినది. ఈ వనమును ప్రకాశింప జేయుచున్నది. సహజముగా పునీతమై, నిశ్చలముగానుండు నామనస్సు ఈమెఅపూర్వ సౌందర్యమును జూచి, చలించు చున్నది. కారణము ఆ విధాతకే యెఱుక. కాని సోదరా! నాకుడికన్ను అదరుట శుభమునే సూచించుచున్నది. రఘువంశజుల మనస్సు ఎప్పుడును చెడుత్రోవకు బోదు. అది వారికి సహజము. నా మనస్సుపై నాకు పూర్తి విశ్వాసముగలదు. పరస్త్రీని కలలోగూడ అది కన్నెత్తి చూడదు. యుద్ధములో శత్రువులకు వెన్నుచూపనివారు, పరస్త్రీలఆకర్షణలకు లొంగనివారు, యాచకులను రిక్తహస్తములతో పంపనివారు అయినట్టి ఉత్తమపురుషులు లోకమున అరుదు. (చౌ॥ 1-4)

దో- కరత బతకహీ అనుజ సన, మన సియ రూప లొభాన ।
ముఖ సరోజ మకరంద ఛబి, కరఇ మధుప ఇవ పాన ॥ 231 ॥

ఈ విధముగా శ్రీరాముడు తనతమ్మునితో మాట్లాడుచున్నను తుమ్మెద పూదేనెనువలె ఆయన మనస్సు సీతాదేవి సౌందర్యామృతమునే గ్రోలుచుండెను. (దో॥ 231)

చౌ- చితవతి చకిత చహూఁ దిసి సీతా । కహఁ గఏ నృపకిసోర మను చింతా ॥
జహఁ బిలోక మృగ సావక నైనీ । జను తహఁ బరిస కమల సిత శ్రేనీ ॥ 1 ॥
లతా ఓట తబ సఖిన్హ లఖాఏ । స్యామల గౌర కిసోర సుహాఏ ॥
దేఖి రూప లోచన లలచానే । హరషే జను నిజ నిధి పహిచానే ॥ 2 ॥
థకే నయన రఘుపతి ఛబి దేఖేఁ । పలకన్హిహూఁ పరిహరీఁ నిమేషేఁ ॥
అధిక సనేహఁ దేహ భై భోరీ । సరద ససిహి జను చితవ చకోరీ ॥ 3 ॥
లోచన మగ రామహి ఉర ఆనీ । దీన్హే పలక కపాట సయానీ ॥
జబ సియ సఖిన్హ ప్రేమబస జానీ । కహి న సకహిఁ కఛు మన సకుచానీ ॥ 4 ॥

అటునుండి సీతాదేవి బిత్తర బిత్తరచూపులతో నలుదిశల పరికించుచు వచ్చుచుండెను. ఈ రాజకుమారులెక్కడ? కనబడరేమి? అని కలవరపడుచు వచ్చెను. ఆ మృగనయన చూచినచోట్లెల్ల తెల్లని కమలములు సంతతధారగా వర్షించుచున్నట్లుండెను. అనగా అన్నిచోట్ల సాత్త్విక భావమే వ్యాప్తమగుచుండెను. అపుడు లతానికుంజముల వెనుకనున్న శ్యామలగౌరవర్ణశోభితులైన ఆ రాకుమారులను సఖులామెకు చూపిరి. నయనానందకరములైన రాముని రూపవైభవములచే ఆకర్షితురాలై, ఆమె తనచూపులతోడనే ఆయనసౌందర్యసుధలను గ్రోలెను. కోల్పోయిననిధిని పొందినవారివలె ఆమె సంతసించెను. శ్రీరాముని రూపలావణ్యములను గాంచి ఆమె నేత్రములు నిశ్చలములయ్యెను. కనురెప్పలకదలికలు ఆగిపోయెను. స్నేహాధిక్యమువలన ఆమె ప్రేమ విహ్వలయయ్యెను. శరత్కాల చంద్రుని జూచిన చకోరివలె పరవశురాలాయెను. జానకి చూపులద్వారా శ్రీరామచంద్రుని తనహృదయమున బంధించి, తెలివిగా కనురెప్పలనెడి కవాటము (తలుపు)లను మూసివేసెను. చెలులు ఆమెతాదాత్మ్యస్థితిని జూచియు, చూడనట్లే మిన్నకుండిరి. (చౌ॥ 1-4)

దో- లతాభవన తేఁ ప్రగట భే, తెహి అవసర దోఉ భాఇ ।
నికసే జను జుగ బిమల బిధు, జలద పటల బిలగాఇ ॥ 232 ॥

ఆ సమయమున మేఘములనెడితెరలను తొలగించుకొనివచ్చెడి చంద్రునివలె సోదరులిరువురును లతానికుంజములనుండి బయటికి వచ్చిరి. (దో॥ 232)

చౌ- సోభా సీవఁ సుభగ దోఉ బీరా । నీల పీత జలజాభ సరీరా ॥
మోరపంఖ సిర సోహత నీకే । గుచ్ఛ బీచ బిచ కుసుమ కలీ కే ॥ 1 ॥
భాల తిలక శ్రమబిందు సుహాఏ । శ్రవన సుభగ భూషన ఛబి ఛాఏ ॥
బికట భృకుటి కచ ఘూఘరవారే । నవ సరోజ లోచన రతనారే ॥ 2 ॥

చారు చిబుక నాసికా కపోలా। హాస బిలాస లేత మను మోలా ॥
ముఖఛబి కహి న జాఇ మొహి పాహీం। జో బిలోకి బహు కామ లజాహీం ॥ 3 ॥
ఉర మని మాల కంబు కల గీవా। కామ కలభ కర భుజ బలసీంవా ॥
సుమన సమేత బామ కర దోనా। సావంర కుఅంర సఖీ సుఠి లోనా ॥ 4 ॥

ఈ సాటిలేని వీరులసౌందర్యములకు అవధులు లేవు. వారిశరీరకాంతులు నీల సువర్ణ కమలములను బోలియున్నవి. పూలగుత్తులతో అలంకరింపబడి, నెమలిఈకలతో శోభిల్లుచున్న శిరోభూషణములను వారు ధరించియుండిరి. లలాటమున తిలకములు, కనుబొమలపై స్వేదబిందువులు మిలమిలలాడుచుండెను. చెవులయందు కర్ణాభరణములు అలరారుచుండెను. ధనురాకారమున కనుబొమలు, మంజులకుటిలకుంతలములు, కెందామరలవంటి కన్నులు, శోభాయమానములై ఒప్పుచుండెను. చిబుకములు, నాసికలు, కపోలములు మిక్కిలి మనోజ్ఞములైయుండెను. వారి దరహాసములు చూచువారి మనస్సులను దోచుకొనుచుండెను. వారి ముఖ సౌందర్యములు అసమానములై మన్మథసౌందర్యములను త్రోసిరాజనుచుండెను. వక్షస్థలములపై మణిమాలలు, శంఖములవంటి కంఠములు, ఏనుగుతొండముల వంటి అపారశక్తి సంపన్నములైన బాహువులు, నిరుపమానములై విలసిల్లు చుండెను. ఒక యువతి ఇట్లు పలికెను. "ఎడమ చేతిలో పూలతోనిండినదొన్నెగల ఆ శ్యామవర్ణుడు మిక్కిలి అందగాడు. (చౌ॥ 1-4)

దో-కేహరి కటి పట పీత ధర, సుషమా సీల నిధాన।
దేఖి భానుకులభూషనహి, బిసరా సఖిన్హ అపాన ॥ 233 ॥

సింహమధ్యముడు, పీతాంబరధారి, పరమశోభానిధానము, ఉత్తమ శీలసంపన్నుడు, సూర్యవంశ భూషణుడు ఐన శ్రీరామచంద్రుని జూచి, చెలులు తమను తాము మఱచిరి. (దో॥ 233)

చౌ-ధరి ధీరజు ఏక ఆలి సయానీ। సీతా సన బోలీ గహి పానీ ॥
బహురి గౌరి కర ధ్యాన కరేహూ। భూపకిసోర దేఖి కిన లేహూ ॥ 1 ॥
సకుచి సీయం తబ నయన ఉఘారే। సనముఖ దౌఉ రఘుసింఘ నిహారే ॥
నఖ సిఖ దేఖి రామ కై సోభా। సుమిరి పితా పను మను అతి ఛోభా ॥ 2 ॥
పరబస సఖిన్హ లఖీ జబ సీతా। భయఉ గహరు సబ కహహిం సభీతా ॥
పుని ఆఉబ ఎహి బేరిఆం కాలీ। అస కహి మన బిహసీ ఎక ఆలీ ॥ 3 ॥
గూఢ గిరా సుని సియ సకుచానీ। భయఉ బిలంబు మాతు భయ మానీ ॥
ధరి బడి ధీర రాము ఉర ఆనే। ఫిరీ అపనపఉ పితుబస జానే ॥ 4 ॥

తనను తాను సంబాళించుకొని, ఒకసఖి సీతాదేవిచేయిపట్టుకొని ఇట్లనెను. "గిరిజాదేవిని తరువాత ధ్యానింపవచ్చును. ఇపుడీ రాజకుమారులను ఏలచూడవు?" అపుడు సీతాదేవి బిడియముతో కనులు తెరచెను. ఎదుట రెండురఘుకులసింహకిశోరములను జూచెను. శ్రీరాముని వర్చస్సును నఖశిఖ పర్యంతము పరికించెను. వెంటనే తన తండ్రి ప్రతిజ్ఞ జ్ఞప్తికి రాగానే ఆమె ఆందోళనకు గురియాయెను. సీతాదేవిప్రేమపారవశ్యములను గమనించి, నెచ్చెలులు భయపడిరి. "చాల ప్రొద్దుపోయినది. రేపు ఇదే సమయమునకు మఱల ఇక్కడికి చేరుదము"- అనుచు

ఒకసఖి తనలోతాను నవ్వుకొనెను. గూఢార్థ విలసితమైన ఈ వాక్యమును విని, సీతాదేవి సిగ్గుపడెను. ప్రొద్దుపోయినందులకు తల్లియేమనునోయని భయపడుచుండెను. ధైర్యముతో శ్రీరామచంద్రుని తనహృదయమున దాచుకొని, తాను తండ్రిచాటుబిడ్డనని తలంచుచు వెళ్లెను. (చౌ॥ 1-4)

దో-దేఖన మిస మృగ బిహగ తరు, ఫిరఇ బహోరి బహోరి ।
నిరఖి నిరఖి రఘుబీర ఛబి, బాఢఇ ప్రీతి న థోరి ॥ **234** ॥

జింకలను, పక్షులను, వృక్షములను చూచునెపమున సీతాదేవి మాటిమాటికిని వెనుకకుదిరిగి శ్రీరామునిఅనుపమసౌందర్యమును చూచుచున్నకొలది ఆమెప్రేమ అధికము కాజొచ్చెను. (దో॥ 234)

చౌ- జాని కఠిన సివచాప బిసూరతి । చలీ రాఖి ఉర స్యామల మూరతి ॥
ప్రభు జబ జాత జానకీ జానీ । సుఖ సనేహ సోభా గున ఖానీ ॥ **1** ॥
పరమ ప్రేమమయ మృదు మసి కీన్హీ । చారు చిత్త భీతీం లిఖి లీన్హీ ॥
గఈ భవానీ భవన బహోరీ । బంది చరన బోలీ కర జోరీ ॥ **2** ॥
జయ జయ గిరిబరరాజ కిసోరీ । జయ మహేస ముఖ చంద చకోరీ ॥
జయ గజబదన షడానన మాతా । జగత జనని దామిని దుతి గాతా ॥ **3** ॥
నహిం తవ ఆది మధ్య అవసానా । అమిత ప్రభాఉ బేదు నహిం జానా ॥
భవ భవ బిభవ పరాభవ కారిని । బిస్వ బిమోహని స్వబస బిహారిని ॥ **4** ॥

సీతాదేవి శివునిధనుస్సు అతికఠినమైనందులకు వగచుచు, తనహృదయములో శ్రీరాముని సుమకోమలమూర్తిని నిలుపుకొని వెడలెను. శ్రీరామచంద్రుడుగూడ సుఖస్నేహశోభాసుగుణములఖనియగు జానకీదేవివెళ్లుటను గమనించి ఆమెరూపమును తనచిత్తమనెడి భిత్తిపై ప్రేమయను సిరాతో చిత్రించుకొనెను. సీతాదేవి మఱల భవానీమందిరమునకుచని, అంజలిఘటించి, గౌరీదేవిని ఇట్లు ప్రార్థించెను. "ఓ గిరిరాజసుతా! నీకు జయము. శివునిముఖచంద్రునకు నీవు చకోరివి. గజాస్యుడైన గణాధిపతికిని, షణ్ముఖుడగు కుమారస్వామికిని మాతవు. జగజ్జననీ! నీ తనువు విద్యుల్లతా శోభలతో విలసిల్లునది. నీకు జయము. నీవు ఆద్యంతములు లేనిదానవు. నీ అపరిమితప్రభావమును వేదములు గూడ వర్ణింపజాలవు. సృష్టిస్థితిలయకారిణివి నీవు. ప్రపంచమును మోహింప జేయగల మహత్త్వమునీది. నీవు స్వతంత్రముగా విహరింతువు. (చౌ॥ 1-4)

దో-పతిదేవతా సుతీయ మహుం, మాతు ప్రథమ తవ రేఖ ।
మహిమా అమిత న సకహిం కహి, సహస సారదా సేష ॥ **235** ॥

ఓ మాతా! నీవు పతివ్రతాలలామవు. నీ అపారమహిమలను వేలకొలది సరస్వతులు గాని, ఆదిశేషులుగాని సంపూర్ణముగా వర్ణింప జాలరు. (దో॥ 235)

చౌ- సేవత తోహి సులభ ఫల చారీ । బరదాయనీ పురారి పిఆరీ ॥
దేబి పూజి పద కమల తుమ్హారే । సుర నర ముని సబ హోహిం సుఖారే ॥ **1** ॥

మోర మనోరథు జానహు నీకేఁ। బసహు సదా ఉర పుర సబహీ కేఁ ॥
కీన్హెఉఁ ప్రగట న కారన తేహీఁ। అస కహి చరన గహే బైదేహీఁ ॥ 2 ॥
బినయ ప్రేమ బస భఈ భవానీ। ఖసీ మాల మూరతి ముసుకానీ ॥
సాదర సియఁ ప్రసాదు సిర ధరేఊ। బోలీ గౌరి హరషు హియఁ భరేఊ ॥ 3 ॥
సును సియ సత్య అసీస హమారీ। పూజిహి మన కామనా తుమ్హారీ ॥
నారద బచన సదా సుచి సాచా। సో బరు మిలిహి జాహిఁ మను రాచా ॥ 4 ॥

ఓవరప్రదాయినీ! త్రిపురారిప్రియపత్నీ! నీ సేవలను చేయుటవలన ధర్మార్థకామమోక్షములనెడి (చతుర్విధ) పురుషార్థములు సులభముగా ప్రాప్తించును. నీ చరణ కమలములను ఆశ్రయించి, నిన్ను పూజించుటచే దేవతలు, మునులు కడకు మనుష్యులుగూడ సుఖులయ్యెదరు. నీవు అన్నిప్రాణులహృదయములలో నివసించెదవు. నా మనోరథము నీవెఱింగినదే. కావున నేను దానిని ప్రకటించుటలేదు." అని సీతాదేవి భవానీపాదములను ఆశ్రయించెను. సీతాదేవిభక్తికిని, వినయమునకును గౌరీదేవి ప్రసన్నురాలయ్యెను. భవానీకంఠసీమనలంకరించినమాల క్రిందికి జాఱెను. విగ్రహము దరహాసము చేసెను. సీతాదేవి ఆమాలను తనశిరస్సున ధరించెను. గిరిజాదేవి ఆనందముతో ఇట్లు పలికెను. "ఓ సీతా! వినుము. నా ఆశీర్వచనము అమోఘము. నీ అభిలాష నెరవేరును. నారదుని పవిత్ర వచనములు సత్యములు. నీవు మనసుపడిన వరుడే నీకు పతియగును. (చౌ॥ 1-4)

ఛం-మను జాహిఁ రాచెఉ మిలిహి సో బరు సహజ సుందర సాఁవరో।
కరునానిధాన సుజాన సీలు సనేహు జానత రావరో ॥
ఎహి భాఁతి గౌరి అసీస సుని సియ సహిత హియఁ హరషీఁ అలీ।
తులసీ భవానిహి పూజి పుని పుని ముదిత మన మందిర చలీ ॥

నీ అనురక్తికి ఆలవాలమైన ఆ సహజసుందరశ్యామవర్ణుడే నిన్ను చేపట్టును. అతడు పరమదయాళువు, సర్వజ్ఞుడు, నీ శీలమును, భక్తిని(స్నేహమును) అతడెఱుగును."- గౌరీదేవి ఆశీర్వాదములకు సీతతోపాటు ఆమెసఖులుగూడ హర్షితలైరి. సీతాదేవి భవానికి పదేపదే మ్రొక్కులిడుచు, పూజలొనర్చి, ప్రశాంతచిత్తయై తనభవనమునకు చేరెను. అని- తులసీదాసు పలుకుచున్నాడు. (ఛం॥)

సో-జాని గౌరి అనుకూల, సియ హియ హరషు న జాఇ కహి।
మంజుల మంగల మూల, బామ అంగ ఫరకన లగే ॥ 236 ॥

తనమనోరథమును ఎఱింగి గిరిజాదేవి ఆశీర్వదించుటచే సీతాదేవి చెప్పలేనంతగా ఆనందించెను. ఆమెశరీరవామభాగము అదరుట శుభసూచకమయ్యెను. (సో॥ 236)

చౌ- హృదయఁ సరాహత సీయ లోనాఈ। గుర సమీప గవనే దోఉ భాఈ ॥
రామ కహా సబు కౌసిక పాహీఁ। సరల సుభాఉ ఛుఅత ఛల నాహీఁ ॥ 1 ॥
సుమన పాఇ ముని పూజా కీన్హీ। పుని అసీస దుహు భాఇన్హ దీన్హీ ॥
సుఫల మనోరథ హోహుఁ తుమ్హారే। రాము లఖను సుని భఏ సుఖారే ॥ 2 ॥

కరి భోజను మునిబర బిగ్యానీ । లగే కహన కఛు కథా పురానీ ॥
బిగత దివసు గురు ఆయసు పాఈ । సంధ్యా కరన చలే దౌఉ భాఈ ॥ 3 ॥
ప్రాచీ దిసి ససి ఉయఉ సుహావా । సియ ముఖ సరిస దేఖి సుఖు పావా ॥
బహురి బిచారు కీన్హ మన మాహీఁ । సీయ బదన సమ హిమకర నాహీఁ ॥ 4 ॥

శ్రీరాముడు సీతాదేవి లావణ్యమును మెచ్చుకొనుచుండెను. సోదరులు ఇద్దఱు గురువుగారి కడకు వచ్చిరి. సరళస్వభావుడు, కపటమును ఎఱుగనివాడు ఐన శ్రీరాముడు విషయమునంతయును విశ్వామిత్రునకు నివేదించెను. మునీశ్వరుడు పూలతో దేవతార్చనను ముగించెను. పిమ్మట "మీ మనోరథములు నెరవేరుగాక" అని ఆ ఇరువురు సోదరులను ఆశీర్వదించెను. అది విని రామలక్ష్మణులు ప్రసన్నచిత్తులైరి. విజ్ఞానఖనియైన విశ్వామిత్రముని భోజనానంతరము వారికి అనేకపౌరాణికగాథలను వినిపించెను. ఆ విధముగా దినమంతయు గడిపి, సాయంకాలమున గుర్వాజ్ఞనుబడసి, ఆ ఇద్దఱును సంధ్యోపాసనకై వెళ్లిరి. పూర్వదిశయందు చంద్రోదయమాయెను. సీతాదేవిముఖమునుబోలిన చంద్రబింబమును గాంచి శ్రీరామచంద్రుడు సంతసించెను. కొంచెమాలోచించిన పిదప ఈ చంద్రుడు సీతాదేవి ముఖముతో సమానుడు కాడని భావించెను. (చౌ॥ 1-4)

దో-జనము సింధు పుని బంధు బిషు, దిన మలీన సకలంక ।
సియ ముఖ సమతా పావ కిమి, చందు బాపురో రంక ॥ 237 ॥

సముద్రమీతనిజన్మస్థానము. ఆ సముద్రమునందే విషముగూడ జన్మించెను. కనుక విషము ఇతని తోబుట్టువు. ఇతడు కళంకితుడు. పగలంతయు శోభాహీనుడు. పాపము! అట్టి కళావిహీనుడైన చంద్రుడు సీతాదేవి ముఖమునకెట్లు సాటియగును? (దో॥ 237)

చౌ- ఘటఇ బఢఇ బిరహిని దుఖదాఈ । గ్రసఇ రాహు నిజ సంధిహిఁ పాఈ ॥
కోక సోకప్రద పంకజ ద్రోహీ । అవగున బహుత చంద్రమా తోహీ ॥ 1 ॥
బైదేహీ ముఖ పటతర దీన్హే । హోఇ దోషు బడ అనుచిత కీన్హే ॥
సియ ముఖ ఛబి బిధు బ్యాజ బఖానీ । గుర పహిఁ చలే నిసా బడి జానీ ॥ 2 ॥
కరి ముని చరన సరోజ ప్రనామా । ఆయసు పాఇ కీన్హ బిశ్రామా ॥
బిగత నిసా రఘునాయక జాగే । బంధు బిలోకి కహన అస లాగే ॥ 3 ॥
ఉయఉ అరున అవలోకహు తాతా । పంకజ కోక లోక సుఖదాతా ॥
బోలే లఖను జోరి జుగ పానీ । ప్రభు ప్రభాఉ సూచక మృదు బానీ ॥ 4 ॥

అంతేగాక చంద్రుడు వృద్ధిక్షయములు గలవాడు. విరహాతురులను దుఃఖితులనుగా జేయును. అప్పుడప్పుడు ఇతడు రాహువుచే కబళింపబడుచుండును. ఇతడు చక్రవాకములకు శోకప్రదుడు. కమలములకు ద్రోహము చేయువాడు. "చంద్రా! నీలో ఇన్ని అవగుణములు ఉన్నందున జానకీదేవి ముఖమును నీతో పోల్చుట అనుచితము, దోషము"- అని ఈ విధముగా చంద్ర నెపముతో సీతాదేవి ముఖసౌందర్యమును స్మరించుచు, చాల రాత్రియైనదని గమనించి, గురువునొద్దకు వెళ్లెను. ముని చరణములకు ప్రణమిల్లి, ఆయన అనుమతితో శ్రీరాముడు విశ్రమించెను. రాత్రి గడచిన పిదప మేల్కొని, తమ్ముని జూచి ఇట్లనెను. "తమ్ముడా! చూడుము. కమలములకును,

చక్రవాకములకును, సమస్త లోకములకును సుఖప్రదమైన అరుణోదయమైనది"- లక్ష్మణుడు చేతులుజోడించి, ప్రభుప్రతాపమును ప్రకటించుచు మృదువచనములతో ఇట్లనెను. (చౌ॥ 1-4)

దో-అరునోదయఀ సకుచే కుముద, ఉడగన జోతి మలీన ।
జిమి తుమ్హార ఆగమన సుని, భఏ నృపతి బలహీన ॥ 238 ॥

అరుణోదయముతో కలువలు ముకుళించెను. తారకలు కాంతి విహీనములయ్యెను. అట్లే మీ రాక కారణముగ రాజన్యులందఱును దుర్బలులైరి. (దో॥ 238)

చౌ- నృప సబ నఖత కరహిఀ ఉజిఆరీ । టారి న సకహిఀ చాప తమ భారీ ॥
కమల కోక మధుకర ఖగ నానా । హరషే సకల నిసా అవసానా ॥ 1 ॥
ఐసెహిఀ ప్రభు సబ భగత తుమ్హారే । హోఇహహిఀ టూటేఀ ధనుష సుఖారే ॥
ఉయఉ భాను బిను శ్రమ తమ నాసా । దురే నఖత జగ తేజు ప్రకాసా ॥ 2 ॥
రబి నిజ ఉదయ బ్యాజ రఘురాయా । ప్రభు ప్రతాపు సబ నృపన్హ దిఖాయా ॥
తవ భుజ బల మహిమా ఉదఘాటీ । ప్రగటీ ధను బిఘటన పరిపాటీ ॥ 3 ॥
బంధు బచన సుని ప్రభు ముసుకానే । హోఇ సుచి సహజ పునీత నహానే ॥
నిత్యక్రియా కరి గురు పహిఀ ఆఏ । చరన సరోజ సుభగ సిర నాఏ ॥ 4 ॥
సతానందు తబ జనక బోలాఏ । కౌసిక ముని పహిఀ తురత పఠాఏ ॥
జనక బినయ తిన్హ ఆఇ సునాఈ । హరషే బోలి లిఏ దోఉ భాఈ ॥ 5 ॥

రాత్రులయందు నక్షత్రములవలె మినుకుమినుకులాడుచున్న ఈ రాజులు చీకటివలె దుర్భేద్యమైన ఈ ధనుస్సును భంగపఱచజాలరు. రాత్రి గడిచినంతనే కమలములు, చక్రవాకములు, తుమ్మెదలు, వివిధములైన పక్షులు సంతసించును. అట్లే ధనుర్భంగము జరిగినచో మీభక్తులు సంతసించెదరు. ఇదిగో సూర్యోదయమైనది. అదిగో అంధకారము దూరమైనది. నక్షత్రములు అదృశ్యములైనవి. ప్రపంచమున వెలుగులు నిండినవి. ఓ రఘునాథా! రాజులందఱికిని మీ ప్రతాపమును ప్రకటించుటకే సూర్యుడు ఉదయించుచున్నాడు. మీ భుజబలమును నిరూపించుటకే ఈ ధనుర్భంగము చాటింపబడినది."- తమ్ముని వచనములకు శ్రీరాముడు దరహాసితుడయ్యెను. శ్రీరాముడు సహజముగా నిత్యపవిత్రుడైనను శౌచ స్నానాదులను ఆచరించెను. అనుష్ఠానానంతరము గురుపాదములకు ప్రణమిల్లెను. జనక మహారాజు తనపురోహితుడైన శతానందుని విశ్వామిత్రునికడకు పంపెను. జనకుని విన్నపమును అతడు మునికి వినిపించెను. విశ్వామిత్రుడు సంతుష్టుడై సోదరులిద్దఱిని తన యొద్దకు పిలిచెను. (చౌ॥ 1-5)

దో-సతానంద పద బంది ప్రభు, బైఠే గుర పహిఀ జాఇ ।
చలహు తాత ముని కహేఉ తబ, పఠవా జనక బోలాఇ ॥ 239 ॥

శ్రీరాముడు శతానందులకు నమస్కరించి, గురువునొద్ద కూర్చొనెను. అప్పుడు విశ్వామిత్రుడు "నాయనా! పద. జనక మహారాజు పిలువనంపినాడు"- అనియనెను. (దో॥ 239)

మాసపారాయణము-ఎనిమిదవ విరామము
నవాహ్నికపారాయణము-రెండవ విరామము

శివ ధనుర్భంగము

చౌ- సీయ స్వయంబరు దేఖిఅ జాఈ। ఈసు కాహి ధౌ(దేఇ బడాఈ ॥
లఖన కహా జస భాజను సోఈ। నాథ కృపా తవ జాపర హోఈ ॥ 1 ॥
హరషే ముని సబ సుని బర బానీ। దీన్హి అసీస సబహిఁ సుఖు మానీ ॥
పుని మునిబృంద సమేత కృపాలా। దేఖన చలే ధనుషమఖ సాలా ॥ 2 ॥
రంగభూమి ఆఏ దోఉ భాఈ। అసి సుధి సబ పురబాసిన్హ పాఈ ॥
చలే సకల గృహ కాజ బిసారీ। బాల జుబాన జరఠ నర నారీ ॥ 3 ॥
దేఖీ జనక భీర భై భారీ। సుచి సేవక సబ లిఏ హఁకారీ ॥
తురత సకల లోగన్హ పహిఁ జాహూ। ఆసన ఉచిత దేహు సబ కాహూ ॥ 4 ॥

"మనము సీతాస్వయంవరమును చూడవలెను. భగవదనుగ్రహము ఎవరిపై ప్రసరించునో చూచెదము"- అని విశ్వామిత్రుడు పలుకగా లక్ష్మణుడు ఇట్లనెను. "ప్రభూ! మీకృప ఎవరిపై నుండునో వారే ఈ అదృష్టమునకు నోచుకొందురు."- లక్ష్మణుని ఈ మంచి మాటలను విని, సంతసించి, మునులు వారిని ఆశీర్వదించిరి. కృపానిధియైన శ్రీరాముడు మునులతోగూడి ధనుర్యాగశాలకు వెళ్లెను. సోదరులిద్దఱును రంగభూమికి వచ్చినట్లు తెలియగనే నగరమునందలి స్త్రీ పురుషులు, బాలురు, యువకులు, వృద్ధులు అందఱును తమ పనులనన్నింటిని విడిచిపెట్టి, అచటికి చేరిరి. ఆ మహాసమూహమునుగాంచి, జనకమహారాజు తనకు విశ్వాసపాత్రులైన సేవకులను బిలిచి, "మీరు వెంటనే సభకు వచ్చిన వారి నందఱిని ఉచితాసనములపై యథా యోగ్యముగ, కూర్చుండ బెట్టుడు"- అని చెప్పెను. (చౌ॥ 1-4)

దో- కహి మృదు బచన బినీత తిన్హ, బైఠారే నర నారి।
ఉత్తమ మధ్యమ నీచ లఘు, నిజ నిజ థల అనుహారి ॥ 240 ॥

ఆ సేవకులు వినయపూర్వకముగా మృదువచనములను బల్కుచు విచ్చేసిన వారినందఱిని (పెద్ద, చిన్న, ఉత్తమ, మధ్యమ తారతమ్యములను గమనించుచు) యథాయోగ్యముగ సుఖాసీనులను గావించిరి. (దో॥ 240)

చౌ- రాజకుఅఁర తెహి అవసర ఆఏ। మనహుఁ మనోహరతా తన ఛాఏ ॥
గునసాగర నాగర బర బీరా। సుందర స్యామల గౌర సరీరా ॥ 1 ॥
రాజ సమాజ బిరాజత రూరే। ఉడగన మహుఁ జను జుగ బిధు పూరే ॥
జిన్హ కేఁ రహీ భావనా జైసీ। ప్రభు మూరతి తిన్హ దేఖీ తైసీ ॥ 2 ॥
దేఖహిఁ రూప మహా రనధీరా। మనహుఁ బీర రసు ధరేఁ సరీరా ॥
డరే కుటిల నృప ప్రభుహి నిహారీ। మనహుఁ భయానక మూరతి భారీ ॥ 3 ॥
రహే అసుర ఛల ఛోనిప బేషా। తిన్హ ప్రభు ప్రగట కాల సమ దేఖా ॥
పురబాసిన్హ దేఖే దోఉ భాఈ। నర భూషన లోచన సుఖదాఈ ॥ 4 ॥

మూర్తీభవించిన సౌందర్యములాయనుననట్లు ఆ రాకుమారులు (రామలక్ష్మణులు)సభలో ఆసీనులైరి. వారి వన్నెచిన్నెలు సర్వాకర్షకములై ఒప్పుచుండెను. సద్గుణనిధులు, అస్త్రవిద్యావిశారదులు, మహావీరులు, ఐనట్టి, వారు తారాగణములమధ్య ఇద్దఱు చంద్రులవలె ఆ రాజసమూహములో ప్రకాశించిరి. సభలోని వారికందఱికిని వారివారి హృదయములలోని భావములకనుగుణముగా శ్రీరామచంద్రుడు కన్పట్టెను. శ్రీరామచంద్రప్రభువును రణధీరులైన రాజన్యులు ఆకృతిదాల్చినవీరరసముగా జూచిరి. కుటిలురు భయంకరమూర్తిగా గాంచి భీతిల్లిరి. మాఱువేషములలోనున్న రాక్షసులు ప్రభువును కాలయమునిగా గాంచిరి. నగరవాసులు ఆ ఇరువురు సోదరులను నేత్రానందకరులైన పురుషోత్తములనుగా దర్శించిరి. (చౌ॥ 1-4)

దో-నారి బిలోకహిఀ హరషి హియఀ, నిజ నిజ రుచి అనురూప ।
జను సోహత సింగార ధరి, మూరతి పరమ అనూప ॥ 241 ॥

స్త్రీలందఱును హర్షితహృదయలై తమతమ భావములననుసరించి, మూర్తీభవించిన శృంగార రసముగా గాంచిరి. (దో॥ 241)

చౌ-బిదుషన్హ ప్రభు బిరాటమయ దీసా । బహు ముఖ కర పగ లోచన సీసా ॥
జనక జాతి అవలోకహిఀ కైసేఀ । సజన సగే ప్రియ లాగహిఀ జైసేఀ ॥ 1 ॥
సహిత బిదేహ బిలోకహిఀ రానీ । సిసు సమ ప్రీతి న జాతి బఖానీ ॥
జోగిన్హ పరమ తత్త్వమయ భాసా । సాంత సుద్ధ సమ సహజ ప్రకాసా ॥ 2 ॥
హరిభగతన్హ దేఖే దోఉ భ్రాతా । ఇష్టదేవ ఇవ సబ సుఖ దాతా ॥
రామహి చితవ భాయఀ జెహి సీయా । సో సనేహ సుఖు నహిఀ కథనీయా ॥ 3 ॥
ఉర అనుభవతి న కహి సక సోఊ । కవన ప్రకార కహై కబి కోఊ ॥
ఏహి బిధి రహా జాహి జస భాఊ । తెహిఀ తస దేఖెఉ కోసలరాఊ ॥ 4 ॥

పండితులు ప్రభువును అనేకములైన ముఖములు, చేతులు, పాదములు, శిరస్సులు గల విరాట్ స్వరూపునిగా దర్శించిరి. జనకుని బంధువులు ఆయనను తమఆత్మీయునిగా తలపోసిరి. జనకుని రాణులు ఆయనను వాత్సల్య భావముతో బాలునిగా భావించిరి. వారిప్రీతి వర్ణనాతీతము. యోగులు శుద్ధ శాంతస్వరూపుడైన పరబ్రహ్మగా కనుగొనిరి. భక్తులు ఆయిరువురిని సుఖప్రదాతలైన తమ ఇష్టదేవతలుగా తలంచిరి. సీతాదేవి ఆ ప్రభువును అనిర్వచనీయప్రేమానందమూర్తిగా గాంచెను. ఆమె తనహృదయములోగలిగిన ప్రేమసుఖానుభూతిని ప్రకటింపలేక పోయెను. ఇంక కవియెట్లు ప్రకటింప గలడు? ఈ విధముగా వారందఱును ఆ కోసలరాకుమారుని తమతమ హృదయములలోని భావములకు అనురూపముగా దర్శించిరి. (చౌ॥ 1-4)

దో-రాజత రాజ సమాజ మహుఀ, కోసలరాజ కిసోర ।
సుందర స్యామల గౌర తన, బిస్వ బిలోచన చోర ॥ 242 ॥

శ్యామల, గౌరవర్ణ శరీరులైన ఆ అయోధ్యారాకుమారులు ఈ విధముగా అందఱిదృష్టిని ఆకట్టుకొని, సభలో విరాజిల్లిరి. (దో॥ 242)

చౌ- సహజ మనోహర మూరతి దోఊ। కోటి కామ ఉపమా లఘు సోఊ ॥
సరద చంద నిందక ముఖ నీకే। నీరజ నయన భావతే జీ కే ॥ 1 ॥
చితవని చారు మార మను హరనీ। భావతి హృదయ జాతి నహిఁ బరనీ ॥
కల కపోల శ్రుతి కుండల లోలా। చిబుక అధర సుందర మృదు బోలా ॥ 2 ॥
కుముదబంధు కర నిందక హాఁసా। భృకుటీ బికట మనోహర నాసా ॥
భాల బిసాల తిలక ఝలకాహీఁ। కచ బిలోకి అలి అవలి లజాహీఁ ॥ 3 ॥
పీత చౌతనీఁ సిరన్హి సుహాఈఁ। కుసుమ కలీఁ బిచ బీచ బనాఈఁ ॥
రేఖేఁ రుచిర కంబు కల గీవాఁ। జను త్రిభువన సుషమా కీ సీవాఁ ॥ 4 ॥

వారిమూర్తులు సహజమనోహరములైనవి. కోటిమన్మథుల సౌందర్యములుగూడ వారి అందచందములకు సాటిగావు. శరత్పూర్ణిమాచంద్రుడుగూడ వారిముందు దిగదుడుపే- వారికమల నయనశోభలు అందఱికిని మనోరంజకములాయెను. వారిచూపులు అందఱికిని ప్రీతికరములాయెను, అవి మన్మథునిగూడ మురిపించుచుండెను, అవి వర్ణనాతీతములు, కపోలముల నిగనిగలు మనోహరములు, కర్ణకుండలములు చంచలములు, చుబుకములు, పెదవులు మిక్కిలి మనోజ్ఞములు, పలుకులు అతిమధురములు, చిఱునవ్వులు చంద్రకిరణములను పరిహసించును, కనుబొమలు, నాసికలు, ఫాలతిలకములు పరమాకర్షణీయములు. నల్లనికేశపాశములు మధుపాళిని మరపించుచుండెను శిరోభూషణములైన పచ్చనిఉష్ణీషముల (పాగాల) మధ్య గల పూలనగిషీలు నేత్రానందకరములు. శంఖములవంటి కంఠసీమలపై అలరారు త్రిరేఖలు ముల్లోకముల సౌందర్యములకు పరాకాష్ఠగా నుండెను. (చౌ॥ 1-4)

దో- కుంజర మని కంఠా కలిత, ఉరన్హి తులసికా మాల।
బృషభ కంధ కేహరి ఠవని, బల నిధి బాహు బిసాల ॥ 243 ॥

వారి హృదయసీమలను గజముక్తామణుల సుందరహారములు, తులసీమాలలు అలంకరించి యుండెను. వారిభుజస్కంధములు వృషభములమూపురములవలె బలిష్ఠములై సమున్నతములై యుండెను. నిలబడియున్నప్పుడు వారు సింహకిశోరములవలె ధీరగంభీరులై యుండిరి. వారి బాహువులు దీర్ఘములు, బలిష్ఠములు. (దో॥ 243)

చౌ- కటి తూనీర పీత పట బాఁధేఁ। కర సర ధనుష బామ బర కాఁధేఁ ॥
పీత జగ్య ఉపబీత సుహాఏ। నఖ సిఖ మంజు మహాఛబి ఛాఏ ॥ 1 ॥
దేఖి లోగ సబ భఏ సుఖారే। ఎకటక లోచన చలత న తారే ॥
హరషే జనకు దేఖి దోఉ భాఈ। ముని పద కమల గహే తబ జాఈ ॥ 2 ॥
కరి బినతీ నిజ కథా సునాఈ। రంగ అవని సబ మునిహి దెఖాఈ ॥
జహఁ జహఁ జాహిఁ కుఅఁర బర దోఊ। తహఁ తహఁ చకిత చితవ సబు కోఊ ॥ 3 ॥
నిజ నిజ రుఖ రామహి సబు దేఖా। కోఉ న జాన కఛు మరము బిసేషా ॥
భలి రచనా ముని నృప సన కహేఊ। రాజాఁ ముదిత మహాసుఖ లహేఊ ॥ 4 ॥

తూణీరములు కటిప్రదేశములపై యుండెను. పీతాంబరములతో, చేతులవిల్లంబులతో, మెడలపై యజ్ఞోపవీతములతో, ఆ రాకుమారులు ఆపాదమస్తకము మధురాకృతులు గల్గియుండిరి. అచటి వారెల్లరు వారిని రెప్పవాల్చక చూడసాగిరి. జనకమహారాజు వారిని జూచి ముచ్చటపడుచు విశ్వామిత్రుని పాదములకు ప్రణమిల్లెను. అతడు మునికి శివధనుస్సుకథను వినిపించి, రంగభూమిని చూపించెను. ముద్దులొలుకు రాకుమారులు వెళ్లిన ప్రతిప్రదేశమునందును జనులు ఆశ్చర్యచకితులైచూడసాగిరి. శ్రీరాముడు తమనే చూచుచున్నట్లు అందఱును భావించిరి. ఈ రహస్యమెవ్వరికిని బోధపడలేదు. మునీశ్వరుడు రంగభూమిని మెచ్చుకొనెను. జనకుడు సంతుష్టుడాయెను. (చౌ॥ 1-4)

దో- సబ మంచన్హ తేఁ మంచు ఏక, సుందర బిసద బిసాల।
మునిసమేత దోఉ బంధు తహఁ, బైఠారే మహిపాల॥ **244** ॥

సమున్నత సుందర-ఆసనములపై జనకుడు మునిని, రామలక్ష్మణులను ఆసీనులుగా జేసెను. (దో॥ 244)

చౌ- ప్రభుహి దేఖి సబ నృప హియఁ హారే। జను రాకేస ఉదయ భఏఁ తారే॥
అసి ప్రతీతి సబ కే మన మాహీఁ। రామ చాప తోరబ సక నాహీఁ॥ **1** ॥
బిను భంజేహుఁ భవధను బిసాలా। మేలిహి సీయ రామ ఉర మాలా॥
అస బిచారి గవనహు ఘర భాఈ। జసు ప్రతాపు బలు తేజు గవాఁఈ॥ **2** ॥
బిహసే అపర భూప సుని బానీ। జే అబిబేక అంధ అభిమానీ॥
తోరెహుఁ ధనుషు బ్యాహు అవగాహా। బిను తోరేఁ కో కుఅఁరి బిఆహా॥ **3** ॥
ఏక బార కాలఉ కిన హోఊ। సియ హిత సమర జితబ హమ సోఊ॥
యహ సుని అపర మహిప ముసుకానే। ధరమసీల హరిభగత సయానే॥ **4** ॥

శ్రీరామచంద్రునిజూచిన రాజన్యులందఱును రాకాసుధాకరునిముందు తారకలవలె తేజోవిహీనులైరి. "శ్రీరాముడే ధనుర్భంగముగావించును. ఇందు సందేహము లేదు"- అని అందఱును విశ్వసించిరి. "శివధనుర్భంగవిషయముమాట ఎట్లున్నను సీతాదేవి శ్రీరాముని కంఠమున విజయమాలను అలంకరించుట తథ్యము. కావున కీర్తి, ప్రతాపము, బలము, తేజస్సు- అన్నింటిని మఱచిపోయి, మన ఇండ్లకు పోవుదము. రండు" అని కొందఱు తమనిశ్చితభావములను ప్రకటించిరి. వారి మాటలను విని, అవివేకులు, అజ్ఞానాంధులు, దురభిమానులు ఐన మఱికొందఱు రాజులు వారిని పరిహాసముచేయుచు "ధనుర్భంగము కావించినను శ్రీరామునివివాహము సీతతో జరుగుట అసంభవము. ధనుర్భంగము కానిచో అది యెట్లు జరుగును? కాల యముడే వచ్చి ఎదిరించినను అతనితో పోరుసల్పుటకు మేము సిద్ధము"- అని పల్కిరి. ఆ మూర్ఖులను జూచి, ధర్మశీలురు, హరిభక్తులైన రాజులు నవ్వుకొనిరి. (చౌ॥ 1-4)

సో- సీయ బిఆహబి రామ, గరబ దూరి కరి నృపన్హ కే।
జీతి కో సక సంగ్రామ, దసరథ కే రనబాఁకురే॥ **245** ॥

వారు (ఆ సజ్జనులు) పలికిరి. "ఈ రాజులగర్వములనణచి శ్రీరాముడు సీతను తప్పకుండా పెండ్లియాడును. రణధీరులైన దశరథకుమారులను యుద్ధములో ఎదుర్కొని జయింపగల వారెవ్వరు? (సో॥ 245)

చౌ- బ్యర్థ మరహు జని గాల బజాఈ। మన మోదకన్హి కి భూఖ బుతాఈ ॥
సిఖ హమారి సుని పరమ పునీతా। జగదంబా జానహు జియఁ సీతా ॥ 1 ॥
జగత పితా రఘుపతిహి బిచారీ। భరి లోచన ఛబి లేహు నిహారీ ॥
సుందర సుఖద సకల గున రాసీ। ఏ దోఉ బంధు సంభు ఉర బాసీ ॥ 2 ॥
సుధా సముద్ర సమీప బిహాఈ। మృగజలు నిరఖి మరహు కత ధాఈ ॥
కరహు జాఇ జా కహుఁ జోఇ భావా। హమ తౌ ఆజు జనమ ఫలు పావా ॥ 3 ॥
అస కహి భలే భూప అనురాగే। రూప అనూప బిలోకన లాగే ॥
దేఖహిఁ సుర నభ చఢే బిమానా। బరషహిఁ సుమన కరహిఁ కల గానా ॥ 4 ॥

వ్యర్థ ప్రేలాపనలతో ప్రాణములను పోగొట్టుకొనవద్దు. ఊహాజనిత మధురపదార్థములతో ఆకలి తీరదు. మా పవిత్ర సూచనను పాటించి, సీతాదేవిని సాక్షాత్తు లోకమాతగా శ్రీరామచంద్రుని జగత్ పితగా ఎఱుంగుడు. ఆయన సౌందర్యమును కన్నులార ఆస్వాదింపుడు. సుందరులు, సుఖప్రదాయకులు సద్గుణసంపన్నులు ఐన రామలక్ష్మణులు ఎల్లప్పుడును శివుని హృదయములో నివసింతురు. ప్రక్కనే ఉన్న (సమీపముననేయున్న) అమృత సాగరమును వదలి ఎండమావులకై పరుగెత్తుచు ఏల మరణించెదరు? అనగా జగజ్జననియైన సీతాదేవిని వ్యర్థముగా ఏలకోరెదరు? సరే మీ ఇష్టమువచ్చినట్లు ప్రవర్తింపుడు. మేము మాత్రము మా జన్మలు ధన్యమైనట్లు తలంచెదము."- ఈవిధముగా పలికి, సజ్జనులైన ఆ రాజులు భక్తి తత్పరులై రాముని అనుపమసౌందర్యమును తనివితీరగ్రోలిరి. దేవతలు ఆకాశమున విమానములలో నుండి ఈ దృశ్యమును గాంచుచు పుష్పవృష్టిని గురిపించిరి. మధురగానములను వినిపించిరి. (చౌ॥ 1-4)

దో-జాని సుఅవసరు సీయ తబ, పఠఈ జనక బోలాఇ।
చతుర సఖీఁ సుందర సకల, సాదర చలీఁ లవాఇ ॥ 246 ॥

ఇదియే సరియైనసమయమని భావించి, జనకుడు సీతాదేవిని పిలువనంపెను. ఆమెను సుందరీమణులైన చెలులు స్వయంవరమునకు తోడ్కొని వచ్చిరి. (దో॥ 246)

చౌ- సియ సోభా నహిఁ జాఇ బఖానీ। జగదంబికా రూప గున ఖానీ ॥
ఉపమా సకల మోహి లఘు లాగీఁ। ప్రాకృత నారి అంగ అనురాగీఁ ॥ 1 ॥
సియ బరనిఅ తేఇ ఉపమా దేఈ। కుకబి కహాఇ అజసు కో లేఈ ॥
జౌఁ పటతరిఅ తీయ సమ సీయా। జగ అసి జుబతి కహాఁ కమనీయా ॥ 2 ॥
గిరా ముఖర తన అరధ భవానీ। రతి అతి దుఖిత అతను పతి జానీ ॥
బిష బారునీ బంధు ప్రియ జేహీ। కహిఅ రమాసమ కిమి బైదేహీ ॥ 3 ॥
జౌఁ ఛబి సుధా పయోనిధి హోఈ। పరమ రూపమయ కచ్ఛపు సోఈ ॥
సోభా రజు మందరు సింగారూ। మథై పాని పంకజ నిజ మారూ ॥ 4 ॥

జగజ్జననియైన సీతాదేవిసౌందర్యము వర్ణనాతీతము. ఆమె సద్గుణసౌందర్యరాశి. సామాన్య స్త్రీలను వర్ణించు సందర్భమున ఉపయోగింపబడు ఉపమానములెవ్వియును ఆమె విషయమున పనికిరావు. ఈ ఉపమానములతో

సీతాదేవిని వర్ణించి, ఎవరు 'కుకవి'గా అపకీర్తిపాలగుదురు? వేఱొక స్త్రీతో పోల్చుదమనిన ప్రపంచమున అట్టి మఱియొకసౌందర్యవతి లేనేలేదు. సరస్వతీదేవి ఎక్కువగా మాట్లాడునది. భవాని అర్ధాంగిని, అనగా సగము స్త్రీ సగము పురుషుడు. మన్మథునిభార్య రతీదేవి తన భర్త 'అనంగుడు' అగుటచే విచారగ్రస్తయై యున్నది. విషము, మదిరలకు తోబుట్టువైన లక్ష్మీదేవితో ఈమెను పోల్చుట తగదు. లావణ్యమను అమృత సాగరమును పరమసౌందర్య మనెడి కూర్మమును కుదురుగా జేసి, శోభను త్రాడుగా జేసి, శృంగారరసమును మందరపర్వతముగా జేసి, మన్మథుడు స్వయముగా మథించినచో- (చౌ॥ 1-4)

దో-ఎహి బిధి ఉపజై లచ్ఛి జబ, సుందరతా సుఖ మూల ।
తదపి సకోచ సమేత కబి, కహహిం సీయ సమతూల ॥ 247 ॥

అట్టి మథనమువలన శృంగారదేవతయైన లక్ష్మీదేవి ఉద్భవించినను ఆమె కూడ సీతాదేవికి సాటిరాదు. అనగా లావణ్య పరమ సౌందర్య శోభాశృంగారముల మధురాకృతియే సీతాదేవి. (దో॥ 247)

చౌ- చలీం సంగ లై సఖీం సయానీ । గావత గీత మనోహర బానీ ॥
సోహ నవల తను సుందర సారీ । జగత జనని అతులిత ఛబి భారీ ॥ 1 ॥
భూషన సకల సుదేస సుహాఏ । అంగ అంగ రచి సఖిన్హ బనాఏ ॥
రంగభూమి జబ సియ పగు ధారీ । దేఖి రూప మోహే నర నారీ ॥ 2 ॥
హరషి సురన్హ దుందుభీం బజాఈం । బరసి ప్రసూన అపఛరా గాఈం ॥
పాని సరోజ సోహ జయమాలా । అవచట చితఏ సకల భుఆలా ॥ 3 ॥
సీయ చకిత చిత రామహి చాహా । భఏ మోహబస సబ నరనాహా ॥
ముని సమీప దేఖే దోఉ భాఈ । లగే లలకి లోచన నిధి పాఈ ॥ 4 ॥

చతురలైన ఆమెసఖులు మధురగీతములను గానముచేయుచు ఆమెవెంట నడిచిరి. అందమైనవినూత్నవస్త్రములతో సుశోభితయైన జగజ్జనని (సీతమ్మ) నిరుపమానసౌందర్యరాశిగా శోభిల్లుచుండెను. సఖులచే సర్వాలంకారభూషితయై ఆమె అలరారుచుండెను. సీతాదేవి స్వయంవరసభలో అడుగిడినంతనే ఆమెదివ్యసౌందర్యశోభలకు స్త్రీపురుషులెల్లరును ముగ్ధులైరి. దేవతలు పరమానందముతో దుందుభులు మ్రోగించిరి. అప్సరసలు గీతములను ఆలపించుచు పుష్పవృష్టిగురిపించిరి. సీతాదేవికరకమలములయందు జయమాల శోభిల్లుచుండెను. ఆమె ఒక్కసారి సభలోని రాజన్యులనందఱిని పరికించి చూచెను. ఆమెచకితచిత్తము తహతహపాటుతో కేవలము శ్రీరాముని దర్శనమునకై ఆరాటపడసాగెను. రాజులందఱును మోహవివశులైరి. ముని ప్రక్కన ఆసీనులైయున్న రామలక్ష్మణులను జూచి, ఆమెనేత్రములు నిధినిగాంచినట్లు ఆనందపరవశమైనవి. (ఆ చూపులు అచటి నుండి మఱలిరాలేదు.) (చౌ॥ 1-4)

దో-గురజన లాజ సమాజు బడ, దేఖి సీయ సకుచాని ।
లాగి బిలోకన సఖిన్హ తన, రఘుబీరహి ఉర ఆని ॥ 248 ॥

సీతాదేవి గురుజనుల యెదుట ఇతర సదస్యుల సమ్ముఖమున సిగ్గు పడినదై, శ్రీరాముని తదేక దృష్టితో గాంచుటకు సంకోచించి, ఆయనరూపమును తనహృదయమునందే నిల్పుకొని, సఖులవైపు తిరిగెను. (దో॥ 248)

చౌ- రామ రూపు అరు సియ ఛబి దేఖేం। నర నారిన్హ పరిహారీం నిమేషేం ॥
సోచహిం సకల కహత సకుచాహీం। బిధి సన బినయ కరహిం మన మాహీం ॥ 1 ॥
హరు బిధి బేగి జనక జడతాఈ। మతి హమారి అసి దేహి సుహాఈ ॥
బిను బిచార పను తజి నరనాహూ। సీయ రామ కర కరై బిబాహూ ॥ 2 ॥
జగు భల కహిహి భావ సబ కాహూ। హఠ కీన్హేం అంతహుం ఉర దాహూ ॥
ఏహిం లాలసాం మగన సబ లోగూ। బరు సాంవరో జానకీ జోగూ ॥ 3 ॥
తబ బందీజన జనక బోలాఏ। బిరిదావలీ కహత చలి ఆఏ ॥
కహ నృపు జాఇ కహహు పన మోరా। చలే భాట హియం హరషు న థోరా ॥ 4 ॥

సభాసదులందఱును సీతారాములరూపవైభవములను రెప్పలార్పక చూడసాగిరి. వారు తమఆనందములను బయటికి ప్రకటింపక మనస్సులలోనే పదిలపఱచుకొనిరి. పిదప వారు బ్రహ్మదేవుని గూర్చి లోలోన ఇట్లు ప్రార్థించిరి. "ఓ విధాతా! జనకుడు పట్టుదలను వీడి, సముచితముగా ప్రవర్తించుగాక. తనప్రతిజ్ఞను ప్రక్కనబెట్టి నిస్సంకోచముగా సీతాదేవిని శ్రీరామునకిచ్చి, వివాహము చేయుగాక. ఇదియే సరియైన విధానము. అపుడు జనకుడు అందఱి మన్ననలను అందుకొనును. లేక అతడు పట్టుదలను వీడనిచో పశ్చాత్తాపపడక తప్పదు." అందఱును ఇట్లే అభిప్రాయపడుచుండిరి. జానకీరమణికి ఈ శ్యామ సుందరుడే తగిన వరుడని భావించుచుండిరి. రాజు వందిమాగధులను పిలిపింపగా వారు ఆయనకీర్తిని పొగడుచు వచ్చిరి. రాజు "మీరు వెళ్లి నా ప్రతిజ్ఞను చాటుడు" అని వారిని ఆదేశించెను. వారు సంతోషముతో వెళ్లిరి. (చౌ॥ 1-4)

దో- బోలే బందీ బచన బర, సునహు సకల మహిపాల।
పన బిదేహ కర కహహిం హమ, భుజా ఉఠాఇ బిసాల ॥ 249 ॥

వారు గంభీరముగా ఇట్లు పలికిరి. "ఓ రాజులారా! మేము జనకమహారాజుగారి దృఢప్రతిజ్ఞను ఎలుగెత్తి చాటుచున్నాము. (దో॥ 249)

చౌ- నృప భుజబలు బిధు సివధను రాహూ। గరుఅ కఠోర బిదిత సబ కాహూ ॥
రావను బాను మహాభట భారే। దేఖి సరాసన గవంహిం సిధారే ॥ 1 ॥
సోఇ పురారి కోదండు కఠోరా। రాజ సమాజ ఆజు జోఇ తోరా ॥
త్రిభువన జయ సమేత బైదేహీ। బినహిం బిచార బరఇ హఠి తేహీ ॥ 2 ॥
సుని పన సకల భూప అభిలాషే। భటమానీ అతిసయ మన మాఖే ॥
పరికర బాంధి ఉఠే అకులాఈ। చలే ఇష్టదేవన్హ సిర నాఈ ॥ 3 ॥
తమకి తాకి తకి సివధను ధరహీం। ఉఠఇ న కోటి భాంతి బలు కరహీం ॥
జిన్హ కే కఛు బిచారు మన మాహీం। చాప సమీప మహీప న జాహీం ॥ 4 ॥

రాజులభుజబలమనెడి చంద్రునకు ఈ శివధనుస్సు ఒక రాహువువంటిది. ఇది 'బరువైనది, కఠినమైనది' అను విషయమును ఎల్లరును ఎఱుగుదురు. మహాబలశాలురైన రావణుడు, బాణాసురుడు గూడ, దీనిని గాంచి, వెంటనే

తిన్నగా నిష్క్రమించిరి. సాటిలేని ఈ శివధనుస్సును ఈ సభలో భంగము చేసిన వానిని జనకసుత వరించును. అతడు త్రిభువనవిజేతయే యగును." ఈ రాజప్రతిజ్ఞను విని, రాజన్యులెల్లరును పేరాసకులోనైరి. మనస్సులలో ఆరాటముతో దురభిమానులైన ఈర్ష్యాళువులు నడుము బిగించి, తమ ఇష్ట దైవములను స్మరించుకొనుచు ముందుకు రాసాగిరి. వారు ఆవేశముతో శివధనుస్సు వైపు చూచిరి. దానిపై దృష్టిని నిలిపి, బలమునంతయును ఉపయోగించుచు దానిని ఎత్తుటకు ప్రయత్నించిరి. కాని అది కదలనైన కదలలేదు. వివేకవంతులైన కొందఱు ఆ ధనుస్సుచాయలకే వెళ్లలేదు. (చౌ॥ 1-4)

దో-తమకి ధరహిఁ ధను మూఢ నృప, ఉఠఇ న చలహిఁ లజాఇ ।
మనహుఁ పాఇ భట బాహుబలు, అధికు అధికు గరుఆఇ ॥ 250 ॥

మూర్ఖులైన రాజులు తమకముతో ధనుస్సును తాకు చుండిరి. కాని దానిని కదలింప లేక సిగ్గుతో తలవంచుకొని, వెనుకకు మఱలుచుండిరి. ఆ యోధుల బాహుబలములను గ్రహించి, ఆ ధనుస్సు ఇంకను బరువెక్కుచున్నట్లు ఉండెను. (దో॥ 250)

చౌ- భూప సహస దస ఏకహి బారా । లగే ఉఠావన టరఇ న టారా ॥
డగఇ న సంభు సరాసను కైసేఁ । కామీ బచన సతీ మను జైసేఁ ॥ 1 ॥
సబ నృప భఏ జోగు ఉపహాసీ । జైసేఁ బిను బిరాగ సన్యాసీ ॥
కీరతి బిజయ బీరతా భారీ । చలే చాప కర బరబస హారీ ॥ 2 ॥
శ్రీహత భఏ హారి హియఁ రాజా । బైఠే నిజ నిజ జాఇ సమాజా ॥
నృపన్హ బిలోకి జనకు అకులానే । బోలే బచన రోష జను సానే ॥ 3 ॥
దీప దీప కే భూపతి నానా । ఆఏ సుని హమ జో పను ఠానా ॥
దేవ దనుజ ధరి మనుజ సరీరా । బిపుల బీర ఆఏ రనధీరా ॥ 4 ॥

పిదప పదివేల మంది రాజన్యులు ఒక్కుమ్మడిగా ఆ ధనువును కదలింప ప్రయత్నించిరి. కాని వారి ప్రయత్నములెల్లను వమ్మయ్యెను. కాముకునిఇచ్ఛకపుమాటలు పతివ్రతమనస్సును చలింపజేయజాలనట్లు వారిబలములు శివధనుస్సును కదలింప లేకపోయెను. వైరాగ్యము లేని సన్యాసి వలె వారందఱును నవ్వులపాలైరి. వారు తమకీర్తిని, విజయమును, వీరత్వమును ధనుస్సునకప్పగించి, నిస్సహాయ స్థితిలో వెనుకకు మఱలిరి. రాజన్యులందఱును పరాజితులై నిరాశానిస్పృహలతో తమ తమ స్థానములకు చేరి చతికిలబడిరి. వారిని జూచి జనకమహారాజు కోపముతో పలికెను. "మేము చేసిన ప్రతిజ్ఞను విని, ప్రపంచము యొక్క నలుమూలలనుండి పెక్కుమంది రాజులు విచ్చేసిరి. దేవతలు, దైత్యులు గూడ మానవాకారములతో వచ్చినారు. వేతే వీరులు, యోధులు గూడ విచ్చేసిరి. (చౌ॥ 1-4)

దో-కుఅఁరి మనోహర బిజయ బడి, కీరతి అతి కమనీయ ।
పావనిహార బిరంచి జను, రచెఉ న ధను దమనీయ ॥ 251 ॥

మనోహారిణియైన కన్యకామణిని, అఖండవిజయమును, శాశ్వత కీర్తిని పొందదగిన మహావీరుని బ్రహ్మ ఇంత వఱకు సృష్టింపనే లేదని నాకనిపించుచున్నది. అట్లే అమోఘమైన ఈ ధనుస్సును, దీనిని భంగపఱచగలవీరుని

బ్రహ్మ సృష్టింపలేదు, సృష్టింపలేడు. అంతరార్థమేమనగా బ్రహ్మ సృష్టికి అతీతుడైన శ్రీరాముడు మాత్రమే శివధనుర్భంగముగావించి, మనోహారిణియైన కన్యకామణిని, అఖండ విజయమును, శాశ్వత కీర్తిని పొందగలడు. (దో॥ 251)

చౌ- కహహు కాహి యహు లాభు న భావా । కాహుఁ న సంకర చాప చఢావా ॥
రహఉ చఢాఉబ తోరబ భాఈ । తిలు భరి భూమి న సకే ఛడాఈ ॥ 1 ॥
అబ జని కోఉ మాఖై భట మానీ । బీర బిహీన మహీ మైఁ జానీ ॥
తజహు ఆస నిజ నిజ గృహ జాహూ । లిఖా న బిధి బైదేహి బిబాహూ ॥ 2 ॥
సుకృతు జాఇ జౌఁ పను పరిహరఊఁ । కుఅఁరి కుఆరి రహఉ కా కరఊఁ ॥
జౌఁ జనతేఉఁ బిను భట భుబి భాఈ । తౌ పను కరి హోతేఉఁ న హఁసాఈ ॥ 3 ॥
జనక బచన సుని సబ నర నారీ । దేఖి జానకిహి భఏ దుఖారీ ॥
మాఖే లఖను కుటిల భఇఁ భౌఁహేఁ । రదపట ఫరకత నయన రిసౌఁహేఁ ॥ 4 ॥

జనకుడు ఇంకను ఇట్లు వచించెను. "ఈ బహుమతులకై ఆశపడినవారు ఎవ్వరు? కాని ఎవ్వరూ శివధనుస్సును ఎక్కుపెట్టలేకపోయిరి. ఎక్కుపెట్టుట, విఱుచుట వేరే సంగతులు. వాటిని అటు ఉండనిండు కాని ధనుస్సును వారెవ్వరునూ ఇసుమంతయును కదలింపలేకపోయిరి. పృథ్విలో వీరుడైన వాడు ఒక్కడూలేడని నేను భావించినచో అభిమానము ఉన్నవాడెవ్వడును తప్పుగా తలంపరాదు. మీ ఆశలనన్నింటిని వదలుకొని, గృహోన్ముఖులు కండు. సీతావివాహమును బ్రహ్మ నిర్ణయింపలేదేమో? (సీతమ్మ బ్రహ్మ సృష్టికాదుగదా!) నేను నా ప్రతిజ్ఞను విరమించుకొన్నచో నా పుణ్యమును కోల్పోవుదును. ఇప్పుడు నేను చేయవలసినదేమి? రాజకుమారి కన్యగానే మిగులును. రాజన్యులారా! ఈ భూమిపై వీరులే లేరని తెలిసియున్నచో నేను ఈ ప్రతిజ్ఞను చేయకయే యుందును. ఇట్లు నవ్వులపాలు కాకపోవుదును." జనకుని మాటలు వినిన స్త్రీపురుషులందఱును జానకివైపు జూచి విచారగ్రస్తులైరి. కాని లక్ష్మణుడు కోపావేశమును అణచుకొనలేకపోయెను. అతని భ్రుకుటి ముడివడెను. పెదవులు వణికెను. కన్నులు నిప్పులు రాల్చెను. (చౌ॥ 1-4)

దో-కహి న సకత రఘుబీర డర, లగే బచన జను బాన ।
నాఇ రామ పద కమల సిరు, బోలే గిరా ప్రమాన ॥ 252 ॥

జనకుని మాటలు బాణములవలె ఆతని హృదయమున గ్రుచ్చుకొన్నను రామునకు భయపడి ఏమియు మాటాడక మిన్నకుండెను. కాని చివరకు శ్రీరాముని పాదపద్మములకు ప్రణమిల్లి, దృఢముగా పల్కెను. (దో॥ 252)

చౌ- రఘుబంసిన్హ మహుఁ జహఁ కోఉ హోఈ । తేహిఁ సమాజ అస కహఇ న కోఈ ॥
కహీ జనక జసి అనుచిత బానీ । బిద్యమాన రఘుకులమని జానీ ॥ 1 ॥
సునహు భానుకుల పంకజ భానూ । కహఉఁ సుభాఉ న కఛు అభిమానూ ॥
జౌఁ తుమ్హారి అనుసాసన పావౌఁ । కందుక ఇవ బ్రహ్మాండ ఉఠావౌఁ ॥ 2 ॥
కాచే ఘట జిమి డారౌఁ ఫోరీ । సకఉఁ మేరు మూలక జిమి తోరీ ॥
తవ ప్రతాప మహిమా భగవానా । కో బాపురో పినాక పురానా ॥ 3 ॥

నాథ జాని అస ఆయసు హోఊ। కౌతుకు కరౌఁ బిలోకిఅ సోఊ ॥
కమలనాల జిమి చాప చఢావౌఁ। జోజన సత ప్రమాన లై ధావౌఁ ॥ 4 ॥

రఘువంశమణియైన శ్రీరామచంద్రుడు ఈ సభలోనే విరాజిల్లుచున్నాడని తెలిసియు జనకుడు ఇట్లు మాట్లాడుట అనుచితము. సభలో రఘువంశజాడైన వాడెవ్వడున్నను ఇట్లు మాట్లాడనే రాదు. ఓ సూర్యవంశతిలకా! నా అభిమానముతో గాక సహజముగానే పలుకుచున్నాను. మీరు అనుమతించినచో ఈ బ్రహ్మాండమునే బంతివలె ఎత్తగలను. (ఆదిశేషుడు గదా!) దానినొక మట్టికుండనువలె పగులగొట్టగలను కూడ. మేరుపర్వతమునుగూడ ముల్లంగివలె ముక్కలు ముక్కలు చేయగలను. ఈ ప్రాతధనుస్సు ఒక లెక్కా? ప్రభూ! నాకాజ్ఞయిందు నేను చేయు అద్భుతములను తిలకింపుడు. తామరతూడునువలె ఈ ధనుస్సును వంచి, దానిని చేతబట్టి నూఱుయోజనములు పరుగెత్తగలను. (చౌ॥ 1-4)

దో- తోరౌఁ ఛత్రక దండ జిమి, తవ ప్రతాప బల నాథ !।
జౌఁ న కరౌఁ ప్రభు పద సపథ, కర న ధరౌఁ ధను భాథ ॥ 253 ॥

ప్రభూ! మీ ప్రతాప ప్రభావములవలన నేను ఈ ధనుస్సును పుట్టగొడుగును వలె విరిచి వైచెదను. అట్లు చేయనిచో నేను ధనుర్బాణములనే ధరింపనని మీ పాదములపై ఒట్టు పెట్టుకొని చెప్పుచున్నాను. (దో॥ 253)

చౌ- లఖన సకోప బచన జే బోలే। డగమగాని మహి దిగ్గజ డోలే ॥
సకల లోగ సబ భూప డెరానే। సియ హియఁ హరషు జనకు సకుచానే ॥ 1 ॥
గుర రఘుపతి సబ ముని మన మాహీఁ। ముదిత భఏ పుని పుని పులకాహీఁ ॥
సయనహిఁ రఘుపతి లఖను నెవారే। ప్రేమ సమేత నికట బైఠారే ॥ 2 ॥
బిస్వామిత్ర సమయ సుభ జానీ। బోలే అతి సనేహమయ బానీ ॥
ఉఠహు రామ భంజహు భవచాపా। మేటహు తాత జనక పరితాపా ॥ 3 ॥
సుని గురు బచన చరన సిరు నావా। హరషు బిషాదు న కఛు ఉర ఆవా ॥
ఠాఢే భఏ ఉఠి సహజ సుభాఏఁ। ఠవని జుబా మృగరాజు లజాఏఁ ॥ 4 ॥

లక్ష్మణుని ఈ మాటలకు పృథ్వి కంపించెను. దిగ్గజములు గడగడలాడెను. అక్కడ నున్నవారితోగూడ రాజన్యులెల్లరును భయభ్రాంతులైరి. సీతాదేవి సంతోషపడెను. జనకుడు సిగ్గుపడెను. శ్రీరాముడును, విశ్వామిత్రాది మునీశ్వరులును ప్రశాంత చిత్తులై, పులకిత గాత్రులైరి. శ్రీరాముడు సంజ్ఞతో లక్ష్మణుని నివారించి, ప్రేమతో తన ప్రక్కన కూర్చొన జేసెను. ఇది సరియైన సమయమని గ్రహించి, విశ్వామిత్రుడు ప్రేమతో "రామా! లెమ్ము శివధనుర్భంగముగావింపుము. నాయనా! జనకరాజు విచారమును తొలగింపుము"- అని పలికెను. గురునాజ్ఞను వినినంతనే శ్రీరాముడు ఆయనకు పాదాభివందనమాచరించెను. ఆ రాముని మనస్సులో శోకముగాని, హర్షముగాని లేవు. సహజమైన శాంత స్వభావముతో శౌర్యమున సింహకిశోరమును మించుచు లేచి నిలబడెను.(1) (చౌ॥ 1-4)

1. అలకలల్లలాడగగని ఆరాణ్ముని యెటు పొంగెనో?
చెలువుమీఱగను మారీచుని మదమణచెడువేళ ॥ అలక ॥
ముని కనుసైగ దెలిసి శివధనువును విరిచెడి సమయమున
త్యాగరాజనినుతుని మోమున రంజిల్లు ॥ అలక ॥ (త్యాగరాజ)

దో-ఉదిత ఉదయగిరి మంచ పర, రఘుబర బాలపతంగ ।
బికసే సంత సరోజ సబ, హరషే లోచన భృంగ ॥ 254 ॥

ప్రభాతసూర్యుడు ఉదయాద్రిని అధిరోహించినట్లు శ్రీరాముడు ఎత్తైనపీఠమును ఎక్కగనే సజ్జనులముఖకమలములు వికసించినవి. వారి చూపులు అనెడి తుమ్మెదలు హర్షోల్లాసములను ప్రదర్శించినవి. (దో॥ 254)

చౌ-నృపన్హ కేరి ఆసా నిసి నాసీ । బచన నఖత అవలీ న ప్రకాసీ ॥
మానీ మహిప కుముద సకుచానే కపటీ భూప ఉలూక లుకానే ॥ 1 ॥
భఏ బిసోక కోక ముని దేవా । బరిసహిఁ సుమన జనావహిఁ సేవా ॥
గుర పద బంది సహిత అనురాగా । రామ మునిన్హ సన ఆయసు మాగా ॥ 2 ॥
సహజహిఁ చలే సకల జగ స్వామీ । మత్త మంజు బర కుంజర గామీ ॥
చలత రామ సబ పుర నర నారీ । పులక పూరి తన భఏ సుఖారీ ॥ 3 ॥
బంది పితర సుర సుకృత సఁభారే । జౌఁ కఛు పున్య ప్రభాఉ హమారే ॥
తౌ సివధను మృనాల కీ నాఈఁ । తోరహుఁ రాము గనేస గోసాఈఁ ॥ 4 ॥

రాజుల ఆశానిశీధులు అంతరించెను. వారివచనములు నక్షత్రములవలె నిస్తేజములాయెను. గర్విష్ఠులైన రాజులు కలువలవలె ముడుచుకొని పోయిరి. కపటులైన రాజులు దివాంధముల (గుడ్ల గూబల) వలెదాగుకొనిరి. మునులు, దేవతలు చక్రవాకములవలె సంతసించి, పుష్ప వృష్టిని గురిపించిరి. శ్రీరాముడు భక్తిశ్రద్ధలతో గురువునకు ప్రణమిల్లి, మునులఆజ్ఞకై ప్రార్థించెను. జగన్నాథుడైన శ్రీరామచంద్రుడు శ్రేష్ఠమైన మదపుటేనుగువలె తనసహజగమనముతో నడిచెను. పురజనులు పులకితగాత్రులైరి. వారు తమపూర్వసత్కార్యములను తలంచుకొని, పితరులకును, దేవతలకును వందనములాచరించి, ఇట్లు ప్రార్థించిరి. "ఓ గణేశా! మా పూర్వపుణ్యఫలమేమాత్రమైనను ఉన్నచో శ్రీరాముడు శివధనుస్సును ఒక తామరతూడునువలె భంగపఱచుగాక." (చౌ॥ 1-4)

దో-రామహి ప్రేమ సమేత లఖి, సఖిన్హ సమీప బోలాఇ ।
సీతా మాతు సనేహ బస, బచన కహఇ బిలఖాఇ ॥ 255 ॥

వాత్సల్యపూర్వకముగా శ్రీరామచంద్రునిజూచుచు సఖులను తనయొద్దకు పిలిచి, సీతాదేవి యొక్క తల్లియైన సునయనాదేవి స్నేహవశమున వికల మనస్కురాలై పలికెను. (దో॥ 255)

చౌ-సఖి సబ కౌతుకు దేఖనిహారే । జేఉ కహావత హితూ హమారే ॥
కోఉ న బుఝాఇ కహఇ గుర పాహీఁ । ఏ బాలక అసి హఠ భలి నాహీఁ ॥ 1 ॥
రావన బాన ఛుఆ నహిఁ చాపా । హారే సకల భూప కరి దాపా ॥
సో ధను రాజకుఅఁర కర దేహీఁ । బాల మరాల కి మందర లేహీఁ ॥ 2 ॥
భూప సయానప సకల సిరానీ । సఖి బిధి గతి కఛు జాతి న జానీ ॥
బోలీ చతుర సఖీ మృదు బానీ । తేజవంత లఘు గనిఅ న రానీ ॥ 3 ॥

కహఁ కుంభజ కహఁ సింధు అపారా । సోషేఉ సుజసు సకల సంసారా ॥
రబి మండల దేఖత లఘు లాగా । ఉదయఁ తాసు తిభువన తమ భాగా ॥ 4 ॥

"సఖులారా! అందఱును వినోదముగా చూచుచున్నారేమి? మన మేలుగోరువారెవ్వరైనను విశ్వామిత్రునితో చెప్పినచో బాగుగానుండును. ఈ ఘోరమైన శివధనుస్సును ఎక్కుపెట్టుమని ముద్దులొలుకు ఈ పసిబాలుని ఆజ్ఞాపించుట వాంఛనీయముగాదు. రావణుడు, బాణాసురుడు గూడ ఈ శివధనుస్సును తాకలేకపోయిరి. బీరములుపలికినరాజులెల్లరును తోకలుముడిచిరి. అట్టి మహాధనుస్సును ఈ రాకుమారునిచేతులలో పెట్టుచున్నారు. బాలమరాళము మందరగిరిని మోయగలదా? రాజుగారి బుద్ధి కౌశలము అడుగంటినది. విధాత సంకల్పము ఎట్లున్నదో?"- ఒక తెలివిగల సఖి ఇట్లు పలికెను." మహారాణీ! తేజోవంతుల విషయములో వయస్సును చూడరాదు. చూడుడు కుంభసంభవుడైన అగస్త్యుడెక్కడ? మహాసముద్రమెక్కడ? కాని ఆయన దానిని పూర్తిగా పానము చేసి, లోకప్రసిద్ధుడాయెను. చూచుటకు సూర్యమండలము చిన్నదేయైనను అతడు ఉదయింపగనే ముల్లోకములలోని అంధకారము పటాపంచలగును. (చౌ॥ 1-4)

దో- మంత్ర పరమ లఘు జాసు బస, బిధి హరి హర సుర సర్బ ।
మహామత్త గజరాజ కహుఁ, బస కర అంకుస ఖర్బ ॥ 256 ॥

బ్రహ్మ విష్ణు మహేశ్వరులు, ఇతర దేవతలు గూడ చిన్న చిన్న మంత్రములకే బద్ధులయ్యెదరు. మదపుటేనుగు చిన్న అంకుశమునకే లొంగిపోవును. (దో॥ 256)

చౌ- కామ కుసుమ ధను సాయక లీన్హే । సకల భువన అపనేఁ బస కీన్హే ॥
దేబి తజిఅ సంసఉ అస జానీ । భంజబ ధనుషు రామ సును రానీ ॥ 1 ॥
సఖీ బచన సుని భై పరతీతీ । మిటా బిషాదు బఢీ అతి ప్రీతీ ॥
తబ రామహి బిలోకి బైదేహీ । సభయ హృదయఁ బినవతి జెహి తేహీ ॥ 2 ॥
మనహీఁ మన మనావ అకులానీ । హోహు ప్రసన్న మహేస భవానీ ॥
కరహు సఫల ఆపని సెవకాఈ । కరి హితు హరహు చాప గరుఆఈ ॥ 3 ॥
గననాయక బరదాయక దేవా । ఆజు లగేఁ కీన్హిఉఁ తువ సేవా ॥
బార బార బినతీ సుని మోరీ । కరహు చాప గురుతా అతి థోరీ ॥ 4 ॥

అతిపేశలమైన ధనుస్సుతో పుష్పబాణములతో మదనుడు సకలలోకములను వశపఱచు కొనును. దేవీ సందేహమును వీడుడు. వినుడు శ్రీరాముడు అవలీలగా తప్పక ధనుర్భంగము గావించును." సఖీవచనములను విని, రాణికి రామచంద్రునిసామర్థ్యముపై నమ్మకము కలిగెను. విషాదము తొలగి పోయెను. రామునిపై అనురాగము అధిక మాయెను. ఆ సమయమున సీతాదేవి రాము చంద్రుని జూచి, వ్యాకులచిత్తయై సకలదేవతలను మనస్సులోనే ప్రార్థించెను. "ఓమహేశా! ఓభవానీ! నన్నుధన్యురాలిని గావింపుడు. నాయెడ ప్రసన్నులై శివచాపము యొక్క బరువును తగ్గింపుడు. ఓ గణాధిపా! వరదాయకా! ఈ రోజుకొఱకై నిరీక్షించుచు నిన్ను సేవించుచు ఉంటిని. నా ప్రార్థనను మన్నించి, ధనుస్సును మిక్కిలి తేలికగా చేయుము. (చౌ॥ 1-4)

దో-దేఖి దేఖి రఘుబీర తన, సుర మనావ ధరి ధీర ।
భరే బిలోచన ప్రేమ జల, పులకావలీ సరీర ॥ 257 ॥

సీతాదేవి రఘునాథుని రెప్పవాల్చక చూచుచు ఆందోళనను మాని, ధైర్యమును వహించెను. అనంతరము ఆమె సూర్యభగవానుని ప్రార్థించెను. ఆమెకన్నులు సజలములాయెను. శరీరము రోమాంచమయ్యెను. (దో॥ 257)

చౌ-నీకేఁ నిరఖి నయన భరి సోభా। పితు పను సుమిరి బహురి మను ఛోభా ॥
అహహ తాత దారుని హఠ ఠానీ । సముఝత నహిఁ కఛు లాభు న హానీ ॥ 1 ॥
సచివ సభయ సిఖ దేఇ న కోఈ। బుధ సమాజ బడ అనుచిత హోఈ ॥.
కహఁ ధను కులిసహు చాహి కఠోరా । కహఁ స్యామల మృదుగాత కిసోరా ॥ 2 ॥
బిధి కెహి భాఁతి ధరౌఁ ఉర ధీరా। సిరస సుమన కన బేధిఅ హీరా ॥
సకల సభా కై మతి భై భోరీ। అబ మొహి సంభుచాప గతి తోరీ ॥ 3 ॥
నిజ జడతా లోగన్హ పర డారీ। హోహి హరుఅ రఘుపతిహి నిహారీ ॥
అతి పరితాప సీయ మన మాహీఁ। లవ నిమేష జుగ సయ సమ జాహీఁ ॥ 4 ॥

చూడముచ్చటైన శ్రీరామునిసౌందర్యమును ఆమె నేత్రపర్వముగా జూచెను. కాని తన తండ్రి నిబంధన తలంపునకు రాగానే ఆమెమనస్సు కలవరపాటునకు లోనయ్యెను. ఆమె తనలోతాను ఇట్లు అనుకొనెను. "మాతండ్రి ఎంతో గట్టిపట్టు పట్టినారు. దాని మంచి, చెడు ఫలితములను ఆలోచింపనేలేదు. ఆయనమంత్రులందఱును ఎంతోవివేకముగలవారైయుండియు, ఆయనకు భయపడి, ఏ ఒక్కరును సరియైన సూచనలను చేయనేలేదు. ఇంతమంది పండితులున్న ఈ సభలో ఇట్లు జరుగుట అనుచితము. వజ్రసమానమైన ఆ ధనుస్సు ఎక్కడ? కిశోరావస్థలో కోమలగాత్రుడైన ఈ శ్యామసుందరుడెక్కడ? ఓ విధాతా! నాహృదయమును స్తిమితపఱచుకొను మార్గమేమి? శిరీషపుష్పకణము వజ్రమును భేదింప గలదా? సదస్యులబుద్ధులును మందగించినవి. ఓ శంభునిచాపమా! నీపై మాత్రమే నాకు విశ్వాసము ఉన్నది. నీవే నన్ను కాపాడవలెను. నీ జడత్వమంతయు ఈ సభలోనివారిపై వేయుము. శ్రీరఘునాథుని కోమలత్వము చూచియైనను తేలికగా మాఱుము. ఈ విధముగా సీతాదేవిమనస్సు వ్యాకులతకు గురియయ్యెను. ఆమె ఒక్కొక్క క్షణమును నూఱుయుగములుగా గడపుచుండెను. (చౌ॥ 1-4)

దో-ప్రభుహి చితఇ పుని చితవ మహి, రాజత లోచన లోల ।
ఖేలత మనసిజ మీన జుగ, జను బిధు మండల డోల ॥ 258 ॥

ఆమె ఒక క్షణము శ్రీరామచంద్రుని జూచును. మఱుక్షణమే తన చంచల దృక్కులను భూమిమీదికి మఱల్చును. చూడగా ఈ రీతి మన్మథుని రెండు చేపలు చంద్రమండలములో ఊయలలు ఊగుచున్నట్లు ఒప్పుచుండెను. (దో॥ 258)

చౌ-గిరా అలిని ముఖ పంకజ రోకీ । ప్రగట న లాజ నిసా అవలోకీ ॥
లోచన జలు రహ లోచన కోనా। జైసేఁ పరమ కృపన కర సోనా ॥ 1 ॥

సకుచీ బ్యాకులతా బడి జానీ । ధరి ధీరజు ప్రతీతి ఉర ఆనీ ॥
తన మన బచన మోర పను సాచా । రఘుపతి పద సరోజ చితు రాచా ॥ 2 ॥
తౌ భగవాను సకల ఉర బాసీ । కరిహి మోహి రఘుబర కై దాసీ ॥
జెహి కేఀ జెహి పర సత్య సనేహూ । సో తెహి మిలఇ న కఛు సందేహూ ॥ 3 ॥
ప్రభు తన చితఇ ప్రేమ తన ఠానా । కృపానిధాన రాము సబు జానా ॥
సియహి బిలోకి తకెఉ ధను కైసేఀ । చితవ గరురు లఘు బ్యాలహి జైసేఀ ॥ 4 ॥

కమలములోని తుమ్మెదలవలె ఆమెవాణి నోటిలోనే బంధింపబడినది. సిగ్గువలన అదిబయటికి వచ్చుట లేదు. లోభిసంపద ఇంటిమాఱుమూలయందే ఉండిపోయినట్లు ఆమె కన్నీరు కనుగొనలయందే ఆగి పోయినది. తన మనస్సంఘర్షణకారణముగా మిక్కిలి బాధపడినను ఆమె నిబ్బరము వహించి, విశ్వాసముతో తనలో తాను ఇట్లనుకొనెను. "మనసా వాచా కర్మణా నా నిశ్చయము (మనోరథము) ధర్మబద్ధమయితే, నిజముగా నా మనస్సు రామచంద్రునిపాదపద్మములకే అంకితమైనచో అందటి హృదయములలో వసించు భగవంతుడు (విష్ణుమూర్తి) నన్ను తప్పక రఘుకులస్వామిపాదదాసిగా చేయును గాక. స్వచ్ఛమైన ప్రేమగలవారు తాము ప్రేమించుచున్నవారిని తప్పక పొందగలరు." ఆమె శ్రీరాముని వైపుచూచి, "ఈ శరీరము ఆయనదికానిచో ఇందు ప్రాణములు ఉండవు" అని భావించెను. కృపానిధియైన శ్రీరాముడు విషయములనన్నింటిని గ్రహించెను. ముందుగా సీతాదేవిని జూచెను. పిమ్మట అతడు గరుత్మంతుడు ఒక చిన్న పామును జూచినట్లు ధనుస్సువైపు చూచెను. (చౌ॥ 1-4)

దో- లఖన లఖెఉ రఘుబంసమని, తాకెఉ హరకోదండు ।
పులకి గాత బోలే బచన, చరన చాపి బ్రహ్మాండు ॥ 259 ॥

రఘుకులమణియగు శ్రీరామచంద్రుడు శివచాపమును తదేకదృష్టితో చూచుటనుగాంచిన లక్ష్మణుడు హర్షపులకితగాత్రుడై బ్రహ్మాండమును తన పాదముతో నొక్కి పట్టి, బిగ్గరగా పలికెను." (దో॥ 259)

చౌ- దిసికుంజరహు కమఠ అహి కోలా । ధరహు ధరని ధరి ధీర న డోలా ॥
రాము చహహిఀ సంకర ధను తోరా । హోహు సజగ సుని ఆయసు మోరా ॥ 1 ॥
చాప సమీప రాము జబ ఆఏ । నర నారిన్హ సుర సుకృత మనాఏ ॥
సబ కర సంసఉ అరు అగ్యానూ । మంద మహీపన్హ కర అభిమానూ ॥ 2 ॥
భృగుపతి కేరి గరబ గరుఆఈ । సుర మునిబరన్హ కేరి కదరాఈ ॥
సియ కర సోచు జనక పఛితావా । రానిన్హ కర దారున దుఖ దావా ॥ 3 ॥
సంభుచాప బడ బోహితు పాఈ । చఢే జాఇ సబ సంగు బనాఈ ॥
రామ బాహుబల సింధు అపారూ । చహత పారు నహిఀ కోఉ కడహారూ ॥ 4 ॥

ఓ దిగ్గజములారా! ఆదికూర్మమా! ఆదిశేషుడా! ఆదివరాహమా! భూమి కంపించకుండ గట్టిగా (నిశ్చలముగా) నిలుపుడు. శ్రీరామచంద్రుడు శివధనుర్భంగము గావించుటకు సన్నద్ధుడగుచున్నాడు. నాఆజ్ఞను విని, సావధానులుకండు. "శ్రీరాముడు ధనువును సమీపింపగనే స్త్రీ పురుషులందఱును దేవతలను, తమశుభకర్మలను

స్మరింపసాగిరి. అందఱి సందేహములు, అజ్ఞానము, రాజులదురభిమానము, పరశురాముని అహంకారము, దేవతల, మునుల భయములు, సీతాదేవివిచారము, జనకునిపశ్చాత్తాపము, రాణులదారుణదుఃఖదావానలము-ఇవియన్నియును కలిసి, శివధనుస్సు అనెడి పడవపై ఎక్కికూర్చొనెను. అవి శ్రీరామచంద్రుని భుజబలమనెడి అపారసముద్రమును దాటుటకు కోరిక పడుచుండెను. కాని ఈ నావను నడపువాడే లేడు. (చౌ॥ 1-4)

దో-రామ బిలోకే లోగ సబ, చిత్ర లిఖే సే దేఖి।
చితఈ సీయ కృపాయతన, జానీ బికల బిసేషి ॥ 260 ॥

శ్రీరాముడు ప్రేక్షకులను అందఱినీ చూచెను. వారు చిత్తరువులలోని బొమ్మలవలె నిశ్చలముగా నుండిరి. ఆ కృపానిధి సీతాదేవిని జూచి, ఆమె వ్యాకులపాటును గ్రహించెను. (దో॥ 260)

చౌ-దేఖీ బిపుల బికల బైదేహీ। నిమిష బిహాత కలప సమ తేహీ ॥
తృషిత బారి బిను జో తను త్యాగా। ముఏఁ కరఇ కా సుధా తడాగా ॥ 1 ॥
కా బరషా సబ కృషీ సుఖానేఁ। సమయ చుకేఁ పుని కా పఛితానేఁ ॥
అస జియఁ జాని జానకీ దేఖీ। ప్రభు పులకే లఖి ప్రీతి బిసేషీ ॥ 2 ॥
గురహి ప్రనాము మనహిఁ మన కీన్హా। అతి లాఘవఁ ఉఠాఇ ధను లీన్హా ॥
దమకేఉ దామిని జిమి జబ లయఊ। పుని నభ ధను మండలసమ భయఊ ॥ 3 ॥
లేత చఢావత ఖైంచత గాఢేఁ। కాహుఁ న లఖా దేఖ సబు ఠాఢేఁ ॥
తెహి ఛన రామ మధ్య ధను తోరా। భరే భువన ధుని ఘోర కఠోరా ॥ 4 ॥

సీతాదేవి మిక్కిలి వ్యాకులత చెందినట్లు గ్రహించెను. ఆమెకు క్షణమొక యుగముగా అనిపించుచున్నది. దప్పిగొన్న వ్యక్తి నీటికై పరితపించి చనిపోయినచో తరువాత అమృతతటాకమును దెచ్చినను ప్రయోజనము శూన్యము. పైరు ఎండిపోయినతరువాత వర్షమువలన ఏమి లాభము? సమయమునకు ఉపయోగపడనిచో పిదప పశ్చాత్తాపపడి ప్రయోజనమేమి? ఈ విధముగా ఆలోచించి, సీతాదేవిని జూచి, ఆమె ప్రేమను కనుగొని, పులకించి పోయెను. మనస్సులోనే గురువునకు ప్రణమిల్లెను. అతిలాఘవముగా ధనుస్సును లేవనెత్తెను. దానిని పట్టుకొనగానే ధనుస్సు మెఱుపువలె ప్రకాశించెను. ఆకాశమున విద్యుద్వలయము ఏర్పడెను. శ్రీరాముడు ధనుస్సును చేతబట్టుటగాని, వింటినారిని ఎక్కుపెట్టుట గాని, దానిని లాగుట గాని ఎవ్వరును చూడనేలేదు. అందఱును చూచుచుండగనే శ్రీరామచంద్రుడు విల్లెక్కు పెట్టి, దానిని రెండుగా విఱిచెను. ధనుర్భంగ ధ్వనులు భయంకరముగా అన్ని లోకములయందును నిండెను. (చౌ॥ 1-4)

ఛం-భరె భువన ఘోర కఠోర రవ రబి బాజి తజి మారగు చలే।
చిక్కరహిఁ దిగ్గజ డోల మహి అహి కోల కూరుమ కలమలే ॥
సుర అసుర ముని కర కాన దీన్హేఁ సకల బికల బిచారహీఁ ॥
కోదండ ఖండేఉ రామ తులసీ జయతి బచన ఉచారహీఁ ॥

ఘోరమైన ఆ కఠోరశబ్దము సమస్తలోకముల యందును ప్రతిధ్వనించెను. సూర్యుని రథాశ్వములు తమవిహిత మార్గమును వీడి ప్రక్కకు దిరిగెను. దిగ్గజములు ఘీంకరించెను. భూమి ఊగిపోయెను. శేష, వరాహ

కచ్ఛపములు శాంతిని గోల్పోయెను. దేవతలు, రాక్షసులు, మునులు చెవులు మూసికొని కలవరపాటునకు లోనైరి. శ్రీరాముడు శివునివింటిని విరిచెనని అందఱికిని విశ్వాసము కలిగెను. అందఱును 'జయ జయ' ధ్వానములను జేసిరని తులసీదాసు తెల్పుచున్నాడు. (ఛం॥)

సో- సంకర చాపు జహాజు, సాగరు రఘుబర బాహుబలు ।
బూడ సో సకల సమాజు, చఢా జో ప్రథమహిం మోహ బస ॥ 261 ॥

శ్రీరామచంద్రునిఅపారభుజబలము సముద్రమువంటిది. శంకరునిధనుస్సు ఓడవంటిది. అజ్ఞానాదికారణములచే ఈ పడవను ఆశ్రయించిన వారందఱును ధనుర్భంగమగుటవలన శ్రీరాముని అపారపరాక్రమసముద్రములో మునిగిపోయిరి. (సో॥ 261)

చౌ- ప్రభు దోఉ చాపఖండ మహి డారే । దేఖి లోగ సబ భఏ సుఖారే ॥
కౌసికరూప పయోనిధి పావన । ప్రేమ బారి అవగాహు సుహావన ॥ 1 ॥
రామరూప రాకేసు నిహారీ । బఢత బీచి పులకావలి భారీ ॥
బాజే నభ గహగహే నిసానా । దేవబధూ నాచహిం కరి గానా ॥ 2 ॥
బ్రహ్మాదిక సుర సిద్ధ మునీసా । ప్రభుహి ప్రసంసహిం దేహిం అసీసా ॥
బరిసహిం సుమన రంగ బహు మాలా । గావహిం కిన్నర గీత రసాలా ॥ 3 ॥
రహీ భువన భరి జయ జయ బానీ । ధనుష భంగ ధుని జాత న జానీ ॥
ముదిత కహహిం జహం తహం నర నారీ । భంజెఉ రామ సంభుధను భారీ ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు ధనుస్సు యొక్క రెండు ముక్కలను నేలపై పడవేసెను. దానిని చూచిన జనులందఱును సంతోషముతో పొంగిపోయిరి. విశ్వామిత్రుడు ఒక పవిత్రమైన సాగరము. ఆయన వాత్సల్యము సుందరము, అగాధము ఐన జలము. సాగరములోని అలలు చంద్రుని గాంచి, ఉప్పొంగినట్లు శ్రీరామునిముఖ చంద్రునిగాంచి ఆయన (మేని) యందు పులకావళులు అధికమాయెను. ఆకసమున దేవతల డిండిమధ్వనులు ప్రతిధ్వనించెను. దివ్యాంగనలనృత్యగానములవిలాసములు కనువిందుగావించెను. బ్రహ్మాది దేవతలు, సిద్ధులు, మునీశ్వరులు శ్రీరాముని ప్రస్తుతించుచు మంగళాశాసనములను పలికిరి. చిత్ర విచిత్రములైన పుష్పమాలికలను కురిపించిరి. కిన్నరులు రసవత్తరముగా గానము చేసిరి. చతుర్దశ భువనములు జయ జయ ధ్వానములతో చాలతడవు మాఱుమ్రోగెను. వాటిలో శివధనుర్భంగ టంకారధ్వని ఎప్పుడు విలీనమైనదో ఎవ్వరికినీ తెలియదు. స్త్రీ పురుషులు ప్రసన్నచిత్తులై "శ్రీరాముడు శివచాపమును విరిచెను" అని పలుకుచుండిరి. (చౌ॥ 1-4)

దో- బందీ మాగధ సూతగన, బిరుద బదహిం మతిధీర ।
కరహిం నిఛావరి లోగ సబ, హయ గయ ధన మని చీర ॥ 262 ॥

వందిమాగధులు, సూతులు, కావించిన స్తుతిపాఠములతో సభమాఱుమ్రోగెను. అందఱును పట్టరాని ఆనందముతో గుఱ్ఱములను , ఏనుగులను, ధనమును, మణులను, వస్త్రభూషణములను కానుకలుగా సమర్పించిరి. (దో॥ 262)

చౌ- ఝూఁఝి మృదంగ సంఖ సహనాఈఀ। భేరి ఢోల దుందుభీ సుహాఈఀ ॥
బాజహిఀ బహు బాజనే సుహాఏ। జహఀ తహఀ జుబతిన్హ మంగల గాఏ ॥ 1 ॥
సఖిన్హ సహిత హరషీ అతి రానీ। సూఖత ధాన పరా జను పానీ ॥
జనక లహెఉ సుఖు సోచు బిహాఈఀ। పైరత థకేఀ థాహ జను పాఈఀ ॥ 2 ॥
శ్రీహత భఏ భూప ధను టూటే। జైసేఀ దివస దీప ఛబి ఛూటే ॥
సీయ సుఖహి బరనిఅ కెహి భాఁతీ। జను చాతకీ పాఇ జలు స్వాతీ ॥ 3 ॥
రామహి లఖను బిలోకత కైసేఀ। ససిహి చకోర కిసోరకు జైసేఀ ॥
సతానంద తబ ఆయసు దీన్హా। సీతాఀ గమను రామ పహిఀ కీన్హా ॥ 4 ॥

తాళమృదంగములు లయాన్వితములై మ్రోగినవి. శంఖములు, సన్నాయిలు, డోళ్లు, నగారాలు మొదలగు వివిధవాద్యములగోష్ఠి వీనులవిందుగావించెను. అంతటా యువతీమణులు మంగళ గీతములను గానము చేసిరి. ఎండి పోవుచున్నపైరుపంటలకునీరు లభించినట్లు తన సఖులతో గూడిన మహారాణి ముఖము కలకలలాడెను. నీటిలో కాలూనుటకు గట్టిపట్టు దొరకగా అలసి పోయిన ఈతగాడు మిక్కిలి సంతసించినట్లు జనకుడు తనఆందోళనను త్యజించి, ఎంతగానో ఆనందించెను. ధనుర్భంగమగుటవలన సూర్యోదయమున దీపములవలె రాజులముఖములు వెలవెలబోయినవి. సీతాదేవి ఆనందమునకు అవధులే లేకుండెను. స్వాతికార్తెవానకు ఆడుచాతకపక్షివలె సీతాదేవి మురిసి పోయెను. చకోరశాబకము చంద్రుని చూచునట్లు సౌమిత్రి శ్రీరాముని గాంచుచుండెను. శతానందునిఆజ్ఞతో సీతాదేవి శ్రీరాముని సమీపించుటకు ముందుకు నడచెను. (చౌ॥ 1-4)

దో- సంగ సఖీఀ సుందర చతుర, గావహిఀ మంగలచార।
గవనీ బాల మరాల గతి, సుషమా అంగ అపార ॥ 263 ॥

రూపవతులు, చతురలు ఐన చెలులు ఆమెతోపాటు నడచుచు మంగళ గీతములను ఆలపించిరి. సీతాదేవి బాలమరాళగమనముతో నడచుచుండెను. ఆమెయొక్కపరమసౌందర్యశోభలు అద్భుతముగా ఉండెను. (దో॥ 263)

చౌ- సఖిన్హ మధ్య సియ సోహతి కైసేఀ। ఛబిగన మధ్య మహాఛబి జైసేఀ ॥
కర సరోజ జయమాల సుహాఈఀ। బిస్వ బిజయ సోభా జెహిఀ ఛాఈఀ ॥ 1 ॥
తన సకోచు మన పరమ ఉఛాహూ। గూఢ ప్రేము లఖి పరఇ న కాహూ ॥
జాఇ సమీప రామ ఛబి దేఖీ। రహి జను కుఅఁరి చిత్ర అవరేఖీ ॥ 2 ॥
చతుర సఖీఀ లఖి కహా బుఝాఈఀ। పహిరావహు జయమాల సుహాఈఀ ॥
సునత జుగల కర మాల ఉఠాఈఀ। ప్రేమ బిబస పహిరాఇ న జాఈఀ ॥ 3 ॥
సోహత జను జుగ జలజ సనాలా। ససిహి సభీత దేత జయమాలా ॥
గావహిఀ ఛబి అవలోకి సహేలీ। సియఀ జయమాల రామ ఉర మేలీ ॥ 4 ॥

సౌందర్యరాసులమధ్య మహాసౌందర్యరాశిగా సీతాదేవి తనసఖులమధ్య మిక్కిలి శోభిల్లెను. ఆమెకరకమలములయందలి 'జయమాల' విశ్వవిజయశోభలను వెదజల్లెను. ఆమెశరీరము సిగ్గుతోఒదిగియున్నను మనసు పరమానందభరితమైయుండెను. ఆమె మనోఽనురాగములను ఎవరును పసిగట్టలేకపోయిరి. శ్రీరాముని సమీపించి, ఆయన అందచందములకు ముగ్ధురాలై, చిత్రించిన బొమ్మవలె నిశ్చలముగా నిలిచిపోయెను. ఆమెతన్మయస్థితిని గమనించిన ఒక నెచ్చెలి "శ్రీరామచంద్రునకు నీమనోహరజయమాలను వేయుము"- అని పలికెను. ఆ మాటలు విని సీతాదేవి తన చేతులతో జయమాలను ఎత్తెను. ప్రేమవివశయై ఆయన కంఠసీమయందు వేయలేకపోయెను. రెండు కమలములు తమ కాండములపై నిలబడి, చంద్రునకు జంకుతో జయమాలను సమర్పించుచున్నట్లు సీతాదేవి కరకమలములయందు జయమాల అలరారెను. కనులకు విందొనర్చు ఈ మనోజ్ఞదృశ్యమును గాంచి, చెలులు మంగళ గానముచేసిరి. వెంటనే సీతాదేవి జయ (వర) మాలను శ్రీరాముని కంఠమున అలంకరించెను. (చౌ॥ 1-4)

సో- రఘుబర ఉర జయమాల, దేఖి దేవ బరిసహిఀ సుమన ।
సకుచే సకల భుఆల, జను బిలోకి రబి కుముదగన ॥ **264** ॥

శ్రీరాముని కంఠసీమయందు జయ(వర) మాలను జూచి, దేవతలు పుష్ప వృష్టినిగురిపించిరి. సూర్యోదయమున కలువలవలె రాజులముఖముల్లెలను ముడుచుకొని పోయినవి. (సో॥ 264)

చౌ- పుర అరు బ్యోమ బాజనే బాజే । ఖల భఏ మలిన సాధు సబ రాజే ॥
సుర కిన్నర నర నాగ మునీసా । జయ జయ జయ కహి దేహిఀ అసీసా ॥ 1 ॥
నాచహిఀ గావహిఀ బిబుధ బధూటీఀ । బార బార కుసుమాంజలి ఛూటీఀ ॥
జహఀ తహఀ బిప్ర బేదధుని కరహీఀ । బందీ బిరిదావలి ఉచ్చరహీఀ ॥ 2 ॥
మహి పాతాల నాక జసు బ్యాపా । రామ బరీ సియ భంజేఉ చాపా ॥
కరహిఀ ఆరతీ పుర నర నారీ । దేహిఀ నిఛావరి బిత్త బిసారీ ॥ 3 ॥
సోహతి సీయ రామ కై జోరీ । ఛబి సింగారు మనహుఀ ఎక ఠోరీ ॥
సఖీఀ కహహిఀ ప్రభుపద గహు సీతా । కరతి న చరన పరస అతి భీతా ॥ 4 ॥

నగరమునందును నభమునందును వాద్యములు మ్రోగినవి. దుష్టులు ఉదాసీనులైరి. సాధుజనులు సంతోషించిరి. సురకిన్నర నరనాగ మునీశ్వరులు "జయము జయము" అని ఆశీర్వదించిరి. దివ్యాంగనలు పాటలు పాడుచు నాట్యములు చేయుచుండిరి. వారిదోసిళ్లనుండి పూవులు భూమికి జారుచుండెను. బ్రాహ్మణులవేదఘోషలు సర్వత్ర వినిపించుచుండెను. వందిమాగధులు బిరుదావళులను ఉచ్చరించుచుండిరి. శ్రీరాముడు శివధనుర్భంగము గావించి, సీతను వరించెనను శుభవార్త స్వర్గ మర్త్య పాతాళ లోకములయందు క్షణములో వ్యాపించెను. నగరప్రజలు మంగళహారతులను ఇచ్చుచుండిరి. వారు తమశక్తికిమించిన కానుకలను సమర్పించుచుండిరి. శ్రీసీతారాములజంట సౌందర్యశృంగారములు ఒకచోట మూర్తీభవించినట్లు మనోహరముగా ఉండెను. సఖులు "సీతా! నీ ప్రభుపాదములకు ప్రణమిల్లుము"- అని పలికిరి. కాని సీతాదేవి ఆయన పాదములను తాకుటకు భయపడెను. (చౌ॥ 1-4)

దో- గౌతమ తియ గతి సురతి కరి, నహిఀ పరసతి పగ పాని ।
మన బిహసే రఘుబంసమని, ప్రీతి అలౌకిక జాని ॥ **265** ॥

గౌతమ పత్నియగు అహల్య గతిని స్మరించి, సీతాదేవి తనపతి పాదములను చేతులతో తాకుటకు వెనుకాడెను. ఈ అలౌకిక ప్రేమనుగాంచి, శ్రీరాముడు తనలో తాను నవ్వుకొనెను. (దో॥ 265)

చౌ- తబ సియ దేఖి భూప అభిలాషే। కూర కపూత మూఢ మన మాఖే ॥
ఉఠి ఉఠి పహిరి సనాహ అభాగే। జహఁ తహఁ గాల బజావన లాగే ॥ 1 ॥
లేహు ఛడాఇ సీయ కహ కోఊ। ధరి బాఁధహు నృప బాలక దోఊ ॥
తోరేఁ ధనుషు చాడ నహిఁ సరఈ। జీవత హమహి కుఅఁరి కో బరఈ ॥ 2 ॥
జౌఁ బిదేహు కఛు కరై సహాఈ। జీతహు సమర సహిత దోఉ భాఈ ॥
సాధు భూప బోలే సుని బానీ। రాజసమాజహి లాజ లజానీ ॥ 3 ॥
బలు ప్రతాపు బీరతా బడాఈ। నాక పినాకహి సంగ సిధాఈ ॥
సోఇ సూరతా కి అబ కహుఁ పాఈ। అసి బుధి తౌ బిధి ముహఁ మసి లాఈ ॥ 4 ॥

సీతాదేవిని జూచిన రాజన్యులకు ఆమెపై మోహము అధికమాయెను. దుష్టులు, మూర్ఖులు ఐన రాజులు క్రుద్ధులైరి. ఆ భాగ్యహీనులు కవచములను ధరించి, బీరములను పలుక సాగిరి. వారిలో ఒకడు ఇట్లు పలుక సాగెను. "సీతను బలవంతముగా ఎత్తుకొనిపోయెదము. ఆ రాకుమారులను ఇద్దఱిని బంధించెదము. ధనుర్భంగమాత్రమున పని పూర్తిగాలేదు. మేము బ్రతికియుండగా రాకుమారిని ఎవరు పెండ్లియాడెదరో చూచెదముగాక." మఱియొకడిట్లు మాటాడెను. మాకు వ్యతిరేకముగా "జనకరాజు వారికి సాయపడినచో వారితోపాటు ఆయననుగూడ యుద్ధమున ఓడించెదము. వారి ప్రగల్భ వచనములను విని" సజ్జనులైన కొందఱు రాజులు ఇట్లనిరి. "ఈ మూర్ఖులను జూచి, సిగ్గునకే సిగ్గగుచున్నది. అరే ఓ మూర్ఖులారా! మీ బలపరాక్రమములు, గౌరవ ప్రతిష్ఠలు ధనుస్సుతోనే పోయినవి. మఱల మీకు వీరత్వము క్రొత్తగా పుట్టుకొని వచ్చినదా? మీలో ఇట్టి దుష్టత్వము ఉన్నందులకే విధాత మీ ముఖములను నల్లగా మార్చినాడు. (చౌ॥ 1-4)

దో- దేఖహు రామహి నయన భరి, తజి ఇరిషా మదు కోహు।
లఖన రోషు పావకు ప్రబల, జాని సలభ జని హోహు ॥ 266 ॥

ఈర్ష్య, గర్వము, క్రోధములను వదలి, శ్రీరామచంద్రుని కనులపండువుగా చూడుడు. లక్ష్మణుని కోపాగ్నికి శలభములు కావద్దు. (దో॥ 266)

చౌ- బైనతేయ బలి జిమి చహ కాగూ। జిమి ససు చహై నాగ అరి భాగూ ॥
జిమి చహ కుసల అకారన కోహీ। సబ సంపదా చహై సివద్రోహీ ॥ 1 ॥
లోభీ లోలుప కల కీరతి చహఈ। అకలంకతా కి కామీ లహఈ ॥
హరిపద బిముఖ పరమ గతి చాహా। తస తుమ్హార లాలచు నరనాహా ॥ 2 ॥
కోలాహలు సుని సీయ సకానీ। సఖీఁ లవాఇ గఈఁ జహఁ రానీ ॥
రాము సుభాయఁ చలే గురు పాహీఁ। సియ సనేహు బరనత మన మాహీఁ ॥ 3 ॥

రానిన్హ సహిత సోచబస సీయా । అబ ధౌ^ం బిధిహి కాహ కరనీయా ॥
భూప బచన సుని ఇత ఉత తకహీ^ం । లఖను రామ డర బోలి న సకహీ^ం ॥ 4 ॥

గరుత్మంతుని కర్ణమైన ఆహారమును కాకి కోరినట్లు, సింహము యొక్క ఆహారమును కుందేలు ఆశించినట్లు, అకారణకోపిష్ఠి సుఖశాంతులకు అఱ్ఱులుసాచినట్లు, శివవైరి సమస్తసంపదలను కాంక్షించినట్లు, లోభులు, దురాశాపరులు కీర్తికై ప్రాకులాడినట్లు, కాముకుడైనవాడు నిష్కళంకత్వమును వాంఛించినట్లు, శ్రీహరిపాదపద్మములయెడ విముఖులైనవారు మోక్షమునకై కాంక్షపడినట్లు, ఓ రాజులారా! సీతాదేవిని మీరు కోరుకొనుట వ్యర్థము. "ఈ కోలాహలమును అంతయు విని సీతాదేవి భయపడెను. సఖులామెను అక్కడినుండి రాణికడకు తీసికొనిపోయిరి. శ్రీరాముడు సీతాదేవిని మనస్సులో మెచ్చుకొనుచు తనసహజగమనముతో గురువునొద్దకు వచ్చెను. "విధాత ఏమి చేయనున్నాడో?" అని సీతాదేవియు, రాణులును కలవరపడిరి. రాజుల మాటలు విని, లక్ష్మణుడు ఇటునటు చూచుచుండెను. కాని శ్రీరామునకు వెఱచి ఊరకుండెను. (చౌ॥ 1-4)

దో- అరున నయన భృకుటీ కుటిల, చితవత నృపన్హ సకోప ।
మనహు^ం మత్త గజగన నిరఖి, సింఘకిసోరహి చోప ॥ 267 ॥

లక్ష్మణునికన్నులు ఎఱ్ఱబారెను. భ్రుకుటి ముడిపడెను. సింహకిశోరము ఏనుగుల గుంపును జూచి లంఘించుటకు ఆరాటపడుచున్నట్లు లక్ష్మణుడు క్రుద్ధుడై ఆ మూర్ఖులైన రాజుల వైపు జూచెను. (దో॥ 267)

పరశురాముని ఆగమనము

చౌ- ఖరభరు దేఖి బికల పుర నారీ^ం । సబ మిలి దేహి^ం మహీపన్హ గారీ^ం ॥
తెహి^ం అవసర సుని సివ ధను భంగా । ఆయఉ భృగుకుల కమల పతంగా ॥ 1 ॥
దేఖి మహీప సకల సకుచానే । బాజ ఝపట జను లవా లుకానే ॥
గౌరి సరీర భూతి భల భ్రాజా । భాల బిసాల త్రిపుండ బిరాజా ॥ 2 ॥
సీస జటా ససిబదను సుహావా । రిసబస కఛుక అరున హోఇ ఆవా ॥
భృకుటీ కుటిల నయన రిస రాతే । సహజహు^ం చితవత మనహు^ం రిసాతే ॥ 3 ॥
బృషభ కంధ ఉర బాహు బిసాలా । చారు జనేఉ మాల మృగఛాలా ॥
కటి మునిబసన తూన దుఇ బాం^ధే^ం । ధను సర కర కుఠారు కల కాం^ధే^ం ॥ 4 ॥

ఈ గందరగోళమును గాంచి, స్త్రీలందఱును వ్యాకులపడి, రాజులను దూషింపసాగిరి. అదే సమయమున భృగువంశజుడైన పరశురాముడు శివధనుర్భంగధ్వానమును విని, అచటికి ఏతెంచెను. ఆయనను చూడగనే రాజులు అందఱును గడగడ వణకసాగిరి. ఆకసమున డేగను చూడగానే లావుకపిట్టలు భయముతో దాగికొనినట్లు పరశురాముని గాంచినంతనే రాజులెల్లరును భీతచిత్తులై దాగికొనిరి. ఆయనగౌరవర్ణశరీరముపై భస్మము, లలాటముపై త్రిపుండ్రములు శోభిల్లుచుండెను. శిరమున జటాజూటమును గల్గియుండెను. సుందరముఖచంద్రుడు కోపమున కొంచెము ఎఱ్ఱబారియుండెను. కనుబొమలు ముడివడియుండెను. కన్నులు క్రోధముతో ఎఱుపెక్కియుండెను. చూచువారికి ఆయన సహజదృష్టియు క్రోధమునే ప్రకటించుచుండెను. భుజములు

వృషభమూపురములవలె బలిష్ఠములై సమున్నతములై ఒప్పుచుండెను. ఱొమ్ము విశాలముగా, బాహువులు పొడవుగా ఉండెను. ఆయన యజ్ఞోపవీతమును, రుద్రాక్షమాలను, జింకచర్మమును ధరించియుండెను. వల్కలధారియై, చేతులలో ధనుర్బాణములను, రెండు తూణీరములను, భుజమున గండ్రగొడ్డలిని కలిగియుండెను. (చౌ॥ 1-4)

దో- సాంత బేషు కరనీ కఠిన, బరని న జాఇ సరూప।
ధరి మునితను జను బీర రసు, ఆయఉ జహఁ సబ భూప ॥ 268 ॥

అతడు మునివేషధారియైనను ఆయనకృత్యములన్నియును చెప్పలేనంత కఠోరముగా ఉండెను. వీరరసము ముని రూపమును దాల్చి, రాజుల మధ్యకు వచ్చినదా యనునట్లుండెను. (దో॥ 268)

చౌ- దేఖత భృగుపతి బేషు కరాలా। ఉఠే సకల భయ బికల భుఆలా ॥
పితు సమేత కహి కహి నిజ నామా। లగే కరన సబ దండ ప్రనామా ॥ 1 ॥
జేహి సుభాయఁ చితవహిఁ హితు జానీ। సో జానఇ జను ఆఇ ఖుటానీ ॥
జనక బహోరి ఆఇ సిరు నావా। సీయ బోలాఇ ప్రనాము కరావా ॥ 2 ॥
ఆసిష దీన్హి సఖీఁ హరషానీఁ। నిజ సమాజ లై గఈఁ సయానీఁ ॥
బిస్వామిత్రు మిలే పుని ఆఈ। పద సరోజ మేలే దోఉ భాఈ ॥ 3 ॥
రాము లఖను దసరథ కే ఢోటా। దీన్హి అసీస దేఖి భల జోటా ॥
రామహి చితఇ రహే థకి లోచన। రూప అపార మార మద మోచన ॥ 4 ॥

పరశురాముని భయంకరాకారమునుగాంచి, రాజులెల్లరును వికలమనస్కులై భయముతో లేచినిలబడిరి. తమ పేర్లను, కులగోత్రములతో సహా చెప్పుకొని, దండప్రణామములనాచరించిరి. పరశురాముడు ఎవ్వరినైనను సహజముగా చూచినను తమకు ఇక 'నూకలు చెల్లినట్లే' అని అందఱును భావించుచుండిరి. జనకుడు ఆయనకు ప్రణమిల్లి, సీతాదేవిని పిలిచి, ఆమెతో నమస్కరింప జేసెను. పరశురాముడు ఆమెను ఆశీర్వదించెను. చెలులు మిగుల హర్షించి, ఆమెను తమతో పాటు లోనికి దీసికొని పోయిరి. పిమ్మట విశ్వామిత్రుడు రామలక్ష్మణులచే ఆయన పాదములకు ప్రణమిల్లజేసెను. పిమ్మట "వీరు దశరథ మహారాజు పుత్రులు, రామలక్ష్మణులు"- అని తెలిపెను. ఆ సుందరరాకుమారులజంటను జూచి, పరశురాముడు వారినాశీర్వదించెను. మన్మథుని సౌందర్యమునే అధఃకరించుశ్రీరామునిఅద్భుతమైన సౌందర్యమును పరశురాముడు రెప్పలార్పక చూచెను. (చౌ॥ 1-4)

దో- బహురి బిలోకి బిదేహ సన, కహహు కాహ అతి భీర।
పూఛత జాని అజాన జిమి, బ్యాపేఉ కోపు సరీర ॥ 269 ॥

పరశురాముడు ఒక పర్యాయము అందఱిని కలయజూచి, తనకేమియు తెలియనట్లు "ఈ జనసమూహము ఇచటికి చేరుటకు కారణమేమి?" అని జనకుని అడిగెను. ఇట్లు ప్రశ్నించుచునే ఆతడు కోపోద్రిక్తుడాయెను. (దో॥ 269)

చౌ- సమాచార కహి జనక సునాఏ। జెహి కారన మహీప సబ ఆఏ ॥
సునత బచన ఫిరి అనత నిహారే। దేఖే చాపఖండ మహి డారే ॥ 1 ॥
అతి రిస బోలే బచన కఠోరా। కహు జడ జనక ధనుష కై తోరా ॥
బేగి దెఖాఉ మూఢ న త ఆజూ। ఉలటఉఁ మహి జహఁ లహి తవ రాజూ ॥ 2 ॥
అతి డరు ఉతరు దేత నృపు నాహీఁ। కుటిల భూప హరషే మన మాహీఁ ॥
సుర ముని నాగ నగర నర నారీ। సోచహిఁ సకల త్రాస ఉర భారీ ॥ 3 ॥
మన పఛితాతి సీయ మహతారీ। బిధి అబ సఁవరీ బాత బిగారీ ॥
భృగుపతి కర సుభాఉ సుని సీతా। అరధ నిమేష కలప సమ బీతా ॥ 4 ॥

రాజులందఱును అక్కడ సమావేశమైనకారణమును జనకుడు అయనకు తెలిపెను. జనకుని ప్రత్యుత్తరమును వినుచునే నేలపై బడియున్న శివధనుస్సుముక్కలను గాంచెను. కట్టలు తెంచుకొనిన కోపముతో పరశురాముడు కఠోర వచనములను బలికెను. "ఓ మూర్ఖజనకుడా! ధనుస్సును విరిచినదెవరో తెలుపుము. వెంటనే అతనిని చూపుము. లేనిచో నీరాజ్యమును అస్తవ్యస్తముగావించెదను. భయకారణముగ జనకుడు అందులకు ప్రత్యుత్తరమునీయలేదు. దీనిని చూచుచున్న కుటిలురైన రాజులు మిక్కిలి సంతోషించిరి. దేవతలు, మునులు, నాగులు, పురజనులు కలతచెందిరి. అందఱిహృదయములలో భయాందోళనలు అలముకొనెను. "అయ్యో! పూర్తియైన కార్యమును విధాత చెడగొట్టు చున్నాడే" అని సీతాదేవితల్లి విచార పడెను. పరశురాముని క్రోధస్వభావమునుజూచి సీతాదేవి క్షణమొక యుగముగా భావించెను. (చౌ॥ 1-4)

దో-సభయ బిలోకే లోగ సబ, జాని జానకీ భీరు।
హృదయఁ న హరషు బిషాదు కఛు, బోలే శ్రీరఘుబీరు ॥ 270 ॥

జనులెల్లరును భయభ్రాంతులగుటను, సీతాదేవి భీతిల్లుటను గాంచియు శ్రీరాముడు హర్షశోకాది వికారములకు ఏ మాత్రము లోనుగాకుండ పరశురామునితో ఇట్లు పలికెను. (దో॥ 270)

మాసపారాయణము-తొమ్మిదవ విరామము

చౌ- నాథ సంభుధను భంజనిహారా। హోఇహి కేఉ ఏక దాస తుమ్హారా ॥
ఆయసు కాహ కహిఅ కిన మోహీ। సుని రిసాఇ బోలే ముని కోహీ ॥ 1 ॥
సేవకు సో జో కరై సెవకాఈ। అరి కరనీ కరి కరిఅ లరాఈ ॥
సునహు రామ జెహిఁ సివధను తోరా। సహసబాహు సమ సో రిపు మోరా ॥ 2 ॥
సో బిలగాఉ బిహాఇ సమాజా। న త మారే జైహహిఁ సబ రాజా ॥
సుని ముని బచన లఖన ముసుకానే। బోలే పరసుధరహి అపమానే ॥ 3 ॥

బహు ధనుహీం తోరీం లరికాఈం । కబహుం న అసి రిస కీన్హి గొసాఈం ॥
ఏహి ధను పర మమతా కెహి హేతూ । సుని రిసాఇ కహ భృగుకులకేతూ ॥ 4 ॥

"స్వామీ! ఎవరో మీ దాసుడే ఈ శివధనుస్సును విఱిచి ఉండవచ్చును. మీ ఆజ్ఞను నాకు తెల్పుడు." ఈమాటలకు పరశురాముడు ఇంకను కోపోద్రిక్తుడాయెను. సేవకుని పని "సేవ చేయుట మాత్రమే. కనుక రామా! వినుము. నాకు విరుద్ధముగా ఈ శివధనువును విఱిచినవాడు సహస్ర బాహువువలె నాకు శత్రువు. ఈ సమూహమునుండి అతనిని బయటికి రానిమ్ము. లేనిచో ఈ రాజులందఱును నిహతులగుదురు." ముని బెదరింపులను వినగానే లక్ష్మణుడు నిరాదరమును ప్రకటించుచిఱునవ్వుతో ఇట్లనెను. "స్వామీ! నా బాల్యమున నేను అనేకచాపములను విఱిచితిని. కానీ మీరు ఎప్పుడును కోపగింపలేదు. ఈ చాపముపైననే మీకింత ప్రీతియేల?" ఈ మాటలు వినగానే భార్గవ రాముడు పట్టరాని కోపముతో ఇట్లు పలికెను. (చౌ॥ 1-4)

దో-రే నృప బాలక కాల బస, బోలత తోహి న సంభార ।
ధనుహీ సమ తిపురారి ధను, బిదిత సకల సంసార ॥ 271 ॥

"ఓరీ! రాకుమారా! నీకు చావుమూడినది. నీవేమి పల్కుచుంటివో నీకు తెలియుటలేదు. లోక ప్రశస్తమైన ఈ శివధనుస్సును ఇతర ధనుస్సులతో పోల్చుట తగునా?" (దో॥ 271)

చౌ- లఖన కహాం హఁసి హమరేం జానా । సునహు దేవ సబ ధనుష సమానా ॥
కా ఛతి లాభు జూన ధను తోరేం । దేఖా రామ నయన కే భోరేం ॥ 1 ॥
ఛుఅత టూట రఘుపతిహు న దోసూ । ముని బిను కాజ కరిఅ కత రోసూ ॥
బోలే చితఇ పరసు కీ ఓరా । రే సఠ సునేహి సుభాఉ న మోరా ॥ 2 ॥
బాలకు బోలి బధఉం నహిం తోహీ । కేవల ముని జడ జానహి మోహీ ॥
బాల బ్రహ్మచారీ అతి కోహీ । బిస్వ బిదిత ఛత్రియకుల ద్రోహీ ॥ 3 ॥
భుజబల భూమి భూప బిను కీన్హీ । బిపుల బార మహిదేవన్హ దీన్హీ ॥
సహసబాహు భుజ ఛేదనిహారా । పరసు బిలోకు మహీపకుమారా ॥ 4 ॥

లక్ష్మణుడు నవ్వి ఇట్లనెను. "మునీశ్వరా! వినుడు. మా దృష్టిలో చాపములన్నియును సమానమే. తుప్పుపట్టిన ఈపాతచాపమును విఱుచుటవలన కలుగునష్టమేమి? శ్రీరామచంద్రుడు దానిని క్రొత్త చాపమని భావించి యుండెను. కాని అతడు దానిని తాకినంతనే అది విఱిగినది. ఇందులో శ్రీరాముని దోషము ఏ మాత్రమూ లేదు. మీరు వ్యర్థముగా ఏల కోపగించెదరు"- పరశురాముడు తన గండ్రగొడ్డలివైపు ఒకసారిచూచి పలికెను. "అరే! దుష్టుడా నీకు నా స్వభావమునుగూర్చి తెలియదు. నీవు బాలుడవుగావున నిన్ను చంపదలచుకొనలేదు. మూర్ఖుడా! నన్ను కేవలము ఒక మునిగా భావించితివా? నేను ఆజన్మ బ్రహ్మచారిని. కోపిష్ఠిని. నేను క్షత్రియులకు విరోధినని లోకవిదితము. నా బాహుబలముచే పెక్కు పర్యాయములు పృథ్విని క్షత్రియరహితముగా జేసి, దానిని బ్రాహ్మణులకు దానము చేసితిని. ఓరాకుమారా! నా పరశువును జూడుము. దీనితో సహస్రబాహుభుజములను నఱికివేసితిని."- (చౌ॥ 1-4)

దో- మాతు పితహి జని సోచబస, కరసి మహీసకిసోర ।
గర్భన్హ కే అర్భక దలన, పరసు మోర అతి ఘోర ॥ 272 ॥

రాజకుమారా! నీ తల్లిదండ్రులను పుత్రశోకమునకు గురిచేయ వద్దు. నా పరశువు చాల భయంకరమైనది. దాని భయమునకు గర్భస్థ శిశువులు గూడ మృతులైరి. (దో॥ 272)

చౌ- బిహసి లఖను బోలే మృదు బానీ । అహో మునీసు మహా భటమానీ ॥
పుని పుని మోహి దెఖావ కుఠారూ । చహత ఉడావన ఫూఁకి పహారూ ॥ 1 ॥
ఇహాఁ కుమ్హడబతియా కొఉ నాహీఁ । జే తరజనీ దేఖి మరి జాహీఁ ॥
దేఖి కుఠారు సరాసన బానా । మైఁ కఛు కహా సహిత అభిమానా ॥ 2 ॥
భృగుసుత సముఝి జనేఉ బిలోకీ । జో కఛు కహహు సహఉఁ రిస రోకీ ॥
సుర మహిసుర హరిజన అరు గాఈ । హమరేఁ కుల ఇన్హ పర న సురాఈ ॥ 3 ॥
బధేఁ పాపు అపకీరతి హారేఁ । మారతహూఁ పా పరిఅ తుమ్హారేఁ ॥
కోటి కులిస సమ బచను తుమ్హారా । బ్యర్థ ధరహు ధను బాన కుఠారా ॥ 4 ॥

లక్ష్మణుడు హసన్ముఖుడై మృదుమధురముగా ఇట్లు పలికెను. "ఆహా! ఈ మునీశ్వరుడు తానొక అసాధారణ యోధుడనని భావించుకొనుచున్నాడు. మాటిమాటికిని తనగొడ్డలిని చూపించుచున్నాడు. బహుశా 'ఉఫ్' అని ఊది పర్వతమును సైతము ఎగురగొట్టదలచుకొనినాడేమో? చూపుడువ్రేలిని చూపగనే వాడిపోవుటకు ఇక్కడ గుమ్మడిపూవు లేదు. మీ కరములయందు గొడ్డలిని, ధనుర్బాణములను చూచిన పిమ్మటనే నేను కొంచెము అభిమానముతో మాట్లాడితిని. మీరు భృగువంశజులని గ్రహించి, మీ యజ్ఞోపవీతమును జూచి, కోపమును నిగ్రహించుకొని, మీ మాటలను సహించితిని. మా వంశము వారెవ్వరును దేవతలు బ్రాహ్మణులు గోవులు, శ్రీహరి భక్తులు మొదలగు వారిపై తమ ప్రతాపమును చూపరు. ఏలనన వారిని చంపినచో మహాపాపము. వారితో ఓడినచో అపకీర్తి ప్రాప్తించును. మీరు మమ్ముకొట్టినను తిట్టినను మేము మీకు పాదాభివందనమునే చేయుదుము. మీ ప్రతిమాటయు కోటిఅశనిపాతములతో సమానము. (అతికఠోరము.) ఇక పరశువును గాని, ధనుర్బాణములనుగాని మీరు ధరింపవలసిన అవసరమేలేదు. (చౌ॥ 1-4)

దో- జో బిలోకి అనుచిత కహేఉఁ, ఛమహు మహాముని ధీర ।
సుని సరోష భృగుబంసమని, బోలే గిరా గభీర ॥ 273 ॥

"ఓ ధీరమునీ! పరశువుమున్నగు మీ ఆయుధములనుజూచి నేనేమైనా అనుచిత వచనములను పలికినచో నన్ను క్షమింపుడు." ఈ మాటలను విని, పరశురాముడు క్రుద్ధుడై గంభీరముగా ఇట్లనెను. (దో॥ 273)

చౌ- కౌసిక సునహు మంద యహు బాలకు । కుటిల కాలబస నిజ కుల ఘాలకు ॥
భాను బంస రాకేస కలంకూ । నిపట నిరంకుస అబుధ అసంకూ ॥ 1 ॥
కాల కవలు హోఇహి ఛన మాహీఁ । కహఉఁ పుకారి ఖోరి మొహి నాహీఁ ॥
తుమ్హ హటకహు జౌఁ చహహు ఉబారా । కహి ప్రతాపు బలు రోషు హమారా ॥ 2 ॥

లఖన కహేఉ ముని సుజసు తుమ్హారా। తుమ్హహి అఛత కో బరనై పారా ॥
అపనే ముఁహ తుమ్హ ఆపని కరనీ। బార అనేక భాఁతి బహు బరనీ ॥ 3 ॥
నహిఁ సంతోషు త పుని కఛు కహహూ। జని రిస రోకి దుసహ దుఖ సహహూ ॥
బీరబ్రతీ తుమ్హ ధీర అఛోభా। గారీ దేత న పావహు సోభా ॥ 4 ॥

"ఓ విశ్వామిత్రా! వినుము. ఈ బాలుడు మిక్కిలి మందుడు, కుటిలుడు మఱియు ఆత్మఘాతకుడేగాక, వంశనాశకుడుగూడ అగుచున్నాడు. సూర్యవంశమను పూర్ణచంద్రునకు ఇతడొక కళంకము. ఉద్దండుడు, మూర్ఖుడు, ఏ మాత్రమూ భయభక్తులు లేనివాడు. ఇప్పటికిప్పుడే ఇతనిని యముని కడకు పంపగలను. వాస్తవముగా నేను ఉన్న మాటనే చెప్పుచున్నాను. తరువాత ఎవ్వరూ నన్ను నిందింపరాదు. మీరు అతనిని రక్షింపదలచినచో నాబల పరాక్రమములను, కోపమును గూర్చి ఆతనికి చెప్పి, అతని దూకుడును అరికట్టండి."- మఱల లక్ష్మణుడు ఇట్లనెను. "ఓ మునీశ్వరా! మీ కీర్తిని మీరే పొగడుకొనుచుండగా ఇతరులతో పనియేమి? మీఘనకార్యములనుగూర్చి మీ నోటిద్వారా పెక్కుమార్లు మీరేవల్లెవేసితిరి. ఇంకా తృప్తి లేనిచో మరికొన్నింటిని వల్లెవేయుడు. మీ కోపమును అపుకొన వద్దు. దానిని పూర్తిగా వెళ్లగక్కుడు. లేనిచో దానిని భరించుట మీకు కష్టము కావచ్చును. మీరు వీరులు, ధీరులు క్షోభరహితులు. కావున మీరు ఈ విధముగా దూషించుట సముచితముగాదు. (చౌ॥ 1-4)

దో- సూర సమర కరనీ కరహిఁ, కహి న జనావహిఁ ఆపు।
బిద్యమాన రన పాఇ రిపు, కాయర కథహిఁ ప్రతాపు ॥ 274 ॥

వీరులైనవారు యుద్ధములో తమశౌర్యమును జూపెదరు. తమ బలపరాక్రమములను గూర్చి తామే చెప్పికొనరు. శత్రువునెదుట పిరికివాడుమాత్రమే తనప్రతాపమును గూర్చి ప్రగల్భములను పలుకుచుండును. (దో॥ 274)

చౌ- తుమ్హ తౌ కాలు హాఁక జను లావా। బార బార మోహి లాగి బొలావా ॥
సునత లఖన కే బచన కఠోరా। పరసు సుధారి ధరేఉ కర ఘోరా ॥ 1 ॥
అబ జని దేఇ దోసు మోహి లోగూ। కటుబాదీ బాలకు బధజోగూ ॥
బాల బిలోకి బహుత మైఁ బాఁచా। అబ యహు మరనిహార భా సాఁచా ॥ 2 ॥
కౌసిక కహా ఛమిఅ అపరాధూ। బాల దోష గున గనహిఁ న సాధూ ॥
ఖర కుఠార మైఁ అకరున కోహీ। ఆగేఁ అపరాధీ గురుద్రోహీ ॥ 3 ॥
ఉతర దేత ఛోడఉఁ బిను మారేఁ। కేవల కౌసిక సీల తుమ్హారేఁ ॥
న త ఏహి కాటి కుఠార కఠోరేఁ। గురహి ఉరిన హోతేఉఁ శ్రమ థోరేఁ ॥ 4 ॥

ఓ మునీశ్వరా! మాటిమాటికి నా కొఱకు యముని ఎలుగెత్తి పిలుచు చున్నారు. లక్ష్మణుని ఈ కఠోరవచనములను విని, పరశురాముడు పదునైన తన గండ్రగొడ్డలిని, ఎత్తి చేతిలోనికి తీసికొని పలికెను. "ఎవ్వరూ నన్ను నిందింపవలదు. పరుషములాడు ఈ బాలుడు వధార్హుడు. బాలుడని భావించియే, వీనిని ఇంతవఱకును క్షమించితిని. కాని నిజముగా ఇతడు ఇంతకుముందే చంపబడవలసినవాడు."- విశ్వామిత్రుడు పలికెను. "ఈతని అపరాధమును క్షమింపుడు. పిలవన సజ్జనులు బాలుర గుణదోషములను పట్టించుకొనరు." పరశురాముడు

పలికెను." నాకుఠారము మిక్కిలి పదునైనది. నేను దయారహితుడను, కోపిష్ఠిని, ఈ గురుద్రోహి, అపరాధి, నాయెదుటనే యుండి నన్ను ఎదిరించు చున్నాడు. ఐనప్పటికిని మీమీది గౌరవముతో నేను ఇతనిని ఇంతవఱకును ఉపేక్షించుచువచ్చితిని. విశ్వామిత్రా! కేవలము మీమీది ప్రేమతో మాత్రమే ఇతనిని వదలివేయుచు ఉంటిని. లేనిచో ఈ గొడ్డలితో ఈతనిని నఱికి, నా గురు ఋణమును అవలీలగా తీర్చుకొని యుండెడివాడను." (చౌ॥ 1-4)

దో- గాధిసూను కహ హృదయఀ హఀసి, మునిహి హరిఅరఇ సూఝ ।
అయమయ ఖాఁడ న ఊఖమయ, అజహుఀ న బూఝ అబూఝ ॥ 275 ॥

విశ్వామిత్రుడు మనస్సులోనే నవ్వుకొని ఇట్లు తలపోసెను. "ఈ మునికి ఎచ్చటనూ తనకు తిరుగేలేనట్లు కనిపించుచున్నది. అనగా క్షత్రియులను అందఱినీ జయించియుండుటవలన రామలక్ష్మణులను గూడ సాధారణ క్షత్రియులుగా భావించుచున్నాడు. ఈ సోదరులు ఇనుపఖడ్గములు. (చప్పరించుటకు) ఇక్షు ఖండములు గారు. ముని ఇంకను వీరిప్రభావమును గ్రహింపకపోవుట విచారకరము. (దో॥ 275)

చౌ- కహేఉ లఖన ముని సీలు తుమ్హారా । కో నహిఀ జాన బిదిత సంసారా ॥
మాతా పితహి ఉరిన భఏ నీకేఀ । గుర రిను రహా సోచు బడ జీ కేఀ ॥ 1 ॥
సో జను హమరేహి మాథే కాఢా । దిన చలి గఏ బ్యాజ బడ బాఢా ॥
అబ ఆనిఅ బ్యవహరిఆ బోలీ । తురత దేఉఀ మైఀ థైలీ ఖోలీ ॥ 2 ॥
సుని కటు బచన కుఠార సుధారా । హాయ హాయ సబ సభా పుకారా ॥
భృగుబర పరసు దెఖావహు మోహీ । బిప్ర బిచారి బచఉఀ నృపద్రోహీ ॥ 3 ॥
మిలే న కబహుఀ సుభట రన గాఢే । ద్విజదేవతా ఘరహి కే బాఢే ॥
అనుచిత కహి సబ లోగ పుకారే । రఘుపతి సయనహిఀ లఖను నెవారే ॥ 4 ॥

లక్ష్మణుడు పలికెను. "ఓ మునీశ్వరా! మీ శీలమును ఎవరెరుగరు? అది లోకప్రసిద్ధము. మాతాపితరులఋణమును బాగుగా తీర్చితివి. ఇంక గురువుగారిఋణము తీర్చవలసియున్నది. అందులకే నీవు విచారించుచుంటివేమో? బహుశా ఆ ఋణము మా ద్వారా తీరవలసియున్నదేమో? చాలా దినములు గడిచినవి. వడ్డీకూడా ఎంతో పెఱిగియుండవచ్చును. ఎవరినైనా ఒక మహాగణకుని పిల్చుకొని రండు. ఇప్పుడే ముల్లెవిప్పి, నేను ఆ ఋణమును పూర్తిగా తీర్చగలను."- లక్ష్మణుని పరుషవాక్యములను విని, పరశు రాముడు తన గొడ్డలిని పైకెత్తెను. సభలో హాహాకారములు చెలరేగెను. మఱల లక్ష్మణుడు పలికెను. "ఓ పరశురామా! మీరు నాపై గొడ్డలిని ఎత్తితిరి. నృపద్రోహీ! బ్రాహ్మణుడవైనందున నీవు బ్రతికిపోయితివి. నీవు ఇంత వఱకును సరియైనయోధునిచేతిలో పడలేదు. ఓ భూసురుడా! నీ గృహమునందే నీవు గొప్ప వాడవు." ఈ మాటలను విని, యందఱును "అనుచితము అనుచితము" అని పలుకుచు లేచిరి. అపుడు శ్రీరాముడు 'ఊరకుండుము' అని లక్ష్మణునకు సంజ్ఞ చేసెను.

(చౌ॥ 1-4)

దో- లఖన ఉతర ఆహుతి సరిస, భృగుబర కోపు కృసాను ।
బఢత దేఖి జల సమ బచన, బోలే రఘుకులభాను ॥ 276 ॥

లక్ష్మణుని మాటలు ఆజ్యములై పరశురాముని కోపాగ్నిని ప్రజ్వలింపజేసినవి. దానిని చల్లార్చుటకు జలము వంటి చల్లని మాటలను శ్రీరాముడు పలికెను. (దో॥ 276)

చౌ- నాథ కరహు బాలక పర ఛోహూ । సూధ దూధముఖ కరిఅ న కోహూ ॥
జౌఁ పై ప్రభు ప్రభాఉ కఛు జానా । తౌ కి బరాబరి కరత అయానా ॥ 1 ॥
జౌఁ లరికా కఛు అచగరి కరహీఁ । గుర పితు మాతు మోద మన భరహీఁ ॥
కరిఅ కృపా సిసు సేవక జానీ । తుమ్హ సమ సీల ధీర ముని గ్యానీ ॥ 2 ॥
రామ బచన సుని కఛుక జుడానే । కహి కఛు లఖను బహురి ముసుకానే ॥
హఁసత దేఖి నఖ సిఖ రిస బ్యాపీ । రామ తోర భ్రాతా బడ పాపీ ॥ 3 ॥
గౌర సరీర స్యామ మన మాహీఁ । కాలకూటముఖ పయముఖ నాహీఁ ॥
సహజ టేఢ అనుహరఇ న తోహీ । నీచు మీచు సమ దేఖ న మోహీ ॥ 4 ॥

"ప్రభూ! ఈ బాలునిపై దయజూపుడు. ఈ పసివానిపై క్రోధము వలదు. మీ ప్రతాపమునుగూర్చి ఏమాత్రము ఎఱింగియున్నను ఈ విధముగా మిమ్ము ఎదిరించి యుండెడివాడుకాడు. పిల్లలు చేసినఅల్లరికి తల్లిదండ్రులు, గురువులు మనస్సులలో సంతోషపడెదరు. ఇతనిని బాలునిగా, మీ సేవకునిగా భావింపుడు. కృపజూపుడు. మీరు సమదర్శనులు, సుశీలురు, ధీరులు, మునులు, జ్ఞానులు."- శ్రీరామచంద్రుని వచనములను విని, పరశురాముడు చల్లబడుచుండగా లక్ష్మణుడు ఏదోయని నవ్వెను. అతడు నవ్వగానే పరశురాముడు నఖశిఖ పర్యంతము కోపముతో ఊగిపోవుచు ఇట్లు పల్కెను. "ఓ రామా! నీ తమ్ముడు మహాపాపి. శరీరము ఎఱ్ఱగా నున్నను ఈతని మనస్సు నల్లనిది. ఈతడు పసివాడుగాడు విషనాగు. స్వాభావికముగనే ఇతడు వక్రబుద్ధి. నిన్ను అనుసరింపడు (నీవలె సుశీలుడు గాడు). ఈ అధముడు నన్ను మృత్యుదేవతగా ఎఱుంగడు." (చౌ॥ 1-4)

దో- లఖన కహేఉ హఁసి సునహు ముని, క్రోధు పాప కర మూల ।
జేహి బస జన అనుచిత కరహిఁ, చరహిఁ బిస్వ ప్రతికూల ॥ 277 ॥

లక్ష్మణుడు నవ్వి ఇట్లనెను. "ఓ మునీశ్వరా! వినుము. కోపమే పాపాలకు మూలము. దానికిలోనైన వాడు దుష్కర్మలను ఆచరించును. అతడు లోకమునకు కీడునే తలపెట్టును. (దో॥ 277)

చౌ- మైఁ తుమ్హార అనుచర మునిరాయా । పరిహరి కోపు కరిఅ అబ దాయా ॥
టూట చాప నహిఁ జురిహి రిసానే । బైఠిఅ హోఇహిఁ పాయ పిరానే ॥ 1 ॥
జౌఁ అతి ప్రియ తౌ కరిఅ ఉపాఈ । జోరిఅ కోఉ బడ గునీ బోలాఈ ॥
బోలత లఖనహిఁ జనకు డెరాహీఁ । మష్ట కరహు అనుచిత భల నాహీఁ ॥ 2 ॥
థర థర కాఁపహిఁ పుర నర నారీ । ఛోట కుమార ఖోట బడ భారీ ॥
భృగుపతి సుని సుని నిరభయ బానీ । రిస తన జరఇ హోఇ బల హానీ ॥ 3 ॥
బోలే రామహి దేఇ నిహోరా । బచఉఁ బిచారి బంధు లఘు తోరా ॥
మను మలీన తను సుందర కైసేఁ । బిష రస భరా కనక ఘటు జైసేఁ ॥ 4 ॥

ఓ మునిరాజా! నేను మీ సేవకుడను. కోపమును పరిత్యజించి, నాపై దయజూపుడు. కోపమువలన విఱిగినధనస్సు అతకదు. నిలబడియున్నందున మీ కాళ్లకు నొప్పులు పుట్టియుండవచ్చును. కూర్చుండుడు. ఈ ధనుస్సు మీకు అంతగా ప్రియమైనచో ఒక నిపుణుని పిలిపించి, అతికింపజేయుడు." లక్ష్మణుని ఈమాటలకు భీతిల్లిన జనకమహారాజు "దయచేసి వాగ్వివాదములను ఆపండి. హద్దులు మీఱుట ఉచితముగాదు."- అనెను. పురప్రజలు గడగడలాడ సాగిరి. "ఈ చిన్నవాడు నిజముగా మిక్కిలి అల్లరివాడు" అనియనుకొనిరి. లక్ష్మణుని నిర్భయవాక్యములను విని, పరశురాముడు క్రోధాగ్నితో మండిపోవుచుండెను. ఆయనశక్తి క్షీణించుచుండెను. శ్రీరామునిపై దయజూపుచున్నట్లుగా అతడు పలికెను. "ఇతడు నీ తమ్ముడు గాబట్టి వదిలి వేయుచున్నాను. ఈతని శరీరము మాత్రము అందమైనది. కాని మనస్సు మలినమైనది. ఇతడు విషముతో నిండిన బంగారుపాత్రవంటివాడు. (పయోముఖ విషకుంభము)". (చౌ॥ 1-4)

దో- సుని లఛిమన బిహసే బహురి, నయన తరేరే రామ ।
గుర సమీప గవనే సకుచి, పరిహరి బానీ బామ ॥ 278 ॥

ఈ మాటలు విని లక్ష్మణుడు మఱల నవ్వెను. అపుడు శ్రీరామచంద్రుడు అతనిని కనుసన్నలతో వారించెను. లక్ష్మణుడు సంకోచముతో తనవ్యంగ్యధోరణినిమాని, గురు సమీపమునకు చేరెను. (దో॥ 278)

చౌ- అతి బినీత మృదు సీతల బానీ । బోలే రాము జోరి జుగ పానీ ॥
సునహు నాథ తుమ్హ సహజ సుజానా । బాలక బచను కరిఅ నహిం కానా ॥ 1 ॥
బరరై బాలకు ఏకు సుభాఊ । ఇన్హహి న సంత బిదూషహిం కాఊ ॥
తేహిం నాహీం కఛు కాజ బిగారా । అపరాధీ మైం నాథ తుమ్హారా ॥ 2 ॥
కృపా కోపు బధు బంధబ గొసాఈం । మో పర కరిఅ దాస కీ నాఈం ॥
కహిఅ బేగి జెహి బిధి రిస జాఈ । మునినాయక సోఇ కరౌం ఉపాఈ ॥ 3 ॥
కహ ముని రామ జాఇ రిస కైసేం । అజహుం అనుజ తవ చితవ అనైసేం ॥
ఏహి కేం కంఠ కుఠారు న దీన్హా । తౌ మైం కాహ కోపు కరి కీన్హా ॥ 4 ॥

శ్రీరామచంద్రుడు చేతులుజోడించి, అత్యంతవినయముతో శీతలమధుర వచనములను పల్కెను. "ప్రభూ! వినుడు. మీరు సహజముగానే జ్ఞానులు. బాలుని వచనములను పట్టించుకొనకుడు. కందురీగల స్వభావము, బాలకుల స్వభావము ఒకటియే (కందురీగ సహజముగా ఎవ్వరికినీ హాని చేయదు. కాని తన జోలికి వచ్చిన వారిని మాత్రము కుట్టును. పిల్లల స్వభావము కూడ అట్టిదే.) సజ్జనులు వారిని దోషులుగా పరిగణింపరు. అపరాధము చేసినవాడను నేను. లక్ష్మణుడు మీకు ఎట్టి హానియు చేయలేదు. స్వామీ! నేను మీ సేవకుడను. కృప, క్రోధము, వధ, బంధనము- వీటిలో ఏ శిక్షనైనను నాకు విధింపుడు. మీ కోపమును తొలగు ఉపాయమును చెప్పుడు. దానిని నేను ఆచరించెదను." ముని సమాధానమును ఇచ్చెను. "రామా! నా కోపము ఎట్లు చల్లారును? నీ తమ్ముడు ఇంకను నా వైపు వ్యంగ్య దృష్టితోడనే చూచుచున్నాడు. అతని శిరస్సును ఛేదింపనిదే నా కోపము ఎట్లు చల్లారును? (చౌ॥ 1-4)

దో- గర్భ స్రవహిం అవనిప రవని, సుని కుఠార గతి ఘోర।
పరసు అఛత దేఖఉం జిఅత, బైరీ భూపకిసోర ॥ 279 ॥

నా గొడ్డలిచేసినఘోరమైనకృత్యములనుగూర్చి విన్నంతమాత్రముననే క్షత్రియస్త్రీలకు గర్భస్రావమగును. అట్టిగొడ్డలి ఉండికూడ శత్రువైన ఈరాకుమారుడు జీవించియుండుటను చూడవలసి వచ్చుచున్నది. (దో॥ 279)

చౌ- బహఇ న హాథు దహఇ రిస ఛాతీ । భా కుఠారు కుంఠిత నృపఘాతీ ॥
భయఉ బామ బిధి ఫిరెఉ సుభాఊ । మోరే హృదయఁ కృపా కసి కాఊ ॥ 1 ॥
ఆజు దయా దుఖు దుసహ సహావా । సుని సౌమిత్రి బిహసి సిరు నావా ॥
బాఉ కృపా మూరతి అనుకూలా । బోలత బచన ఝరత జను ఫూలా ॥ 2 ॥
జౌఁ పై కృపాఁ జరిహిఁ ముని గాతా । క్రోధ భఏఁ తను రాఖ బిధాతా ॥
దేఖు జనక హఠి బాలకు ఏహూ । కీన్హ చహత జడ జమపుర గేహూ ॥ 3 ॥
బేగి కరహు కిన ఆఁఖిన్హ ఓటా । దేఖత ఛోట ఖోట నృప ఢోటా ॥
బిహసే లఖను కహా మన మాహీఁ । మూదేఁ ఆఁఖి కతహుఁ కోఉ నాహీఁ ॥ 4 ॥

నాహృదయము కోపముతోనిండియున్నను చేయి కదలుటలేదు. అయ్యో! అసంఖ్యాకులైన రాజులను వధించిన ఈ గొడ్డలి మొద్దుబారిపోయినది. విధి నాకు వ్యతిరేకమైనది. నా స్వభావము మారినది. లేనిచో నా హృదయములో ఇతరులపై కృప యెప్పుడుండెను? నేడు ఈ దయ నాలో దుస్సహదుఃఖమును కలిగించుచున్నది"- ఈమాటలు వినగానే లక్ష్మణుడు తలవంచుకొని, చిఱునవ్వుతో ఇట్లనెను. "మీ కృపా వీచికలు మీ ఆకారమునకు తగినట్లే యున్నవి. మీ వచనములు చెట్లనుండి రాలు పూలవలెనున్నవి. ఓ మునీశ్వరా! కృప జూపినప్పుడుగూడ మీ శరీరము దహించుకొనిపోయినచో క్రోధమునకు వశమైనప్పుడు మీ తనువును ఆ విధాతయే రక్షింపవలెను." పరశురాముడు పల్కెను. "జనకా! మూర్ఖుడైన ఈ బాలుడు అర్థములేని పట్టుదలతో యమపురిలో తననివాసమును ఏర్పఱచుకొనదలచినట్లున్నాడు. వెంటనే ఇతనిని నాయెదుటనుండి ఏల తొలగింపవు? చూచుటకు ఇతడు చాల చిన్నవాడు. కాని మిక్కిలి తుంటరి." లక్ష్మణుడు నవ్వుచు తనలో అనుకొనెను. "కనులు మూసికొన్నచో ఏమియు కనబడదు గదా!" (చౌ॥ 1-4)

దో- పరసురాము తబ రామ ప్రతి, బోలే ఉర అతి క్రోధు।
సంభు సరాసను తోరి సఠ, కరసి హమార ప్రబోధు ॥ 280 ॥

కోపోద్రిక్తుడైన పరశురాముడు శ్రీరాముని వైపునకు మఱలి, ఇట్లనుడివెను. "ఓ శఠుడా! శివధనుస్సును విఱిచినది చాలక తిరిగి నాకే జ్ఞానోపదేశమును చేయుచున్నావా?" (దో॥ 280)

చౌ- బంధు కహఇ కటు సమ్మత తోరేఁ । తూ ఛల బినయ కరసి కర జోరేఁ ॥
కరు పరితోషు మోర సంగ్రామా । నాహిఁ త ఛాడ కహాఉబ రామా ॥ 1 ॥
ఛలు తజి కరహి సమరు సివద్రోహీ । బంధు సహిత న త మారఉఁ తోహీ ॥
భృగుపతి బకహిఁ కుఠార ఉఠాఏఁ । మన ముసుకాహిఁ రాము సిర నాఏఁ ॥ 2 ॥
గునహ లఖన కర హమ పర రోషూ । కతహుఁ సుధాఇహు తే బడ దోషూ ॥
టేఢ జాని సబ బందఇ కాహూ । బక్ర చంద్రమహి గ్రసఇ న రాహూ ॥ 3 ॥

రామ కహేఉ రిస తజిఅ మునీసా। కర కుఠారు ఆగేఁ యహ సీసా ॥
జెహిఁ రిస జాఇ కరిఅ సోఇ స్వామీ। మోహి జానిఅ ఆపన అనుగామీ ॥ 4 ॥

నీ సమ్మతితోడనే నీ తమ్ముడు దురుసుగా మాట్లాడుచున్నాడు. నీవేమో చేతులు జోడించి, నక్కవినయములను ప్రదర్శించుచున్నావు. నాతో యుద్ధముచేసి, నన్ను తృప్తిపఱచుము. లేదా 'రాముడు' అను పేరును నీవు త్యజింపుము. ఓ శివద్రోహీ! నీ కపటమును మాని, నాతో యుద్ధమునకు రమ్ము. లేనిచో నీ సోదరునితోగూడ నిన్ను వధింతును." ఈ విధముగా పరశురాముడు తనకుఠారమును ఎత్తుచు మితిమీఱి మాట్లాడుచుండెను. శ్రీరాముడు శిరస్సువంచి, దరహాసముతో తనలో తాను ఇట్లు తలపోయసాగెను. "లక్ష్మణుడు తప్పు చేయగా ఈయన నన్ను కోపగించుచున్నాడేమి? ఒక్కొక్కప్పుడు మెత్తదనముగూడ గొప్ప దోషమేయగును. అప్పుడప్పుడు వక్రబుద్ధిని సాధారణముగా అందఱూ గౌరవించు చుందురు. వంకరగా ఉన్న చంద్రుని (నెలవంక) జోలికి రాహువు గూడ పోడుగదా!" పిమ్మట శ్రీరాముడు పరశురామునితో ఇట్లనెను. "మునీశ్వరా! కోపమును వీడుడు. మీ చేతిలో గొడ్డలియున్నది. ఎదురుగా నాతల యున్నది. మీ కోపము చల్లారుటకు తగినట్లు చేయుడు. నేను మీ దాసుడను. (చౌ॥ 1-4)

దో-ప్రభుహి సేవకహి సమరు కస, తజహు బిప్రబర రోసు।
బేషు బిలోకేఁ కహేసి కఛు, బాలకహూ నహిఁ దోసు ॥ 281 ॥

స్వామి సేవకులమధ్య యుద్ధము ఎట్లు సంభవించును? ఓ బ్రాహ్మణోత్తమా! క్రోధమును వీడుడు. మీ వీరోచితవేషమునుబట్టి ఈ బాలుడు ఏమేమో అన్నాడు. ఆలోచించినచో ఇందు అతనిదోషముకూడా ఏమియు కన్పట్టదు. (బ్రాహ్మణవేషముతో వచ్చినచో మీకు ఈ బాధలు కలిగియుండెడివి కావు.) (దో॥ 281)

చౌ-దేఖి కుఠార బాన ధను ధారీ। భై లరికహి రిస బీరు బిచారీ ॥
నాము జాన పై తుమ్హహి న చీన్హా। బంస సుభాయఁ ఉతరు తెహిఁ దీన్హా ॥ 1 ॥
జౌఁ తుమ్హ ఔతేహు ముని కీ నాఈఁ। పద రజ సిర సిసు ధరత గోసాఈఁ ॥
ఛమహు చూక అనజానత కేరీ। చహిఅ బిప్ర ఉర కృపా ఘనేరీ ॥ 2 ॥
హమహి తుమ్హహి సరిబరి కసి నాథా। కహహు న కహాఁ చరన కహఁ మాథా ॥
రామ మాత్ర లఘు నాము హమారా। పరసు సహిత బడ నామ తోహారా ॥ 3 ॥
దేవ ఏకు గును ధనుష హమారేఁ। నవ గున పరమ పునీత తుమ్హారేఁ ॥
సబ ప్రకార హమ తుమ్హ సన హారే। ఛమహు బిప్ర అపరాధ హమారే ॥ 4 ॥

కుఠారమును, ధనుర్బాణములను ధరించినమిమ్ముజూచి, వీరుడనికొని, అతడు ఇట్లు పలికియుండవచ్చును. మీ పేరును మాత్రము ఇదివరలో విన్నాడు. కాని మీ స్వరూపమును గుర్తింపలేదు. తనవంశమునకు తగినరీతిలో అతడు మీకు సమాధానమును ఇచ్చియున్నాడు. ఒకవేళ మీరు మునివేషధారియై వచ్చియున్నచో స్వామీ! ఈ బాలుడు మీపాదధూళిని తనశిరస్సుపై ఉంచుకొనెడి వాడు. తెలియకచేసినతప్పును మన్నింపగలరు. బ్రాహ్మణ హృదయము కృపతో నిండియుండవలెను గదా! ప్రభూ! మీకును నాకును సామ్యము ఎక్కడ? చెప్పండి. శిరస్సు ఎక్కడ? పాదములు ఎక్కడ? 'రాముడు' అను చిన్న పేరునాది. మీపేరో? పరశువుతో గూడిన రాముడు. పెద్దది.

బ్రాహ్మణోత్తమా! నా యొద్ద ఒకే ఒక గుణము (అల్లెత్రాడు) గల ధనుస్సుగలదు. మీలో పరమ పవిత్రములైన తొమ్మిది గుణములు గలవు.

శమో దమస్తపశ్శౌచం క్షాంతిరార్జవ మేవ చ ।
జ్ఞానం, విజ్ఞాన మాస్తిక్యం, బ్రహ్మకర్మ స్వభావజమ్ ॥ గీత - 18-52
శమ, దమ, తప, శౌచములు, క్షాంతి, ఆర్జవము, జ్ఞాన, విజ్ఞాన, ఆస్తికత్వములు
అనునవి బ్రాహ్మణుల సహజగుణములు.
మేము అన్ని విధముల మా ఓటమిని అంగీకరించెదము. బ్రాహ్మణోత్తమా! మా అపరాధములను క్షమింపుడు. (చౌ॥ 1-4)

దో- బార బార ముని బిప్రబర, కహా రామ సన రామ ।
బోలె భృగుపతి సరుష హసి, తహూఁ బంధు సమ బామ ॥ 282 ॥

శ్రీరాముడు పదే పదే పరశురాముని మునీశ్వరా! బ్రాహ్మణోత్తమా! అనుచు సంబోధించెను. దానికి భార్గవరాముడు కుపితుడై "నీవును నీ తమ్ముని వలె కపటివి"- అనియనెను. (దో॥ 282)

చౌ- నిపటహిఁ ద్విజ కరి జానహి మోహీ । మైఁ జస బిప్ర సునావఉఁ తోహీ ॥
చాప స్రువా సర ఆహుతి జానూ । కోపు మోర అతి ఘోర కృసానూ ॥ 1 ॥
సమిధి సేన చతురంగ సుహాఈ । మహా మహీప భఏ పసు ఆఈ ॥
మైఁ ఏహిఁ పరసు కాటి బలి దీన్హే । సమర జగ్య జప కోటిన్హ కీన్హే ॥ 2 ॥
మోర ప్రభాఉ బిదిత నహిఁ తోరేఁ । బోలసి నిదరి బిప్ర కే భోరేఁ ॥
భంజేఉ చాపు దాపు బడ బాఢా । అహమితి మనహుఁ జీతి జగు ఠాఢా ॥ 3 ॥
రామ కహా ముని కహహు బిచారీ । రిస అతి బడి లఘు చూక హమారీ ॥
ఛుఅతహిఁ టూట పినాక పురానా । మైఁ కెహి హేతు కరౌఁ అభిమానా ॥ 4 ॥

"నీవు నన్ను కేవలము ఒక సాధారణబ్రాహ్మణునిగా భావించుచున్నావు. నేను ఎటువంటి బ్రాహ్మణుడనో తెలిపెదను. నాధనుస్సు 'స్రువము' బాణములు ఆజ్యములు. నా కోపము మండుచున్న అగ్ని. చతురంగ బలములు సమిధలు. మహారాజులు బలిపశువులు. వారిని ఈ గొడ్డలితోడనే నఱికి బలిగావించితిని. ఇట్టి రణయజ్ఞములను అసంఖ్యాకముగా చేసితిని. నా ప్రభావము నీకు తెలియదు. అందువలననే నీవు నన్ను సామాన్య బ్రాహ్మణునిగా తలంచి అవహేళన చేయుచున్నావు. 'ధనుస్సు విఱిచితిని' అని మిక్కిలి మిడిసిపడుచున్నావు. విశ్వమునే జయించిన వానివలె మురిసిపోవుచున్నావు."- శ్రీరామచంద్రుడు ప్రత్యుత్తరము నిచ్చెను. "మునీశ్వరా! నెమ్మదిగా ఆలోచింపుడు. మీకోపమేమొ చాలా గొప్పది. నా అపరాధము మిక్కిలి చిన్నది. ధనుస్సేమో కటికిప్రాతది. తాకియు తాకకముందే విఱిగి పోయినది. నేను ఏకారణమున గర్వపడెదను? (చౌ॥ 1-4)

దో- జౌఁ హమ నిదరహిఁ బిప్ర బది, సత్య సునహు భృగునాథ ।
తౌ అస కో జగ సుభటు జెహి, భయ బస నావహిఁ మాథ ॥ 283 ॥

ఓ భృగు నాథా! బ్రాహ్మణుడవని నిన్ను నిరాదరణ చేసినట్లుగా మీరు భావించియున్నచో సత్యమును వచించెదను, వినుడు. మేము భయముతో తలవంచవలసిన వీరుడు ప్రపంచమున ఎవడు కలడో తెలుపుడు.
(దో॥ 283)

చౌ- దేవ దనుజ భూపతి భట నానా। సమబల అధిక హోఉ బలవానా ॥
జౌం రన హమహి పచారై కోఊ। లరహిం సుఖేన కాలు కిన హోఊ ॥ 1 ॥
ఛత్రియ తను ధరి సమర సకానా। కుల కలంకు తెహి పావఁర ఆనా ॥
కహఉఁ సుభాఉ న కులహి ప్రసంసీ। కాలహు డరహిం న రన రఘుబంసీ ॥ 2 ॥
బిప్రబంస కై అసి ప్రభుతాఈ। అభయ హోఇ జో తుమ్హహి డెరాఈ ॥
సుని మృదు గూఢ బచన రఘుపతి కే। ఉఘరే పటల పరసుధర మతి కే ॥ 3 ॥
రామ రమాపతి కర ధను లేహూ। ఖైంచహు మిటై మోర సందేహూ ॥
దేత చాపు ఆపుహిం చలి గయఊ। పరసురామ మన బిసమయ భయఊ ॥ 4 ॥

దేవతలలోగాని, రాక్షసులలోగాని, మహారాజులలోగాని ఏ వీరుడైనను మాతో సమానుడుగాని, లేక మమ్ము మించినవాడుగాని మాతో తలపడుటకు సిద్ధమైనచో అతడు యముడైనను సరే సంతోషముతో వానిని మేము ఎదుర్కొన గలము. ఏ క్షత్రియుడైనను యుద్ధమునకు వెఱచినచో తన వంశమునకే అతడు మచ్చతెచ్చినవాడగును. రఘువంశములో జన్మించినవాడెవ్వడును యుద్ధమున యమునికైనను భయపడడు. ఇది వాస్తవము, పొగడ్త గాదు. ఎవ్వరికిని భయపడనివాడుగూడ మీకు భయపడును. విప్రవంశ మహిమయే అట్టిది." రఘురాముని కోమలమైన, నిగూఢమైన పల్కులను విని, పరశురామునిబుద్ధిని గప్పివేసిన తెర తొలగిపోయినది. వెంటనే అతడు ఇట్లు పలికెను. "ఓ రామా! లక్ష్మీపతి యొక్క ఈ ధనుస్సును చేతబట్టి సంధింపుము. నా సందేహము తీరిపోవును." అని అందించుచుండగనే ధనుస్సు స్వయముగా శ్రీరాముని చేతులలోనికి పోయెను. (ధనుస్సుతో పాటు విష్ణు సంబంధతేజస్సు కూడా పరశురాముని నుండి శ్రీరాముని చేరెను.) పరశురామునకు అత్యంతము సంభ్రమాశ్చర్యములు గలిగెను.
(చౌ॥ 1-4)

దో-జానా రామ ప్రభాఉ తబ, పులక ప్రఫుల్లిత గాత।
జోరి పాని బోలే బచన, హృదయఁ న ప్రేము అమాత ॥ 284 ॥

అప్పుడు శ్రీరామునిలోకోత్తరమహిమను పరశురాముడు గుర్తించెను. అతడు పులకిత గాత్రుడయ్యెను. మనస్సు ఆనందముతో పొంగిపోయెను. హృదయమున ఉద్రేకమును ఆపుకొన లేకపోయెను. చేతులు జోడించి యిట్లు స్తుతింపసాగెను.
(దో॥ 284)

చౌ- జయ రఘుబంస బనజ బన భానూ। గహన దనుజ కుల దహన కృసానూ ॥
జయ సుర బిప్ర ధేను హితకారీ। జయ మద మోహ కోహ భ్రమ హారీ ॥ 1 ॥
బినయ సీల కరునా గున సాగర। జయతి బచన రచనా అతి నాగర ॥
సేవక సుఖద సుభగ సబ అంగా। జయ సరీర ఛబి కోటి అనంగా ॥ 2 ॥

కరౌం కాహ ముఖ ఏక ప్రసంసా । జయ మహేస మన మానస హంసా ॥
అనుచిత బహుత కహేఉం అగ్యాతా । ఛమహు ఛమామందిర దోఉ భ్రాతా ॥ 3 ॥
కహి జయ జయ జయ రఘుకులకేతూ । భృగుపతి గఏ బనహి తప హేతూ ॥
అపభయం కుటిల మహీప డెరానే । జహం తహం కాయర గవఁహిం పరానే ॥ 4 ॥

"రఘువంశమనెడి కమలవనమునకు సూర్యుడా! దైత్యకులమనెడి అడవిని గాల్చు అగ్నిదేవుడా! నీకు జయము. దేవ బ్రాహ్మణగోగణార్తి హరణా! నీకు జయము. మదమోహ క్రోధ భ్రమలను తొలగించువాడా! నీకు జయము. వినయ శీల! కృపాగుణసాగరా! మృదు మధుర వచనరచనాధురంధరా! నీకు జయము. ఆశ్రితజనమందారా! మనోహరాంగా! కోటిమన్మథసుందరాకారా! నీకు జయము. మీ అపారకృపామహిమలను ఒక్కనోట నేనెట్లు ప్రశంసింపగలను? నీవు మహాదేవుని మానససరోవరమున విహరించు హంసవు. నీకు జయము. నేను అజ్ఞానముచే అనుచితములైన అనేకవాక్యములను పలికితిని. సోదరులైన మీరిద్దఱును క్షమానిధానములు. నన్ను మన్నింపుడు. ఓ రఘుకులతిలకా! శ్రీరామచంద్రా! నీకు జయము." అని పల్కుచు భార్గవరాముడు తపోవనమున వెళ్లిపోయెను. ఇది గమనించి దుష్టులైన రాజులు మేము శ్రీరాముని అవమాన పఱచితిమి. అతడు మాపై ప్రతీకారమును తీర్చుకొనునేమో?"- అని భయపడి ఎక్కడి వారక్కడ గుట్టుచప్పుడుగాకుండ పాఱిపోయిరి. (చౌ॥ 1-4)

దో- దేవన్హ దీన్హీం దుందుభీ, ప్రభు పర బరషహిం ఫూల ।
హరషే పుర నర నారి సబ, మిటీ మోహమయ సూల ॥ 285 ॥

దేవతలు దుందుభులను మ్రోగించిరి. పుష్ప వృష్టిని గురిపించిరి. మిథిలాపురమునందలి ప్రజలు సంతోషించిరి. వారిమోహజనితబాధ తొలగిపోయెను. (దో॥ 285)

చౌ- అతి గహగహే బాజనే బాజే । సబహిం మనోహర మంగల సాజే ॥
జూథ జూథ మిలి సుముఖి సునయనీం । కరహిం గాన కల కోకిలబయనీం ॥ 1 ॥
సుఖు బిదేహ కర బరని న జాఈ । జన్మదరిద్ర మనహుం నిధి పాఈ ॥
బిగత త్రాస భఇ సీయ సుఖారీ । జను బిధు ఉదయం చకోరకుమారీ ॥ 2 ॥
జనక కీన్హ కౌసికహి ప్రనామా । ప్రభు ప్రసాద ధను భంజేఉ రామా ॥
మోహి కృతకృత్య కీన్హ దుహుం భాఈం । అబ జో ఉచిత సో కహిఅ గొసాఈం ॥ 3 ॥
కహ ముని సును నరనాథ ప్రబీనా । రహా బిబాహు చాప ఆధీనా ॥
టూటతహీం ధను భయఉ బిబాహూ । సుర నర నాగ బిదిత సబ కాహూ ॥ 4 ॥

నగరమున నగారాలు మ్రోగింపబడెను. మనోహరవస్తువులు ప్రదర్శింపబడెను. సుముఖులు, సునయనలు తమతమ కోకిలకంఠములతో సామూహికముగా కమ్మనిగీతములను గానముచేసిరి. జనకమహారాజుసంతోషమునకు అవధులు లేకుండెను. ఆయనకు గర్భదరిద్రునకు నిధులు దొరకినంత సంతోషము కలిగెను. సీతాదేవి భయము

పీడి, చంద్రునిజూచిన చకోరమువలె సంతసించెను. జనకమహారాజు విశ్వామిత్రునకు నమస్కరించి, ఇట్లు పచించెను. "మీ ఆశీర్వాదమువలననే శ్రీరామచంద్రుడు శివధనుర్భంగము గావించినాడు. ఈ సోదరులిద్దఱును నన్ను కృతార్థునిగాజేసిరి. స్వామీ! మీరు ఉచితమని భావించినదానినే చేయుడు." విశ్వామిత్రుడు పల్కెను. "ఓ రాజశిరోమణీ! వినుము. వివాహము ధనుర్భంగముపై ఆధారపడెను. కావున ధనుర్భంగమైనప్పుడే వివాహము ఐనది. దేవతలు, నాగులు, మానవులు అందఱును ఈ విషయమును ఎఱుగుదురు. (చౌ॥ 1-4)

దో- తదపి జాఇ తుమ్హ కరహు అబ, జథా బంస బ్యవహారు ।
బూఝి బిప్ర కులబృద్ధ గుర, బేద బిదిత ఆచారు ॥ 286 ॥

ఐనప్పటికిని నీవు మీవంశమర్యాదననుసరించి, బ్రాహ్మణులను, కులవృద్ధులను, మీ గురువర్యులగు శతానందులవారిని సంప్రదించి, వేదోక్తముగా ఆవివాహ మహోత్సవమును జరిపింపుము. (దో॥ 286)

జనకుడు దూతలద్వారా దశరథుని ఆహ్వానించుట

చౌ- దూత అవధపుర పఠవహు జాఈ । ఆనహిఁ నృప దసరథహి బోలాఈ ॥
ముదిత రాఉ కహి భలేహిఁ కృపాలా । పఠఏ దూత బోలి తేహి కాలా ॥ 1 ॥
బహురి మహాజన సకల బోలాఏ । ఆఇ సబన్హి సాదర సిర నాఏ ॥
హాట బాట మందిర సురబాసా । నగరు సఁవారహు చారిహుఁ పాసా ॥ 2 ॥
హరషి చలే నిజ నిజ గృహ ఆఏ । పుని పరిచారక బోలి పఠాఏ ॥
రచహు బిచిత్ర బితాన బనాఈ । సిర ధరి బచన చలే సచు పాఈ ॥ 3 ॥
పఠఏ బోలి గునీ తిన్హ నానా । జే బితాన బిధి కుసల సుజానా ॥
బిధిహి బంది తిన్హ కీన్హ అరంభా । బిరచే కనక కదలి కే ఖంభా ॥ 4 ॥

దశరథమహారాజును (సపరివారముగా) ఆహ్వానించి, ఇక్కడికి తీసికొనివచ్చుటకై అయోధ్యకు దూతలను పంపుము." జనక మహారాజు ప్రసన్నవదనుడై "ఓ కృపాళూ! చాల మంచిది" అని పలికి, వెంటనే దూతలను అయోధ్యకు పంపెను. తరువాత ఆహ్వానితులైన పురప్రముఖులు వచ్చి, సాదరముగా మహారాజునకు నమస్కరించిరి. "అంగడులు, వీధులు, భవనములు, దేవాలయములు, నగరము యొక్క నలువైపులను అలంకరింపుడు" అని వారినాజ్ఞాపించెను. వారు సంతోషముతో తమగృహములకు వెళ్లి పోయిరి. తనసేవకులను పిలిచి, అతడు "ఒక మనోహరమండపమును అత్యద్భుతముగా నిర్మింపచేసి అలంకరింపుడు." అని ఆజ్ఞయిచ్చెను. వారు నమ్రతతో ఆయనఆజ్ఞను తలదాల్చిరి. వారు మండపనిర్మాణ శిల్పులను పిలిపించిరి. ఆ శిల్పులు బ్రహ్మదేవుని పూజించి, తమ పనులను ప్రారంభించిరి. మొదట బంగారు అరటి స్తంభములను సిద్ధపఱచిరి. (చౌ॥ 1-4)

దో- హరిత మనిన్హ కే పత్ర ఫల, పదుమరాగ కే ఫూల ।
రచనా దేఖి బిచిత్ర అతి, మను బిరంచి కర భూల ॥ 287 ॥

పచ్చలుపొదిగినపండ్లు, ఆకులతో, పద్మరాగ ఖచితమైన పూవులతో ఆ మండపము శోభిల్లుచుండెను. దాని రచనా వైచిత్రిని గాంచి విరించియు (బ్రహ్మయు) చకితుడాయెను. (దో॥ 287)

చౌ- బేను హరిత మనిమయ సబ కీన్హే। సరల సపరబ పరహిం నహిం చీన్హే ॥
కనక కలిత అహిబేలి బనాఈ। లఖి నహిం పరఇ సపరన సుహాఈ ॥ 1 ॥
తెహి కే రచి పచి బంధ బనాఏ। బిచ బిచ ముకుతా దామ సుహాఏ ॥
మానిక మరకత కులిస పిరోజా। చీరి కోరి పచి రచే సరోజా ॥ 2 ॥
కిఏ భృంగ బహురంగ బిహంగా। గుంజహిం కూజహిం పవన ప్రసంగా ॥
సుర ప్రతిమా ఖంభన గఢి కాఢీం। మంగల ద్రబ్య లిఏఁ సబ ఠాఢీం ॥ 3 ॥
చౌకేం భాంతి అనేక పురాఈం। సింధుర మనిమయ సహజ సుహాఈం ॥

ముడులుగల సాధారణమైన వెదురులు పచ్చలతోడనే సిద్ధపఱచబడినవి. వాటిని చూచిన వారు అవి నిజముగా వెదురులేయని అందఱునుతలంచుచుండిరి. బంగారు తీగలతో గూడియున్న తమలపాకులను జూచి, అవి నిజమైన తమలపాకులని భ్రమపడుచుండిరి. ఈ లతలను ఒక దానితో మఱియొకదానిని పెన వైచి మరకతములను, పచ్చలను వజ్రములను చీల్చి, వేర్వేఱు ఆకారములలో కోసి ఎఱుపు, ఆకుపచ్చ, తెలుపు, పసుపురంగుల కమలములను సిద్ధపఱచిరి. వాటిపై తుమ్మెదలను, వేర్వేఱు పక్షులనుగూడ చెక్కిరి. గాలికి కదలినప్పుడు అవి ఝుంకారములను, కిలకిలారావములను చేయుచున్నవా? అనునట్లుండెను. ప్రాంగణమునందలిస్తంభములపై దేవతామూర్తులను శుభప్రదములైన వస్తువులతో చెక్కిరి. ముంగిళ్లలో అనేకరీతులచదరపుముగ్గులను వేసి, వాటి మధ్య గజముత్యములను బఱచిరి. (చౌ॥ 1-4)

దో- సౌరభ పల్లవ సుభగ సుఠి, కిఏ నీలమని కోరి।
హేమ బౌర మరకత ఘవరి, లసత పాటమయ డోరి ॥ 288 ॥

వారు అద్భుతమైన మామిడిఆకులను మణులతోను బంగారు, పచ్చలు పొదిగిన మామిడి పువ్వులను పట్టుదారములతో వ్రేలాడునట్లు అమర్చిరి. (దో॥ 288)

చౌ- రచే రుచిర బర బందనివారే। మనహుఁ మనోభవఁ ఫంద సఁవారే ॥
మంగల కలస అనేక బనాఏ। ధ్వజ పతాక పట చమర సుహాఏ ॥ 1 ॥
దీప మనోహర మనిమయ నానా। జాఇ న బరని బిచిత్ర బితానా ॥
జెహిం మండప దులహిని బైదేహీ। సో బరనై అసి మతి కబి కేహీ ॥ 2 ॥
దూలహు రాము రూప గున సాగర। సో బితాను తిహుఁ లోక ఉజాగర ॥
జనక భవన కై సోభా జైసీ। గృహ గృహ ప్రతి పుర దేఖిఅ తైసీ ॥ 3 ॥
జెహిం తెరహుతి తెహి సమయ నిహారీ। తెహి లఘు లగహిం భువన దస చారీ ॥
జో సంపదా నీచ గృహ సోహా। సో బిలోకి సురనాయక మోహా ॥ 4 ॥

అందమైనద్వారతోరణములను మన్మథుడే నిర్మించినాడాయన్నట్లు ఏర్పఱచిరి. అందు మంగళకలశములు, సుందరధ్వజపతాకములు, మనోజ్ఞములైనతెరలు, చూడముచ్చటగొల్పు చామరములు అలంకరింపబడినవి.

మణిఖచితములైన పెక్కుదీపములతో దేదీప్యమానముగానున్న ఆ మండపవైభవము వర్ణనాతీతము. జగన్మోహనాకారులైన సీతారాములు సర్వాలంకారములతో నవవధూవరులై కూర్చొనుటకు నిర్మింపబడుచున్న ఆ మండపశోభలను ఎవ్వరును వర్ణింపజాలరు. అది ముల్లోకములను మురిపింపజేయునదిగా ఉన్నది. జనక మహారాజుప్రాసాదముల వలెనే నగరములోని ఇతరహర్మ్యములు గూడ వివిధాలంకారములతో మిఱుమిట్లు గొల్పుచుండెను. రాజధానియగు మిథిలానగర శోభలముందు పదునాలుగులోకములశోభలుగూడ వెలవెలబోవు చుండెను. ఆ నగరమునందలి సాధారణపౌరుల గృహాలంకార వైభవములు ఇంద్రునకును అసూయను కల్గించుచుండెను. (చౌ॥ 1-4)

దో- బసఇ నగర జెహిం లచ్ఛి కరి, కపట నారి బర బేషు ।
తెహి పుర కై సోభా కహత, సకుచహిం సారద సేష ॥ 289 ॥

సాక్షాల్లక్ష్మీదేవియే మానవకాంత(సీత)గా అవతరించి, నివసించు ఆ నగరశోభలను వర్ణించుటకు ఆ శారదా దేవికిగాని, ఈ ఆదిశేషునకు గాని, సాధ్యముగాకుండెను. (దో॥ 289)

చౌ- పహుంచే దూత రామ పుర పావన । హరషే నగర బిలోకి సుహావన ॥
భూప ద్వార తిన్హ ఖబరి జనాఈ । దసరథ నృప సుని లిఏ బొలాఈ ॥ 1 ॥
కరి ప్రనాము తిన్హ పాతీ దీన్హీ । ముదిత మహీప ఆపు ఉఠి లీన్హీ ॥
బారి బిలోచన బాంచత పాతీ । పులక గాత ఆఈ భరి ఛాతీ ॥ 2 ॥
రాము లఖను ఉర కర బర చీఠీ । రహి గఏ కహత న ఖాటీ మీఠీ ॥
పుని ధరి ధీర పత్రికా బాంచీ । హరషీ సభా బాత సుని సాంచీ ॥ 3 ॥
ఖేలత రహే తహాం సుధి పాఈ । ఆఏ భరతు సహిత హిత భాఈ ॥
పూఛత అతి సనేహం సకుచాఈ । తాత కహాం తేం పాతీ ఆఈ ॥ 4 ॥

జనకునిదూతలు అయోధ్యాపట్టణమును చేరిరి. వారు ఆ నగరశోభలను గాంచి, మిక్కిలి సంతసించిరి. రాజభవనద్వారముకడ నిల్చి, రాజునకు తమరాకను దెల్పిరి. రాజు వారిని లోనికి రప్పించెను. వారు ప్రభువునకు నమస్కరించి, ఆహ్వానపత్రికను అందించిరి. రాజు ప్రసన్నచిత్తుడై, స్వయముగా ఆ ఉత్తరమును అందుకొనెను. దానిని చదువుచున్నప్పుడు ఆయననేత్రములు ఆనందాశ్రువులతో నిండెను. తనువు పులకరించెను. హృదయము సంతోషముతో నిండెను. కోసలపతి హృదయములో శ్రీరామ లక్ష్మణులుండిరి. చేతులలో శుభాహ్వానపత్రికయుండెను. ప్రేమాధిక్యముతో దానిని చూచుచున్న ఆ దశరథునికంఠము మూగపోయెను. తిన్నగా ఆతడు మనస్సును కుదుటబఱచుకొని, ఉత్తరమును చదివి, వినిపించెను. ఆ శుభవార్తలను విని, సభాసదులు ఆనందమును పట్టలేక పోయిరి. భరతుడు తన ప్రియ సోదరుడైన శత్రుఘ్నునితోడను, ఇతర మిత్రులతోడను ఆడుకొనుచుండెను. ఈ వార్త తెలియగనే పరుగెత్తికొని వచ్చి, ప్రేమతో, సంకోచముతో "నాన్న గారూ! ఈ యుత్తరము ఎక్కడినుండి వచ్చినది?" అనియడిగెను. (చౌ॥ 1-4)

దో- కుసల ప్రానప్రియ బంధు దౌఉ, అహహిం కహహు కెహిం దేస ।
సుని సనేహ సానే బచన, బాచీ బహురి నరేస ॥ 290 ॥

"ప్రాణములకంటెను ప్రియమైన నా సోదరులు ఇద్దఱును కుశలమా? వారు ఏ దేశములో ఉన్నారు? తెలుపుడు." ఈ ప్రేమపూరితవచనములను విని, రాజు ఆ ఉత్తరమును మఱల చదివి వినిపించెను. (దో॥ 290)

చౌ- సుని పాతీ పులకే దోఉ భ్రాతా । అధిక సనేహు సమాత న గాతా ॥
ప్రీతి పునీత భరత కై దేఖీ । సకల సభాఁ సుఖు లహెఉ బిసేషీ ॥ 1 ॥
తబ నృప దూత నికట బైఠారే । మధుర మనోహర బచన ఉచారే ॥
భైయా కహహు కుసల దోఉ బారే । తుమ్హ నీకేఁ నిజ నయన నిహారే ॥ 2 ॥
స్యామల గౌర ధరేఁ ధను భాథా । బయ కిసోర కౌసిక ముని సాథా ॥
పహిచానహు తుమ్హ కహహు సుభాఊ । ప్రేమ బిబస పుని పుని కహ రాఊ ॥ 3 ॥
జా దిన తేఁ ముని గఏ లవాఈ । తబ తేఁ ఆజు సాఁచి సుధి పాఈ ॥
కహహు బిదేహ కవన బిధి జానే । సుని ప్రియ బచన దూత ముసుకానే ॥ 4 ॥

ఆ ఉత్తరములోని విషయములనన్నింటిని విని, సోదరులిద్దరును పులకితగాత్రులైరి. వారి ఆనందములకు అవధులు లేకుండెను. భరతునిపవిత్రప్రేమను తెలిసికొని, సదస్యులెల్లరును ఆనందపరవశులైరి. రాజు దూతలను తన యొద్ద కూర్చుండ బెట్టుకొని, వారితో "మిత్రులారా! నా గారాల బిడ్డలిద్దఱును కుశలమా? వారిని మీరు స్వయముగా చూచియుంటిరా?" అని మృదుమధురముగా నడిగెను. "వారు శ్యామల గౌరవర్ణులు, ధనుర్బాణములను ధరించియున్నవారు, కిశోరావస్థలో ఉన్నవారు, విశ్వామిత్రునితో పాటు ఉన్నారు. మీరు వారిని గుర్తించియున్నచో వారిని గూర్చి తెలుపుడు." ఇట్లు రాజు ప్రేమ పూర్వకముగా పదే పదే వారిని అడిగెను. "విశ్వామిత్రుడు వారిని తనవెంట తీసికొని వెళ్లిన పిమ్మట నేడే వారిక్షేమసమాచారములు మాకు తెలిసినవి. జనకుడు వారిని ఎట్లు గుర్తించెను? తెల్పుడు." దశరథుని ఈ ప్రియవచనములను విని, దూతలు దరహాసముతో ప్రేమపూర్వకముగా! ఇట్లు పలికిరి. (చౌ॥ 1-4)

దో- సునహు మహీపతి ముకుట మని, తుమ్హ సమ ధన్య న కోఉ ।
రాము లఖను జిన్హ కే తనయ, బిస్వ బిభూషన దోఉ ॥ 291 ॥

ఓ రాజకులశిరోరత్నమా! వినుడు. విశ్వమునకే అలంకారప్రాయులైన రామలక్ష్మణులను కుమారులనుగా పొందిన మీవంటి భాగ్యశాలురు ఈలోకములో ఎవ్వరునూలేరు. (దో॥ 291)

చౌ- పూఛన జోగు న తనయ తుమ్హారే । పురుషసింఘ తిహు పుర ఉజిఆరే ॥
జిన్హ కే జస ప్రతాప కేఁ ఆగే । ససి మలీన రబి సీతల లాగే ॥ 1 ॥
తిన్హ కహఁ కహిఅ నాథ కిమి చీన్హే । దేఖిఅ రబి కి దీప కర లీన్హే ॥
సీయ స్వయంబర భూప అనేకా । సమిటే సుభట ఏక తేఁ ఏకా ॥ 2 ॥
సంభు సరాసను కాహుఁ న టారా । హారే సకల బీర బరిఆరా ॥
తీని లోక మహఁ జే భటమానీ । సభ కై సకతి సంభు ధను భానీ ॥ 3 ॥

సకళ ఉఠాఇ సరాసుర మేరూ । సోఉ హియఁ హారి గయఉ కరి ఫేరూ ॥
జెహిఁ కౌతుక సివసైలు ఉఠావా । సోఉ తెహి సభాఁ పరాభఉ పావా ॥ 4 ॥

పురుష సింహులును, విశ్వజ్యోతులును ఐన మీ కుమారులను గూర్చి అడుగనేల? వారికీర్తిశోభల ముందు చంద్రుడు వెలవెల బోవును. వారి ప్రతాపముముందు సూర్యుడు చల్లబడును. ప్రభూ! వారిని ఎట్లు గుర్తించితిరి? అని మీరు మమ్ము అడుగుచున్నారు. సూర్యుని జూచుటకు దివిటీ అవసరమా? సీతాస్వయంవరమునకు పెక్కుమందిరాజన్యులు విచ్చేసిరి. వారిలో ఒకరినిమించినవీరుడు మఱి యొకడు. కాని వారిలో ఎవ్వరును శివధనుస్సును కదిలింపలేక పోయిరి. ముల్లోకములలో వీరులమని విఱ్ఱవీగువారిఅభిమానములను శివధనుస్సు నిర్వీర్యముగావించెను. మేరుపర్వతమును ఎత్తిన బాణాసురుడును శివధనుస్సు ముందు తన ఓటమిని అంగీకరించి, దానికి ప్రదక్షిణమొనర్చి, వెడలి పోయెను. కైలాసమును ఎత్తిన రావణాసురుడుకూడా ఆ సభలో పరాజితుడాయెను. (చౌ॥ 1-4)

దో-తహాఁ రామ రఘుబంసమని, సునిఅ మహా మహిపాల ।
భంజెఉ చాప ప్రయాస బిను, జిమి గజ పంకజ నాల ॥ 292 ॥

మహారాజా! వినుడు. "ఆ సమయమున రఘుకులమణియగు శ్రీరాముడు అవలీలగా ఆ శివధనుస్సును ఏనుగు తామరతూడునువలె విఱిచివేసెను. (దో॥ 292)

చౌ-సుని సరోష భృగునాయకు ఆఏ । బహుత భాఁతి తిన్హ ఆఁఖి దెఖాఏ ॥
దేఖి రామ బలు నిజ ధను దీన్హా । కరి బహు బినయ గవను బన కీన్హా ॥ 1 ॥
రాజన రాము అతులబల జైసేఁ । తేజ నిధాన లఖను పుని తైసేఁ ॥
కంపహిఁ భూప బిలోకత జాకేఁ । జిమి గజ హరి కిసోర కే తాకేఁ ॥ 2 ॥
దేవ దేఖి తవ బాలక దోఊ । అబ న ఆఁఖి తర ఆవత కోఊ ॥
దూత బచన రచనా ప్రియ లాగీ । ప్రేమ ప్రతాప బీర రస పాగీ ॥ 3 ॥
సభా సమేత రాఉ అనురాగే । దూతన్హ దేన నిఛావరి లాగే ॥
కహి అనీతి తే మూదహిఁ కానా । ధరము బిచారి సబహిఁ సుఖ మానా ॥ 4 ॥

అపూర్వమైన ధనుర్భంగటంకారమును విని, పరశురాముడు క్రోధముతో మిథిలకు విచ్చేసి, అనేక విధముల నిష్ఠురోక్తులాడెను. కడకు శ్రీరామచంద్రుని శక్తిసామర్థ్యములను దెలిసికొని, తనవిష్ణు ధనుస్సును గూడ ఆయనకు ఇచ్చివేసి, వినమ్రుడై తపోవనమునకు వెళ్లి పోయెను. శ్రీరాముడు అతులిత బలధాముడైనట్లే లక్ష్మణుడును మహా తేజస్సంపన్నుడు. అతని యొక్క తీవ్రములైన చూపులకు గుఱియైన రాజులు సింహకిశోరముచే చూడబడినఏనుగులవలె భయకంపితులైరి. మీ కుమారులను ఒక్కసారి చూచినంతమాత్రముననే వారు మాకనులలో శాశ్వతముగ నిలిచి పోయిరి. ఆ కనులలో ఇతరుల స్ఫురణకు చోటులేదు. వారి సౌందర్య తేజఃప్రతాపములముందు ఎవ్వరును సాటిరారు." ప్రేమ, ప్రతాపము, వీర రసములతో నిండిన ఆ దూతల పల్కులను విని, సభాసదులెల్లరును ఆనందించిరి. వారితోపాటు దశరథుడును ఆనందమగ్నుడై వారికి పెక్కు కానుకలను సమర్పింపబోయెను. వారు మాత్రము "ఇది యుచితముగాదు, ధర్మవిరుద్ధము" అనుచు అందులకు తమ వైముఖ్యమును ప్రకటించిరి.

(కన్యాపక్షమువారు కానుకలను స్వీకరించుట సముచితము కాదుగదా!) వారి సౌశీల్యమును ధర్మవచనములను అచటి వారెల్లరును పొగడిరి. (చౌ॥ 1-4)

దో- తబ ఉఠి భూప బసిష్ట కహుఁ, దీన్హి పత్రికా జాఇ ।
కథా సునాఈ గురహి సబ, సాదర దూత బోలాఇ ॥ 293 ॥

పిదప రాజు తమగురువైన వసిష్ఠులవారి కడకేగి, ఆయనకు ఆహ్వానపత్రమును స్వయముగా సమర్పించెను. పిమ్మట దూతలను సాదరముగా పిలిపించెను. వారు భక్తి శ్రద్ధలతో గురువుగారికి సమస్త విషయములను వివరించిరి. (దూతల ద్వారా వినిపించుటలో రెండు ప్రత్యేకతలున్నవి. (1)తననుగూర్చిగాని, తన పుత్రులను గూర్చి గాని తాను స్వయముగా తెల్పుట పద్ధతి గాదు. (2) తన పుత్రులైన రామలక్ష్మణుల ప్రతాపములను గూర్చి మఱియొకసారి విని, ఆనందించుటకు ఆయనకు అవకాశము కలుగును.) (దో॥ 293)

చౌ- సుని బోలే గుర అతి సుఖు పాఈ । పున్య పురుష కహుఁ మహి సుఖ ఛాఈ ॥
జిమి సరితా సాగర మహుఁ జాహీఁ । జద్యపి తాహి కామనా నాహీఁ ॥ 1 ॥
తిమి సుఖ సంపతి బినహిఁ బోలాఏఁ । ధరమసీల పహిఁ జాహిఁ సుభాఏఁ ॥
తుమ్హ గుర బిప్ర ధేను సుర సేబీ । తసి పునీత కౌసల్యా దేబీ ॥ 2 ॥
సుకృతీ తుమ్హ సమాన జగ మాహీఁ । భయఉ న హై కోఉ హోనేఉ నాహీఁ ॥
తుమ్హ తే అధిక పున్య బడ కాకేఁ । రాజన రామ సరిస సుత జాకేఁ ॥ 3 ॥
బీర బినీత ధరమ బ్రత ధారీ । గున సాగర బర బాలక చారీ ॥
తుమ్హ కహుఁ సర్బ కాల కల్యానా । సజహు బరాత బజాఇ నిసానా ॥ 4 ॥

ఈ శుభసమాచారములకు సంతుష్టుడై వసిష్ఠుడు ఇట్లనెను. "పుణ్యపురుషులను ఎల్లెడలను సౌఖ్యమే వెన్నంటినడచుచుండును. సముద్రము కోరకున్నను నదులన్నియును ఆ సముద్రమునే చేరును. అట్లే సుఖసంపదలుగూడ ధర్మాత్ములయొద్దకు అయాచితముగనేవచ్చిచేరును. నీవలెనే కౌసల్యా దేవియు దేవతలకును, గురువులకును, బ్రాహ్మణులకును, గోవులకును భక్తితో సేవలు చేయును. ఆమె పవిత్రకార్యాచరణము ప్రశంసావహము. నీతో సమానుడైన పుణ్యాత్ముడు ఈ జగత్తులో 'న భూతో న భవిష్యతి'. రాజా! రామునివంటి పుత్రునిగన్న నీకంటెను పుణ్యపురుషుడెవడుండును? నీ నలుగురు కుమారులును వీరులు, వినయ శీలురు, ధర్మవ్రతులు, సద్గుణసముద్రులు, ఉత్తములు. నీకెల్లప్పుడును శుభమే జరుగును. కావున దుందుభి నాదములతో వివాహప్రయాణములకు శీఘ్రముగా సిద్ధమగుము. (చౌ॥ 1-4)

దో- చలహు బేగి సుని గుర బచన, భలేహిఁ నాథ సిరు నాఇ ।
భూపతి గవనే భవన తబ, దూతన్హ బాసు దెవాఇ ॥ 294 ॥

శీఘ్రముగా బయలుదేఱుము. "అను వసిష్ఠుని ఆదేశమును విని, దశరథుడు "ప్రభూ! అట్లే కానిండు" అని పలికి, నమస్కరించి, దూతలకు విడిదిని ఏర్పఱచి, నిజ మందిరమునకు అరిగెను. (దో॥ 294)

చౌ- రాజా సబు రనివాస బొలాఈ। జనక పత్రికా బాచి సునాఈ॥
సుని సందేసు సకల హరషానీఁ। అపర కథా సబ భూప బఖానీఁ॥ 1 ॥
ప్రేమ ప్రఫుల్లిత రాజహిఁ రానీ। మనహుఁ సిఖిని సుని బారిద బానీ॥
ముదిత అసీస దేహిఁ గుర నారీఁ। అతి ఆనంద మగన మహతారీఁ॥ 2 ॥
లేహిఁ పరస్పర అతి ప్రియ పాతీ। హృదయఁ లగాఇ జుడావహిఁ ఛాతీ॥
రామ లఖన కై కీరతి కరనీ। బారహిఁ బార భూపబర బరనీ॥ 3 ॥
ముని ప్రసాదు కహి ద్వార సిధాఏ। రానిన్హ తబ మహిదేవ బొలాఏ॥
దిఏ దాన ఆనంద సమేతా। చలే బిప్రబర ఆసిష దేతా॥ 4 ॥

దశరథుడు రాణులనందఱిని పిలిచి, జనకుని ఉత్తరమును చదివివినిపించెను. వారందఱును ఆ శుభవార్తకు అమితానందమునందిరి. తాను దూతలద్వారా విన్న విషయములను అన్నింటిని రాజు స్వయముగా వారికి తెలిపెను. మేఘగర్జనలకు నెమళ్లవలె రాణులెల్లరు పరమానందభరితలైరి. గురుపత్ని, పెద్దముత్తైదువలు అందఱును ఆశీర్వచనములను పలికిరి. తల్లులు అత్యంతము ఆనందించిరి. వారు అత్యంతప్రియమైన ఆ ఉత్తరమును ఒకరితరువాత మఱియొకరు తీసికొని, దానిని తమ హృదయములకు హత్తుకొని ప్రశాంతతను బొందిరి. ఇతరులచే ప్రశంసింపబడిన రామలక్ష్మణులకీర్తి ప్రతాపములను రాజశ్రేష్ఠుడైన దశరథుడును పదే పదే మెచ్చుకొనెను. "ఇదియంతయు మునీశ్వరుల కృప"- అనిపలుకుచు తన మందిరమునకు వెళ్లెను. రాణులు బ్రాహ్మణులకు ఆనందముతో అనేక దానములనొసంగిరి. వారు ఆశీర్వదించి వెళ్లిరి. (చౌ॥ 1-4)

సో- జాచక లిఏ హఁకారి, దీన్హి నిఛావరి కోటి బిధి।
చిరు జీవహుఁ సుత చారి, చక్రబర్తి దసరత్థ కే॥ 295 ॥

పిమ్మట రాణులు అర్థులకు (వస్త్రములు మొదలగు) అనేక విధములైన కానుకలను ఇచ్చిరి. "దశరథ మహారాజుగారి నలుగురు కుమారులును కలకాలము వర్ధిల్లుదురుగాక" - (సో॥ 295)

చౌ- కహత చలే పహిరేఁ పట నానా। హరషి హనే గహగహే నిసానా॥
సమాచార సబ లోగన్హ పాఏ। లాగే ఘర ఘర హోన బధాఏ॥ 1 ॥
భువన చారి దస భరా ఉఛాహూ। జనకసుతా రఘుబీర బిఆహూ॥
సుని సుభ కథా లోగ అనురాగే। మగ గృహ గలీఁ సఁవారన లాగే॥ 2 ॥
జద్యపి అవధ సదైవ సుహావని। రామ పురీ మంగలమయ పావని॥
తదపి ప్రీతి కై ప్రీతి సుహాఈ। మంగల రచనా రచీ బనాఈ॥ 3 ॥
ధ్వజ పతాక పట చామర చారూ। ఛావా పరమ బిచిత్ర బజారూ॥
కనక కలస తోరన మనిజాలా। హరద దూబ దధి అచ్ఛత మాలా॥ 4 ॥

అనిపలుకుచు వారు నానావిధములైన నూతన వస్త్రములను ధరించి, ఆనందముతో వెడలిపోయిరి. నగారాలు మ్రోగినవి. ఈ శుభవార్త జనులందఱిలో వ్యాపింపగనే ఇంటింటా పండుగవాతావరణము విలసిల్లెను. శ్రీ సీతారాముల

వివాహవార్త చతుర్దశభువనములయందును ఆనందోత్సాహములను వెల్లివిరియ జేసెను. ప్రజలు ప్రేమార్ద్రహృదయములతో తమగృహములను, పురవీధులను అలంకరింప సాగిరి. శ్రీరాముని పవిత్రజన్మస్థానమగుటచే సహజముగనే మనోహరమైన అయోధ్యను ప్రజలు ప్రీతితో ఇంకను అందముగా అలంకరించిరి. పురవీధులు, అంగడులు, ధ్వజపతాకములతో, తోరణములతో, తెరలతో, మనోహరములైన చామరములతో అలరారెను. బంగారుకలశములతో విజయద్వారములతో, మణులతోరణములతో పసుపు,పెఱుగు, అక్షతలు, గరిక, పూలమాలలతో గృహములు అలంకరింపబడెను. (చౌ॥ 1-4)

దో- మంగలమయ నిజ నిజ భవన, లోగన్హ రచే బనాఇ।
బీథీఁ సీఁచీఁ చతురసమ, చౌకేఁ చారు పురాఇ ॥ 296 ॥

ఈ విధముగా పౌరులందఱును తమతమ ఇండ్లను మంగళకరముగా అలంకరించిరి. వీధులన్నింటను ప్రాంగణములయందును, లోగిళ్లలోను, చతురసమ (చందనము, కేసరి, కస్తూరి, కర్పూరము) సుగంధ ద్రవ్యములతో కలయంపి చల్లబడెను. ద్వారములన్నియు అందముగా అలంకరింప బడెను. రంగవల్లులు తీర్చబడెను. (దో॥ 296)

చౌ- జహఁ తహఁ జూథ జూథ మిలి భామిని। సజి నవ సప్త సకల దుతి దామిని ॥
బిధుబదనీఁ మృగ సావక లోచని। నిజ సరూప రతి మాను బిమోచని ॥ 1 ॥
గావహిఁ మంగల మంజుల బానీఁ। సుని కలరవ కలకంఠి లజానీఁ ॥
భూప భవన కిమి జాఇ బఖానా। బిస్వ బిమోహన రచేఉ బితానా ॥ 2 ॥
మంగల ద్రబ్య మనోహర నానా। రాజత బాజత బిపుల నిసానా ॥
కతహుఁ బిరిద బందీ ఉచ్చరహీఁ। కతహుఁ బేద ధుని భూసుర కరహీఁ ॥ 3 ॥
గావహిఁ సుందరి మంగల గీతా। లై లై నాము రాము అరు సీతా ॥
బహుత ఉఛాహు భవను అతి థోరా। మానహుఁ ఉమగి చలా చహు ఓరా ॥ 4 ॥

విద్యుల్లతలవలె ప్రకాశించుచంద్రముఖులు, హరిణేక్షణలు, అందమున రతీదేవిని మించినయువతీ లలామలు గుంపులు గూడి పదునాలు విధములగు అలంకరణములను చేసికొని, మంజుల మనోహర స్వరములతో మంగళగీతములను ఆలపించుచుండిరి. వారి మధురస్వరములు కోయిలలను గూడ తలవంచుకొనునట్లు చేయుచుండెను. రాజ భవనములరామణీయకములను వర్ణించుటకెవరితరము? అచట విశ్వమునే ముగ్ధమోహనముగావించు సుందర మండపము ఏర్పఱచబడినది. మంగళకరములైన వస్తువులు ప్రదర్శింపబడెను. నగారాలు మ్రోగింపబడెను. వందిమాగధులు బిరుదావళులను పలుకుచుండిరి. బ్రాహ్మణులు వేదములను పఠించుచుండిరి. రూపవతులైన స్త్రీలు సీతారాముల పేర్లతో మంగళ గీతములను గానముచేయుచుండిరి. భవనము చిన్నదై ఉత్సాహము అధికమై నలుదిశల పొంగి ప్రవహించు చుండెను. (చౌ॥ 1-4)

దో- సోభా దసరథ భవన కఇ, కో కబి బరనై పార।
జహాఁ సకల సుర సీస మని, రామ లీన్హ అవతార ॥ 297 ॥

సమస్తదేవతాశిరోమణియైన శ్రీరాముడు అవతరించిన ఆ దశరథమహారాజభవనవైభవమును ఏ కవి వర్ణింపగలడు? (దో॥ 297)

దశరథుడు సపరివారముగా పెండ్లికి తరలుట

చౌ- భూప భరత పుని లిఏ బొలాఈ। హయ గయ స్యందన సాజహు జాఈ॥
చలహు బేగి రఘుబీర బరాతా। సునత పులక పూరే దౌఉ భ్రాతా ॥ 1 ॥
భరత సకల సాహనీ బొలాఏ। ఆయసు దీన్హ ముదిత ఉఠి ధాఏ ॥
రచి రుచి జీన తురగ తిన్హ సాజే। బరన బరన బర బాజి బిరాజే ॥ 2 ॥
సుభగ సకల సుఠి చంచల కరనీ। అయ ఇవ జరత ధరత పగ ధరనీ ॥
నానా జాతి న జాహిం బఖానే। నిదరి పవను జను చహత ఉడానే ॥ 3 ॥
తిన్హ సబ ఛయల భఏ అసవారా। భరత సరిస బయ రాజకుమారా ॥
సబ సుందర సబ భూషనధారీ। కర సర చాప తూన కటి భారీ ॥ 4 ॥

దశరథమహారాజు భరతుని పిలిచి "నీవు వెళ్లి, గుఱ్ఱములను, ఏనుగులను, రథములను అలంకరింప జేయుము. శీఘ్రముగా శ్రీరామునివివాహమునకు ఊరేంగింపుగా వెళ్లవలెను." అని ఆజ్ఞాపించెను. భరతశత్రుఘ్నులు ఇరువురును పులకితగాత్రులైరి. భరతుడు అశ్వశాలలఅధ్యక్షులను పిలిపించి, వారికి తగుసూచనలను ఇచ్చెను. వారు ప్రసన్నులై వెంటనే వెళ్లి, అందములొలుకు జీనులతో గుఱ్ఱములను అలంకరించిరి. వివిధ వర్ణములతో ఆ హయములు శోభిల్లుచుండెను. గుఱ్ఱములన్నియును అతిసుందరములైనవి. శీఘ్రగమనములు గలవి. కాలుచున్న ఇనుముపై నడచుచున్నవా యనునట్లు అవి భూమిపై వెళ్లుచుండెను. వేర్వేఱుజాతులకుచెందిన ఆ యశ్వములు వాయువేగమునుమించి పరుగిడగలవు. భరతునకు సమవయస్కులైన రాకుమారులు ఆ గుఱ్ఱములను అధిరోహించిరి. వారు నానా విధభూషణాలంకృతులై, ధనుర్బాణములను చేతబట్టి, నడుములకు తూణీరములను ధరించి శోభిల్లుచుండిరి. (చౌ॥ 1-4)

దో- ఛరే ఛబీలే ఛయల సబ, సూర సుజాన నబీన।
జుగ పదచర అసవార ప్రతి, జే అసికలా ప్రబీన ॥ 298 ॥

వారందఱును నవయువకులు, చతురులు, యుద్ధనిపుణులు. ప్రతిరౌతుప్రక్కన కత్తి యుద్ధములో ఆరితేఱిన పాదచారులు ఇద్దఱేసి యుండిరి. (దో॥ 298)

చౌ- బాంధేం బిరద బీర రన గాఢే। నికసి భఏ పుర బాహెర ఠాఢే ॥
ఫేరహిం చతుర తురగ గతి నానా। హరషహిం సుని సుని పనవ నిసానా ॥ 1 ॥
రథ సారథిన్హ బిచిత్ర బనాఏ। ధ్వజ పతాక మని భూషన లాఏ ॥
చవంర చారు కింకిని ధుని కరహీం। భాను జాన సోభా అపహరహీం ॥ 2 ॥
సావంకరన అగనిత హయ హోతే। తే తిన్హ రథన్హ సారథిన్హ జోతే ॥
సుందర సకల అలంకృత సోహే। జిన్హహి బిలోకత ముని మన మోహే ॥ 3 ॥

జే జల చలహిం థలహి కీ నాఈం । టాప న బూడ బేగ అధికాఈం ॥
అస్త్ర సస్త్ర సబు సాజు బనాఈ । రథీ సారథిన్హ లిఏ బోలాఈ ॥ 4 ॥

రణధీరులు, వీరులు గుఱ్ఱములనెక్కి, నగరమువెలుపల నిలిచిరి. కుశలురైన రౌతులు తమ హయములను వివిధగమనరీతులలో నడిపించిరి. డోలు, నగారాలమ్రోతలను విని సంతసించిరి. రథసారథులు ధ్వజపతాకములతోను, మణులతోను, భూషణములతోను రథములను అలంకరించిరి. ఛత్రచామరములతోడను, గంటలతోడను సమలంకృతములైన ఆ రథములు సూర్యరథమును మించి ప్రకాశించుచుండెను. యజ్ఞవేదికనుండి ఆవిర్భవించిన అసంఖ్యాకములైన శ్యామకర్ణశోభితములైన దివ్యాశ్వములు ఆ రథములకు కట్టబడెను. వాటి రూపరేఖావిలాసములు మునీశ్వరులమనసులనుగూడ దోచుకొనుచుండెను. అవి నేలమీదవలెనే నీటిమీదగూడ వేగముగా సాగిపోగలవు. అవి నీటిపై పరుగులుదీయునపుడు వేగకారణముగా వాటి గిట్టలుగూడ తడువవు. రథములను అస్త్రశస్త్రములతో అమర్చిన పిదప సారథులు రథికులను పిలిచిరి. (చౌ॥ 1-4)

దో- చఢి చఢి రథ బాహెర నగర, లాగీ జురన బరాత ।
హోత సగున సుందర సబహి, జో జెహి కారజ జాత ॥ 299 ॥

రథికులు రథములను అధిరోహించి, పెండ్లియూరేగింపునకై నగరమువెలుపల గుమిగూడిరి. అందఱికిని శుభశకునములే ఎదురగుచుండెను. (దో॥ 299)

చౌ- కలిత కరిబరన్హి పరీం అంబారీం । కహి న జాహిం జెహి భాంతి సంవారీం ॥
చలే మత్త గజ ఘంట బిరాజీ । మనహుం సుభగ సావన ఘన రాజీ ॥ 1 ॥
బాహన అపర అనేక బిధానా । సిబికా సుభగ సుఖాసన జానా ॥
తిన్హ చఢి చలే బిప్రబర బృందా । జను తను ధరేం సకల శ్రుతి ఛందా ॥ 2 ॥
మాగధ సూత బంది గునగాయక । చలే జాన చఢి జో జెహి లాయక ॥
బేసర ఊంట బృషభ బహు జాతీ । చలే బస్తు భరి అగనిత భాంతీ ॥ 3 ॥
కోటిన్హ కాంవరి చలే కహారా । బిబిధ బస్తు కో బరనై పారా ॥
చలే సకల సేవక సముదాఈ । నిజ నిజ సాజు సమాజు బనాఈ ॥ 4 ॥

సమున్నతములైన భద్రగజములపై అందమైనఅంబారీలు అమర్చబడెను. మదపుటేనుగులు ఘంటానాదములతో వీనులవిందుగావించుచు శ్రావణమేఘములవలె కదలుచుండెను. పల్లకీలు, చిన్న చిన్న రథములు మొదలగు వాహనములలో వేదమూర్తులైన బ్రాహ్మణులు ప్రయాణమైరి. వందిమాగధులు, సూతులు భట్రాజులు తగు వాహనముల నెక్కిరి. వివిధ వస్తువులను ఒంటెలపై, ఎడ్లపై కంచరగాడిదలపై వేసిరి. పాదచారులు మఱికొన్నివస్తువులను మోయుచు ముందుకు సాగుచుండిరి. సేవకులందఱును తమతమపరికరములను తీసికొని గుంపులు గుంపులుగా నడుచుచుండిరి. (చౌ॥ 1-4)

దో- సబ కేం ఉర నిర్భర హరషు, పూరిత పులక సరీర ।
కబహిం దేఖిబే నయన భరి, రాము లఖను దోఉ బీర ॥ 300 ॥

అందఱిహృదయములును అపారమైనఆనందముతో నిండియుండెను. వారితనువులు పులకరించెను. శ్రీరామలక్ష్మణులను కన్నులార ఎపుడు కాంచగలము? అని అందఱును ఉవ్విళ్లూరుచుండిరి (దో॥ 300)

చౌ- గరజహిఁ గజ ఘంటా ధుని ఘోరా। రథ రవ బాజి హింస చహు ఓరా ॥
నిదరి ఘనహి ఘుర్మ్మరహిఁ నిసానా। నిజ పరాఇ కఛు సునిఅ న కానా ॥ 1 ॥
మహా భీర భూపతి కే ద్వారేఁ। రజ హోఇ జాఇ పషాన పబారేఁ ॥
చఢీ అటారిన్హ దేఖహిఁ నారీఁ। లిఏఁ ఆరతీ మంగల థారీఁ ॥ 2 ॥
గావహిఁ గీత మనోహర నానా। అతి ఆనందు న జాఇ బఖానా ॥
తబ సుమంత్ర దుఇ స్యందన సాజీ। జోతే రబి హయ నిందక బాజీ ॥ 3 ॥
దోఉ రథ రుచిర భూప పహిఁ ఆనే। నహిఁ సారద పహిఁ జాహిఁ బఖానే ॥
రాజ సమాజు ఏక రథ సాజా। దూసర తేజ పుంజ అతి భ్రాజా ॥ 4 ॥

ఏనుగులఘీంకారములు, వాటిఘంటారవములు, రథచక్రములసవ్వడులు, గుఱ్ఱముల సకిలింపులు, నగారాల మ్రోతలు- ఇవి యన్నియు మేఘగర్జనలనుగూడ మించిపోయెను. ఒకరి మాటలు మఱియొకరికి వినబడకుండెను. దశరథ మహారాజుభవనముముందఱ ఇసుకవేస్తే రాలనంతగా జనులు గుమిగూడి యుండిరి. స్త్రీలు అట్టాలికలపైనుండి హారతి పళ్లెములను చేబూని, ఊరేగింపునకై ఎదురు చూచుచుండిరి. మఱియు వారు మనోజ్ఞముగా పాటలు పాడుచుండిరి. వారియానందమునకు అవధియే లేకుండెను. దశరథునకు మిక్కిలి ఆంతరంగికుడైన సుమంత్రుడు వేగములో సూర్యరథాశ్వములను గూడ మించునట్టి గుఱ్ఱములను పూన్చి, రెండు రథములను సిద్ధపఱచెను. ఆ సుందరరథములను రాజుకడకు తీసికొని వచ్చెను. ఆ రథముల యొక్క అందచందములు వర్ణనాతీతములు. ఒక రథములో రాజుగారి సంబారములు ఉంచబడెను. మఱియొక రథము తేజః పుంజమై శోభాయమానముగా ఉండెను. (చౌ॥ 1-4)

దో- తెహిఁ రథ రుచిర బసిష్ఠ కహుఁ, హరషి చఢాఇ నరేసు।
ఆపు చఢేఉ స్యందన సుమిరి, హర గుర గౌరి గనేసు ॥ 301 ॥

ఈ సుందరరథముపై రాజు తమకులగురువైన వసిష్ఠుని హర్షముతో ఆసీనుని జేసెను. పిమ్మట శివుని, తన గురువగు వసిష్ఠుని, గౌరీగణేశులను మనస్సులో ధ్యానించి, దశరథుడు మఱియొక రథముపై నెక్కెను. (దో॥ 301)

చౌ- సహిత బసిష్ఠ సోహ నృప కైసేఁ। సురగుర సంగ పురందర జైసేఁ ॥
కరి కుల రీతి బేద బిధి రాఊ। దేఖి సబహి సబ భాఁతి బనాఊ ॥ 1 ॥
సుమిరి రాము గుర ఆయసు పాఈ। చలే మహీపతి సంఖ బజాఈ ॥
హరషే బిబుధ బిలోకి బరాతా। బరషహిఁ సుమన సుమంగల దాతా ॥ 2 ॥
భయఉ కోలాహల హయ గయ గాజే। బ్యోమ బరాత బాజనే బాజే ॥
సుర నర నారి సుమంగల గాఈఁ। సరస రాగ బాజహిఁ సహనాఈఁ ॥ 3 ॥

ఘంట ఘంటి ధుని బరని న జాహీं। సరవ కరహిं పాఇక ఫహరాహీं ॥
కరహిं బిదూషక కౌతుక నానా। హాస కుసల కల గాన సుజానా ॥ 4 ॥

సురగురువగు బృహస్పతితోగూడిన ఇంద్రునివలె దశరథుడు వసిష్ఠునితోగూడి ఒప్పెను. వంశానుగతములైన వేదోక్తవిధులన్నియును నెఱవేర్పబడెను. అందఱును ప్రయాణమునకవసరమైన సామగ్రితో బయలుదేఱిరి. దశరథమహారాజు శ్రీరామచంద్రుని తలంచుకొనుచు వసిష్ఠునిఆజ్ఞలతో శంఖారావములతో ముందునకు సాగెను. ఈ పెండ్లి యూరేగింపును జూచి, దేవతలుగూడ ప్రసన్నులైరి. తమశుభాశీస్సులతో, పూలవానలను కురిపించిరి. అశ్వహేషలతో, గజఘీంకృతులతో, వాద్యఘోషలతో భూమ్యాకాశములు మాఱుమ్రోగుచుండెను. ఆకాశమున దేవాంగనలును, పుడమిపై మానవభామినులును మంగళగీతములను మధురముగా ఆలపించుచుండిరి. మంగళవాద్యములు మ్రోగుచుండెను. చిఱుగంటల సవ్వడులు, మహాఘంటానాదములు మిళళితములై మిన్ను ముట్టెను. కొందఱు పాదచారులు గాలిలోనికెగిరి, పెక్కువిధములగు నృత్యవిన్యాసములను గావించిరి. విదూషకులు హాస్యోక్తులను పలుకుచుండిరి. కొందఱు వినోద గీతములను గానము చేయుచుండిరి. (చౌ॥ 1-4)

దో- తురగ నచావహిं కుఅँర బర, అకని మృదంగ నిసాన।
నాగర నట చితవహిं చకిత, డగహిं న తాల బँధాన ॥ 302 ॥

స్ఫురద్రూపులైన రాజకుమారులు మృదంగాదివాద్యములలయలకు అనుగుణముగా గుఱ్ఱములతో నాట్యవిన్యాసములు చేయించిరి. ఏ మాత్రమూ తాళగతులుతప్పని వాటినృత్యభంగిమలను గాంచి నర్తకులు ఆశ్చర్యపడిరి. (దో॥ 302)

చౌ- బనఇ న బరనత బనీ బరాతా। హోహిं సగున సుందర సుభదాతా ॥
చారా చాషు బామ దిసి లేఈ। మనహుँ సకల మంగల కహి దేఈ ॥ 1 ॥
దాహిన కాగ సుఖేత సుహావా। నకుల దరసు సబ కాహూँ పావా ॥
సానుకూల బహ త్రిబిధ బయారీ। సఘట సబాల ఆవ బర నారీ ॥ 2 ॥
లోవా ఫిరి ఫిరి దరసు దెఖావా। సురభీ సనముఖ సిసుహి పిఆవా ॥
మృగమాలా ఫిరి దాహిని ఆఈ। మంగల గన జను దీన్హి దెఖాఈ ॥ 3 ॥
ఛేమకరీ కహ ఛేమ బిసేషీ। స్యామా బామ సుతరు పర దేఖీ ॥
సనముఖ ఆయఉ దధి అరు మీనా। కర పుస్తక దుఇ బిప్ర ప్రబీనా ॥ 4 ॥

పెండ్లిఊరేగింపువైభవము వర్ణింపనలవిగానిది. అన్నియు శుభశకునములే కలుగుచుండెను. నీలకంఠపక్షి ఆహారమునుగొని ఎడమవైపునుండి ఎగురుచు పోవుచుండెను. కుడివైపునగల పంటపొలాలలో కాకి, ముంగిస కనబడెను. శీతలమందసుగంధిలవాయువులు అనుకూలముగా వీచుచుండెను. ముత్తైదువలు బుజములపై నిండుకుండలతోడను, చంకనపసిపిల్లలతోడను ఎదురైరి. ఒక నక్క పెక్కుపర్యాయములు కనబడెను. తనదూడకు పాలిచ్చుచున్న ఆవు కనబడెను. జింకలగుంపు ఎడమనుండి కుడివైపునకు పరుగెత్తెను. శుభసూచకముగా ఒకతెల్లనిపాలపిట్ట కనవచ్చెను. చెట్టుపైనొకశ్యామపక్షి గోచరమయ్యెను. ఒకడు పెరుగును చేతులలో పట్టుకొని

ఎదురుగా వచ్చెను. సరోవరమున ఎగురుచున్న చేపలు కనవచ్చెను. విద్వాంసులైన ఇద్దఱు బ్రాహ్మణులు తమ చేతులలో పుస్తకములను ఉంచుకొని ఎదురైరి. (చౌ॥ 1-4)

దో-మంగలమయ కల్యానమయ, అభిమత ఫల దాతార।
జను సబ సాచే హోన హిత, భఏ సగున ఏక బార ॥ 303 ॥

మంగళమయములు, కల్యాణప్రదములు, వాంఛితఫలదాయకములు ఐన శకునములు కొల్లలుగా పొడసూపెను. (దో॥ 303)

చౌ- మంగల సగున సుగమ సబ తాకేం। సగున బ్రహ్మ సుందర సుత జాకేం ॥
రామ సరిస బరు దులహిని సీతా। సమధీ దసరథు జనకు పునీతా ॥ 1 ॥
సుని అస బ్యాహు సగున సబ నాచే। అబ కీన్హే బిరంచి హమ సాంచే ॥
ఏహి బిధి కీన్హ బరాత పయానా। హయ గయ గాజహిం హనే నిసానా ॥ 2 ॥
ఆవత జాని భానుకుల కేతూ। సరితన్హి జనక బంధాఏ సేతూ ॥
బీచ బీచ బర బాస బనాఏ। సురపుర సరిస సంపదా ఛాఏ ॥ 3 ॥
అసన సయన బర బసన సుహాఏ। పావహిం సబ నిజ నిజ మన భాఏ ॥
నిత నూతన సుఖ లఖి అనుకూలే। సకల బరాతిన్హ మందిర భూలే ॥ 4 ॥

సగుణబ్రహ్మయేకుమారుడుగాగల దశరథునకు శకునములన్నియును శుభప్రదములేయగును. సీతారాములు వధూవరులుగా, దశరథజనకులు వియ్యంకులుగాగల వివాహమహోత్సవమునందు శుభశకునములన్నియును నాట్యములు సేయుచు బ్రహ్మ తమజన్మలను సఫలమొనర్చెనని ఘోషించినవి. ఈ విధముగా గుఱ్ఱములసకిలింపులు, ఏనుగుల బృంహితములు, నగారాల ఢాంకారములు మొదలగు వాటి మధ్య ఆ ఊరేగింపు పురోగమించుచుండెను. సూర్యవంశ శ్రేష్ఠుడైన దశరథుడు వచ్చుచున్నాడని విని జనకుడు దారిలోని నదులన్నింటిపైనను వంతెనలను నిర్మింపజేసెను. త్రోవలో విడిదికి సురలోక భవనములను క్రిందుపఱచు విశ్రాంతిగృహములను ఏర్పాటుచేసెను. అందు వరునిపక్షమువారికి మనోవాంఛితములైన భోజనపదార్థములను, పరుపులను, వస్త్రములను సమకూర్చెను. తమ మనోనుకూలములైన నూతనసుఖసౌకర్యములను జూచి, ఆ పెండ్లివారు తమఇండ్లనుగూడ మఱచి పోవుచుండిరి. (చౌ॥ 1-4)

దో-ఆవత జాని బరాత బర, సుని గహగహే నిసాన।
సజి గజ రథ పదచర తురగ, లేన చలే అగవాన ॥ 304 ॥

నగారాలమ్రోతలు చెవినబడగానే వరునిపక్షమువారిఊరేగింపు నగరమును సమీపించు చున్నదని తెలిసికొని, వారిస్వాగతసత్కారములకై జనకుని పరివారములు రథగజతురగ పదాతులతో బయలుదేఱెను. (దో॥ 304)

(మాసపారాయణము-పదియవ విరామము)

పెండ్లివారికి స్వాగత మర్యాదలు

చౌ- కనక కలస భరి కోపర థారా। భాజన లలిత అనేక ప్రకారా ॥
భరే సుధాసమ సబ పకవానే। నానా భాఁతి న జాహిఁ బఖానే ॥ 1 ॥
ఫల అనేక బర బస్తు సుహాఈఁ। హరషి భేఁట హిత భూప పఠాఈఁ ॥
భూషన బసన మహామని నానా। ఖగ మృగ హయ గయ బహుబిధి జానా ॥ 2 ॥
మంగల సగున సుగంధ సుహాఏ। బహుత భాఁతి మహిపాల పఠాఏ ॥
దధి చిఉరా ఉపహార అపారా। భరి భరి కాఁవరి చలే కహారా ॥ 3 ॥
అగవానన్హ జబ దీఖి బరాతా। ఉర ఆనందు పులక భర గాతా ॥
దేఖి బనావ సహిత అగవానా। ముదిత బరాతిన్హ హనే నిసానా ॥ 4 ॥

పాలు, పానకము, నీరు చల్లని పానీయములు మొదలగువాటితో నింపిన బంగారుపాత్రలు, నానా విధములైన అమృతతుల్యములైన పక్వాన్నములతో నిండిన పళ్లెములు, వివిధములైన ఫలములు, అందమైనవస్తువులు జనకుడు సంతోషముతో వారిఆతిథ్యమునకై సమకూర్చెను. ఆభరణములను, వస్త్రములను, అమూల్యరత్నములను, పక్షులను, ఏనుగులను, జింకలను, గుఱ్ఱములను, అనేక వాహనములను, సుంగధమంగళద్రవ్యములను, శుభశకునములుగా భావింపబడు పెక్కువస్తువులను జనకమహారాజు వారికి పంపెను. సేవకులు పెఱుగులు, అటుకులు, అసంఖ్యాకములైన ఉపాహారములను కావళ్లలో వరుసలుగట్టి మోసికొనివచ్చిరి. ఆహ్వానసంఘనభ్యులు ఆ ఊరేగింపును గాంచి, అపరిమితానందము నొందిరి. వారి శరీరములు రోమాంచితములాయెను. వారిని చూచి, వరునిపక్షమువారు సంతోషముతో నగారాలను మ్రోగించిరి. (చౌ॥ 1-4)

దో- హరషి పరసపర మిలన హిత, కఛుక చలే బగమేల ।
జను ఆనంద సముద్ర దుఇ, మిలత బిహాఇ సుబేల ॥ 305 ॥

ఇరుపక్షములనుండి కొందఱు సంతోషమును పట్టలేక ఎదుటివారిని కలిసికొనుటకు పరుగులు దీసిరి. రెండుపక్షములవారును, రెండు ఆనంద సముద్రములు తమహద్దులను దాటి కలియుచున్నవాయనునట్లు కలిసిరి. (దో॥ 305)

చౌ- బరషి సుమన సుర సుందరి గావహిఁ। ముదిత దేవ దుందుభీఁ బజావహిఁ ॥
బస్తు సకల రాఖీఁ నృప ఆగేఁ। బినయ కీన్హి తిన్హ అతి అనురాగేఁ ॥ 1 ॥
ప్రేమ సమేత రాయఁ సబు లీన్హా। భై బకసీస జాచకన్హి దీన్హా ॥
కరి పూజా మాన్యతా బడాఈ। జనవాసే కహుఁ చలే లవాఈ ॥ 2 ॥
బసన బిచిత్ర పాఁవడే పరహీఁ। దేఖి ధనదు ధన మదు పరిహరహీఁ ॥
అతి సుందర దీన్హెఉ జనవాసా। జహఁ సబ కహుఁ సబ భాఁతి సుపాసా ॥ 3 ॥
జానీ సియఁ బరాత పుర ఆఈ। కఛు నిజ మహిమా ప్రగటి జనాఈ ॥
హృదయఁ సుమిరి సబ సిద్ధి బోలాఈఁ। భూప పహునఈ కరన పఠాఈఁ ॥ 4 ॥

సురసుందరీమణులు పుష్పవృష్టిని గురిపించుచు పాటలు పాడిరి. దేవతలు ఆనందముతో దుందుభులు మ్రోగించిరి. ఆహ్వానసంఘమువారు తాము తెచ్చిన వస్తువులనన్నింటిని దశరథుని ముందుంచి మిక్కిలిప్రేమతో సమర్పించిరి. రాజు వాటిని సాదరముగా స్వీకరించి, తనప్రజలకు కానుకలుగా ఇచ్చెను, అర్థులకు పంచెను. పిదప ఆహ్వానసంఘసభ్యులు గౌరవాదరములతో వారిని సన్మానించి, వారికై ఏర్పాటు చేయబడిన విడుదులలో వారిని ప్రవేశపెట్టిరి. మగపెండ్లివారు నడుచుటకు క్రింద పఱచబడిన వస్త్రములశోభలను చూచి కుబేరుడుగూడ తనధనగర్వమును విడిచి పెట్టెను. వారికి ఏర్పఱచబడిన విడిదిగృహములు సుందరములై సకలవసతులను కలిగియుండెను. మగపెండ్లివారు మిథిలానగరమునకు వచ్చినట్లు తెలియగనే సీతాదేవి తనమహిమలను కొన్నింటిని చూపెను. ఆమె తన సిద్ధులను స్మరించి, వాటిని దశరథుని స్వాగతమునకై పంపెను. (చౌ॥ 1-4)

దో-సిధి సబ సియ ఆయసు అకని, గఈఁ జహాఁ జనవాస।
లిఏఁ సంపదా సకల సుఖ, సురపుర భోగ బిలాస ॥ 306 ॥

ఆ సిద్ధులు సీతాదేవి ఆజ్ఞలను అనుసరించి, విడిది గృహములయందు వారికి స్వర్గసుఖసౌకర్యములను సమకూర్చెను. (దో॥ 306)

చౌ-నిజ నిజ బాస బిలోకి బరాతీ। సుర సుఖ సకల సులభ సబ భాఁతీ ॥
బిభవ భేద కఛు కోఉ న జానా। సకల జనక కర కరహిఁ బఖానా ॥ 1 ॥
సియ మహిమా రఘునాయక జానీ। హరషే హృదయఁ హేతు పహిచానీ ॥
పితు ఆగమను సునత దోఉ భాఈ। హృదయఁ న అతి ఆనందు అమాఈ ॥ 2 ॥
సకుచన్హ కహి న సకత గురు పాహీఁ। పితు దరసన లాలచు మన మాహీఁ ॥
బిస్వామిత్ర బినయ బడి దేఖీ। ఉపజా ఉర సంతోషు బిసేషీ ॥ 3 ॥
హరషి బంధు దోఉ హృదయఁ లగాఏ। పులక అంగ అంబక జల ఛాఏ ॥
చలే జహాఁ దసరథు జనవాసే। మనహుఁ సరోబర తకేఉ పిఆసే ॥ 4 ॥

వరపక్షమువారు తమబసలలో కోరుకొనినసుఖములను అన్నింటిని సులభముగా పొందిరి. ఈ ఐశ్వర్యరహస్యము ఎవ్వరికిని అంతుపట్టలేదు. అందఱును జనకుని ప్రశంసించిరి. ఇది సీతాదేవి మహిమయని శ్రీరామునికి మాత్రమే తెలియును. ఆమె ప్రగాఢప్రేమకు అతడు సంతసించెను. తమ తండ్రిరాక తెలియగానే రామలక్ష్మణులు ఇరువురును పట్టరాని ఆనందముతో అచట నిలువలేకపోయిరి. తండ్రిని చూడవలెనను కోరికయున్నను గురువును అడుగుటకు వెనుకాడిరి. వారి వినయవిధేయతలకు విశ్వామిత్రుడు మిక్కిలిసంతసించెను. ఆనందముతో అతడు ఆ ఇరువురిని ఆలింగనముచేసికొనెను. అతనిశరీరము పులకించెను. కన్నుల నీరునిండెను. వారు దశరథునిఅతిథిగృహమునకు వెళ్లిరి. దప్పిగొన్నవానికడకు సరస్సే నడిచివచ్చినట్లాయెను. (చౌ॥ 1-4)

దో-భూప బిలోకే జబహిఁ ముని, ఆవత సుతన్హ సమేత।
ఉఠే హరషి సుఖసింధు మహుఁ, చలే థాహ సీ లేత ॥ 307 ॥

రామలక్ష్మణులతోగూడి వచ్చుచున్నవిశ్వామిత్రుని జూచి, దశరథ మహారాజు మిక్కిలి హర్షితుడై, వారిని కలియుటకు ఎదురేగెను. శ్రీరామకల్యాణశుభవార్తలవలనను, జనకుడు జరిపించిన అతిథి సత్కారముల

కారణమునను ఆనంద సముద్రమున మునిగి తేలుచున్న దశరథుడు ఆ ఆనంద పారవశ్యము నుండి బయట పడుటకు రామలక్ష్మణులదర్శనము ఒక ఆలంబనమయ్యెను. (దో॥ 307)

చౌ- మునిహి దండవత కీన్హ మహీసా । బార బార పద రజ ధరి సీసా ॥
కౌసిక రాఉ లిఏ ఉర లాఈఀ । కహి అసీస పూఛీ కుసలాఈఀ ॥ 1 ॥
పుని దండవత కరత దోఉ భాఈఀ । దేఖి నృపతి ఉర సుఖు న సమాఈఀ ॥
సుత హియఀ లాఇ దుసహ దుఖ మేటే । మృతక సరీర ప్రాన జను భేఀటే ॥ 2 ॥
పుని బసిష్ఠ పద సిర తిన్హ నాఏ । ప్రేమ ముదిత మునిబర ఉర లాఏ ॥
బిప్ర బృంద బందే దుహుఀ భాఈఀ । మనభావతీ అసీసేఀ పాఈఀ ॥ 3 ॥
భరత సహానుజ కీన్హ ప్రనామా । లిఏ ఉఠాఇ లాఇ ఉర రామా ॥
హరషే లఖన దేఖి దోఉ భ్రాతా । మిలే ప్రేమ పరిపూరిత గాతా ॥ 4 ॥

దశరథుడు విశ్వామిత్రునకు సాష్టాంగ ప్రణామములను ఆచరించి, ఆయన పాదధూళిని శిరమున దాల్చెను. మునీశ్వరుడు ఆయనను కౌగిలించుకొని, ఆశీర్వదించి, కుశలప్రశ్నలు వేసెను. రామలక్ష్మణులిద్దఱును తనకు దండప్రణామములాచరింపగా దశరథుడు తన హృదయమున పట్టరాని ఆనందమును అనుభవించెను. ఆయిరువురిని హృదయమునకు హత్తుకొని గాఢాలింగన సుఖానందములను పొందెను. ఇన్నాళ్లవియోగబాధ ఒక్కసారిగా తొలగిపోయెను. పోయినప్రాణము తిరిగి వచ్చినంతసుఖమును అనుభవించెను. పిదపరామలక్ష్మణులు వసిష్ఠునకు పాదాభివందనమాచరించిరి. ఆ మునిశ్రేష్ఠుడు వారిని ఆలింగనముచేసికొని, ఆశీర్వదించెను. పిదప వారిరువురును బ్రాహ్మణులకు నమస్కరించిరి. వారు "అభీష్ట సిద్ధిరస్తు" అని ఆ యిరువురిని ఆశీర్వదించిరి. భరతుడు తనతమ్ముడైన శత్రుఘ్నునితో గూడి వచ్చి, శ్రీరామునకు నమస్కరించెను. అతడు వారినిలేపి తనఅక్కునజేర్చుకొనెను. సోదరులిద్దఱిని గాంచి, భరతునకు ప్రణమిల్లి, లక్ష్మణుడు అత్యంతానందముతో వారిని ఆలింగనము చేసికొనెను. (చౌ॥ 1-4)

దో- పురజన పరిజన జాతిజన, జాచక మంత్రీ మీత ।
మిలే జథాబిధి సబహి ప్రభు, పరమ కృపాల బినీత ॥ 308 ॥

పరమ కృపాళువు, వినయశీలియుఐన శ్రీరామచంద్రుడు పురజనులను, పరిజనులను, బంధువులను, మంత్రులను, మిత్రులను అందఱిని యథావిధిగా లోకమర్యాదననుసరించి పరామర్శించెను. (దో॥ 308)

చౌ- రామహి దేఖి బరాత జుడానీ । ప్రీతి కి రీతి న జాతి బఖానీ ॥
నృప సమీప సోహహిఀ సుత చారీ । జను ధన ధరమాదిక తనుధారీ ॥ 1 ॥
సుతన్హ సమేత దసరథహి దేఖీ । ముదిత నగర నర నారి బిసేషీ ॥
సుమన బరిసి సుర హనహిఀ నిసానా । నాకనటీఀ నాచహిఀ కరి గానా ॥ 2 ॥
సతానంద అరు బిప్ర సచివ గన । మాగధ సూత బిదుష బందీజన ॥
సహిత బరాత రాఉ సనమానా । ఆయసు మాగి ఫిరే అగవానా ॥ 3 ॥

ప్రథమ బరాత లగన తేఁ ఆఈం । తాతేఁ పుర ప్రమోదు అధికాఈం ॥
బ్రహ్మానందు లోగ సబ లహహీఁ । బఢహిఁ దివస నిసి బిధి సన కహహీఁ ॥ 4 ॥

శ్రీరామచంద్రుని జూచినంతనే అయోధ్యావాసులవిరహాగ్ని ఒక్కసారిగా చల్లారెను. అప్పటి వారి ప్రేమానందములు వర్ణనాతీతములు. దశరథమహారాజుసమీపముననున్న ఆ నలుగురు సోదరులును మూర్తీభవించిన చతుర్విధపురుషార్థముల (ధర్మార్థకామమోక్షముల) వలె శోభిల్లిరి. పుత్రులతోగూడియున్న దశరథునిజూచి మిథిలానగరవాసులు పరమానందమును అనుభవించిరి. దేవతలు పూవులను వర్షించిరి. దుందుభులను మ్రోగించిరి. దివ్యాగంనలు గీతములను ఆలపించుచు నృత్యములను జేసిరి. ఆహ్వానసంఘసభ్యులైన గురువు శతానందుడు, ఇతరబ్రాహ్మణులు, మంత్రులు, మాగధులు, సూతులు, విద్వాంసులు, స్తుతిపాఠకులు మొదలగు వారందఱును దశరథునకును, వరపక్షము వారందఱికిని యథోచిత స్వాగత సత్కారములను ఆచరించి, వారి యాజ్ఞనుగొని వెనుకకు మఱలిపోయిరి. వివాహమహోత్సవమునకై మగపెండ్లివారు ముందుగా వచ్చినారని తెలియగనే నగరమునందంతటను ఆనందము వెల్లివిరిసెను. జనులెల్లరును బ్రహ్మానందమును అనుభవించిరి. దివారాత్రములను దీర్ఘములుగా జేయుమని వారు విధిని ప్రార్థించిరి. (చౌ॥ 1-4)

దో- రాము సీయ సోభా అవధి, సుకృత అవధి దోఉ రాజ ।
జహఁ తహఁ పురజన కహహిఁ అస, మిలి నర నారి సమాజ ॥ 309 ॥

నగరములోని స్త్రీ పురుషులందఱును గుంపులుగూడి తమలో తాము ఇట్లనుకొనసాగిరి. "సీతారాములు సౌందర్యమునకు సీమలు. దశరథజనకమహారాజులు పుణ్యమునకు పరాకాష్ఠలు. అర్థాత్ సీతారాములవంటి సౌందర్య మూర్తులులేరు. జనక దశరథులవంటి పుణ్యపురుషులునూలేరు. (దో॥ 309)

చౌ- జనక సుకృత మూరతి బైదేహీ । దసరథ సుకృత రాము ధరేఁ దేహీ ॥
ఇన్హ సమ కాహుఁ న సివ అవరాధే । కాహుఁ న ఇన్హ సమాన ఫల లాధే ॥ 1 ॥
ఇన్హ సమ కోఉ న భయఉ జగ మాహీఁ । హై నహిఁ కతహూఁ హోనేఉ నాహీఁ ॥
హమ సబ సకల సుకృత కై రాసీ । భఏ జగ జనమి జనకపుర బాసీ ॥ 2 ॥
జిన్హ జానకీ రామ ఛబి దేఖీ । కో సుకృతీ హమ సరిస బిసేషీ ॥
పుని దేఖబ రఘుబీర బిఆహూ । లేబ భలీ బిధి లోచన లాహూ ॥ 3 ॥
కహహిఁ పరసపర కోకిలబయనీఁ । ఏహి బిఆహఁ బడ లాభు సునయనీఁ ॥
బడేఁ భాగ బిధి బాత బనాఈం । నయన అతిథి హోఇహహిఁ దోఉ భాఈం ॥ 4 ॥

దశరథునిపుణ్యము శ్రీరాముడుగా మూర్తీభవించినది. జనకునిపుణ్యఫలముగా జానకి అవతరించినది. ఈ ఇరువురివలె ఆ పరమశివుని మఱెవ్వరును ఆరాధింపలేదు. ఫలముగూడ మఱియెవ్వరును పొందలేదు. వీరికి సమానులైన పుణ్యమూర్తులు 'న భూతో న భవిష్యతి'. మనముకూడ అనేకజన్మలలో చేసికొనిన పుణ్యఫలముగా ఈ జనకమహారాజురాజ్యములో జన్మించితిమి. శ్రీ సీతారాముల అలౌకిసౌందర్యమును కనులార చూడగల్గిన పుణ్యాత్ములు మన కంటె ఈ లోకములో ఎవరున్నారు? ఇప్పుడు శ్రీ సీతారాముల వివాహమహోత్సవమును తిలకించి, నేత్రములున్న ఫలమును పొందెదము." కోకిలకంఠస్వరముగల స్త్రీలు తమలో తాము ఇట్లనుకొనిరి. "ఓ

తరుణులారా! ఈ వివాహమువలన మనకెంతో లాభము. మనఅదృష్టమువలన విధాత మనకు ఈ అవకాశమును గల్గించినాడు. సోదరులిద్దఱు తఱచుగా మనకు అతిథులుగా వచ్చెదరు. మనకు నేత్రానందమును కూర్చెదరు. (చౌ॥ 1-4)

దో- బారహిఀ బార సనేహ బస, జనక బోలాఉబ సీయ ।
లేన ఆఇహహిఀ బంధు దోఉ, కోటి కామ కమనీయ ॥ 310 ॥

వాత్సల్యముతో జనకుడు మాటిమాటికి సీతాదేవిని అయోధ్యనుండి ఇచటికి పిలుచుకొని వచ్చును. కోటిమన్మథాకారులైన ఈ సోదరులు ఆమెను మఱల తీసికొని పోవుటకు ఇచటికి వచ్చెదరు. (దో॥ 310)

చౌ- బిబిధ భాఀతి హోఇహి పహునాఈ । ప్రియ న కాహి అస సాసుర మాఈ ॥
తబ తబ రామ లఖనహి నిహారీ । హోఇహహిఀ సబ పుర లోగ సుఖారీ ॥ 1 ॥
సఖి జస రామ లఖన కర జోటా । తైసెఇ భూప సంగ దుఇ ఢోటా ॥
స్యామ గౌర సబ అంగ సుహాఏ । తే సబ కహహిఀ దేఖి జే ఆఏ ॥ 2 ॥
కహా ఏక మైఀ ఆజు నిహారే । జను బిరంచి నిజ హాథ సఀవారే ॥
భరతు రామహీ కీ అనుహారీ । సహసా లఖి న సకహిఀ నర నారీ ॥ 3 ॥
లఖను సత్రుసూదను ఏకరూపా । నఖ సిఖ తే సబ అంగ అనూపా ॥
మన భావహిఀ ముఖ బరని న జాహీఀ । ఉపమా కహుఀ త్రిభువన కోఉ నాహీఀ ॥ 4 ॥

ఇక్కడ మనము అన్ని విధములుగా వారికి ఆతిథ్యము ఇచ్చెదము. ఇట్టి మామగారిఇల్లు ఎవరికి ఇష్టముఉండదు? వారు వచ్చినప్పుడెల్ల వారిని దర్శించి, మనము ధన్యజీవులముగావచ్చును. ఓ సఖీ! దశరథునితోపాటు మఱి యొక రాజకుమారుల జంట కూడ వచ్చినది. వారును రామలక్ష్మణుల జంటవలె సుందరాకారులు. ఒకరు నీలముగా మఱొకరు గౌరవర్ణముతో ఉన్నారు. వారిని జూచినవారందఱును అట్లే చెప్పుచున్నారు." ఒక యువతి ఇట్లు పల్కెను. "నేను నేడే వారిని జూచినాను. బ్రహ్మ స్వయముగా తన కరములతో ప్రత్యేకముగా వారిని సృష్టించినాడా యనునట్లు వారు మిక్కిలి మనోహరముగా ఉన్నారు. భరతుడైతే పూర్తిగా శ్రీరామునివలెనే ఉన్నాడు. వారిని హఠాత్తుగా చూచినవారు ఎవ్వరునూ వారిని గుర్తింపలేరు. లక్ష్మణశత్రుఘ్నులు ఒకే పోలికలుగలిగియున్నారు. ఇద్దఱును ఆపాదమస్తకము నిరుపమానసౌందర్యమూర్తులు. వారిని గాంచినపుడు కలిగెడిఆత్మానందము వర్ణింపనలవిగానిది. ముల్లోకములలో వారికి సాటియైనవారు లేనేలేరు. (చౌ॥ 1-4)

ఛం-ఉపమా న కోఉ కహ దాస తులసీ కతహుఀ కబి కోబిద కహైఀ ।
బల బినయ బిద్యా సీల సోభా సింధు ఇన్హ సే ఎఇ అహైఀ ॥
పుర నారి సకల పసారి అంచల బిధిహి బచన సునావహీఀ ।
బ్యాహిఅహుఀ చారిఉ భాఇ ఎహిఀ పుర హమ సుమంగల గావహీఀ ॥

(తులసీదాసు చెప్పుచున్నాడు) "వారికి ఎవ్వరును సాటిరారు" అని కవులు, పండితులు పొగడుచున్నారు. బలము, వినయము, శీలము, విద్య అందము- మూర్తీభవించినట్లున్నారు. వారికి వారేసాటి. మిథిలాపురస్త్రీలు తమ

కొంగులు పట్టుకొని విధాతను ఇట్లు వేడుకొనుచుండిరి. "ఈ నలుగురి వివాహములు ఇచ్చటనే జరుగవలయును. మేమందరము మంగళ గీతములను పాడెదము." (ఛం॥)

సో- కహహిఁ పరస్పర నారి, బారి బిలోచన పులక తన।
సఖి సబు కరబ పురారి, పున్య పయోనిధి భూప దోఉ ॥ 311 ॥

చెమర్చిన కన్నులతో, పులకించిన దేహములతో స్త్రీలందఱును తమలో తాము ఇట్లనుకొనిరి. సఖీ! త్రిపురారియైన ఆపరమశివుడు మన కోరికలను తప్పక ఈడేర్చును. ఏలనన ఈ రాజులు ఇరువురును పుణ్యాత్ములే. ఇంతమంది మనోరథమును భగవంతుడు తప్పక సఫలమొనర్చును. అనగా ఈ నలుగురి వివాహములు ఇక్కడనే జరిగి తీరును. (సో॥ 311)

శ్రీ సీతారాముల, భరతాదుల కళ్యాణ మహోత్సవములు

చౌ- ఏహి బిధి సకల మనోరథ కరహీఁ। ఆనంద ఉమగి ఉమగి ఉర భరహీఁ ॥
జే నృప సీయ స్వయంబర ఆఏ। దేఖి బంధు సబ తిన్హ సుఖ పాఏ ॥ 1 ॥
కహత రామ జసు బిసద బిసాలా। నిజ నిజ భవన గఏ మహిపాలా ॥
గఏ బీతి కఛు దిన ఏహి భాఁతీ। ప్రముదిత పురజన సకల బరాతీ ॥ 2 ॥
మంగల మూల లగన దిను ఆవా। హిమ రితు అగహను మాసు సుహావా ॥
గ్రహ తిథి నఖతు జోగు బర బారూ। లగన సోధి బిధి కీన్హ బిచారూ ॥ 3 ॥
పఠై దీన్హి నారద సన సోఈ। గనీ జనక కే గనకన్హ జోఈ ॥
సునీ సకల లోగన్హ యహ బాతా। కహహిఁ జోతిషీ ఆహిఁ బిధాతా ॥ 4 ॥

ఈ విధముగా పురస్త్రీలు ప్రార్థించుచుండిరి. వారి హృదయములయందు ఆనందము వెల్లి విరియుచుండెను. సీతాదేవి స్వయంవరమునకు పెక్కుమంది రాజన్యులును వచ్చియుండిరి. వారు ఆ నలుగురు సోదరులను జూచి సంతసించిరి. శ్రీరాముని నిర్మలఘనకీర్తిని పొగడుచు వారు తమ గృహములకు చేరిరి. ఇట్లు చాలా దినములు గడిచినవి. పురజనులు, వరపక్షము వారు ఆనందముగా ఉండిరి. శుభప్రదమైన ఆ వివాహ ముహూర్తసమయము రానే వచ్చెను. అది మార్గశీర్ష మాసము, హేమంత ఋతు ప్రారంభ సమయము. బ్రహ్మదేవుడు సరియైన తిథివారనక్షత్రగ్రహయోగములను పరిశీలించి, సుముహూర్త కాలమును నిర్ణయించి, నారదుని వెంట పంపెను. జనకుని సంస్థాన జ్యోతిష పండితులుగూడ అదే ముహూర్తమును నిర్ణయించియుండిరి. ఇదివిన్న జనులు "మన జ్యోతిషులు గూడ బ్రహ్మయంతటి వారు" అనిరి. (చౌ॥ 1-4)

దో- ధేనుధూరి బేలా బిమల, సకల సుమంగల మూల।
బిప్రన్హ కహేఉ బిదేహ సన, జాని సగున అనుకూల ॥ 312 ॥

మిక్కిలి శుభప్రదమైన గోధూళిసమయమున మంచి శకునములను జూచి, బ్రాహ్మణులు జనకునకు సందేశమును పంపిరి. (దో॥ 312)

చౌ- ఉపరోహితహి కహేఉ నరనాహా । అబ బిలంబ కర కారను కాహా ॥
సతానంద తబ సచివ బొలాఏ । మంగల సకల సాజి సబ ల్యాఏ ॥ 1 ॥
సంఖ నిసాన పనవ బహు బాజే । మంగల కలస సగున సుభ సాజే ॥
సుభగ సుఆసిని గావహిఁ గీతా । కరహిఁ బేద ధుని బిప్ర పునీతా ॥ 2 ॥
లేన చలే సాదర ఎహి భాఁతీ । గఏ జహాఁ జనవాస బరాతీ ॥
కోసలపతి కర దేఖి సమాజా । అతి లఘు లాగ తిన్హహి సురరాజా ॥ 3 ॥
భయఉ సమఉ అబ ధారిఅ పాఉ । యహ సుని పరా నిసానహిఁ ఘాఉ ॥
గురహి పూఛి కరి కుల బిధి రాజా । చలే సంగ ముని సాధు సమాజా ॥ 4 ॥

జనకమహారాజు తనకులగురువైన శతానందుని జూచి "ఇక విలంబమేల? అనెను. శతానందుడు మంత్రులను బిలిచెను. వారు మంగళద్రవ్యములతో విచ్చేసిరి. శంఖములు, నగారాలు, డోళ్లు, ఇతర వాద్యములు మ్రోగింపబడినవి. మంగళ కలశములు, శుభశకునములను సూచించువస్తువులు అలంకరింప బడెను. సువాసినులు గీతములను గానముచేసిరి. బ్రాహ్మణులు వేదములను పఠించిరి. ఈ విధముగ జనులందఱును సాదరముగా మగపెండ్లి వారువిడిసిన గృహములకు వెళ్లి, వారిని ఆహ్వానించుటకు తరలిరి. అయోధ్యాపతియగుదశరథునిఐశ్వర్యమును జూచినవారికి దేవేంద్రుడును చిన్నవాడుగానే తోచును. వారు సవినయముగా దశరథునితో ఇట్లు పలికిరి. "శుభముహూర్తము సమీపించినది, దయతో విచ్చేయుడు"- వెంటనే నగారాలు మ్రోగెను. గురువగువసిష్ఠునిఅభిప్రాయమునడిగితెలిసికొని, వంశాచార కార్యములను యథావిధిగా నిర్వర్తించి, దశరథమహారాజు మునులతో సాధువులతో సపరివారముగా బయలు దేఱెను. (చౌ॥ 1-4)

దో-భాగ్య బిభవ అవధేస కర, దేఖి దేవ బ్రహ్మాది ।
లగే సరాహన సహస ముఖ, జాని జనమ నిజ బాది ॥ 313 ॥

బ్రహ్మాది దేవతలు దశరథమహారాజు భాగ్య వైభవములను జూచి, ఆయనను వేనోళ్ల పొగడుటయే గాక, అట్టి భాగ్యమునకు నోచుకొనని తమ జన్మలు వ్యర్థములని భావించిరి. (దో॥ 313)

చౌ- సురన్హ సుమంగల అవసరు జానా । బరషహిఁ సుమన బజాఇ నిసానా ॥
సివ బ్రహ్మాదిక బిబుధ బరూథా । చఢే బిమానన్హి నానా జూథా ॥ 1 ॥
ప్రేమ పులక తన హృదయఁ ఉఛాహూ । చలే బిలోకన రామ బిఆహూ ॥
దేఖి జనకపురు సుర అనురాగే । నిజ నిజ లోక సబహిఁ లఘు లాగే ॥ 2 ॥
చితవహిఁ చకిత బిచిత్ర బితానా । రచనా సకల అలౌకిక నానా ॥
నగర నారి నర రూప నిధానా । సుఘర సుధరమ సుసీల సుజానా ॥ 3 ॥
తిన్హహి దేఖి సబ సుర సురనారీఁ । భఏ నఖత జను బిధు ఉజిఆరీఁ ॥
బిధిహి భయఉ ఆచరజు బిసేషీ । నిజ కరనీ కఛు కతహుఁ న దేఖీ ॥ 4 ॥

ఆ సుముహూర్తము మిక్కిలి మంగళకరమైనదని తెలిసికొని, దేవతలు కుసుమ వృష్టి గురిపించిరి. దుందుభులను మ్రోగించిరి. బ్రహ్మ, శంకరుడు మొదలగు దేవతలు శ్రీ సీతారాముల వివాహ మహోత్సవమును తిలకించుటకై పరమోత్సాహముతో తమతమ విమానములపై మిథిలకు ఏతెంచిరి. ఆ నగరవైభవమునుగాంచినదేవతలు తమలోకములను అత్యల్పమైనవిగా తలంచిరి. అద్భుతమైన మండపమును ఇతరవివిధ- అలౌకికశిల్పములను జూచి, వారు చకితులైరి. నగరములోని స్త్రీ పురుషులు సుందరులు, సౌష్ఠవకాయులు, ధర్మాత్ములు, సచ్ఛీలురు, జ్ఞానులు. వారిముందు దేవతలు, దివ్యాంగనలు వెన్నెలలో చిన్న చిన్న నక్షత్రములవలె కనబడిరి. తనరచనను ఒక్కదానిని గూడ చూడకయే బ్రహ్మ మిక్కిలి ఆశ్చర్యచకితుడాయెను.

(చౌ॥ 1-4)

దో- సివఁ సముఝాఏ దేవ సబ, జని అచరజ భులాహు।
హృదయఁ బిచారహు ధీర ధరి, సియ రఘుబీర బిఆహు ॥ 314 ॥

అపుడు పరమేశ్వరుడు దేవతలతో పలికెను. "మీరు ఆశ్చర్యపడవలదు. ప్రశాంతముగా ఆలోచింపుడు. ఇది సామాన్యుల వివాహముగాదు. శ్రీ సీతాముల పరిణయము. (దో॥ 314)

చౌ- జిన్హ కర నాము లేత జగ మాహీఁ। సకల అమంగల మూల నసాహీఁ॥
కరతల హోహిఁ పదారథ చారీ। తెఇ సియ రాము కహేఉ కామారీ ॥ 1 ॥
ఏహి బిధి సంభు సురన్హ సముఝావా। పుని ఆగేఁ బర బసహ చలావా॥
దేవన్హ దేఖే దసరథు జాతా। మహామోద మన పులకిత గాతా ॥ 2 ॥
సాధు సమాజ సంగ మహిదేవా। జను తను ధరేఁ కరహిఁ సుఖ సేవా॥
సోహత సాథ సుభగ సుత చారీ। జను అపబరగ సకల తనుధారీ ॥ 3 ॥
మరకత కనక బరన బర జోరీ। దేఖి సురన్హ భై ప్రీతి న థోరీ॥
పుని రామహి బిలోకి హియఁ హరషే। నృపహి సరాహి సుమన తిన్హ బరషే ॥ 4 ॥

వారినామోచ్చారణమాత్రమున అమంగళములన్నియును సమూలముగా రూపుమాయును. మఱియు చతుర్విధ పురుషార్థములు సిద్ధించును. వారే సీతారాములు." అని కామారి యగు పరమశివుడు అమరులకు తెలిపి, తనవాహనమైన నందీశ్వరుని ముందునకు నడిపెను. అమితానందముతో పులకిత గాత్రుడైన దశరథుడు జనకునిభవనమువైపునకు వెళ్ళుటను దేవతలు చూచిరి. అతనితో గూడి సమస్త సుఖములు ఆకృతిదాల్చినట్లు సాధువులు, బ్రాహ్మణులు వెంటనడచుచుండిరి. తోడుగా నలుగురు కుమారులును మూర్తీభవించిన మోక్షము (సాలోక్యము, సామీప్యము, సారూప్యము, సాయుజ్యము) వలె శోభిల్లుచుండిరి. మరకతసువర్ణచ్ఛాయలుగల రెండుజంటలనుజూచి, దేవతలు మహదానందమును పొందిరి. శ్రీరాముని గాంచి మిక్కిలి ఆనందించిరి. దశరథ మహారాజును పొగడుచు పూవులను వర్షించిరి. (చౌ॥ 1-4)

దో- రామ రూపు నఖ సిఖ సుభగ, బారహిఁ బార నిహారి।
పులక గాత లోచన సజల, ఉమా సమేత పురారి ॥ 315 ॥

నఖశిఖపర్యంతము శ్రీరాముని అపూర్వరూపసౌందర్యమునుగాంచి ఉమామహేశ్వరులు హర్షవిహ్వలులైరి. వారికన్నులలో ఆనందాశ్రువులు నిండెను. (దో॥ 315)

చౌ- కేకి కంఠ దుతి స్యామల అంగా । తడిత బినిందక బసన సురంగా ॥
బ్యాహ బిభూషన బిబిధ బనాఏ । మంగల సబ సబ భాఁతి సుహాఏ ॥ 1 ॥
సరద బిమల బిధు బదను సుహావన । నయన నవల రాజీవ లజావన ॥
సకల అలౌకిక సుందరతాఈం । కహి న జాఇ మనహీఁ మన భాఈం ॥ 2 ॥
బంధు మనోహర సోహహిఁ సంగా । జాత నచావత చపల తురంగా ॥
రాజకుఅఁర బర బాజి దెఖావహిఁ । బంస ప్రసంసక బిరిద సునావహిఁ ॥ 3 ॥
జెహి తురంగ పర రాము బిరాజే । గతి బిలోకి ఖగనాయకు లాజే ॥
కహి న జాఇ సబ భాఁతి సుహావా । బాజి బేషు జను కామ బనావా ॥ 4 ॥

శ్రీరామునితనుచ్ఛాయలునెమలికంఠశోభలతో ప్రకాశించుచుండెను. విద్యుల్లతలనుమించి శోభాయమానములగు వస్త్రములును, వివిధములగు ఆభరణములును ఆయన అవయవములపై మిక్కిలి శోభించుచుండెను. శరత్పూర్ణిమ నాటి నిర్మల చంద్రుని అధఃకరించు ముఖశోభలు, అప్పుడే వికసించిన కెందామరలను త్రోసిరాజను కనులకాంతులుగల ఆయనఅలౌకిక సౌందర్యము మిక్కిలి మనోజ్ఞము, వర్ణనాతీతము. శ్రీరామునితోబాటు మనోహరులైన ఆయనతమ్ములు గుఱ్ఱములతో విన్యాసములుచేయించుచు నడిపించుచుండిరి. వందిమాగధులు స్తోత్రపాఠములు పాగించుచుండిరి. శ్రీరాముడు అధిరోహించిన గుఱ్ఱమునుజూచి గురుత్మంతుడే సిగ్గుపడుచుండెను. మన్మథుడే ఆ అశ్వాకృతి దాల్చినాడా అనునట్లు దాని అందచందములు అద్భుతావహముగా ఉండెను. (చౌ॥ 1-4)

ఛం-జను బాజి బేసు బనాఇ మనసిజు రామ హిత అతి సోహఈం ।
ఆపనేఁ బయ బల రూప గున గతి సకల భువన బిమోహఈం ॥
జగమగత జీను జరావ జోతి సుమోతి మని మానిక లగే ।
కింకిని లలామ లగాము లలిత బిలోకి సుర నర ముని ఠగే ॥

మన్మథుడు శ్రీరాముని గుఱ్ఱముగా మాఱి, మిక్కిలిశోభిల్లుచుండెను. దానియౌవనము, బలము, రూపము, గమనము, గుణములకు సమస్తలోకములును మోహవశమైనవి. అందమైన ముత్యములు, మణులు, మాణిక్యములు పొదిగిన దానిజీను కన్నులకు మిరుమిట్లు గొల్పుచుండెను. దానికళ్లెమునకు కట్టినగంటలరవములు దేవతలను, మానవులను, మునులనుగూడ మోహింపజేయునవిగా ఉండెను. (ఛం॥)

దో-ప్రభు మనసహిఁ లయలీన మను, చలత బాజి ఛబి పావ ।
భూషిత ఉడగన తడిత ఘను, జను బర బరహి నచావ ॥ 316 ॥

నక్షత్రములతోడను, విద్యుల్లతలతోడను భాసించు మేఘములను జూచి, నెమళ్ళు నాట్యము చేసినట్లు శ్రీరాముని ఇచ్ఛానుసారము ఆ హయము మనోజ్ఞపదవిన్యాసములతో నడచుచుండెను. (దో॥ 316)

చౌ- జెహిఁ బర బాజి రాము అసవారా । తెహి సారదఉ న బరనై పారా ॥
సంకరు రామ రూప అనురాగే । నయన పంచదస అతి ప్రియ లాగే ॥ 1 ॥
హరి హిత సహిత రాము జబ జోహే । రమా సమేత రమాపతి మోహే ॥
నిరఖి రామ ఛబి బిధి హరషానే । ఆఠఇ నయన జాని పఛితానే ॥ 2 ॥
సుర సేనప ఉర బహుత ఉఛాహూ । బిధి తే డేవఢ లోచన లాహూ ॥
రామహి చితవ సురేస సుజానా । గౌతమ శ్రాపు పరమ హిత మానా ॥ 3 ॥
దేవ సకల సురపతిహి సిహాహీఁ । ఆజు పురందర సమ కొఉ నాహీఁ ॥
ముదిత దేవగన రామహి దేఖీ । నృపసమాజ దుహుఁ హరషు బిసేషీ ॥ 4 ॥

శ్రీరాముడధిరోహించినగుఱ్ఱము యొక్క అతిలోకవైభవములను వాగ్దేవియు వర్ణింపజాలదు. శ్రీరాముని అందచందములను గాంచిన పదునైదు కన్నులుగల పంచముఖ పరమేశ్వరుడు తనధన్యతను తానే అభినందించుకొనెను. శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవికూడ శ్రీరాముని సౌందర్యమునకు ముగ్ధులైరి. చతుర్ముఖుడైనబ్రహ్మ శ్రీరామునిలావణ్యాలాలిత్యములకు మిక్కిలి హర్షితుడాయెను. కాని తనకు ఎనిమిది కన్నులు మాత్రమే యున్నందున తనివిదీరగాంచలేక విచారపడెను. దేవసేనాపతియైన షణ్ముఖుడు తాను భాగ్యశాలినని యనుకొనెను. ఏలనన బ్రహ్మదేవునికంటె ఒకటిన్నర రెట్లు (పన్నెండు) కన్నులు కలిగియున్నందున తాను శ్రీరాముని వైభవమును తృప్తికరముగా దర్శింపగల్గెను. ఇంద్రుడు తనవేయికన్నులతో శ్రీరామచంద్రుని తనివిదీరజూచి, గౌతమమునిశాపము తనపాలిటివరమైనట్లు మిక్కిలి సంబరపడెను. దేవతలందఱును ఆపురందరునిజూచి అసూయపడసాగిరి. ఆతనియంతటి ధన్యుడెవ్వడునులేడనియనుకొనసాగిరి. శ్రీరాముని జూచి దేవతలెల్లరును ప్రసన్నచిత్తులైరి. జనకదశరథ మహారాజుల పరివారముల హృదయములలో ఆనందము వెల్లివిరిసెను. (చౌ॥ 1-4)

ఛం-అతి హరషు రాజసమాజ దుహు దిసి దుందుభీఁ బాజహిఁ ఘనీ ।
బరషహిఁ సుమన సుర హరషి కహి జయ జయతి జయ రఘుకులమనీ ॥
ఏహి భాఁతి జాని బరాత ఆవత బాజనే బహు బాజహీఁ ॥
రానీ సుఆసిని బోలి పరిఛని హేతు మంగల సాజహీఁ ।

ఇరుపక్షములవారు ఆనందోత్సాహములతో నిండియుండిరి. నగారాలు మ్రోగుచుండెను. 'రఘుకులమణికి జయము జయము' అనుచు దేవతలు కుసుమ వర్షమును గురిపించిరి. ఈ విధముగా పెండ్లి కుమారుని ఊరేగింపు సమీపింపగా అనేకవాద్యములు మనోజ్ఞములై మ్రోగెను. సీతాదేవి యొక్క మాతృమూర్తి సునయనాదేవి ముత్తైదువలతోగూడి వరపూజకై మంగళద్రవ్యములను సిద్ధము చేయించెను. (ఛం॥)

దో-సజి ఆరతీ అనేక బిధి, మంగల సకల సఁవారి ।
చలీఁ ముదిత పరిఛని కరన, గజగామిని బర నారి ॥ 317 ॥

అందములొలుకు గజగామినులు అనేకవిధములైన హారతిపళ్లెములను, మంగళద్రవ్యములను తీసికొని వరపూజకై(ద్వార మర్యాదలకై) వెళ్లిరి. (దో॥ 317)

చౌ- బిధుబదనీం సబ సబ మృగలోచని। సబ నిజ తన ఛబి రతి మదు మోచని ॥
పహిరేం బరన బరన బర చీరా। సకల బిభూషన సజేం సరీరా ॥ 1 ॥
సకల సుమంగల అంగ బనాఏం। కరహిం గాన కలకంఠి లజాఏం ॥
కంకన కింకిని నూపుర బాజహిం। చాలి బిలోకి కామ గజ లాజహిం ॥ 2 ॥
బాజహిం బాజనె బిబిధ ప్రకారా। నభ అరు నగర సుమంగలచారా ॥
సచీ సారదా రమా భవానీ। జే సురతియ సుచి సహజ సయానీ ॥ 3 ॥
కపట నారి బర బేష బనాఈం। మిలీం సకల రనివాసహిం జాఈం ॥
కరహిం గాన కల మంగల బానీం। హరష బిబస సబ కాహుం న జానీం ॥ 4 ॥

ఆ స్త్రీలందఱును చంద్రముఖులు, మృగనయనలు. వారితనుశోభలు రతీదేవి సౌందర్యవైభవమును తిరస్కరించుచుండెను. వారు చిత్రవిచిత్రవర్ణములుగల వస్త్రాభరణములను ధరించి యుండిరి. పరిమళ ద్రవ్యములను అలందుకొనిరి. కోకిలల కంఠస్వరములతో గీతములను గానముచేయుచుండిరి. గాజుల గలగలలతోడను, ఒడ్డాణమునకును, నూపురములకుగల చిఱుగజ్జెలసవ్వడులతోడను వారు నడచుచుండగా మన్మథునిఏనుగుగూడ సిగ్గుతో తలవంచుకొనుచుండెను. వివిధసంగీతవాద్యములగోష్ఠి కొనసాగుచుండెను. నభమునందును, నగరమునందును ఆశీర్వచనగీతములు ఆలపింపబడెను. శచీ దేవియు, లక్ష్మీ సరస్వతీ పార్వతులును, ఇతర దివ్యాంగనలును మాఱువేషములతో రాణివాసములలో జేరి, మధురస్వరములతో మంగళగీతములను పాడుచుండిరి. అక్కడనున్నవారు ప్రేమలోనిమగ్నులై యున్నందున ఆ క్రొత్తగా వచ్చినవారిని ఎవ్వరూ గుర్తింపనేలేదు. (చౌ॥ 1-4)

ఛం-కో జాన కేహి ఆనంద బస సబ బ్రహ్మ బర పరిఛన చలీ।
కల గాన మధుర నిసాన బరషహిం సుమన సుర సోభా భలీ ॥
ఆనందకందు బిలోకి దూలహు సకల హియం హరషిత భఈ।
అంభోజ అంబక అంబు ఉమగి సుఅంగ పులకావలి ఛఈ ॥

ఎవరుఎవరిని గుర్తింపగలరు? అందఱును ఆనందపరవశులే. నిర్గుణబ్రహ్మ అవతారమైన శ్రీరామచంద్రుడే సాక్షాత్తుగా పెండ్లికుమారుడు. ఆయన 'పరపూజ'కు అందఱును తరలివచ్చిరి. మనోహర - గీతములతో, మధురదుందుభినాదములతో, దేవతాపుష్పవృష్టులతో అంతయు కోలాహలముగా ఉండెను. ఆనంద కందుడైన[1] పెండ్లి కుమారుని గాంచి, స్త్రీలెల్లరు హర్షోల్లసితలైరి. వారినేత్రకమలములు చెమర్చినవి. వారి సుందర తనువులు పులకించినవి. (ఛం॥)

1) కం=జలమును, ద=దదాతి=ఇచ్చునది, ఇతికందః=నీటిని ఇచ్చునది, మేఘము. అట్లే రాముడు ఆనందకందుడు. మేఘము నీటినివలె శ్రీరాముడు లోకములకు అయాచితముగ, సమృద్ధిగ ఆనందమును పంచియిచ్చువాడు. ఈ రామచరిత మానసము నందు కృపాకంద, సుఖ కంద, కరుణాకంద, మొదలగు రీతులలో శ్రీ తులసీదాస మహాకవి కంద శబ్దమును సందర్భ శుద్ధితో చక్కగా ప్రయోగించెను.

దో- జో సుఖు భా సియ మాతు మన, దేఖి రామ బర బేషు।
సో న సకహిఁ కహి కలప సత, సహస సారదా సేషు ॥ 318 ॥

సీతాదేవిజననియైన సునయనాదేవి వరునిరూపములోనున్న శ్రీరామునిగాంచినప్పుడు పొందినఆనందమును వేలకొలది సరస్వతులు, ఆదిశేషులు నూఱు కల్పములలోగూడ వర్ణింప జాలరు. (దో॥ 318)

చౌ- నయన నీరు హటి మంగల జానీ। పరిఛని కరహిఁ ముదిత మన రానీ ॥
బేద బిహిత అరు కుల ఆచారూ। కీన్హ భలీ బిధి సబ బ్యవహారూ ॥ 1 ॥
పంచ సబద ధుని మంగల గానా। పట పాఁవడే పరహిఁ బిధి నానా ॥
కరి ఆరతీ అరఘు తిన్హ దీన్హా। రామ గమను మండప తబ కీన్హా ॥ 2 ॥
దసరథు సహిత సమాజ బిరాజే। బిభవ బిలోకి లోకపతి లాజే ॥
సమయఁ సమయఁ సుర బరషహిఁ ఫూలా। సాంతి పఢహిఁ మహిసుర అనుకూలా ॥ 3 ॥
నభ అరు నగర కోలాహల హోఈ। ఆపని పర కఛు సునఇ న కోఈ ॥
ఏహి బిధి రాము మండపహిఁ ఆఏ। అరఘు దేఇ ఆసన బైఠాఏ ॥ 4 ॥

మంగళకరసమయముగావున కనులనుండి వచ్చు ఆనందాశ్రువులను ఆపుకొని, రాణి ప్రసన్న చిత్తముతో ద్వార సమీపమున 'పరపూజ' చేసెను. రాణి వేదోక్తముగా వంశాచారవ్యవహారములను చక్కగా పాటించి, నడిపెను. ఐదు రకములైన సంగీత వాద్యములు, (తంత్రీ, తాళ, నగారా, ఝుంఝు, తురహి) ఐదు విధములైన ధ్వనులు (వేద, వంది, జయ, శంఖ, గీత ధ్వనులు) వినిపింపబడెను. నడచుదారిలో వివిధవర్ణములుగల వస్త్రములు పఱచబడెను. రాణి శ్రీరామునకు మంగళహారతిని ఇచ్చి, అర్ఘ్యమును సమర్పించెను. శ్రీరామచంద్రుడు మండపములో ప్రవేశించెను. దశరథుడు తనపరివారములతో సభలోఆసీనుడయ్యెను. అతని ఐశ్వర్యమును జూచి, దిక్పాలురును అసూయపడిరి. అప్పుడప్పుడు దేవతలు పుష్పవర్షములను కురిపించుచునేయుండిరి. బ్రాహ్మణోత్తములు సందర్భాను సారము శాంతిపాఠములను కావించుచునే యుండిరి. ఆకాశమునందును, నగరమునందును, జరుగుచున్న కోలాహలముల మధ్య ఒకరి మాటలు మఱియొకరికి విన్పింపకుండెను. మండపమున ప్రవేశించిన శ్రీరామునకు అర్ఘ్యమునిచ్చి, సముచితాసనముపై సుఖాసీనుని జేసిరి. (చౌ॥ 1-4)

ఛం- బైఠారి ఆసన ఆరతీ కరి నిరఖి బరు సుఖు పావహీఁ।
మని బసన భూషన భూరి వారహిఁ నారి మంగల గావహీఁ ॥
బ్రహ్మాది సురబర బిప్ర బేష బనాఇ కౌతుక దేఖహీఁ।
అవలోకి రఘుకుల కమల రబి ఛబి సుఫల జీవన లేఖహీఁ ॥

పెండ్లి కుమారుని సుఖాసీనుని గావించి, హారతులనిచ్చి, స్త్రీలు సంతోషతరంగితలైరి. మణులు, వస్త్రములు, ఆభరణములు పుష్కలముగా సమర్పించి, మంగళ గీతములను పాడిరి. బ్రహ్మాది దేవతలు బ్రాహ్మణ వేషములలో వచ్చి, ఈ మహోత్సవములను కనులారగాంచిరి. రఘుకులకమలమునకు సూర్యుడైన శ్రీరాముని యొక్క సౌందర్యమును జూచి, వారు తమ జన్మలు సార్థకమైనవని భావించిరి. (ఛం॥)

దో-నాఊ బారీ భాట నట, రామ నిఛావరి పాఇ।
ముదిత అసీసహిఁ నాఇ సిర, హరషు న హృదయఁ సమాఇ॥ 319 ॥

మంగళవాద్యములవారు, దివిటీలవారు, భట్రాజులు, నటులు శ్రీరామునిపక్షమువారినుండి అమూల్యములైన కానులకను పొందిరి. వారి హృదయములలో హర్షోల్లాసములు పొంగిపొరలెను. పిదప వారు ఆనందముతో ఆశీర్వదించిరి. (దో॥ 319)

చౌ- మిలే జనకు దసరథు అతి ప్రీతీఁ। కరి బైదిక లౌకిక సబ రీతీఁ॥
మిలత మహా దౌఉ రాజ బిరాజే। ఉపమా ఖోజి ఖోజి కబి లాజే॥ 1 ॥
లహీ న కతహుఁ హారి హియఁ మానీ। ఇన్హ సమ ఏఇ ఉపమా ఉర ఆనీ॥
సామధ దేఖి దేవ అనురాగే। సుమన బరషి జసు గావన లాగే॥ 2 ॥
జగు బిరంచి ఉపజావా జబ తేఁ। దేఖే సునే బ్యాహ బహు తబ తేఁ॥
సకల భాఁతి సమ సాజు సమాజూ। సమ సమధీ దేఖే హమ ఆజూ॥ 3 ॥
దేవ గిరా సుని సుందర సాఁచీ। ప్రీతి అలౌకిక దుహు దిసి మాచీ॥
దేత పాఁవడే అరఘు సుహాఏ। సాదర జనకు మండపహిఁ ల్యాఏ॥ 4 ॥

వైదిక, లౌకికవిధులన్నియు ముగిసినపిమ్మట జనకుడు దశరథుడు ప్రేమానురాగములతో పరస్పరము ఆలింగనముచేసికొనిరి. వారి ఆలింగనానందానుభవములను వర్ణించుటకు కవులు ఉపమానములను వెదకసాగిరి. ఎట్టి ఉపమానములును లభ్యములు కానందున వారికివారేసాటియని వర్ణించిరి. ఈ వియ్యంకుల సమాగమమును జూచి, దేవతలు ఆనందముతో పుష్పములను వర్షించి, వారి కీర్తిని కొనియాడిరి. వారు ఇంకను ఇట్లు పలికిరి- "బ్రహ్మ సృష్టి ప్రారంభమైనప్పటినుండి ఇంతవఱకును పెక్కువివాహములను చూచితిమి, వింటిమి. కాని అన్నివిధములుగా వైభవోపేతమైన వివాహమును, అనుకూలురైనవియ్యంకులను నేడే చూచుచున్నాము." దేవతలమధురములైన సత్యవచనములను విని, ఇరుపక్షముల వారును, అలౌకికసుఖానందములను పొందిరి. మనోహరములైన అమూల్యవస్త్రములపై నడిపించుచు అర్ఘ్యములనొసగి జనకమహారాజు దశరథుని సకలరాజమర్యాదలతో మండపమునకు పిలుచుకొని వచ్చెను. (చౌ॥ 1-4)

ఛం-మండపు బిలోకి బిచిత్ర రచనాఁ రుచిరతాఁ ముని మన హరే।
నిజ పాని జనక సుజాన సబ కహుఁ ఆని సింఘాసన ధరే॥
కుల ఇష్ట సరిస బసిష్ట పూజే బినయ కరి ఆసిష లహీ।
కౌసికహి పూజత పరమ ప్రీతి కి రీతి తౌ న పరై కహీ॥

ఆ మండపరచనాసౌందర్యములు మునులమనస్సులనుగూడ దోచెను. సజ్జన శిరోమణియైన జనకుడు స్వయముగా అందఱికిని ఆసనములను అమర్చెను. ఆయన తనకులదైవముతో సమానముగువసిష్ఠుని పూజించెను. ఆయనకు నమస్కరించి, ఆతడు ఆశీస్సులను అందుకొనెను. విశ్వామిత్రుని పూజించువేళ ఆతడు ప్రకటించిన భక్తివిశ్వాసములు అపూర్వములు. (ఛం॥)

దో-బామదేవ ఆదిక రిషయ, పూజే ముదిత మహీస।
దిఏ దిబ్య ఆసన సబహి, సబ సన లహీ అసీస ॥ 320 ॥

వామదేవుడు మొదలగు ఋషులను సగౌరవముగా ఆసీనులనుగావించి, జనకుడు వారిని భక్తి శ్రద్ధలతో పూజించి, వారి ఆశీస్సులను పొందెను. (దో॥ 320)

చౌ-బహురి కీన్హి కోసలపతి పూజా। జాని ఈస సమ భాఉ న దూజా ॥
కీన్హి జోరి కర బినయ బడాఈ। కహి నిజ భాగ్య బిభవ బహుతాఈ ॥ 1 ॥
పూజే భూపతి సకల బరాతీ। సమధీ సమ సాదర సబ భాఁతీ ॥
ఆసన ఉచిత దిఏ సబ కాహూ। కహౌఁ కాహ ముఖ ఏక ఉఛాహూ ॥ 2 ॥
సకల బరాత జనక సనమానీ। దాన మాన బినతీ బర బానీ ॥
బిధి హరి హరు దిసిపతి దినరాఊ। జే జానహిఁ రఘుబీర ప్రభాఊ ॥ 3 ॥
కపట బిప్ర బర బేష బనాఏఁ। కౌతుక దేఖహిఁ అతి సచు పాఏఁ ॥
పూజే జనక దేవ సమ జానేఁ। దిఏ సుఆసన బిను పహిచానేఁ ॥ 4 ॥

పిమ్మట జనకుడు దశరథుని పరమశివునిగా భావించి పూజించెను. చేతులు జోడించి, వినయముతో ప్రార్థన చేసి, తన యదృష్టమునకు మురిసిపోయెను. అతడు మగపెండ్లివారిని అందఱిని దశరథునితో సమానముగా గౌరవించి, వారిని ఉచితాసనములపై కూర్చుండజేసెను. ఆయన ఉత్సాహమునుగూర్చి తులసీదాసు తన ఒక్కనోటితో ఎట్లు వర్ణింపగలడు. జనకుడు వారినందఱిని దానములతో బహుమానములతో వినయముతో సద్వచనములతో గౌరవించెను. బ్రహ్మవిష్ణుమహేశ్వరులు, దిక్పాలురు, సూర్యుడు రఘునాథుని ప్రభావమును ఎఱుంగుదురు. వారు బ్రాహ్మణవేషములలోవచ్చి, కూర్చొని అత్యుత్సాహముతో ఆ వివాహమహోత్సవమును తిలకించిరి. జనకుడువారిని గుర్తింపకున్నను వారిని దేవతలుగా భావించి, ఉన్నతాసనములపై కూర్చుండ బెట్టెను. (చౌ॥ 1-4)

ఛం-పహిచాన కో కెహి జాన సబహి అపాన సుధి భోరీ భఈ ॥
ఆనందకందు బిలోకి దూలహు ఉభయ దిసి ఆనందమఈ ॥
సుర లఖే రామ సుజాన పూజే మానసిక ఆసన దఏ॥
అవలోకి సీలు సుభాఉ ప్రభు కో బిబుధ మన ప్రముదిత భఏ ॥

ప్రతి వ్యక్తియు తననుతానే మఱచిపోయిన ఆ శుభవేళ ఎవరు ఎవరిని గుర్తించెదరు. ఆనంద కందుడైన వరుని జూచి, అందఱును ఆనంద పరవశులైరి. విజ్ఞుడైన శ్రీరామచంద్రుడు దేవతలను గుర్తించి మానసపూజలను అందించి, తనహృదయమునందే వారికి పీఠముల నిచ్చెను. ప్రభువు సౌశీల్యమునకు వారు మిక్కిలి ప్రసన్నులైరి. (ఛం॥)

దో-రామచంద్ర ముఖ చంద్ర ఛబి, లోచన చారు చకోర।
కరత పాన సాదర సకల, ప్రేము ప్రమోదు న థోర ॥ 321 ॥

అందటి సుందరనేత్రచకోరములు అపూర్వమైన వర్ణనాతీతమైన శ్రీరామముఖచంద్ర శోభాచంద్రికలను త్రాగు చుండెను. వారి ప్రేమానురాగములు నిరుపమానములు. (దో॥ 321)

చౌ- సమఉ బిలోకి బసిష్ఠ బోలాఏ। సాదర సతానందు ముని ఆఏ॥
బేగి కుఅఁరి అబ ఆనహు జాఈ। చలే ముదిత ముని ఆయసు పాఈ॥ 1 ॥
రానీ సుని ఉపరోహిత బానీ। ప్రముదిత సఖిన్హ సమేత సయానీ॥
బిప్ర బధూ కులబృద్ధ బోలాఈఁ। కరి కుల రీతి సుమంగల గాఈఁ॥ 2 ॥
నారి బేష జే సుర బర బామా। సకల సుభాయఁ సుందరీ స్యామా॥
తిన్హహి దేఖి సుఖు పావహిఁ నారీఁ। బిను పహిచాని ప్రానహు తే ప్యారీఁ॥ 3 ॥
బార బార సనమానహిఁ రానీ। ఉమా రమా సారద సమ జానీ॥
సీయ సఁవారి సమాజు బనాఈ। ముదిత మండపహిఁ చలీఁ లవాఈ॥ 4 ॥

వివాహశుభసమయము సమీపించినది. వసిష్ఠుడు శతానందుని బిలిచి "వెళ్లి పెండ్లికుమార్తెను తీసికొనిరండు" అని పల్కెను. ఋషిఆజ్ఞానుసారము అతడు వెళ్లెను. పురోహితునిసందేశమును విని, రాణి, ఆమెసఖులు ప్రసన్నచిత్తలైరి. బ్రాహ్మణోత్తమస్త్రీలను తమకులమువారైన పెద్దముత్తైదువలను కోరగా వారు మంగళగీతములను ఆలపించుచు వంశసంప్రదాయములను నడిపిరి. దేవభామినులు షోడశవర్షప్రాయమానవయువతులుగా అచటికి విచ్చేసిరి. రాణివాసస్త్రీలు వారిని గుర్తింపకున్నను గౌరవించిరి. వారిని ఉమా రమా శారదలతో సమానముగా భావించి, రాణి వారికి పదేపదే గౌరవ మర్యాదలను నెరపెను. రాణివాసస్త్రీలు సీతాదేవిని చక్కగా అలంకరించి, ఆమెచుట్టును వలయాకారమున నిలిచి, ఆనందముతో మండపమునకు తీసికొని వచ్చిరి. (చౌ॥ 1-4)

ఛం-చలి ల్యాఇ సీతహి సఖీఁ సాదర సజి సుమంగల భామినీఁ।
నవసప్త సాజేఁ సుందరీఁ సబ మత్త కుంజర గామినీఁ॥
కల గాన సుని ముని ధ్యాన త్యాగహిఁ కామ కోకిల లాజహీఁ।
మంజీర నూపుర కలిత కంకన తాల గతి బర బాజహీఁ॥

మంగళకరమైనద్రవ్యములను తీసికొని, అంతఃపురస్త్రీలు, సఖులు ఆమెను మండపమునకు తోడ్కొనివచ్చిరి. వారందఱును పదునాఱువిధములుగా అలంకరించుకొని మదగజగమనములతో వచ్చిరి. వారిమధుర గానములలోబడి, ఋషులు తమ ధ్యానములనే విస్మరించిరి, మదమునకోయిలలు సిగ్గుపడెను. వారి కటిభూషణములు, నూపురములు, కరకంకణములు వారి పాటలతాళములకు వంత పలుకు చుండెను. (ఛం॥)

దో- సోహతి బనితా బృంద మహుఁ, సహజ సుహావని సీయ।
ఛబి లలనా గన మధ్య జను, సుషమా తియ కమనీయ॥ 322 ॥

సుందరీమణులమధ్య సీతాదేవి మూర్తీభవించిన సౌందర్యరాశిగా శోభిల్లు చుండెను. (దో॥ 322)

చౌ- సియ సుందరతా బరని న జాఈ। లఘు మతి బహుత మనోహరతాఈ॥
ఆవత దీఖి బరాతిన్హ సీతా। రూప రాసి సబ భాఁతి పునీతా॥ 1 ॥

సబహి మనహిం మన కిఏ ప్రనామా । దేఖి రామ భఏ పూరనకామా ॥
హారషే దసరథ సుతన్హ సమేతా । కహి న జాఇ ఉర ఆనందు జేతా ॥ 2 ॥
సుర ప్రనాము కరి బరిసహిం ఫూలా । ముని అసీస ధుని మంగల మూలా ॥
గాన నిసాన కొలాహలు భారీ । ప్రేమ ప్రమోద మగన నర నారీ ॥ 3 ॥
ఏహి బిధి సీయ మండపహిం ఆఈ । ప్రముదిత సాంతి పఢహిం మునిరాఈ ॥
తెహి అవసర కర బిధి బ్యవహారూ । దుహుం కులగురు సబ కీన్హ అచారూ ॥ 4 ॥

సీతాదేవిసౌందర్యవైభవములను వర్ణించుటకు నాబుద్ధిబలము చాలదు. ఆమె నడచి వచ్చుచుండగా చూచిన మగపెండ్లివారు ఒకతేజఃపుజము కదలివచ్చుచున్నట్లు భావించిరి. వారందఱును మనస్సులలోనే ఆమెకు ప్రణతులు చెల్లించిరి. రాముని జూచి, అందఱును పూర్ణకాములైరి. (కృతార్థులైరి) దశరథుడు పుత్రులతోపాటు అపరిమితానందమును అనుభవించెను. దేవతలు నమస్సుమాంజలులర్పించిరి. మునులు శుభాశీస్సులనందించిరి. వనితామణులగీతములు, నగారాల మ్రోతలు గొప్ప కోలాహలమును సృష్టించెను. అందఱును పరమానందభరితులైరి. ఈ విధముగా సీతాదేవి మండపమున ప్రవేశించెను. మునీశ్వరులు ప్రమోదముతో శాంతిమంత్రములను పఠించిరి. కుల గురువులైన వసిష్ఠ శతానందులు ఉభయవంశాచారములను అనుసరించి, కార్యక్రమములను నడిపిరి. (చౌ॥ 1-4)

ఛం-ఆచారు కరి గుర గౌరి గనపతి ముదిత బిప్ర పుజావహీం ।
సుర ప్రగటి పూజా లేహిం దేహిం అసీస అతి సుఖు పావహీం ॥
మధుపర్క మంగల ద్రబ్య జో జెహి సమయ ముని మన మహుం చహైం ।
భరే కనక కోపర కలస సో తబ లిఏహిం పరిచారక రహైం ॥ 1 ॥
కుల రీతి ప్రీతి సమేత రబి కహి దేత సబు సాదర కియో ।
ఏహి భాంతి దేవ పుజాఇ సీతహి సుభగ సింఘాసను దియో ॥
సియ రామ అవలోకని పరసపర ప్రేము కాహు న లఖి పరై ।
మన బుద్ధి బర బానీ అగోచర ప్రగట కబి కైసే కరై ॥ 2 ॥

వంశ సంప్రదాయములను పాటించి, గురువులు బ్రాహ్మణులద్వారా గౌరీగణేశులపూజలు చేయించిరి. దేవతలు వారిపూజలను స్వయముగా స్వీకరించి, ఆనందించిరి, ఆశీర్వదించిరి. మధుపర్కములను, వంటకములను, మధుర పానీయములను అవసరసమయములలో అందించుటకు సేవకులు పళ్లెములతోడను, పాత్రలతోడను సంసిద్ధముగానుండిరి. సూర్యుడు స్వయముగా తన వంశాచారములను గుర్తు చేయుచుండెను. వారు వాటిని సాదరముగా పాటించుచుండిరి. ఈ విధముగా బ్రాహ్మణులు శ్రీరామునిచే దేవతలపూజలను చేయించిరి. పిమ్మట మునులు సీతాదేవిని సుందర సింహాసనమున కూర్చుండబెట్టిరి. శ్రీసీతారాములు పరస్పరము చూచుకొనినప్పటి వారిసనాతన ప్రేమభావములు ఎవరిబుద్ధికిని అందకుండెను. శ్రేష్ఠమైన మనస్సు, బుద్ధి, వాక్కులకుగూడ అవి అతీతములైనవి. ఇంక కవి యెట్లు వర్ణింపగలడు. (శ్రీసీతారాముల పరస్పర ప్రేమ చేతనము. బుద్ధి జడము. చేతన తత్త్వమును చేతనమే గ్రహింపగలదు. దానిని జడమైన బుద్ధియెట్లు గ్రహింపగలదు? "యతోవాచో నివర్తన్తే అప్రాప్యమనసాసహ" అని గదా! శ్రుతి ప్రమాణము.) (ఛం॥ 1-2)

దో- హోమ సమయ తను ధరి అనలు, అతి సుఖ ఆహుతి లేహిం ।
బిప్ర బేష ధరి బేద సబ, కహి బిబాహ బిధి దేహిం ॥ 323 ॥

హోమసమయమున అగ్నిదేవుడు స్వయముగావచ్చి ఆహుతులను ప్రత్యక్షముగా స్వీకరించుచుండెను. వేదములు బ్రాహ్మణవేషములను దాల్చివచ్చి, వివాహవిధులను తెలుపుచుండెను. (దో॥ 323)

చౌ- జనక పాటమహిషీ జగ జానీ। సీయ మాతు కిమి జాఇ బఖానీ ॥
సుజసు సుకృత సుఖ సుందరతాఈ। సబ సమేటి బిధి రచీ బనాఈ ॥ 1 ॥
సమఉ జాని మునిబరన్హ బోలాఈం। సునత సుఆసిని సాదర ల్యాఈం ॥
జనక బామ దిసి సోహ సునయనా। హిమగిరి సంగ బనీ జను మయనా ॥ 2 ॥
కనక కలస మని కోపర రూరే। సుచి సుగంధ మంగల జల పూరే ॥
నిజ కర ముదిత రాయం అరు రానీ । ధరే రామ కే ఆగేం ఆనీ ॥ 3 ॥
పఢహిం బేద ముని మంగల బానీ । గగన సుమన ఝరి అవసరు జానీ ॥
బరు బిలోకి దంపతి అనురాగే। పాయ పునీత పఖారన లాగే ॥ 4 ॥

జనకునిపట్టమహిషియు, సీతాదేవిజననియునైన సునయనాదేవివైభవమును ఎవరు వర్ణింపగలరు? కీర్తిని, సుకృతమును, సుఖసౌందర్యములను కలబోసి, బ్రహ్మ ఆమెను సృష్టించెను. సుముహూర్తమును తెలిసికొని, మునులు ఆమెను పిలిచిరి. సువాసినులు ఆమెను వెంటబెట్టుకొని వచ్చిరి. హిమవంతుని ప్రక్కన మేనాదేవి యున్నట్లు జనకునివామభాగమున సునయనాదేవి శోభిల్లుచుండెను. రాజు, రాణి స్వహస్తములతో పవిత్రసుగంధిల మంగళజలములతో నిండియున్న సువర్ణకలశములను, మణి ఖచితములైన పళ్లెరములను తెచ్చి, ప్రసన్నచిత్తములతో వాటిని శ్రీరాముని ముందుంచిరి. ఋషులు శ్రావ్యకంఠస్వరములతో వేదమంత్రములను పఠించుచుండగా, ఆకసమునుండి పుష్పవృష్టి గురియుచుండగా ఆ రాజదంపతులు అనురాగముతో వరుని జూచుచు ఆయన పావనచరణములను కడిగిరి.[1] (చౌ॥ 1-4)

ఛం-లాగే పఖారన పాయ పంకజ ప్రేమ తన పులకావలీ ।
నభ నగర గాన నిసాన జయ ధుని ఉమగి జను చహుం దిసి చలీ ॥

---

1. బ్రహ్మకడిగిన పాదము, బ్రహ్మము తానైన పాదము ॥ బ్రహ్మ ॥
చెలగి వసుధగొలిచినదీపాదము, బలితలమోపిన పాదము
తలకక గగనము దన్నిన పాదము, బలరిపుగాచిన పాదము ॥ బ్రహ్మ ॥
కామిని పాపము కడిగిన పాదము, పాముతలనిడిన పాదము
ప్రేమతో శ్రీసతి పిసికెడి పాదము, పామిడి తురగపు పాదము ॥ బ్రహ్మ ॥
పరమ యోగులకు పరిపరివిధముల పరమొసగెడునీపాదము
తిరు వేంకటగిరి తిరమని చూపిన పరమపదమునీపాదము ॥ బ్రహ్మ ॥ (అన్నమాచార్య)

జే పద సరోజ మనోజ అరి ఉర సర సదైవ బిరాజహీం ।
జే సకృత సుమిరత బిమలతా మన సకల కలి మల భాజహీం ॥ 1 ॥
జే పరసి మునిబనితా లహీ గతి రహీ జో పాతకమఈ ।
మకరందు జిన్హకో సంభు సిర సుచితా అవధి సుర బరనఈ ॥
కరి మధుప మన ముని జోగిజన జే సేఇ అభిమత గతి లహైం ।
తే పద పఖారత భాగ్యభాజను జనకు జయ జయ సబ కహైం ॥ 2 ॥
బర కుఅఁరి కరతల జోరి సాఖోచారు దోఉ కులగుర కరైం ।
భయొ పానిగహను బిలోకి బిధి సుర మనుజ ముని ఆనంద భరైం ॥
సుఖమూల దూలహు దేఖి దంపతి పులక తన హులస్యో హియో ।
కరి లోక బేద బిధాను కన్యాదాను నృపభూషన కియో ॥ 3 ॥
హిమవంత జిమి గిరిజా మహేసహి హరిహి శ్రీ సాగర దఈ ।
తిమి జనక రామహి సియ సమరపీ బిస్వ కల కీరతి నఈ ॥
క్యోం కరై బినయ బిదేహు కియో బిదేహు మూరతి సాఁవరీ ॥
కరి హోము బిధిబత గాంఠి జోరీ హోన లాగీం భాఁవరీ ॥ 4 ॥

శ్రీరామునిచరణములను కడుగుచుండగా వారు పులకిత గాత్రులైరి. ఆకాశమునను నగరమునను గీతములు, నగారాల మ్రోతలు, జయ జయ ధ్వానములు దశదిశల మాఱుమ్రోగెను. ఆ పాదపద్మములు అత్యంతపవిత్రములు. అవి కామారియైన పరమశివునిహృదయమున సర్వదా విరాజిల్లునవి, స్మరించినంత మాత్రముననే మనస్సులను నిర్మలమొనర్చునవి, కలియుగపాపతాపములను పాఱద్రోలునవి, గౌతమపత్నిఅహల్యకు తనధూళిస్పర్శచే శాపవిముక్తిని కల్గించి, మోక్షమును ప్రసాదించినవి. శివుని శిరమున విలసిల్లు పవిత్ర గంగకు జన్మ స్థానమైనవి, శ్రీరామచరణకమల మకరందరసమే గంగ. ఆ గంగ దేవతలచే పవిత్రతకు పరాకాష్ఠగా భావింప బడినిది. మునుల, యోగుల మనస్సులనెడి తుమ్మెదలచే సర్వదా సేవింపబడుచు వారికి అభీష్టగతులను ప్రసాదించునట్టివి ఆ రామచరణములు. అట్టి శ్రీరామ పవిత్రచరణములను కడిగినజనకుడు నిజముగా మహాభాగ్యశాలి. అందఱును ఆ జనకునకు 'జేజేలు' పలికిరి. కుల గురువులు ఇద్దఱును వధూవరులచేతులను కలిపి, వారిప్రవరలను (గోత్రనామములను) ప్రవచించిరి. పాణిగ్రహణ మహోత్సవమును తిలకించి, బ్రహ్మాదిదేవతలు, విశ్వామిత్రాదిమహామునులు, పురజనులు పరమానందభరితులైరి. సకల సుఖనిధానమైన వరునిగని రాజదంపతులతనువులు ఆనందపరవశములైనవి. ఈ విధముగా రాజశ్రేష్ఠుడైన జనకమహారాజు వేదోక్తముగా లోకాచార రీతిననుసరించి, కన్యాదానమును గావించెను. హిమవంతుడు పార్వతీదేవిని పరమశివునకు అర్పించినట్లును, సముద్రుడు లక్ష్మీదేవిని శ్రీమహావిష్ణువునకు సమర్పించినట్లును, జనకమహారాజు సీతాదేవిని శ్రీరామచంద్రునకు సమర్పించి, లోక విఖ్యాతుడయ్యెను. జనకుని ఈ మహోన్నతవినూతనకీర్తి ప్రపంచమునందంతను వ్యాపించెను. శ్యామసుందరుడైన శ్రీరాముడు విదేహరాజును నిజముగా విదేహుని(తన్మయుని)గా జేసెను. అట్టి స్థితిలో జనకుడు శ్రీరామునకు విన్నపమును ఎట్లు చేసికొనగలడు?

ఆనూతననవధూవరులు విధ్యుక్తముగా హోమములను నిర్వహించిరి. వేదపండితులైన పురోహితులు బ్రహ్మముడులు (వారి వస్త్రపుటంచులను ముడి) వేయగా వారు అగ్నికి ప్రదక్షిణములు గావించిరి. (ఛం॥ 1-4)

దో-జయ ధుని బందీ బేద ధుని, మంగల గాన నిసాన।
సుని హరషహిఁ బరషహిఁ బిబుధ, సురతరు సుమన సుజాన ॥ 324 ॥

జయ జయ ధ్వనులను, వందిమాగధులధ్వనులను, వేదఘోషలను, మంగళగీతములను, దుందుభినాదములను- ఈ పంచధ్వనులను విని, దేవతలు మిక్కిలి సంతసించి, కల్పవృక్ష ప్రసూనములను అనవరతము కురిపించిరి. (దో॥ 324)

చౌ- కుఅఁరు కుఅఁరి కల భావఁరి దేహీఁ। నయన లాభు సబ సాదర లేహీఁ ॥
జాఇ న బరని మనోహర జోరీ। జో ఉపమా కఛు కహౌఁ సో థోరీ ॥ 1 ॥
రామ సీయ సుందర ప్రతిఛాహీఁ। జగమగాత మని ఖంభన మాహీఁ ॥
మనహుఁ మదన రతి ధరి బహు రూపా। దేఖత రామ బిఆహు అనూపా ॥ 2 ॥
దరస లాలసా సకుచ న థోరీ। ప్రగటత దురత బహోరి బహోరీ ॥
భఏ మగన సబ దేఖనిహారే। జనక సమాన అపాన బిసారే ॥ 3 ॥
ప్రముదిత మునిన్హ భాఁవరీఁ ఫేరీఁ। నేగసహిత సబ రీతి నిబేరీఁ ॥
రామ సీయ సిర సేందుర దేహీఁ। సోభా కహి న జాతి బిధి కేహీఁ ॥ 4 ॥
అరున పరాగ జలజు భరి నీకేఁ। ససిహి భూషఅహి లోభ అమీ కేఁ ॥
బహురి బసిష్ఠ దీన్హి అనుసాసన। బరు దులహిని బైఠే ఎక ఆసన ॥ 5 ॥

చూచు వారికి కన్నుల పండువుగా సీతారాములు అగ్నికి ప్రదక్షిణములను ఆచరించుచుండిరి. ఆ మనోహరమైన జంటను వర్ణించుటకు ఏ ఉపమానములుగూడ చాలవు. నిరుపమానమైన, అపూర్వమైన ఈ వివాహమహోత్సవమును జూచుటకు రతీ మన్మథులు పెక్కు రూపములలో వచ్చియున్నారా యనునట్లుగా స్తంభములపై పొదగబడిన మణులలో ఆ సీతారాముల ప్రతిరూపములు ప్రకాశించెను. రతీమన్మథులు సీతారాముల అందచందములను గాంచుటకై గల తమ అభిలాషను ఒకసారి వెల్లడించుచు, మఱియొక సారి సిగ్గుచే సంకోచించుచున్నారా? అనునట్లు, ఆ మణిఖచిత స్తంభములలో అవి మాటిమాటికి ప్రకటితములగుచుండెను. మఱియు దాగుకొనుచుండెను. సదస్యులుగూడ జనకునివలెనే ఆనందములో తమనుతాము మఱచిపోయిరి. మునీశ్వరుల ఆదేశానుసారము సీతారాములు అగ్నికి ప్రదక్షిణములు గావించిరి. సకలకార్యములను నిర్వర్తించి, ఎల్లరకును బహుమతులను సమర్పించిరి. శ్రీరాముడు సీతాదేవినుదుట కుంకుమను దిద్దిన దృశ్యము నయనానందకరము. ఆ- దర్శనానందము అనుభవైక వేద్యము, వర్ణనాతీతము. శ్రీరాముడు తన కరకమలమునందు సిందూరమనెడి పుప్పొడిని బాగుగా నింపుకొని, ఆమె అనురాగామృతమును పొందుటకై సీతాదేవి ముఖచంద్రుని అలంకరించెను. (భూష అహి అనగా భూషితుని చేయుచున్నది-) (కమలము జలమునందుండును. జలము లేనప్పుడు అది ముడుచుకొని పోవును. అమృతపానము చేసినచో అది ఎన్నడును ముడుచుకొని పోదు- కావున అది

అమృతమును ఆసించుచున్నది- చంద్రుడు అమృత కిరణుడు గదా!) శ్రీసీతారాముల ప్రేమ సనాతనమైనది. కాని లౌకిక రీతిలో ఇప్పుడు వారు పరస్పరము మిత్రులు. వారి యీప్రేమను దృఢపఱచుటకై శ్రీరాముడు తనకరకమలమునందు సిందూరమును చేర్చుకొని సీతాదేవి ముఖచంద్రుని అలంకరించెను. వసిష్ఠుని ఆజ్ఞతో ఆ నవవధూవరులు ఒకే ఆసనమునలంకరించిరి. (చౌ॥ 1-5)

ఛం-బైఠే బరాసన రాము జానకి ముదిత మన దసరథు భఏ ।
తను పులక పుని పుని దేఖి అపనేఀ సుకృత సురతరు ఫల నఏ ॥
భరి భువన రహా ఉఛాహు రామ బిబాహు భా సబహీఀ కహా ।
కెహి భాఀతి బరని సిరాత రసనా ఏక యహు మంగలు మహా ॥ 1 ॥
తబ జనక పాఇ బసిష్ఠ ఆయసు బ్యాహ సాజ సఀవారి కై ।
మాండవీ శ్రుతకీరతి ఉరమిలా కుఅఀరి లఈఀ హఀకారి కై ॥
కుసకేతు కన్యా ప్రథమ జో గున సీల సుఖ సోభామఈ ।
సబ రీతి ప్రీతి సమేత కరి సో బ్యాహి నృప భరతహి దఈ ॥ 2 ॥
జానకీ లఘు భగినీ సకల సుందరి సిరోమని జాని కై ।
సో తనయ దీన్హీ బ్యాహి లఖనహి సకల బిధి సనమాని కై ॥
జెహి నాము శ్రుతకీరతి సులోచని సుముఖి సబ గున ఆగరీ ।
సో దఈ రిపుసూదనహి భూపతి రూప సీల ఉజాగరీ ॥ 3 ॥
అనురూప బర దులహిని పరస్పర లఖి సకుచ హియఀ హరషహీఀ ।
సబ ముదిత సుందరతా సరాహహిఀ సుమన సుర గన బరషహీఀ ॥
సుందరీఀ సుందర బరన్హ సహ సబ ఏక మండప రాజహీఀ ।
జను జీవ ఉర చారిఉ అవస్థా బిభున సహిత బిరాజహీఀ ॥ 4 ॥

సీతారామచంద్రులు ఒకే ఆసనముపై కూర్చొనియుండుట చూచి దశరథునిమనస్సు ఉప్పొంగెను. సుకృత మనెడి కల్పవృక్షము క్రొత్త ఫలములను అందించుచున్నట్లు ఆయన శరీరము మాటిమాటికిని రోమాంచమాయెను. "శ్రీసీతారాముల వివాహము 'జయ'ప్రదముగా జరిగినది." అని చతుర్దశ భువనములలోని వారందఱును మిక్కిలి ఆనందముతో ఎలుగెత్తి చాటిరి. "ఈ వివాహ మహోత్సవము మహామంగళకరము- నాచిన్ని నాలుక దీనిని ఎట్లు వర్ణింపగలదు? వసిష్ఠుని ఆదేశముమేరకు జనక మహారాజు వివాహమునకు అవసరములగు సామగ్రులను అన్నింటిని సమకూర్చి, మాండవి, శ్రుతకీర్తి, ఊర్మిళ, అను రాకుమార్తెలను పిలిపించెను. జనకరాజు తనతమ్ముడైన కుశధ్వజుని పెద్దకూతురు, గుణ శీలసుఖసౌందర్యముల ఖనియైన 'మాండవి'ని 'భరతు'నకు ఇచ్చి మిక్కిలి ప్రేమానురాగములతో యథా విధిగా వివాహము జరిపించెను. పిమ్మట సీతాదేవి చెల్లెలు, సౌందర్యరాశియగు 'ఊర్మిళ'ను 'లక్ష్మణు'నకిచ్చి, పెండ్లి చేసెను. పిదప సులోచన, సుముఖి సుగుణరూపశీలసంపన్నయగు 'శ్రుతకీర్తి'యను కన్యను 'శత్రుఘ్ను'నకు

ఇచ్చి, పాణిగ్రహణము కావించెను. వధూవరులజంటలు ఒకరినొకరు చూచుకొనుచు మనస్సులలో ఆనందించిరి. బయటికి మాత్రము సిగ్గుదొంతరలలో మునిగిపోయిరి. ఈ నవదంపతులను గాంచి, దేవతలు సంతోషముతో పుష్పవృష్టిని గురిపించిరి. అందమైన నవవధూవరులజంటలు ఒకేమండపమున శోభిల్లు చుండగా సదస్యులెల్లరును పరమానందభరితులైరి. వారు జీవునియొక్క జాగ్రత్-స్వప్న-సుషుప్తి-తురీయ. అను నాల్గు అవస్థలు తమ అధిపతులైన విశ్వ తైజస ప్రాజ్ఞ బ్రహ్మలతో కూడి నట్లుండిరి. (ఛం॥ 1-4)

దో- ముదిత అవధపతి సకల సుత, బధున్హ సమేత నిహారి ।
జను పాఏ మహిపాల మని, క్రియన్హ సహిత ఫల చారి ॥ 325 ॥

అయోధ్యాధీశుడైన దశరథ మహారాజు తన కుమారులను కోడండ్లను జూచి, క్రియా సహితముగా (యజ్ఞ, శ్రద్ధా, యోగ, జ్ఞాన .క్రియలు) చతుర్విధపురుషార్థ (ధర్మార్థ కామ మోక్ష)ములను పొందినట్లు భావించెను. (దో॥ 325)

చౌ- జసి రఘుబీర బ్యాహ బిధి బరనీ । సకల కుఁఅర బ్యాహే తేహిఁ కరనీ ॥
కహి న జాఇ కఛు దాఇజ భూరీ । రహా కనక మని మండపు పూరీ ॥ 1 ॥
కంబల బసన బిచిత్ర పటోరే । భాఁతి భాఁతి బహు మోల న థోరే ॥
గజ రథ తురగ దాస అరు దాసీ । ధేను అలంకృత కామదుహా సీ ॥ 2 ॥
బస్తు అనేక కరిఅ కిమి లేఖా । కహి న జాఇ జానహిఁ జిన్హ దేఖా ॥
లోకపాల అవలోకి సిహానే । లీన్హ అవధపతి సబు సుఖు మానే ॥ 3 ॥
దీన్హ జాచకన్హి జో జెహి భావా । ఉబరా సో జనవాసెహిఁ ఆవా ॥
తబ కర జోరి జనకు మృదు బానీ । బోలే సబ బరాత సనమానీ ॥ 4 ॥

సీతారాములవివాహమువలెనే తక్కినరాజకుమారులవివాహములుగూడా జరుపబడినవి. వరులకిచ్చిన కట్నకానుకలతో, బంగారముతో, మణులతో మండపము నిండిపోయినది. శాలువలు, కంబళములు, వస్త్రములు, రంగురంగుల పట్టుబట్టలు, ఏనుగులు, రథములు, గుఱ్ఱములు దాసదాసీ జనములు, కామధేనువుతో సమానమైన గోవులు, ఇంకను అనేక వస్తువులు విరివిగా ఒసంగబడెను. వాటిని జాచి దిక్పాలురే అసూయపడిరి. దశరథుడు వానినన్నింటిని అంగీకరించి, అర్థులకు వారు వారు కోరినరీతిగా దానము చేసెను. మిగిలినవస్తువులు విడుదులకు చేరెను. వచ్చిన చుట్టముల నందఱిని గౌరవించిన పిదప జనకుడు చేతులు జోడించి మృదుమధురవచనములతో తృప్తి పఱచెను. (చౌ॥ 1-4)

ఛం-సనమాని సకల బరాత ఆదర దాన బినయ బడాఇ కై ।
ప్రముదిత మహాముని బృంద బందే పూజి ప్రేమ లడాఇ కై ॥
సిరు నాఇ దేవ మనాఇ సబ సన కహత కర సంపుట కిఏఁ ।
సుర సాధు చాహత భాఉ సింధు కి తోష జల అంజలి దిఏఁ ॥ 1 ॥

కర జోరి జనకు బహోరి బంధు సమేత కోసలరాయ సోఁ।
బోలే మనోహర బయన సాని సనేహ సీల సుభాయ సోఁ॥
సంబంధ రాజన రావరేఁ హమ బడే అబ సబ బిధి భఏ।
ఏహి రాజ సాజ సమేత సేవక జానిబే బిను గథ లఏ॥ 2 ॥
ఏ దారికా పరిచారికా కరి పాలిబీఁ కరునా నఈ।
అపరాధు ఛమిబో బోలి పఠఏ బహుత హౌఁ ఢీట్యో కఈ॥
పుని భానుకులభూషన సకల సనమాన నిధి సమధీ కిఏ।
కహి జాతి నహిఁ బినతీ పరస్పర ప్రేమ పరిపూరన హిఏ॥ 3 ॥
బృందారకా గన సుమన బరిసహిఁ రాఉ జనవాసెహి చలే।
దుందుభీ జయ ధుని బేద ధుని నభ నగర కౌతూహల భలే॥
తబ సఖీఁ మంగల గాన కరత మునీస ఆయసు పాఇ కై।
దూలహ దులహిన్హ సహిత సుందరి చలీఁ కోహబర ల్యాఇ కై॥ 4 ॥

వరపక్షమువారినందఱిని దానములతో, విన్నపములతో, ప్రశంసలతో సగౌరవముగా సత్కరించెను. పిమ్మట జనకమహారాజు మునీశ్వరులను పూజించెను. వారికి మహదానందముతో సాదరముగా నివాళులర్పించెను. దోసిలొగ్గి, నతమస్తకుడై, భూసురులకును విన్నవించెను. వారందఱికిని అంజలిఘటించి "దేవతలు సజ్జనులు భావమునే గ్రహింతురు. ఒక దోసెడు నీటితో సముద్రుని తృప్తి పఱచగలమా? అని వచించెను. పిమ్మట జనకమహారాజు, అతనితమ్ముడైన కుశధ్వజుడు చేతులు జోడించి, దశరథునితో ఇట్లు పలికిరి. "రాజా! మీతో వియ్యమందుటవలన అన్నివిధములుగా మా గౌరవము ఇనుమడించినది. ఈ రాజ్యములతోగూడ మమ్ములను నిశ్శుల్కసేవకులుగా భావింపుడు. ఈ బాలికలను మీ సేవికలుగా తలంచి, దయా దృష్టితో వారి ఆలనపాలనలు చూడుడు. మా అపరాధములను క్షమింపుడు. మిమ్ము ఇంత దూరము రప్పించి, శ్రమ పెట్టితిమి"– రఘుకుల రత్నమైన దశరథుడు తన వియ్యంకులను గొప్పగా గౌరవించెను. వారి పరస్పర గౌరవ ప్రేమలు వర్ణనాతీతములు. ఆ ఉభయులును పరస్పరాలింగనములతో ఆనందించుచుండగా దేవతలు పూలవాన కురిపించి, దుందుభులను మ్రోగించిరి. రాజు తనవిడిదికి చేరెను. జయ జయ ధ్వానములు, వేద ఘోషలు సాగుచునే యుండెను. భువనభోంతరిక్షములయందు కోలాహలములు కొనసాగుచునేయుండెను. మునీశ్వరులఆజ్ఞలనుబడసి సుందరీమణులు మంగళ గీతములను పాడుచు తమకులదేవతలను ఆరాధించుటకై వధూవరులను పూజాగృహమునకు తీసికొని వచ్చిరి. (ఛం॥ 1-4)

దో- పుని పుని రామహి చితవ సియ, సకుచతి మను సకుచై న।
హరత మనోహర మీన ఛబి, ప్రేమ పిఆసే నైన॥ 326 ॥

సీతాదేవి మాటిమాటికిని శ్రీరాముని జూచును, సిగ్గుపడును. కాని మనస్సులో మాత్రము సంకోచింపక పదే పదే చూడ నిచ్చగించును. ప్రేమపిపాసగల ఆమెకనులు అందమైన చేపల సింగారములను అధఃకరించుచుండెను. (దో॥ 326)

మాసపారాయణము-పదకొండవ విరామము

చౌ- స్యామ సరీరు సుభాయఁ సుహావన । సోభా కోటి మనోజ లజావన ॥
జావక జుత పద కమల సుహాఏ । ముని మన మధుప రహత జిన్హ ఛాఏ ॥ 1 ॥
పీత పునీత మనోహర ధోతీ । హరతి బాల రబి దామిని జోతీ ॥
కల కింకిని కటి సూత్ర మనోహర । బాహు బిసాల బిభూషన సుందర ॥ 2 ॥
పీత జనేఉ మహాఛబి దేఈ । కర ముద్రికా చోరి చితు లేఈ ॥
సోహత బ్యాహ సాజ సబ సాజే । ఉర ఆయత ఉరభూషన రాజే ॥ 3 ॥
పిఅర ఉపరనా కాఖాసోతీ । దుహుఁ ఆఁచరన్హి లగే మని మోతీ ॥
నయన కమల కల కుండల కానా । బదను సకల సౌందర్జ నిధానా ॥ 4 ॥
సుందర భృకుటి మనోహర నాసా । భాల తిలకు రుచిరతా నివాసా ॥
సోహత మౌరు మనోహర మాథే । మంగలమయ ముకుతా మని గాథే ॥ 5 ॥

శ్రీరామచంద్రుడు నీలమేఘశ్యాముడు, సహజసుందరుడు, కోటిమన్మథాకారుడు, మునుల మనస్సులనెడితుమ్మెదలనుఆకర్షించు ఆయనపాదపద్మములు లత్తుకతోగూడి మిక్కిలి మనోజ్ఞముగా ఉండెను. పవిత్రమై మనోహరమైన ఆయన పట్టుపీతాంబరశోభలు ప్రాతఃకాలసూర్యుని, విద్యుల్లతలమెఱుపులను మించిప్రకాశించుచుండెను. నడుమున మొలనూలుగజ్జెలకలరవములు ఆహ్లాదకరముగా నుండెను. విశాలభుజములభూషణములు, సర్వమనోజ్ఞయజ్ఞోపవీతము చూచువారికి మానసోల్లాసమును గూర్చుచుండెను. చేతులవ్రేళ్లఅంగుళీయకములు రమణీయములై యుండెను. వివాహాలంకారశోభలతో శ్రీరాముడు మిగుల ఆకర్షణీయముగానుండెను. విశాలవక్షఃస్థలమున ఆభరణములు ఆహ్లాదకరముగా ఉండెను. భుజములపై వల్లెవాటుగా ధరింపబడిన పచ్చని ఉత్తరీయాంచలముల యందు పొదగబడిన ముత్యాల మణుల కాంతులు మిఱుమిట్లు గొలుపుచుండెను. కమలములవంటి నేత్రములు, చెవుల వ్రేలాడు కుండలములు, సౌందర్యఖనియైన ముఖము, అందమైన కనుబొమలు, మనోహరమైన నాసిక, లలాటమున శోభలకు ఆకరమైన తిలకము, శిరమున ముత్యములు మణులు పొదిగినకలికితురాయి (పెండ్లికుమారుని తలపాగ) అత్యంత శోభావహములై యుండెను. (చౌ॥ 1-5)

ఛం- గాథే మహామని మౌర మంజుల అంగ సబ చిత చోరహీఁ ।
పుర నారి సుర సుందరీఁ బరహి బిలోకి సబ తిన తోరహీఁ ॥
మని బసన భూషన వారి ఆరతి కరహీఁ మంగల గావహీఁ ।
సుర సుమన బరిసహిఁ సూత మాగధ బంది సుజసు సునావహీఁ ॥ 1 ॥
కోహబరహిఁ ఆనే కుఅఁర కుఅఁరి సుఆసినిన్హ సుఖ పాఇ కై ।
అతి ప్రీతి లౌకిక రీతి లాగీఁ కరన మంగల గాఇ కై ॥
లహకౌరి గౌరి సిఖావ రామహి సీయ సన సారద కహైఁ ।
రనివాసు హాస బిలాస రస బస జన్మ కో ఫలు సబ లహైఁ ॥ 2 ॥
నిజ పాని మని మహుఁ దేఖిఅతి మూరతి సురూపనిధాన కీ ।
చాలతి న భుజబల్లీ బిలోకని బిరహ భయ బస జానకీ ॥

కౌతుక బినోద ప్రమోదు ప్రేము న జాఇ కహి జానహిఁ అలీఁ ।
బర కుఅఁరి సుందర సకల సఖీఁ లవాఇ జనవాసెహి చలీఁ ॥ 3 ॥
తెహి సమయ సునిఅ అసీస జహఁ తహఁ నగర నభ ఆనందు మహా ।
చిరు జిఅహుఁ జోరీఁ చారు చార్యో ముదిత మన సబహీఁ కహా ॥
జోగీంద్ర సిద్ధ మునీస దేవ బిలోకి ప్రభు దుందుభి హనీ ।
చలె హరషి బరషి ప్రసూన నిజ నిజ లోక జయ జయ జయ భనీ ॥ 4 ॥

మంజులమకుటమున అమూల్యములైన మణులు పొదగబడినవి. శ్రీరాముని ప్రత్యంగ లావణ్యాలాలిత్యములు అందఱి మనస్సులను దోచుకొనుచుండెను. నగరస్త్రీలు, దివ్యాంగనలు వరునకు దిష్టి దీయుచుండిరి. వారు మణులను, వస్త్రములను, భూషణములను కానుకలుగా సమర్పించి, మంగళ గీతములను పాడుచు హారతులనిచ్చిరి.(1) దేవతలు పూలవానలను గురిపించిరి. వందిమాగధులు, సూతులు శ్రీరాముని కీర్తిని గానముచేసిరి. ముత్తైదువలు నాలుగువధూవరులజంటలను కులదేవతాగృహములకు దీసికొని వచ్చిరి. అతిప్రీతితో మంగళ గీతములను గానము చేయుచు లౌకికకృత్యములను నెరవేర్చిరి. పార్వతీదేవి శ్రీరాముని చేతను, సరస్వతీదేవి సీతాదేవిచేతను బువ్వంబంతి చేయించిరి. రాణివాసము రాసవిలాసములలో మునిగితేలుచుండెను. సీతారాములదర్శనమున తమజన్మలు సఫలములైనట్లు అందఱును తలంచిరి. జానకీదేవి తనకంకణమణులలో ప్రతిఫలించినశ్రీరామునిరూపములను జూచుచు, తనచూపులను ప్రక్కకు మఱల్పదు. చేతులను కదల్పదు. ఆ సమయమునందలి వినోదహాసవిలాసములు, ప్రేమానురాగములు వర్ణనాతీతములు. అవి సఖులకే తెలియును. వారు వధూవరులను విడిదిగృహములకు తీసికొనివచ్చిరి. ఆసమయమున నగరమునందును, ఆకాశమునందును సర్వత్ర ఆశీర్వాదవచనములు వినబడెను. అంతటను ఆనందమే నిండియుండెను. అందఱును ప్రసన్నచిత్తులై "నాలుగు జంటల వారును చిరంజీవులై విలసిల్లుదురుగాక" అని ఆశీర్వదించిరి. దేవతలు, మునీశ్వరులు, సిద్ధులు, యోగులు శ్రీరామచంద్రుని జూచి, దుందుభులను మ్రోగించుచు, పుష్పములను వర్షించుచు జయ జయ నాదములను పలుకుచు ఆనందముతో స్వస్థలములకు వెళ్లిరి. (ఛం॥ 1-4)

దో- సహిత బధూటిన్హ కుఅఁర సబ, తబ ఆఏ పితు పాస ।
సోభా మంగల మోద భరి, ఉమగెఉ జను జనవాస ॥ 327 ॥

పిదప నలుగురు రాకుమారులును తమ తమ వధువులతో గూడి తండ్రిగారికడకు వచ్చిరి. విడిది గృహములు సౌందర్య శోభానందములతో నిండి పోయెను. (దో॥ 327)

చౌ- పుని జెవనార భఈ బహు భాఁతీ । పఠఏ జనక బోలాఇ బరాతీ ॥
పరత పాఁవడే బసన అనూపా । సుతన్హ సమేత గవన కియొ భూపా ॥ 1 ॥

---

1. సీతాకల్యాణ వైభోగమే, రామకల్యాణవైభోగమే.
పవనజస్తుతిపాత్ర పావన చరిత్ర, రవిసోమ వరనేత్ర రమణీయగాత్ర ॥ సీతా ॥
నిగమాగమ విహార నిరుపమ శరీర, నగధరాఘవిదార నతలోకాధార ॥ సీతా ॥
పరమేశనుతగీత భవజలధిపోత, తరణికుల సంజాత త్యాగరాజనుత ॥ సీతా ॥ (త్యాగరాజ)

సాదర సబ కే పాయ పఖారే। జథాజోగు పీఢన్హ బైఠారే ॥
ధోఏ జనక అవధపతి చరనా। సీలు సనేహు జాఇ నహిఁ బరనా ॥ 2 ॥
బహురి రామ పద పంకజ ధోఏ। జే హర హృదయ కమల మహుఁ గోఏ ॥
తీనిఉ భాఇ రామ సమ జానీ। ధోఏ చరన జనక నిజ పానీ ॥ 3 ॥
ఆసన ఉచిత సబహి నృప దీన్హే। బోలి సూపకారీ సబ లీన్హే॥
సాదర లగే పరన పనవారే। కనక కీల మని పాన సఁవారే ॥ 4 ॥

రుచికరములైన వివిధపక్వాన్నములతో విందు ఏర్పాటుచేయబడెను. జనకుడు వరపక్షమువారినందఱిని ఆహ్వానించెను. దశరథుడు పుత్రులతో తనపరివారములతోగూడి విందు నారగింపబోయెను. అమూల్యవస్త్రములు మార్గమున పఱచబడెను. పాద ప్రక్షాళనానంతరము అందఱును యథోచితాసనములపై ఆసీనులైరి. జనకుడు స్వయముగా దశరథునికాళ్లుకడిగెను. వారిస్నేహ సౌశీల్యములు ప్రశంసనీయములు. పిమ్మట పరమశివుడు సర్వదా తనహృదయమున నిలుపుకొను శ్రీరామచరణములను జనకుడు కడిగెను. మిగిలిన ముగ్గురు సోదరులనుగూడ శ్రీరామునివలెనే భావించి, వారిపాదములనుగూడ కడిగెను. జనకుడు వారిని యోగ్యములైనఆసనములపై సుఖాసీనులను గావించి, వడ్డించు వారిని రప్పించెను. మణులుపొదిగిన బంగారుతీగలతోకుట్టిన విస్తళ్లను వేయసాగిరి. (చౌ॥ 1-4)

దో- సూపోదన సురభీ సరపి, సుందర స్వాదు పునీత।
ఛన మహుఁ సబ కేఁ పరుసి గే, చతుర సుఆర బినీత ॥ 328 ॥

నేర్పరులైన వంటవారు రుచికరములైన అన్నము, పప్పు, ఆవు నేయి క్షణములో వడ్డించిరి. (దో॥ 328)

చౌ- పంచ కవల కరి జేవన లాగే। గారి గాన సుని అతి అనురాగే ॥
భాఁతి అనేక పరే పకవానే। సుధా సరిస నహిఁ జాహిఁ బఖానే ॥ 1 ॥
పరుసన లగే సుఆర సుజానా। బింజన బిబిధ నామ కో జానా ॥
చారి భాఁతి భోజన బిధి గాఈ। ఏక ఏక బిధి బరని న జాఈ ॥ 2 ॥
ఛరస రుచిర బింజన బహు జాతీ। ఏక ఏక రస అగనిత భాఁతీ ॥
జేవఁత దేహిఁ మధుర ధుని గారీ। లై లై నామ పురుష అరు నారీ ॥ 3 ॥
సమయ సుహావని గారి బిరాజా। హఁసత రాఉ సుని సహిత సమాజా ॥
ఏహి బిధి సబహీఁ భోజను కీన్హా। ఆదర సహిత ఆచమను దీన్హా ॥ 4 ॥

మొదటి ఐదుకబళములను (ప్రాణాహుతులను) మంత్రయుక్తముగా స్వీకరించి, అందఱును భోజనమునకు ఉపక్రమించిరి. వ్యంగ్యములైన వరుస (సరసాలాపములతో గూడిన) పాటలను ప్రసన్న చిత్తములతో వినిరి. అపూర్వములైన అమృతతుల్యములైన వివిధపక్వాన్నములు వడ్డింపబడినవి. కుశలురైన వంటవారు విచిత్రములైన స్వాదువ్యంజనములను, చతుర్విధ భోజన పదార్థములను (భక్ష్య భోజ్య చోష్య లేహ్యములను) వడ్డించిరి.

వ్యంజనములు షడ్రసోపేతములై స్వాదిష్టములాయెను. ఒక్కొక్క రుచికి పలురకముల వంటకములుండెను. భోజనసమయమున వనితామణులు ఇతరస్త్రీ పురుషులనుగూర్చి పేరుపేరున మధురముగా వ్యంగ్యహాస్యగీతములను పాడిరి. సందర్భోచితముగా రక్తి కట్టించు ఆ హాస్యము ఆనంద దాయకమాయెను. వాటిని విని, దశరథ మహారాజా తన పరివారముతో గూడ వినోదింప సాగెను. భోజనానంతరము సాదరముగా హస్త ప్రక్షాళన గావింపబడెను.

(చౌ॥ 1-4)

దో- దేఇ పాన పూజే జనక, దసరథు సహిత సమాజ ।
జనవాసేహి గవనే ముదిత, సకల భూప సిరతాజ ॥ 329 ॥

జనకుడు దశరథునకును, ఆయన పరివారములకును తాంబూలములను ఇచ్చి, యథోచిత సత్కారములను గావించెను. రాజశిరోమణియైన దశరథుడు సంతుష్టుడై సకలమర్యాదలతో తనవిడిది గృహమునకు చేరెను.

(దో॥ 329)

చౌ- నిత నూతన మంగల పుర మాహీం । నిమిష సరిస దిన జామిని జాహీం ॥
బడే భోర భూపతిమని జాగే । జాచక గున గన గావన లాగే ॥ 1 ॥
దేఖి కుఅఁర బర బధున్హ సమేతా । కిమి కహి జాత మోదు మన జేతా ॥
ప్రాతక్రియా కరి గే గురు పాహీం । మహాప్రమోదు ప్రేము మన మాహీం ॥ 2 ॥
కరి ప్రనాము పూజా కర జోరీ । బోలే గిరా అమిఅఁ జను బోరీ ॥
తుమ్హరీ కృపాఁ సునహు మునిరాజా । భయఉఁ ఆజు మైం పూరన కాజా ॥ 3 ॥
అబ సబ బిప్ర బోలాఇ గోసాఈం । దేహు ధేను సబ భాఁతి బనాఈం ॥
సుని గుర కరి మహిపాల బడాఈ । పుని పఠఏ ముని బృంద బోలాఈ ॥ 4 ॥

మిథిలానగరమున ప్రతిదినము మంగళోత్సవములు నిత్య నూతనముగా జరుగుచునే యుండెను. కావున దివారాత్రములు క్షణములో గడిచిపోవుచుండెను. ఒకనాడు దశరథుడు ప్రాతఃకాలముననే మేల్కొనెను. సూతులతనిగుణగణములను ప్రశంసించిరి. తన నలుగురు కుమారులను, కోడండ్లను జూచి, దశరథుని మనస్సు ఆనందముతో పొంగిపోవుచుండెను. ఆయన తనప్రాతఃకాల కృత్యములను ముగించుకొని, వసిష్ఠునియొద్దకు వెళ్లెను. దశరథుని హృదయము ప్రేమానందములతో నిండియుండెను. అతడు వసిష్ఠుని పూజించి, చేతులు జోడించి, నమస్కరించుచు అమృతమయవచనములతో ఇట్లు పలికెను. "మునీశ్వరా! మీదయవలన నేటికి నాకోరికలన్నియు తీరినవి. స్వామీ! బ్రాహ్మణులను పిల్చి, చక్కగా అలంకరింపబడినగోవులను వారికి దానముగా ఇప్పింపుడు"- ఈ మాటలకు వసిష్ఠుడు రాజును మెచ్చుకొని, ముని బృందమును పిలిపించెను. (చౌ॥ 1-4)

దో- బామదేఉ అరు దేవరిషి, బాలమీకి జాబాలి ।
ఆఏ మునిబర నికర తబ, కౌసికాది తపసాలి ॥ 330 ॥

వామదేవుడు, నారద మహర్షి, వాల్మీకి, జాబాలి, విశ్వామిత్రుడు మొదలగు తపోనిధులైన మునిశ్రేష్ఠులు వచ్చిరి.

(దో॥ 330)

చౌ- దండ ప్రనామ సబహి నృప కీన్హే। పూజి సప్రేమ బరాసన దీన్హే ॥
చారి లచ్ఛ బర ధేను మగాఈం। కామసురభి సమ సీల సుహాఈం ॥ 1 ॥
సబ బిధి సకల అలంకృత కీన్హీం। ముదిత మహిప మహిదేవన్హ దీన్హీం ॥
కరత బినయ బహు బిధి నరనాహూ। లహేఉఁ ఆజు జగ జీవన లాహూ ॥ 2 ॥
పాఇ అసీస మహీసు అనందా। లిఏ బోలి పుని జాచక బృందా ॥
కనక బసన మని హయ గయ స్యందన। దిఏ బూఝి రుచి రబికులనందన ॥ 3 ॥
చలే పఢత గావత గున గాథా। జయ జయ జయ దినకర కుల నాథా ॥
ఏహి బిధి రామ బిఆహ ఉఛాహూ। సకఇ న బరని సహస ముఖ జాహూ ॥ 4 ॥

రాజు వారికి దండప్రణామములాచరించి, భక్తిశ్రద్ధలతో పూజించి, వారిని సుఖాసీనులను గావించెను. కామధేనువుతో సమానములగు నాలుగు లక్షల ఉత్తమగోవులను తెప్పించెను. వాటిని బాగుగా అలంకరించి, పూజించి, బ్రాహ్మణులకు దానమిచ్చెను. ఈ విధముగా తన జీవితము సార్థకమైనదని వారికి సవినయముగ తెలుపుకొనెను. బ్రాహ్మణులఆశీర్వాదములనందుకొని, ఆతడు ప్రసన్నచిత్తుడాయెను. అర్థులకు వారి వారి అర్హతలను అనుసరించి, బంగారములను వస్త్రములను మణులను గుఱ్ఱములను ఏనుగులను రథములను దానము చేసెను. వారు ఆయనగుణములను కీర్తించుచు 'జయ జయ' ధ్వానములతో ఇండ్లకు చేరిరి. ఈ విధముగా శ్రీరామచంద్రుని వివాహమహోత్సవము తక్కిన సోదరుల పాణిగ్రహణోత్సవములు ముగిసినవి. ఆ వైభవమును వేయిపడగల ఆదిశేషుడు గూడ వర్ణింపజాలడు. (చౌ॥ 1-4)

దో- బార బార కౌసిక చరన, సీసు నాఇ కహ రాఉ।
యహ సబు సుఖు మునిరాజ తవ, కృపా కటాచ్ఛ పసాఉ ॥ 331 ॥

దశరథుడు మాటిమాటికిని విశ్వామిత్రునకు నమస్కరించి, "ఈ ఆనందమంతయు మీ కృపాకటాక్ష ప్రసాదమే"- అని పలికెను. (దో॥ 331)

అయోధ్యకు పెండ్లివారి ప్రయాణములు

చౌ- జనక సనేహు సీలు కరతూతీ। నృపు సబ భాఁతి సరాహ బిభూతీ ॥
దిన ఉఠి బిదా అవధపతి మాగా। రాఖహిం జనకు సహిత అనురాగా ॥ 1 ॥
నిత నూతన ఆదరు అధికాఈ। దిన ప్రతి సహస భాఁతి పహునాఈ ॥
నిత నవ నగర అనంద ఉఛాహూ। దసరథ గవను సోహాఇ న కాహూ ॥ 2 ॥
బహుత దివస బీతే ఏహి భాఁతీ। జను సనేహ రజు బఁధే బరాతీ ॥
కౌసిక సతానంద తబ జాఈ। కహా బిదేహ నృపహి సముఝాఈ ॥ 3 ॥
అబ దసరథ కహఁ ఆయసు దేహూ। జద్యపి ఛాడి న సకహు సనేహూ ॥
భలేహిం నాథ కహి సచివ బోలాఏ। కహి జయ జీవ సీస తిన్హ నాఏ ॥ 4 ॥

దశరథమహారాజు జనకునిస్నేహసౌశీల్యములను, ఐశ్వర్యప్రాభవములను, సకలగౌరవ మర్యాదలను, అనేకవిధముల ప్రశంసించెను. ఆయన ప్రతిదినము తాము గృహోన్ముఖులగుటకు అనుజ్ఞను ప్రార్థించుచుండెను.

కాని జనకుడు వారిని ప్రేమతో నిలుపుచుండెను. ఆదరసత్కారములు నిత్యనూతనముగా వర్ధిల్లుచుండెను. అనేకవిధములుగా అతిథిమర్యాదలతో వినోదప్రదర్శనములు సాగిపోవుచుండెను. నగరములో నవనవోన్మేషముగా ఆనందోత్సాహములు వెల్లివిరియుచుండెను. దశరథునిఅయోధ్యాప్రయాణములకు మిథిలావాసులు ఎవ్వరును సుముఖులుగా లేకుండిరి. ఈ విధముగా పెండ్లి వారు మిథిలానగరజనుల ప్రేమపాశములలో బంధింపబడి, పెక్కుదినములు గడిపిరి. పిదప విశ్వామిత్రుడు, శతానందుడు జనకుని యొద్దకుజని ఇట్లు సూచన చేసిరి. "మీరు మీ బంధు ప్రేమకారణమున దశరథమహారాజు అయోధ్యవెళ్లుటకు ఆమోదింపలేకున్నను ప్రయాణములకు దయతో అనుజ్ఞఇయ్యవలెను." జనకుడు "ప్రభూ! అట్లే కానిండు" అని పలికి మంత్రులను పిలిపించెను. వారువచ్చి "మహారాజునకు జయము జయము" అని యనుచు నతశిరస్కులైరి. (చౌ॥ 1-4)

దో- అవధనాథు చాహత చలన, భీతర కరహు జనాఉ ।
భఏ ప్రేమబస సచివ సుని, బిప్ర సభాసద రాఉ ॥ 332 ॥

జనకుడు పలికెను. "అయోధ్యాపతి తిరుగుప్రయాణములకు త్వరపడుచున్నాడని రాణివాసమునకు తెల్పుడు." ఇది వినగానే మంత్రులు, బ్రాహ్మణులు, సభాసదులు, రాజుగారును ప్రేమవివశులైరి. (దో॥ 332)

చౌ- పురబాసీ సుని చలిహి బరాతా । బూఝత బికల పరస్పర బాతా ॥
సత్య గవను సుని సబ బిలఖానే । మనహుఁ సాఁఝ సరసిజ సకుచానే ॥ 1 ॥
జహఁ జహఁ ఆవత బసే బరాతీ । తహఁ తహఁ సిద్ధ చలా బహు భాఁతీ ॥
బిబిధ భాఁతి మేవా పకవానా । భోజన సాజు న జాఇ బఖానా ॥ 2 ॥
భరి భరి బసహఁ అపార కహారా । పఠఈఁ జనక అనేక సుసారా ॥
తురగ లాఖ రథ సహస పచీసా । సకల సఁవారే నఖ అరు సీసా ॥ 3 ॥
మత్త సహస దస సింధుర సాజే । జిన్హహి దేఖి దిసికుంజర లాజే ॥
కనక బసన మని భరి భరి జానా । మహిషీఁ ధేను బస్తు బిధి నానా ॥ 4 ॥

పెండ్లివారి తిరుగుప్రయాణవార్త వినగానే మిథిలావాసులు "ఇది నిజమా?" అని ఆశ్చర్యముతో పరస్పరము ప్రస్తావించు కొనిరి. అతిథులు వెళ్లిపోవుచున్నారని వారిముఖములు సంధ్యాకాలకమలములవలె వెలవెలబోయెను. అయోధ్యనుండి మిథిలకు వచ్చునప్పుడు పెండ్లి వారు బసచేసినప్రదేశములకు వారి తిరుగు ప్రయాణములకుగూడ ముందుగనే ఆహార పదార్థములు చేర్చబడినవి. పెక్కువిధములగు పండ్లు, పక్వాన్నములు, భోజనసామగ్రులు, బండ్లపైనను, కావడులద్వారాను జనకునిచే పంపబడెను. అలంకృతములైన ఒకలక్ష గుఱ్ఱములు, 25 వేల రథములు వారి వెంట పంపబడెను. దిగ్గజములనుగూడ మించునట్టి పదివేల మదపుటేనుగులను సాలంకారముగా పంపెను. బండ్లమీద బంగారములను, వస్త్రములను, రత్నములను,[1] చూడియావులను, పాడియావులను, మఱియు అనేక ప్రకారములైన కానుకలను పంపించెను. (చౌ॥ 1-4)

---

1) మూలమున మహిషీ గణమును (గేదెలను) ఇచ్చినట్లు గలదు. కాని ఒక మహారాజు తామస గుణము గల గేదెలను ఇచ్చుట సంప్రదాయము గాదు. సాత్త్విక స్వభావము గల గోవులను దానము చేయుటయే సంప్రదాయము- కావున మూలమునగల 'మహిషీ' అను పదమును చూడియావులు అనియు, 'ధేను' అను పదమును పాడియావులు అనియు అనువదించుట జరిగినది.

దో-దాఇజ అమిత న సకిఅ కహి, దీన్హ బిదేహఁ బహోరి ।
జో అవలోకత లోకపతి, లోక సంపదా థోరి ॥ 333 ॥

జనకుడు బహూకరించిన అపరిమితములైన ఉపాయనములముందు తమసంపదలు అత్యల్పములని దిక్పాలురు భావించిరి. (దో॥ 333)

చౌ- సబు సమాజు ఎహి భాఁతి బనాఈ । జనక అవధపుర దీన్హ పఠాఈ ॥
చలిహి బరాత సునత సబ రానీఁ । బికల మీనగన జను లఘు పానీఁ ॥ 1 ॥
పుని పుని సీయ గోద కరి లేహీఁ । దేఇ అసీస సిఖావను దేహీఁ ॥
హోఏహు సంతత పియహి పిఆరీ । చిరు అహిబాత అసీస హమారీ ॥ 2 ॥
సాసు ససుర గుర సేవా కరెహూ । పతి రుఖ లఖి ఆయసు అనుసరెహూ ॥
అతి సనేహ బస సఖీఁ సయానీ । నారి ధరమ సిఖవహిఁ మృదు బానీ ॥ 3 ॥
సాదర సకల కుఅఁరి సముఝాఈఁ । రానిన్హ బార బార ఉర లాఈఁ ॥
బహురి బహురి భేటహిఁ మహతారీఁ । కహహిఁ బిరంచి రచీఁ కత నారీఁ ॥ 4 ॥

ఈ విధముగా కానుకలను ఏర్పఱచి, వాటిని జనకుడు అయోధ్యకు పంపెను. పెండ్లివారు మఱలి పోవుచున్నారను వార్త వినగానే రాణులెల్లరును నీరు తక్కువగానున్న మడుగులలోని చేపలవలె గిలగిలలాడిరి. వారు మాటి మాటికిని సీతమ్మను గుండెలకు హత్తుకొనుచు ఆశీర్వదించిరి. "నీవు నీ పతికి అత్యంతప్రీతిపాత్రురాలవు అగుదువు. ఆయనతో ఎల్లప్పుడును సుఖజీవనము కలుగుగాక. దీర్ఘసుమంగళీభవ ఇదియే మాఆశీర్వాదము. నీవు

అత్తమామలకును, గురువులకును సేవలొనర్పుము. నీ భర్తమాటను జవదాటకుము"- అని హిత వచనములను పలికిరి. చతురలైన సఖీమణులు ప్రేమతో చొరవచూపి, ఆమెకు గృహిణీధర్మములను ఉపదేశించిరి. రాణులు నలుగురు వధువులను అక్కునజేర్చుకొనుచు "బ్రహ్మదేవుడు స్త్రీలను ఏల సృష్టించెను." అనుచు తమ విచారమును ప్రకటించిరి. (చౌ॥ 1-4)

దో- తెహి అవసర భాఇన్హ సహిత, రాము భానుకుల కేతు ।
చలే జనక మందిర ముదిత, బిదా కరావన హేతు ॥ 334 ॥

ఆ సమయమున భానుకులకేతువు (శ్రేష్ఠుడు) ఐన శ్రీరామచంద్రుడు ప్రసన్నమనస్కుడై తన సోదరులతో గూడి, జనకుని యొద్ద సెలవు గైకొనుటకు వచ్చెను. (దో॥ 334)

చౌ- చారిఉ భాఇ సుభాయఁ సుహాఏ । నగర నారి నర దేఖన ధాఏ ॥
కోఉ కహ చలన చహత హహిఁ ఆజూ । కీన్హ బిదేహ బిదా కర సాజూ ॥ 1 ॥
లేహు నయన భరి రూప నిహారీ । ప్రియ పాహునే భూప సుత చారీ ॥
కో జానై కెహిఁ సుకృత సయానీ । నయన అతిథి కీన్హే బిధి ఆనీ ॥ 2 ॥

మరనసీలు జిమి పావ పిఊషా। సురతరు లహై జనమ కర భూఖా ॥
పావ నారకీ హరిపదు జైసేం। ఇన్హ కర దరసను హమ కహఁ తైసేం ॥ 3 ॥
నిరఖి రామ సోభా ఉర ధరహూ। నిజ మన ఫని మూరతి మని కరహూ ॥
ఏహి బిధి సబహి నయన ఫలు దేతా। గఏ కుఅఁర సబ రాజ నికేతా ॥ 4 ॥

మిథిలానగరములోని స్త్రీపురుషులందఱును సహజసుందరులైన ఆ సోదరులను జూచుటకు పరుగులు దీసిరి. వారిలో ఒకరు "ఈ దినమే వీరు తిరుగు ప్రయాణములు చేయుచున్నారు. అందులకే జనకుడు వారికి తగినఏర్పాట్లు కావించినాడు. కావున మనఅతిథులు, ప్రేమాస్పదులు, సుందరులు ఐన ఈ నలుగురు రాకుమారులను కనులపండువుగా తనివిదీర దర్శింపుడు. వారి సౌందర్యమకరందమును మీనేత్ర చషకములతో తృప్తిగా గ్రోలుడు. సఖీ! ఎవరి పుణ్యఫలముగా విధాత వీరిని ఇక్కడకు గొనివచ్చి, మనకు కనువిందు గావించెనో? ఎవరెరుగుదురు? చనిపోవుచున్నవానికి అమృతము లభించినట్లును, జీవిత మంతయు ఆకలితో అలమటించుచున్నవానికి కల్పవృక్షముదొరకినట్లును, నరకమునకు పోవుచున్నవానికి పరమపదము ప్రాప్తించినట్లును, మనకు వీరిదర్శనభాగ్యము కల్గెను. శ్రీరామచంద్రుని అలౌకికసౌందర్యమును తనివిదీర చూచి సర్పము మణిని తనపడగపై భద్రపఱచుకొనినట్లు ఆయనరూపమును మీ హృదయములలో పదిలపఱచుకొనుడు." ఈ విధముగా అందఱికిని నయనానందమును గూర్చుచు రాకుమారులు రాజభవనమునకు చేరిరి. (చౌ॥ 1-4)

దో-రూప సింధు సబ బంధు లఖి, హరషి ఉఠా రనివాసు।
కరహిం నిఛావరి ఆరతీ, మహా ముదిత మన సాసు ॥ 335 ॥

అతిలోకసుందరులైన ఆ రాకుమారులను జూచి రాణివాసమువారందఱును హర్షోల్లాసభరితలైరి. వధువులతల్లులు కానుకలను వెదజల్లిరి. మంగళహారతులను ఇచ్చిరి. (దో॥ 335)

చౌ- దేఖి రామ ఛబి అతి అనురాగీం। ప్రేమబిబస పుని పుని పద లాగీం ॥
రహీ న లాజ ప్రీతి ఉర ఛాఈ। సహజ సనేహు బరని కిమి జాఈ ॥ 1 ॥
భాఇన్హ సహిత ఉబటి అన్హవాఏ। ఛరస అసన అతి హేతు జేవాఁఏ ॥
బోలే రాము సుఅవసరు జానీ। సీల సనేహ సకుచమయ బానీ ॥ 2 ॥
రాఉ అవధపుర చహత సిధాఏ। బిదా హోన హమ ఇహాఁ పఠాఏ ॥
మాతు ముదిత మన ఆయసు దేహూ। బాలక జాని కరబ నిత నేహూ ॥ 3 ॥
సునత బచన బిలఖేఉ రనివాసూ। బోలి న సకహిం ప్రేమబస సాసూ ॥
హృదయఁ లగాఇ కుఅఁరి సబ లీన్హీ। పతిన్హ సౌంపి బినతీ అతి కీన్హీ ॥ 4 ॥

శ్రీరాముని అద్భుత సౌందర్యమునకు ముగ్ధలై ప్రేమపారవశ్యమున వారు మాటిమాటికిని ఆయన పాదములను జంకుగొంకులులేక స్పృశించుచుండిరి. వారిహృదయములు ప్రేమపూర్ణములాయెను. శ్రీరామునకును, ఆయన సోదరులకును సుగంధద్రవ్యములను బూసి, స్నానములు చేయించిరి. పిదప షడ్రసోపేతముగా భోజనము చేయించిరి. అది అదనుగాదలచి, శ్రీరామచంద్రుడు స్నేహసౌశీల్య సంకోచయుతవచనములను ఇట్లు పలికెను. "మా

తండ్రి గారు అయోధ్యకు వెళ్లగోరు చున్నారు. మీ అనుమతి కొఱకై మమ్ములను ఇచటికి పంపినారు. కావున అమ్మా! మమ్ము మీ పిల్లలవలె భావించి, వాత్సల్యముతో మాకు అనుజ్ఞను ఇండు." ఈ మాటలను వినగానే రాణివాసమువారు ఆందోళన చెందిరి, అత్తగార్లు మాటలాడజాలక పోయిరి. వారు రాకుమార్తెలను అక్కున జేర్చుకొని, వారిని వారి భర్తలకు అప్పగించి ఇట్లనిరి. (చౌ॥ 1-4)

ఛం-కరి బినయ సియ రామహి సమరపీ జోరి కర పుని పుని కహై ।
బలి జాఉఁ తాత సుజాన తుమ్హ కహుఁ బిదిత గతి సబ కీ అహై ॥
పరివార పురజన మోహి రాజహి ప్రానప్రియ సియ జానిబీ ।
తులసీస సీలు సనేహు లఖి నిజ కింకరీ కరి మానిబీ ॥

సీతాదేవితల్లి ఆమెను శ్రీరామునకుఅప్పగించి, చేతులు జోడించి ప్రార్థించుచు ఇట్లనెను. "నాయనా! నీవు సజ్జనశిరోమణివి! నేను ఒట్టుపెట్టుకొని చెప్పుచున్నాను. సీత నాకును రాజు గారికిని మాత్రమే గాక మా బంధువులకును నగరప్రజలకును ప్రాణములతో సమానము. ఆమెస్నేహసౌశీల్యములను గమనించి, ఓ తులసీ(దాస) ప్రభూ! ఆమెను మీ సేవకురాలిగా భావింపుడు. (ఛం॥)

సో- తుమ్హ పరిపూరన కామ, జాన సిరోమని భావప్రియ ।
జన గున గాహక రామ, దోష దలన కరునాయతన ॥ 336 ॥

రామా! నీవు పూర్ణకాముడవు. జ్ఞానులకు తలమానికము. భావ ప్రియుడవు. భక్తులగుణములనే గ్రహించి, వారి దోషములను రూపుమాపెదవు. కరుణానిధివి. (సో॥ 336)

చౌ- అస కహి రహీ చరన గహి రానీ । ప్రేమ పంక జను గిరా సమానీ ॥
సుని సనేహసానీ బర బానీ । బహుబిధి రామ సాసు సనమానీ ॥ 1 ॥
రామ బిదా మాగత కర జోరీ । కీన్హ ప్రనాము బహోరి బహోరీ ॥
పాఇ అసీస బహురి సిరు నాఈ । భాఇన్హ సహిత చలే రఘురాఈ ॥ 2 ॥
మంజు మధుర మూరతి ఉర ఆనీ । భఈఁ సనేహ సిథిల సబ రానీ ॥
పుని ధీరజు ధరి కుఅఁరి హఁకారీఁ । బార బార భేటహిఁ మహతారీఁ ॥ 3 ॥
పహుఁచావహిఁ ఫిరి మిలహిఁ బహోరీ । బఢీ పరస్పర ప్రీతి న థోరీ ॥
పుని పుని మిలత సఖిన్హ బిలగాఈ । బాల బచ్ఛ జిమి ధేను లవాఈ ॥ 4 ॥

ఈ విధముగా పలికి ఆమె శ్రీరాముని పాదములకు ప్రణమిల్లెను. ప్రేమోద్వేగముచే ఆమె కంఠము మూగబోయెను. ఆమె మౌనము వహించెను. ప్రేమ పూరితమైన ఆమె పల్కులను విని, శ్రీరాముడు చేతులు జోడించి నమస్కరించి, అనుజ్ఞకై సగౌరవముగా ఆమెను ప్రార్థించెను. మాటి మాటికిని ప్రణమిల్లెను. ఆమె ఆశీస్సులను గైకొని, రఘు రాముడు నతమస్తకుడై తన తమ్ములతో గూడి ఆమెనుండి సెలవు గైకొనెను. వారి సుందర మధుర మూర్తులను హృదయములలో నిలుపుకొని, రాణులు ప్రేమవిహ్వలలైరి. నిబ్బరము వహించి తమ కూతుళ్లను బిల్చి,

వారిని పదే పదే అక్కున జేర్చుకొనిరి. వారిని కొంత దూరము సాగనంపిరి. మనస్సు నిలువక రాణులు కొంత దూరము వారితో నడిచి తిరిగి వచ్చిరి. కాని ప్రేమతమకమున మఱల వారిని సమీపించి ఆలింగనము చేసికొనిరి. ఇట్లు పెక్కు పర్యాయములు రాణులు వారిని అనుగమించిరి. ఎట్టకేలకు దూడలనుండి ఆవులను వేఱు చేసినట్లు సఖులు వారిని గృహములకు మఱలించిరి. (చౌ॥ 1-4)

దో- ప్రేమబిబస నర నారి సబ, సఖిన్హ సహిత రనివాసు ।
మానహుఁ కీన్హ బిదేహపుర, కరునాఁ బిరహఁ నివాసు ॥ 337 ॥

మిథిలానగరమునందలి స్త్రీ పురుషులు దాసదాసీలు, రాణివాసమువారు ప్రేమోద్వేగములకు లోనైరి. కరుణరసము, విరహవేదన ఆపురములో మూర్తీభవించినట్లుండెను. (దో॥ 337)

చౌ- సుక సారికా జానకీ జ్యాఏ । కనక పింజరన్హి రాఖి పఢాఏ ॥
బ్యాకుల కహహిఁ కహఁ బైదేహీ । సుని ధీరజు పరిహరఇ న కేహీ ॥ 1 ॥
భఏ బికల ఖగ మృగ ఎహి భాఁతీ । మనుజ దసా కైసేఁ కహి జాతీ ॥
బంధు సమేత జనకు తబ ఆఏ । ప్రేమ ఉమగి లోచన జల ఛాఏ ॥ 2 ॥
సీయ బిలోకి ధీరతా భాగీ । రహే కహావత పరమ బిరాగీ ॥
లీన్హి రాయఁ ఉర లాఇ జానకీ । మిటీ మహామరజాద గ్యాన కీ ॥ 3 ॥
సముఝావత సబ సచివ సయానే । కీన్హ బిచారు న అవసర జానే ॥
బారహిఁ బార సుతా ఉర లాఈఁ । సజి సుందర పాలకీఁ మగాఈఁ ॥ 4 ॥

బంగారు పంజరములలో ఉంచబడి, జానకీదేవికడ మాటలు నేర్చుకొనిన చిలుకలు గోరువంకలు 'వైదేహి ఎక్కడ? వైదేహి ఎక్కడ? అని పలుకసాగినవి. ఇది విని, మనశ్శాంతిని ఎవరు కోల్పోరు? పశుపక్ష్యాదులే ఈ విధముగా వ్యాకులపడుచున్నప్పుడు ఇక మనుష్యుల సంగతి చెప్పనేల? జనకుడు తన సోదరుడైన కుశధ్వజునితోపాటు అచటికి వచ్చెను. ప్రేమాతిరేకమున ఆతనికన్నులు చెమ్మగిల్లెను. ఆయనను అందఱును విరాగి అనుకొందురు. కాని భర్తవెంటవెళ్లుచున్న సీతాదేవిని జూచి, ఆయన ధైర్యము, వైరాగ్యము ఎగిరి పోయెను. బిడ్డను అక్కున జేర్చుకొనెను. చూచుచుండగనే ప్రేమ ప్రవాహము వెల్లువలుకాగా ఆయనజ్ఞానమనెడిఆనకట్ట బీటలువాఱెను. మంత్రులు ఆత్మీయులు ఆయనను ఊరడించిరి. అది శోకమునకు సమయముగాదని గ్రహించి, జనకుడు కుమార్తెలను కౌగిలించుకొని, వారికి ధైర్యము చెప్పెను. పల్లకీలను దెప్పించెను. (చౌ॥ 1-4)

దో- ప్రేమబిబస పరివారు సబు, జాని సులగన నరేస ।
కుఁఅరి చఢాఈఁ పాలకిన్హ, సుమిరే సిద్ధి గనేస ॥ 338 ॥

జనకుని పరివారమంతయు ప్రేమ వివశమాయెను. శుభముహూర్తమున జనకుడు శ్రీ గణేశుని, సిద్ధి దేవిని స్మరించుచు వధువులను పల్లకీలలో కూర్చుండ బెట్టెను. (దో॥ 338)

చౌ- బహుబిధి భూప సుతా సముఝాఈం । నారిధరము కులరీతి సిఖాఈం ॥
దాసీం దాస దిఏ బహుతేరే । సుచి సేవక జే ప్రియ సియ కేరే ॥ 1 ॥
సీయ చలత బ్యాకుల పురబాసీ । హోహిం సగున సుభ మంగల రాసీ ॥
భూసుర సచివ సమేత సమాజా । సంగ చలే పహుంచావన రాజా ॥ 2 ॥
సమయ బిలోకి బాజనే బాజే । రథ గజ బాజి బరాతిన్హ సాజే ॥
దసరథ బిప్ర బోలి సబ లీన్హే । దాన మాన పరిపూరన కీన్హే ॥ 3 ॥
చరన సరోజ ధూరి ధరి సీసా । ముదిత మహీపతి పాఇ అసీసా ॥
సుమిరి గజానను కీన్హ పయానా । మంగలమూల సగున భఏ నానా ॥ 4 ॥

జనకమహారాజు తనబిడ్డలకు పెక్కువిధముల ఉపదేశములనిచ్చెను. స్త్రీధర్మములను, వంశ సంప్రదాయములను బోధించెను. సీతాదేవికి విశ్వాసపాత్రులైన దాసదాసీజనులను ఆమెతోపాటు పంపెను. సీతాదేవి భర్తవెంట అత్తవారింటికి ప్రయాణమైనప్పుడు నగరవాసులు వ్యాకులపాటునకు లోనైరి. శుభశకునములు మంగళకరములైన చిహ్నములు గోచరించెను. బ్రాహ్మణులతో మంత్రులతో, ప్రజలతో కలిసి, జనకుడు కొంతదూరము వారిని అనుగమించెను. బాజాభజంత్రీలు మ్రోగెను. రథగజతురంగములు అలంకరింపబడెను. దశరథుడు బ్రాహ్మణులందరికిని దానములనిచ్చి, వారిని సంతుష్టుల జేసెను. వారి పాదధూళిని శిరమున దాల్చి, వారి నుండి ఆశీస్సులనుబొందెను. శ్రీ గణేశుని స్మరించి, ప్రయాణమయ్యెను. మంచి శకునములెదురయ్యెను.
(చౌ॥ 1-4)

దో- సుర ప్రసూన బరషహిం హరషి, కరహిం అపఛరా గాన ।
చలే అవధపతి అవధపుర, ముదిత బజాఇ నిసాన ॥ 339 ॥

దేవతలు హర్షముతో పుష్పములను వర్షించిరి. అప్సరసలు పాడిరి, ఆడిరి. నగారాల మ్రోతలు అనుసరింపగా దశరథుడు సంతోషముతో అయోధ్యానగరమునకు బయలు దేరెను. (దో॥ 339)

చౌ- నృప కరి బినయ మహాజన ఫేరే । సాదర సకల మాగనే టేరే ॥
భూషన బసన బాజి గజ దీన్హే । ప్రేమ పోషి ఠాఢే సబ కీన్హే ॥ 1 ॥
బార బార బిరిదావలి భాషీ । ఫిరే సకల రామహి ఉర రాఖీ ॥
బహురి బహురి కోసలపతి కహహీం । జనకు ప్రేమబస ఫిరై న చహహీం ॥ 2 ॥
పుని కహ భూపతి బచన సుహాఏ । ఫిరిఅ మహీస దూరి బడి ఆఏ ॥
రాఉ బహోరి ఉతరి భఏ ఠాఢే । ప్రేమ ప్రబాహ బిలోచన బాఢే ॥ 3 ॥
తబ బిదేహ బోలే కర జోరీ । బచన సనేహ సుధాం జను బోరీ ॥
కరౌం కవన బిధి బినయ బనాఈ । మహారాజ మోహి దీన్హి బడాఈ ॥ 4 ॥

దశరథుడు బ్రాహ్మణులను, ప్రముఖులైన పురజనులను, ప్రజలను అనునయించి, సాదరముగా వెనుకకు పంపెను. సంప్రదాయముననుసరించి, వారి వారికి తగినట్లుగా సొమ్ములను, వస్త్రములను, గుఱ్ఱములను, ఏనుగులను

ఇచ్చి అందఱిని సంతృప్తి పఱచెను. వారు రాజును పదేపదే పొగడుచు, శ్రీరాముని తమహృదయములయందు నిలుపుకొని, వెనుకకు మఱలిరి. దశరథుడు ఎంతగా చెప్పినను జనకుడు ప్రేమవశమున మఱలిపోలేకపోయెను. పిమ్మట దశరథుడు రథము దిగి, మర్యాదగా ఇట్లనెను. "మహారాజా! మీరు చాలా దూరము వచ్చితిరి. ఇంకనైనను మఱలిపొండు."- ఆయన కన్నులలో నీరు నిండెను. అప్పుడు జనకుడు చేతులు జోడించి, ప్రేమామృతవచనములను ఇట్లు పలికెను. "మహారాజా! మీరు నాపై అమితగౌరవమును చూపితిరి. ఆ ఋణభారమును నేను ఎట్లు తీర్చుకొన గలను? (చౌ॥ 1-4)

దో- కోసలపతి సమధీ సజన, సనమానే సబ భాఁతి ।
మిలని పరసపర బినయ అతి, ప్రీతి న హృదయఁ సమాతి ॥ 340 ॥

కోసలాధిపతియైన దశరథుడు తనవియ్యంకుని మిక్కిలి ఆదరించెను. అతినమ్రతతో వారు పరస్పరాలింగనములను కావించుకొనిరి. వారి హృదయములు ప్రేమతో నిండిపోయెను. (దో॥ 340)

చౌ- ముని మండలిహి జనక సిరు నావా । ఆసిరబాదు సబహి సన పావా ॥
సాదర పుని భేఁటే జామాతా । రూప సీల గున నిధి సబ భ్రాతా ॥ 1 ॥
జోరి పంకరుహ పాని సుహాఏ । బోలే బచన ప్రేమ జను జాఏ ॥
రామ కరౌఁ కెహి భాఁతి ప్రసంసా । ముని మహేస మన మానస హంసా ॥ 2 ॥
కరహిఁ జోగ జోగీ జెహి లాగీ । కోహు మోహు మమతా మదు త్యాగీ ॥
బ్యాపకు బ్రహ్మ అలఖు అబినాసీ । చిదానందు నిరగున గునరాసీ ॥ 3 ॥
మన సమేత జెహి జాన న బానీ । తరకి న సకహిఁ సకల అనుమానీ ॥
మహిమా నిగము నేతి కహి కహఈ । జో తిహుఁ కాల ఏకరస రహఈ ॥ 4 ॥

జనకుడు మునులందఱికిని నమస్కరించి, వారినుండి ఆశీస్సులు గైకొనెను. పిమ్మట ఆయన ఆప్యాయతతో స్నేహసౌశీల్యగుణోపేతులైన అల్లుండ్లను కౌగిలించు కొనెను. చేతులు జోడించి, ప్రేమ భరితకంఠముతో ఇట్లనెను. "ఓ రామా! నేను ఏ విధముగా మిమ్ము కొనియాడగలను? మీరు మునులయొక్కయు మహాదేవుని యొక్కయు మనస్సులనెడి సరోవరములయందు సంచరించెడి హంసలు. మీకొఱకు యోగులు కామక్రోధమోహమదములను త్యజించి, యోగ సాధన చేయుచుందురు. నీవు సర్వవ్యాపివి, పరబ్రహ్మవు, అవ్యయుడవు, అగోచరుడవు, చిదానంద స్వరూపుడవు, నిర్గుణుడవైనను, గుణనిధివి, అవాఙ్మానసగోచరుడవు, తార్కికులహేతువాదములకు అందనివాడవు. వేదములు నీ మహిమలను 'నేతి నేతి' అని వర్ణించును. త్రికాలములయందును ఒకే విధముగా ఉండువాడవు. నిర్వికారుడవు. (చౌ॥ 1-4)

దో- నయన బిషయ మో కహుఁ భయఉ, సో సమస్త సుఖ మూల ।
సబఇ లాభు జగ జీవ కహఁ, భఏఁ ఈసు అనుకూల ॥ 341 ॥

సర్వ సుఖ నిధానమైన మీరు నాకు కనువిందు గావించితిరి. ఈశ్వరానుగ్రహము లభించిన వారికి ఈ ప్రపంచమున ప్రాప్తముకానిది ఏదియును ఉండదు. (దో॥ 341)

చౌ- సబహి భాఁతి మొహి దీన్హి బడాఈ । నిజ జన జాని లీన్హ అపనాఈ ॥
హోహిఁ సహస దస సారద సేషా । కరహిఁ కలప కోటిక భరి లేఖా ॥ 1 ॥
మోర భాగ్య రాఉర గున గాథా । కహి న సిరాహిఁ సునహు రఘునాథా ॥
మైఁ కఛు కహఉఁ ఏక బల మోరేఁ । తుమ్హ రీఝహు సనేహ సుఠి థోరేఁ ॥ 2 ॥
బార బార మాగఉఁ కర జోరేఁ । మను పరిహరై చరన జని భోరేఁ ॥
సుని బర బచన ప్రేమ జను పోషే । పూరనకామ రాము పరితోషే ॥ 3 ॥
కరి బర బినయ ససుర సనమానే । పితు కౌసిక బసిష్ఠ సమ జానే ॥
బినతీ బహురి భరత సన కీన్హీ । మిలి సప్రేము పుని ఆసిష దీన్హీ ॥ 4 ॥

మీరు అన్నివిధముల నన్ను ఉన్నతుని జేసితిరి. మీదాసునిగా నన్ను అనుగ్రహించితిరి. పదివేలమంది శారదలు, శేషులు కోటి కల్పములలోగూడ నా అదృష్టమును మీ గుణములను గానము చేయుచునే యుందురు. ఐనను రఘునాథా! నా ఈ అదృష్టమును, మీ గుణములను తెల్పెడి గాథలు ఎన్నటికిని సమాప్తము కానేకావు. స్వల్ప ప్రేమ (భక్తి) తోడనే మీరు ప్రసన్నులయ్యెదరు. ఈ దృఢ విశ్వాసముతో చేతులు జోడించి, మీకు ఒక్కమాటను విన్నవించెదను. నా మనస్సు ఒక్కక్షణమైనను మీపాదపద్మములను మఱువకుండుగాక" భక్తిభరితములైన జనకునివచనములను విని, శ్రీరామచంద్రుడు మిక్కిలి సంతుష్టుడాయెను. వినమ్రభావముతో అతడు జనకమహారాజును తన తండ్రిగారితో, గురువు విశ్వామిత్రునితో, కుల గురువు వసిష్ఠునితో సమానముగా భావించి, గౌరవించెను. పిదప జనకుడు భరతునితోగూడ సాదరముగా విన్నవించుకొనెను. ప్రేమతో కౌగిలించుకొని, ఆయనను ఆశీర్వదించెను. (చౌ॥ 1-4)

దో- మిలే లఖన రిపుసూదనహి, దీన్హి అసీస మహీస ।
భఏ పరసపర ప్రేమబస, ఫిరి ఫిరి నావహిఁ సీస ॥ 342 ॥

అనంతరము జనకరాజు లక్ష్మణుని, శత్రుఘ్నునిగూడ ప్రేమతో కౌగిలించుకొని, ఆశీస్సులు పలికెను. వారు ప్రేమాధిక్యమున పరస్పరము పదే పదే నతశిరస్కులైరి. (దో॥ 342)

చౌ- బార బార కరి బినయ బడాఈ । రఘుపతి చలే సంగ సబ భాఈ ॥
జనక గహే కౌసిక పద జాఈ । చరన రేను సిర నయనన్హ లాఈ ॥ 1 ॥
సును మునీస బర దరసన తోరేఁ । అగము న కఛు ప్రతీతి మన మోరేఁ ॥
జో సుఖు సుజసు లోకపతి చహహీఁ । కరత మనోరథ సకుచత అహహీఁ ॥ 2 ॥
సో సుఖు సుజసు సులభ మొహి స్వామీ । సబ సిధి తవ దరసన అనుగామీ ॥
కీన్హి బినయ పుని పుని సిరు నాఈ । ఫిరే మహీసు ఆసిషా పాఈ ॥ 3 ॥
చలీ బరాత నిసాన బజాఈ । ముదిత ఛోట బడ సబ సముదాఈ ॥
రామహి నిరఖి గ్రామ నర నారీ । పాఇ నయన ఫలు హోహిఁ సుఖారీ ॥ 4 ॥

కడకు జనకమహారాజునకు పెక్కుపర్యాయములు విన్నవించుకొని శ్రీరామచంద్రుడు తన సోదరులతోగూడి బయలు దేఱెను. జనకుడు విశ్వామిత్రుని పాదములకు ప్రణమిల్లి, ఆయన పాదధూళిని కన్నులకు అద్దుకొని, శిరమున దాల్చెను. మఱియు ఇట్లు పలికెను. "మునీశ్వరా! మీ దర్శన భాగ్యమువలన లభ్యముకానిదేదియు లేదు. ఇది నా పరిపూర్ణవిశ్వాసము. లోకపాలురుగూడ సంకోచపడుచునే కోరుకొనెడి సుఖసంపదలు, కీర్తిప్రతిష్ఠలు, ఈనాడు నాకు సులభముగా లభ్యమైనవి. ఏలనన సర్వ సిద్ధులును మీ దర్శనమునే అనుసరించి యుండును." ఈ విధముగా మాటిమాటికిని విన్నవించి, నమస్కరించి, ఆశీస్సులను పొంది, జనకుడు గృహోన్ముఖుడాయెను. నగారాలు మ్రోగుచుండగా పెండ్లి వారు బయలుదేఱిరి. పిన్నలును, పెద్దలును అందఱు సంతసించిరి. మార్గములో వివిధ గ్రామములప్రజలు శ్రీరామచంద్రుని గాంచి తమనేత్ర సాఫల్యములకు సంబరపడిరి. (చౌ॥ 1-4)

దో- బీచ బీచ బర బాస కరి, మగ లోగన్హ సుఖ దేత ।
అవధ సమీప పునీత దిన, పహుఁచీ ఆఇ జనేత ॥ 343 ॥

త్రోవలో అచ్చటచ్చట బసచేయుచు ప్రజలను సంతోషపఱచుచు ఒక శుభదినమున పెండ్లివారు అయోధ్యను సమీపించిరి. (దో॥ 343)

పెండ్లివారు అయోధ్యకు చేరుట - నిత్యనూతనోత్సవములు

చౌ- హనే నిసాన పనవ బర బాజే । భేరి సంఖ ధుని హయ గయ గాజే ॥
ఝాఁఝి బిరవ డిండిమీఁ సుహాఈ । సరస రాగ బాజహిఁ సహనాఈ ॥ 1 ॥
పుర జన ఆవత అకని బరాతా । ముదిత సకల పులకావలి గాతా ॥
నిజ నిజ సుందర సదన సఁవారే । హాట బాట చౌహట పుర ద్వారే ॥ 2 ॥
గలీఁ సకల అరగజాఁ సిఁచాఈఁ । జహఁ తహఁ చౌకేఁ చారు పురాఈఁ ॥
బనా బజారు న జాఇ బఖానా । తోరన కేతు పతాక బితానా ॥ 3 ॥
సఫల పూగఫల కదలి రసాలా । రోపే బకుల కదంబ తమాలా ॥
లగే సుభగ తరు పరసత ధరనీ । మనిమయ ఆలబాల కల కరనీ ॥ 4 ॥

నగారాలమ్రోతలు, డోళ్లశబ్దములు, శంఖనాదములు, ఏనుగులఘీంకారములు, గుఱ్ఱముల సకిలింపులు, కరతాళధ్వనులు, మృదంగరవములు, మధురరాగములనుఆలపించునాదస్వరములు వీటి కోలాహలముల మధ్యవచ్చెడి పెండ్లివారిని గాంచి, అయోధ్యా నగరవాసులు అత్యంతము హర్షితులైరి. వారితనువులు పులకితములయ్యెను. వారు తమఅందమైన గృహములను, వీధులను, అంగళ్లను, కూడళ్లను, నగర ద్వారములను కనులపండువుగా అలంకరించిరి. సుగంధ ద్రవ్యములను గలిపిన కలాపిని వీధులలో చల్లిరి. రంగవల్లులు తీర్చిదిద్దిరి. ధ్వజపతాకతోరణములతో నగరమంతయు శోభాయమానమయ్యెను. పండ్లతో బరువెక్కిన పోక, అరటి, మామిడి, వకుళ, కదంబ తమాల వృక్షముల వరుసలు కన్నులకింపు గొల్పుచుండెను. వాటి శాఖలు నేలను ముద్దాడుచుండెను. వాటి చుట్టును మణులు పొదిగిన అరుగులు (ఆలవాలములు) వింత శోభలను వెలార్చు చుండెను. (చౌ॥ 1-4)

దో- బిబిధ భాఁతి మంగల కలస, గృహ గృహ రచే సఁవారి ।
సుర బ్రహ్మాది సిహాహిఁ సబ, రఘుబర పురీ నిహారి ॥ 344 ॥

ప్రతిగృహమునందును నానావిధమంగళకలశములు అమర్చబడియుండెను. ఆ అయోధ్యా నగర-అలంకార శోభలకు ముగ్ధులైన బ్రహ్మాదిదేవతలు దానిని జూచి (ఇట్టి కల్యాణ మహోత్సవము మాలోకమున గూడ జరిగిన ఎంత బాగుండును?అని) ఈర్ష్య పడుచునే ప్రశంసించిరి. (దో॥ 344)

చౌ- భూప భవను తెహి అవసర సోహా । రచనా దేఖి మదన మను మోహా ॥
మంగల సగున మనోహరతాఈ । రిధి సిధి సుఖ సంపదా సుహాఈ ॥ 1 ॥
జను ఉఛాహ సబ సహజ సుహాఏ । తను ధరి ధరి దసరథ గృహఁ ఛాఏ ॥
దేఖన హేతు రామ బైదేహీ । కహహు లాలసా హోహి న కేహీ ॥ 2 ॥
జూథ జూథ మిలి చలీఁ సుఆసిని । నిజ ఛబి నిదరహిఁ మదన బిలాసిని ॥
సకల సుమంగల సజేఁ ఆరతీ । గావహిఁ జను బహు బేష భారతీ ॥ 3 ॥
భూపతి భవన కొలాహలు హోఈ । జాఇ న బరని సమఉ సుఖు సోఈ ॥
కౌసల్యాది రామ మహతారీఁ । ప్రేమబిబస తన దసా బిసారీఁ ॥ 4 ॥

ఆ సమయమున రాజభవనసౌందర్యవైభవములను గాంచి, మన్మథునిమనస్సు గూడ ఆకర్షితమయ్యెను. శుభశకునములు, రామణీయకము, ఐశ్వర్య మహత్త్వములు, సుఖసంపదలు, ఉత్సాహము ఇవి యన్నియును సహజసుందరదేహములను దాల్చి, దశరథుని గృహమున ప్రవేశించినట్లుండెను. శ్రీరామచంద్రుని, సీతాదేవిని చూచుటకు ఎవరి కన్నులు ఉబలాట పడవు? మన్మథ సతియైన రతీదేవి సౌందర్యమును గూడ తిరస్కరించు సుందరీమణులు అచటికి గుంపులు గుంపులుగా వచ్చిరి. అందఱును మంగళద్రవ్యములను, హారతులను పట్టుకొని, పాటలు పాడుచుండిరి. సరస్వతీదేవియే పెక్కురూపములలో వచ్చి, గానముచేయుచున్నట్లుండెను. రాజభవనము ఆనందోత్సాహకోలాహలములతో కలకలలాడుచుండెను. ఆసమయసుఖానందములు వర్ణనాతీతములు. కౌసల్యాదేవి మొదలగు మాతృమూర్తులు ప్రేమపారవశ్యమున తమనుతాము మఱచిపోయిరి. (చౌ॥ 1-4)

దో- దిఏ దాన బిప్రన్హ బిపుల, పూజి గనేస పురారి ।
ప్రముదిత పరమ దరిద్ర జను, పాఇ పదారథ చారి ॥ 345 ॥

గర్భదరిద్రునకు చతుర్విధపురుషార్థఫలములు ప్రాప్తించినంతగా రాణివాసమువారు అపరిమితానందములను పొందిరి. శ్రీ గణేశుని, పరమశివుని పూజించి, వారు బ్రాహ్మణోత్తములకు పుష్కలముగా విశేషదానములను గావించిరి. (దో॥ 345)

చౌ- మోద ప్రమోద బిబస సబ మాతా । చలహిఁ న చరన సిథిల భఏ గాతా ॥
రామ దరస హిత అతి అనురాగీఁ । పరిఛని సాజు సజన సబ లాగీఁ ॥ 1 ॥
బిబిధ బిధాన బాజనే బాజే । మంగల ముదిత సుమిత్రాఁ సాజే ॥
హరద దూబ దధి పల్లవ ఫూలా । పాన పూగఫల మంగల మూలా ॥ 2 ॥
అచ్ఛత అంకుర లోచన లాజా । మంజుల మంజరి తులసి బిరాజా ॥
ఛుహే పురట ఘట సహజ సుహాఏ । మదన సకున జను నీడ బనాఏ ॥ 3 ॥

సగున సుగంధ న జాహిఁ బఖానీ । మంగల సకల సజహిఁ సబ రానీ ॥
రచీఁ ఆరతీఁ బహుత బిధానా । ముదిత కరహిఁ కల మంగల గానా ॥ 4 ॥

మోద ప్రమోదవివశలైన రాణులు అత్యంతానందముతో నిశ్చేష్టలై నిలిచి పోయిరి. శ్రీరామచంద్రుని దర్శనమునకై ద్వారపూజకై ఆనందోత్సాహములతో మంగళద్రవ్యములను, హారతులను సిద్ధపఱచిరి. నానావిధవాద్యములసంగీతగోష్ఠి సాగుచుండెను. సుమిత్రాదేవి సంతోషముతో పసుపు, దూర్వాగడ్డి, పెఱుగు, ఆకులు, పుష్పములు, తములపాకులు, వక్కలు, శుభప్రదములైన వ్రేళ్లు, అక్షతలు, బార్లీ మొక్కలు, గోరోజనము, పేలాలు తులసిమొక్కలు మొదలగు మంగళ ద్రవ్యములను తీసికొని వచ్చెను. రంగురంగుల సువర్ణకలశములు మన్మథపక్షులగూళ్లవలెనుండెను. శుభశకునములనిచ్చు సుగంధ ద్రవ్యములు అనేకము తీసికొని రాబడెను. రాణులందఱును శుభకార్యములయందు నిమగ్నలైరి. నానావిధ హారతులతో మధురగానములను చేయసాగిరి.

(చౌ॥ 1-4)

దో- కనక థార భరి మంగలన్హి, కమల కరన్హి లిఏఁ మాత ।
చలీఁ ముదిత పరిఛని కరన, పులక పల్లవిత గాత ॥ 346 ॥

బంగారు పళ్లెములలో మంగళకరమైన సుగంధ ద్రవ్యములను తీసికొని, రాణులు ద్వారపూజకై వచ్చి తమకరకమలములతో కుమారులకు మంగళహారతులనిచ్చిరి. హర్షాతిరేకములతో వారు పులకిత గాత్రలైరి.

(దో॥ 346)

చౌ- ధూప ధూమ నభు మేచక భయఊ । సావన ఘన ఘమండు జను ఠయఊ ॥
సురతరు సుమన మాల సుర బరషహిఁ । మనహుఁ బలాక అవలి మను కరషహిఁ ॥ 1 ॥
మంజుల మనిమయ బందనివారే । మనహుఁ పాకరిపు చాప సఁవారే ॥
ప్రగటహిఁ దురహిఁ అటన్హ పర భామిని । చారు చపల జను దమకహిఁ దామిని ॥ 2 ॥
దుందుభి ధుని ఘన గరజని ఘోరా । జాచక చాతక దాదుర మోరా ॥
సుర సుగంధ సుచి బరషహిఁ బారీ । సుఖీ సకల ససి పుర నర నారీ ॥ 3 ॥
సముఉ జాని గుర ఆయసు దీన్హా । పుర ప్రబేసు రఘుకులమని కీన్హా ॥
సుమిరి సంభు గిరిజా గనరాజా । ముదిత మహీపతి సహిత సమాజా ॥ 4 ॥

వారిచ్చిన ధూపధూమములు ఆకాశమున శ్రావణమేఘములను సృష్టించుచుండెను. దేవతలు, ఆకసము నుండి కల్ప వృక్ష ప్రసూనములను వర్షింపగా ఆ పుష్ప గుచ్ఛములవిలసనములు, బలాక (తెల్లని) పక్షుల గుంపులవలె ప్రజల (చూచువారి) మనస్సులను దోచుకొనుచుండెను. మణిఖచిత తోరణ కాంతులు ఇంద్రధనుశ్శోభలను తలపించుచుండెను. తరుణీమణులు ఇటునటు తిరుగుచుండగా సుందరములై చపలములైన విద్యుల్లతలు మెఱయుచున్నట్లుండెను. దుందుభులనాదములు మేఘగర్జనలను స్ఫురింపజేయుచుండెను. యాచకులగగ్గోలు, చాతకములు, కప్పలు, నెమళ్ల అఱపులవలె ఉండెను. దేవతలు పవిత్రసుగంధజలములను కురిపింపగా వర్షజలములకు పైరుపంటలు కలకలలాడినట్లు నగరవాసులు సంబరపడిరి. శుభముహూర్తమున వసిష్ఠులవారి ఆజ్ఞతో దశరథమహారాజు తనపరివారములతోగూడి పార్వతీపరమేశ్వరులను, శ్రీ గణేశుని స్మరించుచు పరమానందముతో నగరమున ప్రవేశించెను.

(చౌ॥ 1-4)

దో- హోహిఁ సగున బరషహిఁ సుమన, సుర దుందుభీఁ బజాఇ ।
బిబుధ బధూ నాచహిఁ ముదిత, మంజుల మంగల గాఇ ॥ **347** ॥

శుభశకునములయ్యెను. దేవతలు దుందుభులు మ్రోగించిరి. పుష్పవృష్టిని గురిపించిరి. గంధర్వులు గానము చేసిరి. దివ్యాంగనలు, మంగళ గీతములను ఆలపించుచు నాట్యములాడిరి. (దో॥ 347)

చౌ- మాగధ సూత బంది నట నాగర । గావహిఁ జసు తిహు లోక ఉజాగర ॥
జయ ధుని బిమల బేద బర బానీ । దస దిసి సునిఅ సుమంగల సానీ ॥ **1** ॥
బిపుల బాజనే బాజన లాగే । నభ సుర నగర లోగ అనురాగే ॥
బనే బరాతీ బరని న జాహీఁ । మహా ముదిత మన సుఖ న సమాహీఁ ॥ **2** ॥
పురబాసిన్హ తబ రాయ జోహారే । దేఖత రామహి భఏ సుఖారే ॥
కరహిఁ నిఛావరి మనిగన చీరా । బారి బిలోచన పులక సరీరా ॥ **3** ॥
ఆరతి కరహిఁ ముదిత పుర నారీ । హరషహిఁ నిరఖి కుఅఁర బర చారీ ॥
సిబికా సుభగ ఓహార ఉఘారీ । దేఖి దులహినిన్హ హోహిఁ సుఖారీ ॥ **4** ॥

త్రిలోకవ్యాప్తమైన దశరథుని యొక్క, శ్రీరామచంద్రుని యొక్క ఉజ్జ్వలనిర్మలకీర్తిప్రతిష్ఠలను చతురులైన వందిమాగధులు, సూతులు, భట్రాజులు, నటులు గానముచేసిరి. జయధ్వనులు, వేదఘోషలు దశదిశల ప్రతిధ్వనించెను. వివిధవాద్యములగోష్ఠి జరిగెను. ఆకాశమున దేవతలు, నగరమున ప్రజలు ప్రేమపరవశులైరి. పెండ్లిఊరేగింపుదృశ్యములకు వారు పరమానందభరితులైరి. అయోధ్యావాసులు మహారాజునకు వందనములనాచరించిరి. శ్రీరామచంద్రుని దర్శింపగనే ప్రసన్నమనస్కులై మణులను, వస్త్రములను కానుకలుగా సమర్పించిరి. వారికన్నులు ఆనందాశ్రువులతో ఆర్ద్రములాయెను, తనువులు పులకరించెను. పురస్త్రీలు హర్షాతిరేకముతో ఆ నలుగురు రాకుమారులకు మంగళహారతులు పట్టిరి. పల్లకీలతెరలను మాటిమాటికిని కొద్దిగా తెఅచుచు వారు నవవధువులను గాంచుచు ముచ్చటపడుచుండిరి. (చౌ॥ 1-4)

దో- ఏహి బిధి సబహీ దేత సుఖు, ఆఏ రాజదుఆర ।
ముదిత మాతు పరిఛని కరహిఁ, బధున్హ సమేత కుమార ॥ **348** ॥

ఈ విధముగా ఎల్లరకును ఆనందమునుగూర్చుచు నవవధూవరులజంటలు రాజ భవనద్వారములను చేరినవి. రాజమాతలు ఆనందముతో వారికి ద్వారపూజలతో స్వాగతమర్యాదలను నెరపిరి. (దో॥ 348)

చౌ- కరహిఁ ఆరతీ బారహిఁ బారా । ప్రేము ప్రమోదు కహై కో పారా ॥
భూషన మని పట నానా జాతీ । కరహిఁ నిఛావరి అగనిత భాఁతీ ॥ **1** ॥
బధున్హ సమేత దేఖి సుత చారీ । పరమానంద మగన మహతారీ ॥
పుని పుని సీయ రామ ఛబి దేఖీ । ముదిత సఫల జగ జీవన లేఖీ ॥ **2** ॥
సఖీఁ సీయ ముఖ పుని పుని చాహీ । గాన కరహిఁ నిజ సుకృత సరాహీ ॥
బరషహిఁ సుమన ఛనహిఁ ఛన దేవా । నాచహిఁ గావహిఁ లావహిఁ సేవా ॥ **3** ॥

దేఖి మనోహర చారిఉ జోరీం। సారద ఉపమా సకల ఢంఢోరీం॥
దేత న బనహిం నిపట లఘు లాగీం। ఎకటక రహీం రూప అనురాగీం॥ 4 ॥

వారు వరుసగా హారతులను ఇచ్చిరి. వారిప్రేమాతిరేకస్థితిని ఎవ్వరును వర్ణింపజాలరు. నానా విధములైన ఆభరణములను, వస్త్రములను, రత్నములను ఆ శుభసమయమున కానుకలుగా సమర్పించిరి. నవవధువులతోగూడి వచ్చుచున్న తమ నలుగురు పుత్రులను జూచి, రాజమాతలు పరమానంద భరితలైరి. శ్రీ సీతారాములను తనివిదీర జూచి, వారు తమజన్మలు ధన్యమైనట్లు భావించిరి. సఖులు మాటిమాటికి సీతాదేవిని అదే పనిగా దర్శించుచు తమపుణ్య విశేషమును కొనియాడుచు గానము చేసిరి. దేవతలు ప్రతి క్షణము పూలవర్షములతో, నాట్యములతో, మధురగానములతో తమభక్తి ప్రపత్తులను ప్రకటించు కొనుచుండిరి. ఆ నాలుగుజంటలను జూచి, వాగ్దేవి వారివైభవములను వర్ణించుటకు ఉపమానములను వెదకుచుండెను. కాని ఏ ఉపమానములుగూడ వారి రూపసౌభాగ్యములతో సరిపోలకుండెను. కావున అనురక్తితో రెప్పవాల్చక వారినే చూడసాగెను. (చౌ॥ 1-4)

దో-నిగమ నీతి కుల రీతి కరి, అరఘ పాంవడే దేత।
బధున్హ సహిత సుత పరిఛి సబ, చలీం లవాఇ నికేత ॥ 349 ॥

వేదమార్గవిధానములు, వంశసంప్రదాయములు ముగిసినపిమ్మట రాజమాతలు ఆ నవ వధూవరులకు హారతులను, అర్ఘ్యములను ఇచ్చి, నూతన వస్త్రములపై నడిపించుచు ప్రాసాదములోనికి గొనివచ్చిరి. (దో॥ 349)

చౌ- చారి సింఘాసన సహజ సుహాఏ। జను మనోజ నిజ హాథ బనాఏ॥
తిన్హ పర కుఅంరి కుఅంర బైఠారే। సాదర పాయ పునీత పఖారే॥ 1 ॥
ధూప దీప నైబేద బేద బిధి। పూజే బర దులహిని మంగలనిధి॥
బారహిం బార ఆరతీ కరహీం। బ్యజన చారు చామర సిర ఢరహీం॥ 2 ॥
బస్తు అనేక నిఛావరి హోహీం। భరీం ప్రమోద మాతు సబ సోహీం॥
పావా పరమ తత్వ జను జోగీం। అమృతు లహెఉ జను సంతత రోగీం॥ 3 ॥
జనమ రంక జను పారస పావా। అంధహి లోచన లాభు సుహావా॥
మూక బదన జను సారద ఛాఈ। మానహుం సమర సూర జయ పాఈ॥ 4 ॥

మన్మథశిల్పసౌందర్యములను పుణికిపుచ్చుకొని, సహజశోభలతో అలరారుచున్న సింహాసనములపై వధూవరులను గూర్చుండబెట్టి, సాదరముగా వారిపవిత్రపాదములను కడిగిరి. పిమ్మట విధ్యుక్తముగా వారికి ధూపదీపనైవేద్యములతో పూజాకార్యక్రమములను నిర్వర్తించిరి. రాజమాతలు వారికి హారతులెత్తి, విసనకఱ్ఱలతో వింజామరలతో విసరుచుండిరి. వారికి అమూల్యములైన ఉపాయనములను సమర్పించిరి. యోగులు బ్రహ్మానందమును పొందినట్లును, దీర్ఘరోగికి అమృతము లభించినట్లును, రాణులు మహదానంద భరితలైరి. గర్భ దరిద్రునకు స్పర్శమణి దొరికినట్లు, అంధునకు చూపు వచ్చినట్లు, మూగవానికి శారదాదేవి వలన వాగ్ధాటి అబ్బినట్లు, వీరునకు సంగ్రామమున విజయము లభించినట్లు- వారు మిక్కిలి ఆనందించిరి. (చౌ॥ 1-4)

దో- ఏహి సుఖ తే సత కోటి గున, పావహిం మాతు అనందు।
భాఇన్హ సహిత బిఆహి ఘర, ఆఏ రఘుకులచందు ॥ 350 (క) ॥

లోక రీతి జననీఁ కరహిఁ, బర దులహిని సకుచాహిఁ।
మోదు బినోదు బిలోకి బడ, రాము మనహిఁ ముసుకాహిఁ॥ 350 (ఖ) ॥

రఘువంశ మణియైన శ్రీరామచంద్రుడు సోదర సహితుడై వివాహ మహోత్సవములను జరుపుకొని, అయోధ్యలో అడుగిడిన ఆ శుభసమయమున తల్లులు పై సుఖానందములకు శతకోటి రెట్లు ఆనందమును తనివిదీర అనుభవించిరి. ఆ నవవధూవరులు సిగ్గుదొంతరలో మునిగిపోవునట్లుగా రాజమాతలు తమ సంప్రదాయ వినోదములను హాస్యప్రసంగములతో నడిపించిరి. శ్రీరాముడు వారి ఆనందోత్సాహములను గమనించి, దరహాసముతో మనస్సులోనే సంతసించెను. (దో॥ 350. క,ఖ)

చౌ- దేవ పితర పూజే బిధి నీకీ। పూజీఁ సకల బాసనా జీ కీ॥
సబహి బంది మాగహిఁ బరదానా। భాఇన్హ సహిత రామ కల్యానా॥ 1॥
అంతరహిత సుర ఆసిష దేహీఁ। ముదిత మాతు అంచల భరి లేహీఁ॥
భూపతి బోలి బరాతీ లీన్హే। జాన బసన మని భూషన దీన్హే॥ 2॥
ఆయసు పాఇ రాఖి ఉర రామహి। ముదిత గఏ సబ నిజ నిజ ధామహి॥
పుర నర నారి సకల పహిరాఏ। ఘర ఘర బాజన లగే బధాఏ॥ 3॥
జాచక జన జాచహిఁ జోఇ జోఈ। ప్రముదిత రాఉ దేహిఁ సోఇ సోఈ॥
సేవక సకల బజనిఆ నానా। పూరన కిఏ దాన సనమానా॥ 4॥

తమ మనోరథములన్నియును నెఱవేరినవని రాణులు దేవతలను పితరులను పూజించిరి. శ్రీరామునకును, తక్కిన రాకుమారులకును శుభములు కలుగునట్లుగా నమస్కరించుచు వారిని వరములను గోరిరి. అదృశ్య రూపములతో దేవతలు వారికి ఆకసమునుండియే ఆశీస్సులను పలికిరి. వారు అమితానందముతో తమచీరకొంగులుపట్టి ఆశీస్సులను గ్రహించిరి. పెండ్లికి వచ్చినవారికి అందఱికిని మహారాజు వాహనములను, వస్త్రములను, ఆభరణములను, మణులను కానుకలుగా సమర్పించెను. వారు రాజాజ్ఞను గైకొని, ఆనందముతో తమతమఇండ్లకు చేరిరి. నగరములోని స్త్రీ పురుషులందఱికిని మహారాజు ఆభరణములను నూతన వస్త్రములను పంచెను. ఇంటింటా మంగళ వాద్యములు మ్రోగెను. పాత్రులైనఅర్థులకు కోరినవస్తువులనెల్ల దానము చేసెను. సేవకులకును, మేళములవారికిని, తదితరులకును తృప్తికరముగా బహుమతులను పంచెను. (చౌ॥ 1-4)

దో- దేహిఁ అసీస జోహారి సబ, గావహిఁ గున గన గాథ।
తబ గుర భూసుర సహిత గృహఁ, గవను కీన్హ నరనాథ॥ 351॥

వారందఱును ఆశీర్వదించుచు నమస్కరించి, దశరథుని కొనియాడుచు వెళ్లిరి. పిదప రాజు గురువుగారితోడను, ఇతరబ్రాహ్మణులతోడను కలిసి, రాజభవనమున ప్రవేశించెను. (దో॥ 351)

చౌ- జో బసిష్ఠ అనుసాసన దీన్హీ। లోక బేద బిధి సాదర కీన్హీ॥
భూసుర భీర దేఖి సబ రానీ। సాదర ఉఠీఁ భాగ్య బడ జానీ॥ 1॥

పాయ పఖారి సకల అన్హవాఏ । పూజి భలీ బిధి భూప జెవాఁఏ ॥
ఆదర దాన ప్రేమ పరిపోషే । దేత అసీస చలే మన తోషే ॥ 2 ॥
బహు బిధి కీన్హి గాధిసుత పూజా । నాథ మోహి సమ ధన్య న దూజా ॥
కీన్హి ప్రసంసా భూపతి భూరీ । రానిన్హ సహిత లీన్హి పగ ధూరీ ॥ 3 ॥
భీతర భవన దీన్హ బర బాసూ । మన జోగవత రహ నృపు రనివాసూ ॥
పూజే గుర పద కమల బహోరీ । కీన్హి బినయ ఉర ప్రీతి న థోరీ ॥ 4 ॥

వసిష్ఠుని ఆదేశానుసారము రాజు లోకాచారములను, వైదికవిధులను చక్కగా ఆచరించెను. రాణులు బ్రాహ్మణబృందములను జూచి, తమభాగ్యములను తలచుకొనుచు వారిని సాదరముగా ఆహ్వానించిరి. రాజు వారిపాదములను కడిగి, స్నానములు చేయించి, పూజించి, భోజనాదికములను జరిపించెను. వారి ప్రేమాదరములకును, దానములకును తృప్తి చెందిన విప్రోత్తములు వారిని ఆశీర్వదించి, తమ గృహములకు అరిగిరి. దశరథమహారాజు గాధిసుతుడైన విశ్వామిత్రునకు అనేకవిధములగు పూజలొనర్చి "మునీశ్వరా! నేను మిక్కిలి ధన్యుడను" అని పలికెను. అతడు మునిని శ్లాఘించుచు ఆయన పాదధూళిని తనశిరమున దాల్చెను. రాణులుగూడ ఆ పాదధూళిని తమ శిరస్సులపై దాల్చిరి. ఆ మహర్షికి రాజభవనమున అందఱు సేవలు చేయుటకు అనుగుణముగా రాజు చక్కనినివాసవసతిని ఏర్పఱచెను. రాజు మిక్కిలి వినయముతో భక్తితో వసిష్ఠుని పూజించెను. (చౌ॥ 1-4)

దో- బధున్హ సమేత కుమార సబ, రానిన్హ సహిత మహీసు ।
పుని పుని బందత గుర చరన, దేత అసీస మునీసు ॥ 352 ॥

రాజకుమారులు, నవవధువులు, దశరథుడు, రాణులు గురువుగారి పాదములకు పదే పదే ప్రణమిల్లిరి. వసిష్ఠ మహాముని వారిని ఆశీర్వదించెను. (దో॥ 352)

చౌ- బినయ కీన్హి ఉర అతి అనురాగేఁ । సుత సంపదా రాఖి సబ ఆగేఁ ॥
నేగు మాగి మునినాయక లీన్హా । ఆసిరబాదు బహుత బిధి దీన్హా ॥ 1 ॥
ఉర ధరి రామహి సీయ సమేతా । హరషి కీన్హ గుర గవను నికేతా ॥
బిప్రబధూ సబ భూప బోలాఈఁ । చైల చారు భూషన పహిరాఈఁ ॥ 2 ॥
బహురి బోలాఇ సుఆసిని లీన్హీఁ । రుచి బిచారి పహిరావని దీన్హీఁ ॥
నేగీ నేగ జోగ సబ లేహీఁ । రుచి అనురూప భూపమని దేహీఁ ॥ 3 ॥
ప్రియ పాహునే పూజ్య జే జానే । భూపతి భలీ భాఁతి సనమానే ॥
దేవ దేఖి రఘుబీర బిబాహూ । బరషి ప్రసూన ప్రసంసి ఉఛాహూ ॥ 4 ॥

దశరథుడు తనకుమారులతోగూడి, అత్యంతభక్తిప్రపత్తులతో తనసంపదను వసిష్ఠుని ముందుంచి, స్వీకరింపుడని ప్రార్థించెను. కాని ఆ మహాముని సంప్రదాయానుసారము పురోహితునిగా పొందదగిన కానుకలనుమాత్రము స్వీకరించి, నిండుమనస్సుతో వారిని ఆశీర్వదించెను. పిమ్మట సీతారాముల దివ్యరూపములను తనహృదయమున నిలుపుకొని, వసిష్ఠుడు ప్రసన్నచిత్తుడై తన నివాసమునకు వెళ్లెను. రాజు బ్రాహ్మణస్త్రీలందఱికిని

వస్త్రాభరణములను కానుకలుగా ఇచ్చెను. నగరములోని ముత్తైదువలందఱికిని వారికిష్టములైన వస్త్రములను బహూకరించెను. శుభసమయములకు తగినట్లుగా అందఱికిని బహుమతులనుపంచెను. తనకు ప్రేమాస్పదులు, పూజ్యులు ఐన అతిథులందఱిని దశరథుడు సన్మానించెను. శ్రీరాముని వివాహమహోత్సవమును జూచి, దేవతలందఱును సంతసించి, పుష్పములను వర్షించిరి. (చౌ॥ 1-4)

దో- చలే నిసాన బజాఇ సుర, నిజ నిజ పుర సుఖ పాఇ ।
కహత పరసపర రామ జసు, ప్రేమ న హృదయఁ సమాఇ ॥ 353 ॥

దుందుభులను మ్రోగించుచు దేవతలు శ్రీరామునిగుణవైభవములను పరస్పరము తెలుపు కొనుచు, వారిని కీర్తించుచు తమలోకములకు వెళ్లిరి. శ్రీరామునియెడలగలప్రేమతో వారి హృదయములు నిండి పోయెను. (దో॥ 353)

చౌ- సబ బిధి సబహి సమది నరనాహూ । రహా హృదయఁ భరి పూరి ఉఛాహూ ॥
జహఁ రనివాసు తహాఁ పగు ధారే । సహిత బహూటిన్హ కుఅఁర నిహారే ॥ 1 ॥
లిఏ గోద కరి మోద సమేతా । కో కహి సకఇ భయఉ సుఖు జేతా ॥
బధూ సప్రేమ గోద బైఠారీఁ । బార బార హియఁ హరషి దులారీఁ ॥ 2 ॥
దేఖి సమాజు ముదిత రనివాసూ । సబ కేఁ ఉర అనంద కియో బాసూ ॥
కహేఉ భూప జిమి భయఉ బిబాహూ । సుని సుని హరషు హోత సబ కాహూ ॥ 3 ॥
జనక రాజ గున సీలు బడాఈ । ప్రీతి రీతి సంపదా సుహాఈ ॥
బహుబిధి భూప భాట జిమి బరనీ । రానీఁ సబ ప్రముదిత సుని కరనీ ॥ 4 ॥

అందఱికిని అన్నివిధముల సాదరముగా బహుమాన సత్కారములను జరిపి, వారిని ప్రసన్నులుగా జేసిన పిదప దశరథుడు హర్షోల్లసితహృదయుడై రాణివాసమునకు చేరెను. అచట రాజకుమారులను వారివధువులను జూచెను. కుమారులను తనఒడిలో కూర్చుండబెట్టుకొని, అపరిమితానందమును అనుభవించెను. వధువులను వాత్సల్యముతో తన యొడిలో కూర్చుండబెట్టుకొని వారిని లాలించెను. ఈ దృశ్యమును గాంచి, రాణివాసమువారు ఎనలేని ఆనందమును అనుభవించిరి. వివాహములు జరిగిన తీరును రాణులకు రాజు వివరించిచెప్పెను. అది విని అందఱును సంతసించిరి. జనకుని గుణశీలస్వభావములను, ఆయన ఔన్నత్యమును, ప్రేమాభిమానములను సంపదలను గూర్చి భట్రాజువలెవర్ణించి కొనియాడెను. జనకుని ఆదరసత్కారములను సంపూర్ణముగా విని, రాణివాస స్త్రీలు మిక్కిలి సంతసించిరి. (చౌ॥ 1-4)

దో- సుతన్హ సమేత నహాఇ నృప, బోలి బిప్ర గుర గ్యాతి ।
భోజన కీన్హ అనేక బిధి, ఘరీ పంచ గఇ రాతి ॥ 354 ॥

రాజు తనపుత్రులతోగూడ స్నానాదుల నొనర్చి, బ్రాహ్మణులను, గురువుగారిని కుటుంబ సభ్యులను పిలిచి, విందు భోజనములకు ఏర్పాట్లు చేయించెను. ఈ విధముగా రాత్రి ఐదు గడియలు గడిచెను. (దో॥ 354)

చౌ- మంగలగాన కరహిం బర భామిని । భై సుఖమూల మనోహర జామిని ॥
అంచఇ పాన సబ కాహూం పాఈ । స్రగ సుగంధ భూషిత ఛబి ఛాఈ ॥ 1 ॥
రామహి దేఖి రజాయసు పాఈ । నిజ నిజ భవన చలే సిర నాఈ ॥
ప్రేము ప్రమోదు బినోదు బడాఈ । సమఉ సమాజు మనోహరతాఈ ॥ 2 ॥
కహి న సకహిం సత సారద సేసూ । బేద బిరంచి మహేస గనేసూ ॥
సో మైం కహౌం కవన బిధి బరనీ । భూమినాగు సిర ధరఇ కి ధరనీ ॥ 3 ॥
నృప సబ భాంతి సబహి సనమానీ । కహి మృదు బచన బోలాఈం రానీ ॥
బధూ లరికనీం పర ఘర ఆఈం । రాఖెహు నయన పలక కీ నాఈం ॥ 4 ॥

సౌభాగ్యవతులైన సుందరీమణులు మంగళగీతములను పాడుచుండిరి. ఆ రాత్రియంతయు సుఖసంతోషములతో గడిచెను. ఆచమనానంతరము రాజు, ఆయన పరివారము తాంబూలచర్వణముల గావించిరి. వారు సుగంధపుష్పమాలాలంకృతులైరి. అతిథులు శ్రీరామచంద్రుని తనివిదీర చూచి, నమస్కరించి, సెలవుగైకొని తమ నివాసములకు ఏగిరి. అప్పటి ప్రేమానందములు, వినోదములు, మహత్త్వము, సంపదలు, సౌందర్యములను వర్ణించుటకు వందల కొలది సరస్వతులకుగాని, శేషులకు గాని, వేదములకుగాని, బ్రహ్మామహేశ్వరులకు గాని, శ్రీ గణేశునకు గాని సాధ్యముగాదు- ఇక నేనెట్లు వర్ణింపగలను? ఒక చిన్నపాము సమస్తభూమిభారమును మోయగలదా? అందఱిని అన్ని విధముల ఆదరించిన పిదప రాజు తనరాణులను బిల్చి, ఇట్లు చెప్పెను. "వధువులు చిఱుప్రాయముల వారు. పుట్టింటి నుండి వేఱే ఇంటికి వచ్చిరి. వారిని కంటికి రెప్పలవలె కాపాడుకొనవలయును." (చౌ॥ 1-4)

దో- లరికా శ్రమిత ఉనీద బస, సయన కరావహు జాఇ ।
అస కహి గే బిశ్రామగృహం, రామ చరన చితు లాఇ ॥ 355 ॥

"బాలురు అలిసిపోయిరి. వారిని నిద్ర ఆవహించు చున్నట్లున్నది. వారిని నిద్రబుచ్చుడు." అని పలికి, రాజు తనశయనాగారమునకు బోయెను. అతడు శ్రీరామునే ధ్యానించు చుండెను. (దో॥ 355)

చౌ- భూప బచన సుని సహజ సుహాఏ । జరిత కనక మని పలంగ డసాఏ ॥
సుభగ సురభి పయ ఫేన సమానా । కోమల కలిత సుపేతీం నానా ॥ 1 ॥
ఉపబరహన బర బరని న జాహీం । స్రగ సుగంధ మనిమందిర మాహీం ॥
రతనదీప సుఠి చారు చందోవా । కహత న బనఇ జాన జెహిం జోవా ॥ 2 ॥
సేజ రుచిర రచి రాము ఉఠాఏ । ప్రేమ సమేత పలంగ పౌఢాఏ ॥
అగ్యా పుని పుని భాఇన్హ దీన్హీ । నిజ నిజ సేజ సయన తిన్హ కీన్హీ ॥ 3 ॥
దేఖి స్యామ మృదు మంజుల గాతా । కహహిం సప్రేమ బచన సబ మాతా ॥
మారగ జాత భయావని భారీ । కెహి బిధి తాత తాడకా మారీ ॥ 4 ॥

సహజ మధురములైన రాజుపలుకులను విని, రాణులు మణిఖచితములైన బంగారు మంచములపై పరుపులను, వాటిపై పాలనురుగువంటి తెల్లనివస్త్రములను, మనోజ్ఞములైన మెత్తలను ఏర్పాటు చేయించిరి.

మణిమయభవనములను పూలమాలలతో, సుగంధద్రవ్యములతో గుబాళింపజేసిరి. రత్నకాంతులదీపములను, వాటిపైగల గుమ్మటములశోభలను వర్ణింపనలవిగాదు. చూచినవారికే వాటిసౌందర్యము గ్రాహ్యమగును. తల్లులు పరుపులను అలంకరింపజేసిరి. శ్రీరాముని శయనింపజేసిరి. రాముని అనుమతితో సోదరులు తమతమపాన్పులపై శయనించిరి. అంతట రాజమాతలు ఆ శ్యామసుందరునితో ఇట్లనిరి. "నాయనా! అత్యంత భయంకరమైన తాటకను త్రోవలో నీవెట్లు చంపితివి? (చౌ॥ 1-4)

దో- ఘోర నిసాచర బికట భట, సమర గనహిఁ నహిఁ కాహు ।
మారే సహిత సహాయ కిమి, ఖల మారీచ సుబాహు ॥ 356 ॥

మారీచసుబాహువులనెడి క్రూరరాక్షసులను, వారి బలములతో పాటు ఎట్లు చంపగలిగితివి? వారు వికట యోధులు, యుద్ధపటిమగలవారు. (దో॥ 356)

చౌ- ముని ప్రసాద బలి తాత తుమ్హారీ। ఈస అనేక కరవరేఁ టారీ ॥
మఖ రఖవారీ కరి దుహుఁ భాఈఁ। గురు ప్రసాద సబ బిద్యా పాఈఁ ॥ 1 ॥
మునితియ తరీ లగత పగ ధూరీ। కీరతి రహీ భువన భరి పూరీ ॥
కమఠ పీఠి పబి కూట కఠోరా। నృప సమాజ మహుఁ సివధను తోరా ॥ 2 ॥
బిస్వ బిజయ జసు జానకి పాఈ। ఆఏ భవన బ్యాహి సబ భాఈ ॥
సకల అమానుష కరమ తుమ్హారే। కేవల కౌసిక కృపాఁ సుధారే ॥ 3 ॥
ఆజు సుఫల జగ జనము హమారా। దేఖి తాత బిధుబదన తుమ్హారా ॥
జే దిన గఏ తుమ్హహి బిను దేఖేఁ। తే బిరంచి జని పారహిఁ లేఖేఁ ॥ 4 ॥

నాయనా! విశ్వామిత్రునికృపవలననే పరమేశ్వరుడు నిన్ను అనేక- ఆపదల నుండి కాపాడెను. ఇది మా పరమవిశ్వాసము. ఆయన ఆశీర్వాదముతో సకల విద్యలను నేర్చి, ఆయాగసంరక్షణము గావించితివి. నీ చరణధూళిసోకగనే అహల్య ముక్తిని పొందెను. నీకీర్తి విశ్వమంతయును వ్యాపించినది. మహాకూర్మము వీపువలె, వజ్రమువలె, పర్వతశిఖరమువలె కఠినాతికఠినమైన శివధనుస్సును పెక్కుమంది రాజులసమక్షమున నిండుసభలో నీవు విరిచితివి. విశ్వవిజేతవని కీర్తిగాంచితివి. జానకిని చేపట్టితివి. సోదరులవివాహములనుగూడ జరిపించి, వారితోగూడి ఇంటికి వచ్చితివి. నీ ఘనకార్యములన్నియును అలౌకికములు. మానవాతీతములు. విశ్వామిత్రునికృపవలననే ఇవి సాధ్యములైనవి. నాయనా! పూర్ణచంద్రునిబోలు నీ ముఖశోభలను జూచి మా జన్మలు ధన్యములైనవని భావించుచున్నాము. నిన్ను చూడని దినములను మాఆయువులో లెక్కింపరాదని విధాతను వేడుకొనుచున్నాము. (చౌ॥ 1-4)

దో- రామ ప్రతోషీఁ మాతు సబ, కహి బినీత బర బైన ।
సుమిరి సంభు గుర బిప్ర పద, కిఏ నీదబస నైన ॥ 357 ॥

శ్రీరాముడు మిక్కిలివినయముతో మధురవచనములను పలికి, తల్లులకు సంతృప్తి గూర్చెను. పరమశివుని, గురుదేవుని, బ్రాహ్మణోత్తముల పాదములను స్మరించుచు నిదురించెను. (దో॥ 357)

చౌ- నీదఉఁ బదన సోహ సుఠి లోనా। మనహుఁ సాఁఝ సరసీరుహ సోనా ॥
ఘర ఘర కరహిఁ జాగరన నారీఁ। దేహిఁ పరసపర మంగల గారీఁ ॥ 1 ॥
పురీ బిరాజతి రాజతి రజనీ। రానీఁ కహహిఁ బిలోకహు సజనీ ॥
సుందర బధున్హ సాసు లై సోఈఁ। ఫనికన్హ జను సిరమని ఉర గోఈఁ ॥ 2 ॥
ప్రాత పునీత కాల ప్రభు జాగే। అరునచూడ బర బోలన లాగే ॥
బంది మాగధన్హి గునగన గాఏ। పురజన ద్వార జోహారన ఆఏ ॥ 3 ॥
బంది బిప్ర సుర గుర పితు మాతా। పాఇ అసీస ముదిత సబ భ్రాతా ॥
జననిన్హ సాదర బదన నిహారే। భూపతి సంగ ద్వార పగు ధారే ॥ 4 ॥

నిద్రలో గూడ శ్రీరామునిముఖము సంధ్యాకాలమున సగము ముకుళించిన ఎఱ్ఱకమలము వలె శోభాయమానముగా ఉండెను. స్త్రీలు ప్రతిగృహమునందును జాగరణలు చేసిరి. వారు పరస్పరసరసాలాపములతో మంగళగీతములతో ఆ రాత్రి గడిపిరి. రాణులు "సఖులారా! ఈ రాత్రి మిక్కిలి మనోహరముగా ఉన్నది. అయోధ్యానగరము శోభాయమానమై విలసిల్లుచున్నది." అని ఒకరితోనొకరు చెప్పుకొనుచుండిరి. సర్పములు తమ శిరములపై గల మణులను హృదయములలో దాచుకొనినట్లు అత్తలు తమ కోడండ్రను చేతులతో పెనవైచుకొని నిద్రించిరి. ప్రాతఃకాలమునందు బ్రాహ్మీముహూర్తముననే శ్రీరామచంద్రుడు నిద్రనుండి మేల్కొనెను. కోళ్లు కూయసాగెను. వందిమాగధులు గుణగానము చేసిరి. పౌరులు ఆయనదర్శనమునకై ద్వారముకడ వేచియుండిరి. సోదరులు నలుగురును బ్రాహ్మణులకును, దేవతలకును, గురువులకును, మాతాపితరులకును వందనముల నాచరించి, వారి ఆశీర్వాదములను పొంది ప్రసన్నచిత్తులైరి. ఆసోదరులు తండ్రితోగూడి ప్రజలకు దర్శనమిచ్చుటకై రాజద్వారముకడకువెళ్లుచుండగా తల్లులు మిక్కిలివాత్సల్యముతో వారిముఖములను జూచి, మిగుల సంతసించిరి. (చౌ॥ 1-4)

దో- కీన్హి సౌచ సబ సహజ సుచి, సరిత పునీత నహాఇ।
ప్రాతక్రియా కరి తాత పహిఁ, ఆఏ చారిఉ భాఇ ॥ 358 ॥

సహజ పవిత్రులైన ఆ సోదరులు కాలకృత్యములను దీర్చుకొని పవిత్ర సరయూనదీ జలములలో స్నానములు చేసిరి. ప్రాతస్సంధ్యావందనమాచరించి, తండ్రి కడకు చేరిరి. (దో॥ 358)

నవాహ్నిక పారాయణము - మూడవ విరామము

చౌ- భూప బిలోకి లిఏ ఉర లాఈ। బైఠే హరషి రజాయసు పాఈ ॥
దేఖి రాము సబ సభా జుడానీ। లోచన లాభ అవధి అనుమానీ ॥ 1 ॥

పుని బసిష్ఠు ముని కౌసికు ఆఏ। సుభగ ఆసనన్హిముని బైఠాఏ ॥
సుతన్హ సమేత పూజి పద లాగే। నిరఖి రాము దోఉ గుర అనురాగే ॥ 2 ॥
కహహిఁ బసిష్ఠు ధరమ ఇతిహాసా। సునహిఁ మహీసు సహిత రనివాసా ॥
ముని మన అగమ గాధిసుత కరనీ। ముదిత బసిష్ఠ బిపుల బిధి బరనీ ॥ 3 ॥
బోలే బామదేఉ సబ సాఁచీ। కీరతి కలిత లోక తిహుఁ మాచీ ॥
సుని ఆనందు భయఉ సబ కాహూ। రామ లఖన ఉర అధిక ఉఛాహూ ॥ 4 ॥

దశరథుడు వారిని చూడగానే అక్కునజేర్చుకొనెను. ఆయనఅనుజ్ఞతో వారు హర్షితులై సుఖాసీనులైరి. సభాసదులందఱును శ్రీరామచంద్రుని గాంచి, (సురరక్షకుని జూచుచూడ్కులు చూడ్కులు) అని అనుకొనుచు-తమనయనసాఫల్యములను ప్రశంసించుకొనిరి. ఇంతలో వసిష్ఠుడును, విశ్వామిత్రుడును అచటికి చేరిరి. రాజు వారిని సుఖాసీనులను గావించి, తనకుమారులతోపాటు వారికి ప్రణమిల్లెను. గురువులిద్దఱును శ్రీరాముని గాంచి హర్షోల్లసితులైరి. వసిష్ఠుడు ఇతిహాసప్రస్తావనలద్వారా పెక్కు ధర్మోపదేశములను గావించెను. రాజు తనరాణులతోగూడి, వాటిని మిక్కిలి శ్రద్ధగా వినెను. మునులకుగూడ గ్రాహ్యము గాని విశ్వామిత్రుని అద్భుతకృత్యములను వసిష్ఠుడు ఆనందముతో వర్ణించి చెప్పెను. వామదేవుడు పలికెను. "వసిష్ఠుని వచనములు అక్షరసత్యములు. విశ్వామిత్రునికీర్తి ముల్లోకముల యందును వ్యాపించినది." ఈ మాటలు విని, అందఱును ఆనందించిరి. రామలక్ష్మణులు పరమానందభరితులైరి. (చౌ॥ 1-4)

దో- మంగల మోద ఉఛాహ నిత, జాహిఁ దివస ఏహి భాఁతి।
ఉమగీ అవధ అనంద భరి, అధిక అధిక అధికాతి ॥ 359 ॥

ఈ విధముగా ప్రతినిత్యము శుభప్రదములైన సత్కథాప్రస్తావనలతో, మోదప్రమోదములనుగూర్చు ఉత్సవములతో, దినములు గడచుచుండెను. అయోధ్యానగరము అహరహము ఆనందప్రవాహములో దినదినాభివృద్ధిగా మునిగితేలుచుండెను. (దో॥ 359)

చౌ- సుదిన సోధి కల కంకన ఛోరే। మంగల మోద బినోద న థోరే ॥
నిత నవ సుఖు సుర దేఖి సిహాహీఁ। అవధ జన్మ జాచహిఁ బిధి పాహీఁ ॥ 1 ॥
బిస్వామిత్రు చలన నిత చహహీఁ। రామ సప్రేమ బినయ బస రహహీఁ ॥
దిన-దిన సయగున భూపతి భాఊ। దేఖి సరాహ మహాముని రాఊ ॥ 2 ॥
మాగత బిదా రాఉ అనురాగే। సుతన్హ సమేత ఠాఢ భే ఆగే ॥
నాథ సకల సంపదా తుమ్హారీ। మైఁ సేవకు సమేత సుత నారీ ॥ 3 ॥
కరబ సదా లరికన్హ పర ఛోహూ। దరసను దేత రహబ ముని మోహూ ॥
అస కహి రాఉ సహిత సుత రానీ। పరేఉ చరన ముఖ ఆవ న బానీ ॥ 4 ॥